7-9Pg1exHMNWJQE.qxd:7-9Pg1exHMNWJQE.qxd 1/1/02 7:43 AM Page 1

సాహితీ గత వారంతపు వెన్నెల
ఇతర రాష్ట్రాలు, ప్రపంచ దేశాల ముఖ్యమైన పరిణామాలు
సామాజిక, ఆర్థిక, రాజకీయ పుస్తక సమీక్షలు
ప్రతి ఆదివారం 'వార్త' మెయిన్‌లో ఒక పూర్తి పేజీ

తెలుగు జాతీయ దినపత్రిక
# వార్త

epaper.vaartha.com WWW.VAARTHA.COM
విశాఖపట్నం fb.com/vaartha

Published from Visakhapatnam, Vijayawada, Hyderabad, Rajahmundry, Guntur, Nizamabad, Ongole, Warangal, Tirupathi, Kadapa, Kurnool, Anantapur, Karimnagar, Mahabubnagar, Khammam, Nellore, Nalgonda, Tadepalligudem,Srikakulam

7-9-2024 శనివారం సంపుటి: 30 సంచిక: 220 పేజీలు: 12 వెల: 6.50


శుక్రవారం న్యూఢిల్లీలో ఖర్గే సమక్షంలో కాంగ్రెస్‌లో చేరిన రెజ్లర్లు ఫొగాట్, బజరంగ్ పునియా - '5'లో



## శుభాకాంక్షలు


వినాయక చవితి పర్వదినం సందర్భంగా మా పాఠకులు, ప్రకటనకర్తలు, ఏజెంట్లు, శ్రేయోభిలాషులకు శుభాకాంక్షలు

-డా. గిరీశ్ కుమార్ సంఘీ
'వార్త' చైర్మన్ & మేనేజింగ్ డైరెక్టర్

**సెలవు** పండుగ సందర్భంగా శనివారం 'వార్త' కార్యాలయానికి సెలవు. ఆదివారం సంచిక వెలువడదు. పునర్దర్శనం 9వ తేదీ సోమవారం

# బుడమేరును పరిష్కరిస్తా

### కేంద్రం అందిస్తున్న సహకారం మరువలేం..
### తెలుగురాష్ట్రాలకు రూ.3,300 కోట్లు
### నిధులపై ఎలాంటి సమాచారం లేదు
### వరదనష్టంపై నివేదిక సిద్ధమవుతోంది
### బుడమేరు వరద గత ప్రభుత్వ తప్పిదమే
### ఇంటింటికి నిత్యావసరకిట్లు అందిస్తున్నాం: సిఎం చంద్రబాబు



**విజయవాడ.సెప్టెంబరు6,ప్రభాతవార్తప్రతినిధి:** రాష్ట్రంలో చోటు చేసు కున్న విపత్తుపై కేంద్రం అత్యవసరంగా స్పందించి సహాయక చర్యలను అందిస్తోందని ఏపీ సీఎం చంద్రబాబు నాయుడు వ్యాఖ్యానించారు. రాష్ట్ర చరిత్రలోనే కేంద్రం ఇంత త్వరగా వరదలు విలయతాండవం చేసిన పరిస్థితుల్లో సహాయక చర్యలు చేపట్టడం జరిగిందన్నారు. కేంద్రమంత్రి శివరాజ్‌సింగ్ చౌహాన్ స్పందించి స్వయంగా పరిస్థితులను గమనించారన్నారు. కేంద్ర సహాయచర్యల బృందం ఎంతో త్వరగా రాష్ట్రంలో పర్యటించిందన్నారు. వెంటనే సహాయక చర్యలను అందించడానికి కేంద్రం అంగీకరించిందన్నారు. అయితే కేంద్రం తెలుగు రాష్ట్రాలకు కలిపి రూ.3300కోట్లు విడుదల చేసిందనడంపై స్పష్టత లేదన్నారు. అధికారిక ప్రకటన లేదన్నారు. బుడమేర్ల గండ్లు పూడ్చాలి అదే తమ లక్ష్యమని సీఎం చంద్రబాబు స్పష్టం చేసారు. వరద ప్రాంతాల్లో సహాయక చర్యలపై అన్ని విధాల దృష్టి సారించామన్నారు, వరద ప్రాంతాల్లో బాధితుల కోసం ఉచిత బస్సులు ఏర్పాటు చేసినట్లు తెలిపారు. వరదల వల్ల రాష్ట్రంలో 28 మంది చనిపోయారు. ఇళ్ళలో సామాగ్రి నష్టానికి ఏం చేయాలనే దానిపై ఆలోచిస్తున్నాం తెలుగు రాష్ట్రాలకు కేంద్రం సాయంపై ఇంకా సమాచారంలేదన్నారు. కేంద్రానికి ఇంకా ప్రాథమిక నివేదికలే పంపలేదు. వరద నష్టంపై అంచనాపై శనివారం ఉదయం ప్రాథమిక నివేదిక పంపుతామన్నారు. బాధితులకు సాయంపై కేంద్రంతో మాట్లాడుతున్నాం, ఏరియల్ సర్వే ద్వారా ముంపు ప్రాంతాలన్ని పరిశీలించామన్నారు. ప్రస్తుతంపైనుంచి ప్రవహం రావడం లేదు. ముంపు ప్రాంతాలన్ని పరిశీలించాను, ముంపు ప్రాంతాల్లో క్రమంగా నీరు తగ్గుతోంది. ముందు బుడమేరు గండ్లుపూడ్చాలి. ఇదే మాలక్ష్యం, బుడమేరు మూడోగండిని పూడ్చేందుకు >>2

## సహాయ పనులకు బృందాలుగా వెళ్లండి

### అధికారులను ఆదేశించిన డి.సిఎం పవన్ కల్యాణ్
### వరద సహాయ కార్యక్రమాలు ముమ్మరం చేయాలని సూచన



**విజయవాడ సెప్టెంబరు 6 ప్రభాతవార్త ప్రతినిధి:** రాష్ట్ర ఉప ముఖ్యమంత్రివర్యులు శ్రీ పవన్ కల్యాణ్ వరద ముంపు ప్రాంతాల్లో సాగుతున్న సహాయక చర్యలు, పారిశుధ్య నిర్వహణ పనులపై పంచాయతీరాజ్ శాఖ అధికారులతో సమీక్షించారు. ముంపు ప్రభావంతో ఉన్న గ్రామాలకు పంచాయతీరాజ్, గ్రామీణాభివృద్ధి ఆర్ డబ్ల్యూఎస్ అధికారులు, ఇంజనీరింగ్ విభాగం, బృందాలుగా వెళ్లి పనులను పర్యవేక్షించాలని ఆదేశించారు. పారిశుధ్య నిర్వహణ చేయడంతోపాటు ఎక్కడా నీరు నిలిచిపోకుండా చూడాలని స్పష్టం చేశారు. వీధుల్లో బ్లీచింగ్ చల్లించడంతోపాటు , డ్రైనేజీలు శుభ్రం చేసి నీరు నిలవకుండా చూసుకోవాలన్నారు. తాగు నీటి సరఫరాల్లో క్లోరినేషన్ ప్రమాణాలు పాటించాలన్నారు. ప్రజారోగ్య విభాగంతోనూ సమన్వయం చేసుకోవాలని స్పష్టం చేశారు.


ఈ రోజు సాయం త్రానికి పంచాయతీరాజ్ శాఖ ఆధ్వర్యంలో చేపట్టిన పనుల నివేదిక ఇవ్వాలని ఆదేశించారు.


బుడమేరు ముంపులో రాయనపాడు

## ఇంకా తగ్గని ఉధృతి

### బుడమేరు గండిపనులు స్వయంగా పర్యవేక్షిస్తున్న మంత్రి నిమ్మల

**విజయవాడ సెప్టెంబరు 6 ప్రభాతవార్త ప్రతినిధి:** విజయవాడ అజిత్‌సింగ్‌నగర్ పరిధిలోని అనేక కాలనీల్లో ఇప్పటికీ వరద ఉధృతి తగ్గలేదు. కొన్నిచోట్ల ఇళ్లలోకి వచ్చిన నీరు వెనక్కి తగ్గినా, వీధులు కాల్వలను తలపిస్తున్నాయి. అధిక శాతం జనం ఇళ్లకే పరిమితమయ్యారు. కొత్త రాజ రాజేశ్వరి పేటలోని పేదలు నివసించే కాలనీల్లో మోకాలి లోతులో నీరుంది. పలు అపార్ట్‌మెంట్లు, దుకాణ సముదాయాల చుట్టూ వరద చేరి, బయటకు రాలేకపోతున్నారు. చాలా కుటుంబాల వారు గ్రౌండ్‌ఫ్లోర్ ఖాళీ చేసి పై అంతస్తుల్లో గడుపుతున్నారు. వారిని పునరావాస కేంద్రాలకు తరలించేందుకు ఎన్‌డీఆర్‌ఎఫ్, పోలీసు సిబ్బంది యత్నిస్తున్నా, ఇళ్లలోంచి బయటకు రావడం లేదు. సుందరయ్య నగర్, రాజీవ్‌నగర్, వుడాకాలనీ, నందమూరినగర్ కొత్త రాజరాజేశ్వరీపేట, భారత్‌మాతాకాలనీ, కండ్రిక, పాయకాపురం, డాబాకొట్లుసెంటర్ తదితర ప్రాంతాల్లోని వీధుల్లో గురువారం కూడా ముంపు తీవ్రత తగ్గలేదు. తమ్మినదుర్గానగర్ నుంచి కొత్త రాజరాజేశ్వరి పేట మార్గంలో ట్రాక్టర్లు, పొక్లెయిన్లు, లారీలపై తప్ప, ద్విచక్ర వాహనాలపై వెళ్లే పరిస్థితి లేదు. నగర శివారు రాయనపాడు వద్ద బుడమేరు ఉధృతి మళ్లీ పెరిగింది. గురువారం రాత్రి 10 గంటల నుంచి గ్రామంలోకి వరద తాకిడి ఎక్కువైంది. దీంతో అక్కడి ఇళ్లు నీట మునిగాయి. రాయనపాడు రైల్వేస్టేషన్‌లో ట్రాక్‌ల పైకి వరదనీరు చేరింది. బుడమేరు వరద ప్రవాహంతో గ్రామస్థుల్లో ఆందోళన నెలకొంది. ఎన్డీఆర్‌ఎఫ్ బృందాలు సహాయ కార్యక్రమాలు కొనసాగిస్తున్నాయి. విజయవాడ నగరాన్ని అతాకుతలలం చేసిన బుడమేరు ముంపు పనుల జలవ >>2



### ప్రముఖ కవి, సినీ రచయిత
## వడ్డేపల్లి శ్రీకృష్ణ కన్నుమూత

**హైదరాబాద్ (రవీంద్రభారతి), సెప్టెంబరు 6 ప్రభాతవార్త :** ప్రఖ్యాత కవి, లలిత సినీగేయ రచయిత, సాహితీవేత్త డా. వడ్డేపల్లికృష్ణ ఇకలేరు. ఆయన వయస్సు 76 సంవత్సరాలు. 1949 జూలై 30న సిరిసిల్లాలో జన్మిం చారు. హైదరాబాద్ నగరంలోని నాగోల్‌లో స్థిరపడ్డారు. 1964 నుండి సాహితీ ప్రస్థానం కొనసాగిస్తూనే ఉన్నారు. సినిమా పాట పద్యం గేయం గజల్స్ విమర్శ వంటి అనేక ప్రక్రి యల్లో చివరిదాకా శ్రమిస్తూనే ఉన్నారు. వృత్తి రీత్యా పోస్టల్ శాఖలోప ఉద్యోగం ఆరంభించి 1978లో తెలుగు లలితగేతాలపై పరిశోధన చేశారు. 1980లో పిల్ల జమీందార్ సినిమాలో పాటల రచయితగా అనేక సినిమాలకు పాటలు రాశారు. సినిమాలకు దర్శకత్వంకూడా చేశారు. ఆయన దర్శకత్వం వహించి నిర్మించిన గోభాగ్యం లఘుచిత్రానికి అంతర్జాతయ గుర్తింపు, పలు పురస్కారాలు లభించాయి. బతుకమ్మ, రామప్ప రామణీయంలాంటి లఘు చిత్రాలకు నంది పురస్కారాలు లభించాయి. రెండు రోజుల క్రితమే తెలుగు రాష్ట్రాల సినీ రచయితల సంఘం ఆయన్ని జీవితసాఫల్య పురస్కారంతో ఘనంగా సత్కరించింది. ఇటీ వల అమెరి కాలో అటాతదితర వేడుకల్లో పాల్గొని ఆరోగ్యం దెబ్బతినడంతో హైదరాబాద్‌కు >>2

## ధవళేశ్వరం వద్ద మొదటి ప్రమాద హెచ్చరిక జారీ

**ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లా బ్యూరో, సెప్టెంబర్ 6, ప్రభాతవార్త:** ఎగువ నుండి వస్తున్న భారీ వరద నీరుకు ధవళేశ్వరం సర్ ఆర్థర్ కాటన్ బ్యారేజీ వద్ద 12.30 అడుగులకు నీటిమట్టం >>2

# బాధితులకు కిట్ల పంపిణి

### వర్షం ఉన్నా అందరికి అందిస్తాం: మంత్రులు నాదెండ్ల, అచ్చెన్నాయుడు, దుర్గేష్


వరద బాధితులకు పంపిణికి నిత్యావసర వస్తువుల కిట్‌లను తీసుకుని వెళ్తున్న వాహనాల ప్రారంభకార్యక్రమంలో రాష్ట్రమంత్రులు నాదెండ్ల మనోహర్,అచ్చెన్ననాయుడు,కందుల దుర్గేష్

**విజయవాడ,సెప్టెంబరు6,ప్రభాతవార్తప్రతినిధి:** వరద బాధితులందరికి ప్రభుత్వం అండగా ఉంటుందని రాష్ట్రమంత్రులు నాదెండ్ల మనోహర్, కింజరపు అచ్చెన్ననాయుడు, కందుల దుర్గేష్ స్పష్టం చేసారు. ఎవ్వరికి ఎటువంటి ఇబ్బంది లేకుండా ప్రభుత్వం అండగా నిలుస్తోంది, వరద ప్రభావిత ప్రాంతాల వారికి ఇంటింటికి నిత్యావసరవస్తువులు పంపిణీ చేస్తున్నట్లు తెలిపారు. విజయవాడ బీఆర్‌టీఎస్ రోడ్డు నుంచి నిత్యావసర సరుకులు పంపిణీని మంత్రులు ప్రారంభించారు. వీటిని పంపిణీకి తీసుకుని వెళ్తున్న వాహనాలను వారు పచ్చజెండా ఊపి ప్రారంభించారు. వరద ముంపు ప్రాంతాల్లో బాధితులందరికి నిత్యావసరవస్తువులను అందిస్తామని మంత్రులు తెలిపారు. ప్రతి ఇంటికి నిత్యావసర సరుకులు పంపిణీ నూరు శాతం జరిగే విధంగా ఆదేశాలు జారీ చేసామన్నారు. ప్రతి ఇంటికి 25 కేజీల బియ్యం, కేజీ కందిపప్పు, కేజీ పంచదార, లీటరు పామాయిల్ సరుకులతో కిట్‌లె బాధితులకు అందిస్తామన్నారు. వర్షం ఉన్నా పంపిణీకి ఇబ్బంది లేకుండా ప్రతి బాధితునికి నిత్యవసర వస్తువులు అందుతాయన్నారు. విజయవాడ నగరంలోని వరద ముంపు ప్రాంతాలన్నింటిలోను పర్యటించామన్నారు. బాధితులకు సహాయక చర్యలను అందించినట్లు వివరించారు. అందరి పరిస్థితిపైన, ప్రాంతాల వారిగా అవగాహన ఉందన్నారు. చాలా ప్రాంతాలకు వరద ఉన్న సమయంలో ఆహర పదార్థాలను డ్రోనుల ద్వారా అందిం చామన్నారు. సీఎం చంద్రబాబు నాయుడు ఆరురోజులవుతున్నా, ఇప్ప టికి వరద సహాయక చర్యలను నిద్రాహారాలు మాని పర్య వేక్షిస్తున్నారు. ఆయన వరద బాధితుల పరిస్థితిని గమనించి తీవ్ర భావోద్వేగానికి గురవుతున్నారన్నారు. అయినప్పటికి గాంభీర్యంగా ఉంటూ వరద సహాయక చర్యలను పర్యవేక్షిసప్తున్నారు, భద్రతా సిబ్బంది వద్దన్న వరద ముంపు ప్రాంతాల్లో పర్యటిస్తున్నారన్నారు. డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ అస్వస్థత ఉండి కూడా వరద సహాయక చర్యలను సమీక్షిస్తు న్నారన్నారు. ఈకార్యక్రమంలో విజయవాడ ఎంపీ కేశినేని శివ నాథ్(చిన్ని)తదితరులుపాల్గొన్నారు. **ప్రతి ఇంటికి మందుల** >>2


ముంపులో ఉన్న కొల్లేరు ప్రాంతం

## ముంపులో కొల్లేరు గ్రామాలు

### లోతట్టు ప్రాంతాలను పరిశీలించిన కలెక్టర్, ఎస్పీ
### పెరుగుతున్న నీటిమట్టంతో ప్రమాద ఘంటికలు

**కైకలూరు/ఏలూరు,సెప్టెంబర్,6 ప్రభాతవార్త:** బుడమేరు, తమ్మిలేరు గోదావరి వశిష్ట ఉప్పుటేరు ఇప్పుడు కొల్లేరు వరుసగా ఒకదాని వెంక ఒకటి జనాన్ని భయపెడుతున్నాయి. గత రెండు రోజులుగా కొల్లేరు 3.5 అడుగుల నీటిమట్టం పెరిగి కొల్లేరు గ్రామాల్లోకి వరద నీరు వేగంగా చేరుతోంది. దీంతో కొల్లేరు గ్రామాల్లో ప్రమాద ఘంటికలు మోగిస్తున్నాయి. కొల్లేరు ఏలూరు మధ్య ప్రధాన కొల్లేరు రహదారులు వరద నీటిలో ఉన్నాయి. కొల్లేరు గ్రామాలకు ప్రధాన రహదారికి మధ్యలో సంబంధాలు తెగిపోవడంతో పడవే ప్రధాన రవాణా సాధనంగా మారింది. ఆక్వా రైతులు గజగజలాడుతున్నారు. ఎప్పటికప్పుడు వరదలు వర్షాలు అల్పపీడనాలు మీదపడటంతో అధికారులు కూడా ఏమి చెయ్యాలో తెలియడం లేదు. ఒకవైపు సాయం మరోవైపు తమ >>2

## వరదలకు గురై 33 మంది మృత్యువాత

### నాలుగు జిల్లాల్లో అపార పంటనష్టం

**విజయవాడ,సెప్టెంబరు6,ప్రభాతవార్తప్రతినిధి:** ఏపీలో భారీ వరదలు అనుహ్యంగా ప్రాణనష్టం, ఆస్తినష్టం కలిగించాయి. శుక్రవారానికి ప్రకృతివిపత్తులశాఖ అందించిన సమాచారాన్ని అనుసరించి 33 మంది వరదలకు మరణించారు. ఇద్దరు గల్లంతయ్యారు. ఎక్కువ ప్రాణనష్టం ఎన్టీఆర్ జిల్లాలో జరిగింది. ఈ ఒక్క జిల్లాలో 25 మందిమరణించారు. ఇద్దరు గల్లంతయ్యారు. గుంటూరు జిల్లాలో అయిదుగురు. పల్నాడు ఒకరు మరణించారు. విజయవాడ నగరంలో 9మందిమరణించారు. 62424కోళ్ళు, 420 పాడి పశువులు మరణించాయి., ఇక131 పవువైద్య శిబిరాలు నిర్వహించి, 15092 పశువులకు వ్యాక్సిన్ వేసారు. 170పైగా వరద బాధిత ప్రాంతాల్లో ఆరోగ్య శిబిరాలు నిర్వహిస్తున్నారు. ఉపనదులు మున్నేరు రైతులను >>2

## పాస్‌పోర్టు అంశంపై హైకోర్టులో జగన్ పిటిషన్

**విజయవాడ సెప్టెంబరు 6 ప్రభాతవార్త:** ఏపీ హైకోర్టులో మాజీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్ పిటిషన్ వేశారు. దీనిపై కోర్టు విచారణ చేపట్టింది.

జగన్ లండన్ టూర్ కు సీబీఐ కోర్టు అనుమతి ఇచ్చినట్లు కోర్టుకు పిటిషనర్ న్యాయవాది తెలిపారు. విజయవాడ ప్రజా ప్రతినిధుల కోర్టులో కేసు పెండింగ్‌లో ఉందని పాస్ పోర్ట్ కార్యాలయం చెప్పింది. ఎన్ఓసి తీసుకోవాలని జగన్‌కు పాస్ పోర్ట్ కార్యాలయం లేఖ రాసింది. దీంతో పాస్ పోర్టుకు ఎన్ఓసని ఇవ్వాలిని పిటిషనర్ కోరారు. ఈ అంశంలో తదుపరి విచారణను హైకోర్టు సామవారానికి వాయిదా వేసింది.



7-9pg2exHMNWJQE.qxd OK:7-9pg2exHMNWJQE.qxd 1/1/02 7:45 AM Page 1





కొల్లేరు ప్రాంతంలో పర్యటించిన కలెక్టర్, ఎస్పీ

# ముంపులో కొల్లేరు గ్రామాలు

>> ప్రాంతంలోనే సాయం కోరుతున్న చేతులు ఎలా ఒత్తిడి పెరిగింది. గోదావరి వరద గంట గంటకుపెరగడంతో లంక గ్రామాల్లో పరిస్థితి దారుణంగా ఉంది. అటు కొందరు ఇటు కొందరు పరిగెట్టక తప్పడంలేదు. పశ్చిమ జిల్లా కలెక్టర్ చదలవాడ నాగరాణి పశ్చిమ జిల్లాలోని కొల్లేరు ముంపు ప్రాంతాలను గోదావరి లంక గ్రామాలను పరిశీలిస్తున్నారు. ఉప్పుటేరులో వరద నీటి ప్రవాహానికి అడ్డంకిగా ఉన్న గుర్రపుడెక్క, తూడులను యుద్ధ ప్రాతిపదికన శుక్రవారం సాయంత్రంలోగా తొలగించాలని ఏలూరు జిల్లా కలెక్టర్ కె.వెట్రిసెల్వి అధికారులను ఆధేశించారు. కైకలూరు మండలం సోమేశ్వరంలో శుక్రవారం ఉప్పుటేరులో వరద ఉధృతిని జిల్లా ఎస్పీ కె.ప్రతాప్ శివకిశోర్, ఇరిగేషన్, రెవెన్యూ, వ్యవసాయ శాఖల అధికారులతో కలిసి కలెక్టర్ వెట్రిసెల్వి పరిశీలించారు. ఉప్పుటేరులో వరద ప్రవాహ స్థితి, గుర్రపుడెక్కను సుమారు 500 మీటర్ల మేర డ్రోన్ల ద్వారా కలెక్టర్, ఎస్పీ పరిశీలించారు. ఈ సందర్భంగా కలెక్టర్ వెట్రిసెల్వి మాట్లాడుతూ కొల్లేరు నుండి వరద నీరు ఉప్పుటేరు ద్వారా వెళ్లేందుకు గుర్రపుడెక్క అడ్డంకిగా ఉండడంతో వరద నీటి కారణంగా కొల్లేరు ప్రాంతంలోని పలు గ్రామాలలో వరద నీటి ముంపు నుండి ఇంకా బయటకు రాలేదన్నారు. గురువారం కొంతమేర గుర్రపుడెక్క తొలిగించినప్పటికీ గుర్రపుడెక్క ఉప్పుటేరు సోమేశ్వరంలోని రైల్వే ట్రాక్ వద్ద నిలబడిపోవడంతో వరదనీటి ప్రవాహం వేగంగా సాగడంలేదన్నారు. దీని కారణంగా కొల్లేరు గ్రామాలలో వరద నీరు తగ్గడంలేదని అ దృష్ట్యా అత్యవసరంగా మరిన్ని ప్రొక్లెయిన్లను ఏర్పాటుచేసి యుద్ధప్రాతిపదికన గుర్రపుడెక్కను తొలగించాలని ఇరిగేషన్, రోడ్లు భవనాల శాఖ అధికారులను కలెక్టర్ ఆదేశించారు. రాష్ట్ర ముఖ్యమంత్రివర్యులు ఈ అంశంపై ప్రత్యేక దృష్టి కేంద్రీకరించి సమీక్షిస్తున్నారని ఈ రీత్యా సాయంత్రంలోగా గుర్రపుడెక్కను తొలగించాలన్నారు.

**కలెక్టర్, ఎస్పీకి తృటిలో తప్పిన ప్రమాదం:** సోమేశ్వరం రైల్వే ట్రాక్ వద్ద నిలిచిపోయిన గుర్రపుడెక్కను, వరద నీటి ఉధృతిని పరిశీలించేందుకు ట్రాక్టర్‌పై రైల్వే ట్రాక్ వరకు వెళ్లి రైల్వే ట్రాక్‌పై నుండి ఉప్పుటేరును పరిశీలించే సమయంలో అకస్మాత్తుగా రైల్వే ట్రాక్‌పైకి బొకోరో ఎక్స్‌ప్రెస్ రావడంతో రైల్వే సిబ్బంది కలెక్టర్, ఎస్పీ, సిబ్బందిని అప్రమత్తం చేయడంతో ట్రాక్ పక్కన ఉన్న స్థలంలో కలెక్టర్, ఎస్పీ ఉండడంతో ప్రమాదం తప్పింది. కలెక్టర్ వెంట ఆర్డీఓ ఎన్ఎస్.కె.ఖాజావలి, ఇరిగేషన్ ఎస్ఈ సిహెచ్ దేవప్రకాష్, వ్యవసాయ శాఖ జాయింట్ డైరెక్టర్ హబీబ్ భాషా, డిఎస్పీలు డి.శ్రావణ్ కుమార్, జయసూర్య, తహశీల్దార్ ఉదయ భాస్కర్, కైకలూరు రూరల్ ఇన్‌స్పెక్టర్ బి.కృష్ణకుమార్ తదితరులు ఉన్నారు.

# వరదలకు గురై 33 మంది మృత్యువాత

>> కడగండ్ల పాలు చేసాయి. కృష్ణా, ఎన్టీఆర్ఆర్, గుంటూరు. ఏలూరు జిల్లాల ప్రాంతాల్లో అపారపంట నష్టం జరిగింది. వరదలు తగ్గుముఖం పట్టిన తరువాత పరిశీలిస్తే రైతు గుండె తర్కుపోయే పరిస్థితులు కన్పిస్తున్నాయి. ఎన్నడులేని రీతిలో కృష్ణా, మున్నేరు .కట్టలేరు. వైరా, ఏనుగువాడు, నల్లవాగుల ముంపులో పంట పోలాలు పూర్తి ధ్వంసమయ్యాయి. ప్రభుత్వ లెక్కల మాట అటుంచితే రైతులు చెబుతున్న సమాచారం మేరకు మాగాణిపైరు 2.50లక్షల హెకార్టుల్లో దెబ్బతింది. మున్నేరు ముంపుకు గురైన తెలంగాణా జిల్లా సరిహద్దు ప్రాంతాల నుంచి ఎన్టీఆర్ జిల్లా అంతట పంట చేలు దారుణంగా దెబ్బతిన్నాయి.


ఆకుకూరతోటలు, టమోటో, మిర్చి, వంగ, బెండ తోటలు వేల ఎకరాలు వరద నీటి మునిగి కుళ్ళిపోతున్నాయి. ఈ సీజన్ ఆరంభంలోనే పునాస పంట దారుణంగా దెబ్బతిని బావురుమన్న ఎన్టీఆర్ జిల్లా మెట్టరైతుకు ఈ వరదలు శాపంగా మారాయి. అలుగులు బారిన చెరువులు, కట్టలు తెగిన తటాకాలు రైతును గోడుమని విలపించే విధంగా చేసాయి. పసుపు, జొన్న, మొక్కజొన్న పంటలు దారుణంగా దెబ్బతిన్నాయి. ఉద్యాన పంటలకు భారీ నష్టం వాటిల్లింది. బంటుమిల్లి, కైకలూరు. కలిదింది. గన్నవరం తదితర ప్రాంతాల్లో భారీగా పంటనష్టం జరిగింది.

# బుడమేరును పరిష్కరిస్తా

>> సైన్యం కుడా వచ్చారు. మూడో గండిని ఇవాళ రాత్రికి పూడ్చాలని సర్వశక్తులు ఒడ్డుతున్నామన్నారు. గత ప్రభుత్వ తప్పిదాల వలనే బుడమేరు పొంగిందన్నారు. తమ ప్రభుత్వ హయంలో బుడమేరు అబివృద్ధికికేటాయించిన రూ.500కోట్లు నిధులు దారి మళ్ళీంచారన్నారు. బుడమేరు సమస్యను శాశ్వతంగా పరిష్కరిస్తామన్నారు. విజయవాడ నగరం ఇప్పుడిప్పుడే వరద ప్రభావం నుంచి తేరుకుంటుందన్నారు. అన్ని ముంపు ప్రాంతాలకు రవాణా సదుపాయం మెరుగుపడుతుందన్నారు. విజయవాడ నగర సహాయక చర్యలపై మంత్రులు, అధికారులతో ఏపీ చంద్రబాబు శుక్రవారం ఉదయమే టెలీకాన్ఫరెన్స్ నిర్వహించారు. వరద ప్రాంతాల్లో పారిశుధ్య పనులను అధికారులు సీఎం చంద్రబాబుకు వివరించారు. ఫైరింజన్లుతో రోడ్లు, కాలనీలు, ఇళ్ళ శుభ్రతను మరింత వేగవంత చేయాలని సీఎం చంద్రబాబు ఆదేశించారు. వరదలకు ఇళ్ళలో చెడిపోయిన ఎలక్ట్రానిక్ వస్తువులను మరమ్మత్తు చేయించేందుకు నిపుణులను పిలిపించాలన్నారు. బుడమేరకు పడిన గండ్ల పూడ్చివేత పనులను సీఎం చంద్రబాబుకు కాన్ఫరెన్స్‌లో అధికారులు వివరించారు, బుడమేరు గండ్లు పూడ్చివేతలో భారత ఆర్డీకి చెందిన టాస్క్‌పోర్సు విభాగం పనిచేస్తోంది,.యుద్ధ ప్రతిపాదికన పనులు చేపట్టి, ఇప్పటకే రెండు గండ్లను పూడ్చివేసారు. క్లిష్టంగా ఉన్నమూడె గండికి ఆర్మీసహాకారంతో పూడ్చివేత పనులు కొనసాగుతున్నాయి. వరద ప్రభావిత ప్రాంతాల్లో బాధితులకు నిత్యాడసర కిట్లను నేటి నుంచి పంపిణీ చేయనున్నారు. పౌరసరఫరాల శాఖా మంత్రి నాదెండ్ల మనోహర్ వీటిని పంపిణీ చేస్తారు. మొదటి రోజు 50వేల కుటుంబాలకు కిట్లు పంపిణీ చేసేందుకు ఏర్పాట్లు చేసారు. ఒక్కో కిట్‌లో 25 కేజీల బియ్యం, కిలో కందిపప్పు, కిలో పంచదార, రెండు కిలోల చొప్పున ఉల్లిపాయలు, బంగాళ దుంపలు లీటరు నూనె ఉంటాయి, మొత్తం రెండు లక్షల కుటుంబాలకు వీటిని పంపిణీ చేసేందుకు వీటిని ఏర్పాట్లు చేసారు. ఎవరికి ఏ మెడిసిన్ కావాలన్నా అందుబాటులో ఉంచాలి. ఇంటింటికి వెళ్ళి మందుల కిట్లు ఇవ్వాలన్నారు. పంటనష్టంపై అంచనాలు నమోదు చేయాలి అని చంద్రబాబు తెలిపారు. నిత్యావసర వస్తువుల కిట్లు సరఫరాపై సీఎం చంద్రబాబు అధికారులనుంచి వివరాలు అడిగి తెలుసుకున్నారు. గురువారం వరుసగా అయిదువ రోజు సీఎం చంద్రబాబు వరద ప్రభావిత ప్రాంతాల్లో పర్యటించారు. కలెక్టర్ కార్యాలయం నుంచి ఎనికేపాడు మీదుగా పొలాల్లోకి వెళ్లి బుడమేరు ముంపు ప్రాంతాన్ని ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు పరిశీలించారు. కీసరపల్లి ప్రాంతాల్లో వంతెన మీద నుంచి ముంపు ప్రాంతాల్లో పర్యటించారు. దెబ్బతిన్న పంటల వివరాలు స్థానికులను అడిగి తెలుసుకున్న సీఎం. అక్కడి నుండి మరో ప్రాంతానికి పరిశీలనకు వెళ్లిన సీఎం. వరద ప్రభావిత ప్రాంతాల్లో చాలావరకు వాహనాలు దెబ్బతిన్నాయి. కొన్ని వాహనాలకు ఇన్సూరెన్స్ ఉంది. మరికొన్ని వాహనాలకు ఇన్సూరెన్స్ లేదు. వీటిని విశ్లేషించి రెండు కేటగిరీలుగా విభజించాం. ఇందులో మొదటిది పది రోజుల్లో ఇన్సూరెన్స్ ఇప్పించడం. దీన్నో ప్రధాన బాధ్యతగా పెట్టుకున్నాం. రెండోది ఎవరైతే వ్యాపారాలు చేస్తున్నారో బ్యాంకు రుణాలు తెచ్చుకు న్నవారు గానీ, వారు సొంతంగా డబ్బులు పెట్టుకున్న వారుగానీ చాలావరకు నష్టపోయారు. మొత్తంమీద అధికారులందరూ ప్రతికూల ప్రాంతాల్లోకి సైతం వెళ్ళి ఇబ్బందులను అధికమిస్తూ చర్యలు తీసుకుంటున్నారు. నీరు బాగా ఉండే ప్రాంతంలో అక్కడి స్టాఫ్ కూడా నిర్వీర్యం అయిపోయింది. సచివాలయాలు కూడా పనిచేయలేని పరిస్థితులున్నాయి. సచివాలయాలు కూడా పనిచేయలేని పరిస్థితులున్నాయి. ఇలాంటి పరిస్థితులున్నప్పటికీ పెద్ద ఎత్తున అందరూ బాగా పనిచేస్తున్నారు. వారిని అభినందిస్తున్నాను. ప్రజలను కూడా మనస్ఫూర్తిగా అభినందిస్తున్నా వారి నుంచి కూడా సరైన విధంగా ఫీడ్ బ్యాక్ వస్తోంది. అన్ని సచివాలయాల్లో వచ్చే సమాచారాన్ని తీసుకుని ముందుకెళ్తున్నాం. నిత్యావసర సరుకులు ఇస్తే మేము వంట చేసుకుంటామనే ఫీడ్ బ్యాక్ కొందరి దగ్గరి నుంచి వస్తోంది. దీన్ని కూడా పరిశీలిస్తాం. ఎక్కడైతే నీళ్లు లేవో రేపు ఒక ప్యాకేజీ ఇస్తున్నాం. వరద బాధితుల సహాయార్ధం భారీగా విరాళాలు, సేవలు అందిస్తున్న వారికి ఆయన ధన్యవాదాలు తెలిపారు.

# ఇంకా తగ్గని ఉధృతి

>> నరుల శాఖ మంత్రి నిమ్మల రామానాయుడు స్వయంగా పర్యవేక్షిస్తున్నారు. నిమ్మల ముఖ్యమంత్రి చంద్రబాబు స్ఫూర్తితో రేయింబవళ్లూ వరద నియంత్రణ చర్యలను దగ్గరుండి పర్యవేక్షిస్తున్నారు. క్షేత్రస్థాయిలో సిబ్బందిని ఉత్తేజితులను చేస్తున్నారు. ముంపు నుంచి విజయవాడ నగరం తేరుకునేవరకూ తాను తిరిగి వెళ్లేది లేదంటూ వర్షంలోనూ కాల్వగట్లపైనే గడుపుతున్నారు. బుడమేరు మళ్లింపు కాలువకు మూడురోజుల క్రితం గండ్లు పడిన సంగతి తెలిసిందే. ఎడమగట్టుమూడుచోట్ల తెగిపోగా కుడి గట్టుకు ఏడుచోట్ల గండ్లు పడ్డాయి. ఈనీరంతా విజయవాడ నగరంతో పాటు దిగువనున్న గ్రామాల్లోకి పంట పొలాల్లోకి పోటెత్తుతోంది. ఈ వరద నియంత్రణ చర్యలను బుధవరాం నుంచే మంత్రి రామానాయుడు స్వయంగా పర్యవేక్షిస్తున్నారు. గురువారం రాత్రికల్లా ఈలప్రోలు, కవులూరు వద్ద గండ్లకు మరమ్మతులు పూర్తయ్యాయి. ఆనక రాయనపాడు నుంచి సింగ్‌నగర్ వైపు వరద పోటెత్తగా ఆ ప్రాంతంలోని మూడు భారీ గండ్లను పూడ్చే పనుల్లో నిమగ్నమయ్యారు.



బుడమేరు గండ్లుపూడ్చివేత పనులను పర్యవేక్షిస్తున్న మంత్రి నిమ్మల

నీళ్లు బురదకారణంగా అక్కడికి వాహనాలు వెళ్లేపరిస్థితి లేకపోవడంతో సిబ్బందితో కలిసి నడిచి వెళ్లారు. బుడమేరు గండిపూడిక పనుల గురించి నిమ్మల మీడియాతో మాట్లాడుతూ ఇప్పటికి రెండు గండ్లు పూడ్చినట్లు తెలిపారు. మూడవ గండిని ఆర్మీసహాయంతో పూడుస్తున్నామన్నారు. తాము చేస్తున్న పనులను సీఎం చంద్రబాబు ,మానవ వనరుల శాఖా మంత్రి నిరంతం పర్యవేక్ష చేస్తున్నట్లు తెలిపారు.

# బాధితులకు కిట్ల పంపిణి

>> **కిట్‌లు:** విజయవాడ నగరంలోని వరద ప్రభావిత ప్రాంతాల్లో ఏలాంటి ఆరోగ్య సమస్యలు తలెత్తకుండా ప్రతి ఇంటికి ఆరు రకాల మందులతో కూడిన కిట్‌లను అందిస్తున్నట్లు వైద్య ఆరోగ్యశాఖ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి ముఖ్వా తిరుమల కృష్ణబాబు తెలిపారు. వీటితో పాటు ఆరోగ్య సమస్యలు రాకుండా ఏలా స్పందించాలనే అంశంపైన, వస్తే తీసుకోవాల్సి న చర్యలపైన కరపత్రాలు పంపిణీ చేస్తున్నామన్నారు. జర్వం, జలుబు, డయేరియా, ఒంటి నోప్పులకు అత్యవసర మందులతో కూడిన కిట్లు రూపొం దించామన్నారు. ఏ అనారోగ్యానికి ఏ మందులు వేసుకోవాలో కరపత్రంలో తెలియజేస్తున్నామన్నారు. ప్రస్తుతం వరద ప్రభావిత ప్రాంతాల్లో 80వైద్యశిబిరాలు కొనసాగుతున్నాయన్నారు.

105 రకాల మందులు, ర్యాపిడ్ టెస్ట్ కిట్‌లు అందుబాటులో ఉంచినట్లు తెలిపారు. ఆసుపత్రులు, వైద్యకళాశాలల సహకారంతో 26అదనపు శిబిరాలు ఏర్పాటు చేసామన్నారు.

# కన్నుమూత

>> వచ్చి ఆస్పత్రిలో చేరారు. నెలరోజుల చికిత్స తర్వాత డిశ్చార్జ్ అయ్యారు. నిన్న మళ్లీ ఇబ్బంది అనిపించడంలో నిమ్స్ ఆస్పత్రిలో చేరారు. ఈరోజు ఉదయం తుదిశ్వాస విడిచారు. వడ్డేపల్లికృష్ణ డా. సినారె ఇష్టపడ్డ రచయిత. పదివేలకుపైగా లలితగీతాలను పరిశీ లించి పిహెచ్‌డి పూర్తిచేశారు. ఆకాశవాణి, దూరదర్శన్‌లలో ఆయన వందలాది లలితగీతాలు ప్రసారమయ్యాయి. వడ్డేపల్లి 40కిపైగా నృత్య రూపకాలు రాశారు మరెన్నో పుస్తకాలు ప్రచు రించారు. తెలంగాణ ఉద్యమంలో కీలకపాత్ర పోషించిన కృష్ణ జయజయహే తెలంగాణ నృత్య రూపకాన్ని రచించి రాష్ట్రవ్యాప్త ప్రదర్శనలు మంచి పేరుప్రఖ్యాతులు సాధించారు. ఆయన కుటుంబ సభ్యులు అమెరికా నుండి రావాల్సి ఉండగా డా. వడ్డేపల్లికృష్ణ అంత్య క్రియలు ఆదివారం నిర్వ హించనున్నట్లు తెలిసింది. ప్రస్తుతం ఆయన భౌతికకాయం నిమ్స్‌లోని మార్చురీలోనే భద్ర పరిచినట్లు తెలిసింది.

# వరదలకు భారీగా నష్టపోయిన తెలుగురాష్ట్రాలు

**విజయవాడ, సెప్టెంబరు 5, ప్రభాతవార్త ప్రతినిధి:** భారీ వర్షాలకు తెలుగు రాష్ట్రాలు భారీగా నష్టపోయాయి. భారీ వర్షాలకు, వాగులు, వంకలు, ఉపనదులు కట్టలు తెగి ప్రవహించాయి. ప్రధానంగా కృష్ణనదితో పాటు ఉప నది విశ్వరూపం చూపింది. దీంతో తెలంగాణాలో నల్గొండ, ఖమ్మం. వరంగల్ జిల్లాలకు భారీ నష్టం వాట్లింది. పంట నష్టం, ఆస్తినష్టం, జరిగింది. రోడ్లు వంతెనలు తెగి రాకపోకలు దెబ్బతిన్నాయి. ఈ నష్టం అంచనాలకు అందనిస్థాయిలో ఉంది. ఇక ఏపీలో విజయవాడ నగరంపై కృషనది, బుడమేరు కలిపి విరుచుకుని పడ్డాయి. విజయవాడ అనుహ్యంగా దెబ్బతిన్నది, ఇప్పటికి ఈ నగరం శివారు ప్రాంతాలు ముంపులో ఉన్నాయి,.ఎన్టీఆర్, కృష్ణా జిల్లాలో భారీ ప్రాణనష్టం జరిగింది. గుంటూరు, ఏలూరు జిల్లాలపై వరద ప్రభావం తీవ్రంగా కన్పించింది. ఇప్పటికే కేంద్ర వ్యవసాయ శాఖ మంత్రి శివరాజ్‌సింగ్ చౌహాన్‌తో పాటు కేంద్రం బృందం తెలుగు రాష్ట్రాల్లోని వరద ప్రభావిత ప్రాంతాల్లో పర్యటించారు. .ఈ పర్యటనలో వరదల కారణంగా జరిగిన నష్టాన్ని పరిశీలించింది. వరదల కారణంగా రాష్ట్రవ్యాప్తంగా ఆర్అండ్ బి రోడ్లు 3.756 కిలోమీటర్ల పొడవునా దెబ్బతిన్నాయని తేలింది. పంచాయితీ రాజ్ రోడ్లు 348 కి.మీ దెబ్బతిన్నాయి. విజయవాడతో సహా వివిధ పట్టణాల్లో 533.57కి.మీ రోడ్లు దెబ్బతిన్నాయని గుర్తించారు. 33 మంచినీటి పథకాలు దెబ్బతిన్నాయి. 1,69,370 హెక్టార్లలో వ్యవసాయ, 19,453 హెక్టార్లలో ఉద్యనపంటలు ముంపుకు గురయ్యాయి. 46.22 హెక్టార్ల ఆక్వా చెరువులు దెబ్బతిన్నాయి. 275 పశువులు, 59.975 కోళ్ళు మృత్యువాతపడ్డాయి. 403 మత్స్యకార బోట్లు పూర్తిగా, 26 పాక్షికంగా దెబ్బతిన్నాయి. 414 వలలు పాడయ్యాయి. ఐదు రోజుల్లో విజయవాడలో 339 రైళ్ళు రద్దు కాగా, 181 రైళ్ళను దారి మళ్ళించారు. వరద ప్రభావిత ప్రాంతాల్లో సహాయక చర్యలు ముమ్మరంగా సాగుతున్నాయి. విజయవాడ సహా ఎన్టీఆర్, గుంటూరు, కృష్ణా, ఏలూరు, పల్నాడు జిల్లాల్లో 214 పునరావాస శిబిరాలు ఏర్పాటు చేయగా, 45,369 మంది పునరావాసం పొందుతున్నారు. 158 వైద్య శిబిరాల్లో సేవలందిస్తున్నారు. 344 మంది గర్భిణులను వైద్యశాలలకు తరలించారు. 50 ఎన్డీఎర్ఎఫ్, నేవీ బృందాలు, ఆరు హెలికాప్టర్లు, 228 బోట్లతో పాటు 315 మంది గత ఈతగాళ్ళు సహాయక చర్యల్లో పాల్గొంటున్నారు.

# వరద ముంపు ప్రాంతాల్లో సీఎం చంద్రబాబు ఏరియల్ సర్వే




**విజయవాడ సెప్టెంబరు 6 ప్రభాతవార్త:** విజయవాడ పరిసరాల్లో వరద ముంపు ప్రాంతాల్లో ఏపీ సీఎం చంద్రబాబు ఏరియల్ సర్వే చేపట్టారు. బుడమేరు డ్రైన్ కొల్లేరు ప్రాంతాలను ఆయన పరిశీలించారు. బుడమేరు ప్రవాహాలు, ముంపు, గండ్లు పడిన ప్రాంతాల పరిశీలన చేపట్టారు. ప్రకాశం బ్యారేజీ దిగువన కృష్ణా నది ప్రవాహాన్ని సీఎం పరిశీలించారు.

## వారం - వర్జ్యం

తేది : 07-09-2024, శనివారం
శ్రీ క్రోధి నామ సంవత్సరం,
భాద్రపదమాసం, దక్షిణాయనం,
వర్షఋతువు, శుక్లపక్షం,
చవితి సా.5.37,
చిత్త మ.12.33
వర్జ్యం సా.6.50-8.38,
దు.ఉ.6.03-7.41,
శుభసమయం : ఉ.7.40-8.30,
సా.3.30-4.15
రాహుకాలం - ఉ.9.00-10.30

## వార్తాఫలం

**మేషం :** రాజకీయ, కళారంగాలవారికి విదేశ పర్యటనలు వుంటాయి. వివాదాలకు దూరంగా వుండండి.

**వృషభం :** గృహ నిర్మాణ ఆలోచనలు కలిసివస్తాయి. పెట్టుబడులకు తగిన లాభాలు పొందుతారు.

**మిథునం:** సంతానం నూతన సాంకేతిక విద్యావకాశాలు పొందుతారు. పనులు సకాలంలో పూర్తి.

**కర్కాటకం :** సన్నిహితుల నుండి ధన, వస్తు లాభాలు పొందుతారు. కాంట్రాక్టులు లభిస్తాయి.

**సింహం:** ఎంతటివారినైనా మాటలతో ఆకట్టు కుంటారు. సంబంధ బాంధవ్యాలు మెరుగు పడతాయి.

**కన్య :** సన్నిహితుల సాయంతో ముందడుగేస్తారు. వృత్తి-వ్యాపారాలలో లాభాలు పొందుతారు.

**తుల :** సంతానం విదేశాలలో విద్యా, ఉద్యోగావకాశాలు పొందుతారు. ప్రయాణాలు.

**వృశ్చికం:** రాజకీయ, పారిశ్రామిక రంగాల వారికి కొంత కలిసివచ్చే కాలం. వాహనాల కొనుగోలు.

**ధనుస్సు:** నూతన మిత్రులు పరిచయమై కొత్త వ్యాపారాలు ప్రారంభిస్తారు. వస్తుసేకరణ.

**మకరం:** జీవిత భాగస్వామినుండి ఆస్తి లాభం పొందుతారు. క్రయ విక్రయాలలో ప్రోత్సాహం.

**కుంభం:** ముఖ్యమైన పనులలో విజయం సాధిస్తారు. సభలు, సమావేశాలలో పాల్గొంటారు.

**మీనం :** ఎంతటి పనినైనా పట్టుదలతో పూర్తిచేస్తారు. వృత్తి - వ్యాపారాలు అభివృద్ధిచెందుతాయి.

- శ్రీమతి ములుగు శివజ్యోతి, కోరి, హైదరాబాద్

## వారం - వర్జ్యం

తేది : 08-09-2024, ఆదివారం
శ్రీ క్రోధి నామ సంవత్సరం,
భాద్రపదమాసం, దక్షిణాయనం,
వర్షఋతువు, శుక్లపక్షం,
పంచమి రా.7.58,
స్వాతి మ.3.30,
వర్జ్యం రా.9.42-11.28,
దు.సా.4.42-5.31
శుభసమయం : ఉ.7.00-8.00,
సా.6.30-7.30
రాహుకాలం - సా.4.30-6.00

## వార్తాఫలం

**మేషం :** బంధువులతో ఏర్పడిన వివాదాలు పరిష్కరించుకొంటారు. వస్తులాభం.

**వృషభం :** దూరప్రాంతాల నుండి వచ్చిన వార్త కొంత ఆనందం కలిగిస్తుంది. ధనలాభం.

**మిథునం:** ప్రయాణాలలో నూతన పరిచయాలు పెరుగుతాయి. చర్చలలో పాల్గొంటారు.

**కర్కాటకం :** భాగస్వామ్య వ్యాపారాలు లాభసాటిగా సాగుతాయి. ఇంటా బయటా ప్రోత్సాహం.

**సింహం:** ఎంతోకాలంగా వేధిస్తున్న సమస్యలు కొంతవరకు తీరుతాయి. పనులు పూర్తి.

**కన్య :** సంతానం అప్రయత్న కార్యసిద్ధి పొందుతారు. విలువైన వస్తు - ఆభరణాలు కొనుగోలుచేస్తారు.

**తుల :** సన్నిహితుల నుండి విలువైన సమాచారం అందుకొంటారు. ఆర్థిక పరిస్థితి అనుకూలం.

**వృశ్చికం:** కొత్త కార్యక్రమాలు చేపట్టి సకాలంలో పూర్తిచేస్తారు. విందు, వినోదాలు.

**ధనుస్సు:** రుణాలు తీరి ఊరటచెందుతారు. కుటుంబంలో శుభకార్యాల ప్రస్తావన వుంటుంది.

**మకరం:** అందరిలోనూ గుర్తింపు రాగలదు. దూరప్రాంతాల నుండి కీలక సమాచారం అందుతుంది.

**కుంభం:** పట్టుదలతో ముందుకు సాగుతారు. వృత్తి-వ్యాపారాలలో స్వల్ప లాభాలు పొందుతారు.

**మీనం :** ఎంతటివారినైనా ఆకట్టుకొని ముందుకుసాగుతారు. విలువైన వస్త్రాభరణాలు కొనుగోలుచేస్తారు.

- శ్రీమతి ములుగు శివజ్యోతి, కోరి, హైదరాబాద్

# ధవళేశ్వరం వద్ద మొదటి ప్రమాద హెచ్చరిక జారీ

>> చేరడంతో మొదటి ప్రమాద హెచ్చరికను ఎగ్జ్యుక్యూటీవ్ ఇంజనీర్ కె. కాశీ విశ్వేశ్వరరావు జారీ చేశారు. బ్యారేజీ నుండి 175 గేట్లను ఎత్తి 10.52 లక్షల క్యూసెక్కులు నీటిని దిగువకు వదులుతున్నారు. 3 ప్రధాన పంట కాలువల ద్వారా 1800 క్యూసెక్కులు విడుదల చేస్తున్నారు. కాగా భద్రాచలం వద్ద ఉదయం 8గంటలకు 43.20 అడుగులకు గోదావరి నీటిమట్టం తగ్గింది.

## THE GOVERNMENT OF BODOLAND
Results of 06/09/2024
M.R.P. ₹.2/-

FUTURE SERIES Dr No:10
1st Prize Rs.100000/- 623177
2nd Prize Rs.7000/- 11637
3rd Prize Rs.3500/-
09438 21317 31491 33530 42498
51268 62409 84523 97697 97885
4th Prize Rs.200/-
0209 0274 3035 3117 3835
4398 6697 6779 7080 9700
5th Prize Rs.100/-
0001 0040 1632 1900 2634
3050 5008 6402 6849 7641
6th Prize Rs.50/-
0046 1276 4444 5970 7471 8716
0060 1411 4541 6048 7658 8755
0074 1471 4753 6133 7679 8915
0197 1588 4819 6147 7709 8940
0279 1771 4866 6152 7809 8964
0379 2577 4885 6214 7811 8981
0440 2631 4915 6232 8025 9039
0545 3072 4966 6244 8076 9052
0573 3139 5007 6246 8167 9086
0870 3148 5083 6700 8212 9196
0947 3263 5159 6701 8263 9515
1157 3384 5177 6937 8282 9582
1158 3420 5194 6964 8393 9654
1192 3778 5209 6975 8478 9822
1242 3791 5257 7036 8480 9864
1247 3840 5557 7116 8496
1252 4268 5624 7181 8592

SINGAM SERIES Dr No:10
1st Prize Rs.100000/- 714007
2nd Prize Rs.7000/- 48372
3rd Prize Rs.3500/-
03404 06735 15847 29506 36135
38581 38758 52841 61353 88041
4th Prize Rs.200/-
1204 2349 2995 4355 4771
6285 6876 7362 9514 9749
5th Prize Rs.100/-
0596 2076 2176 3288 6265
7201 8915 8960 9325 9742
6th Prize Rs.50/-
0048 2041 3754 5167 6518 8312
0137 2073 3820 5168 6712 8321
0446 2201 3993 5193 6750 8395
0567 2206 4056 5325 6961 8603
0620 2368 4288 5515 6966 8873
0812 2537 4298 5593 7015 8987
0859 2612 4420 5688 7054 9038
0882 2621 4437 5691 7134 9156
0967 2672 4451 5810 7139 9172
1011 2719 4472 5811 7342 9270
1112 2891 4500 5981 7379 9388
1153 2970 4506 6012 7452 9708
1313 3031 4547 6047 7484 9743
1398 3061 4605 6086 7491 9829
1580 3163 4759 6164 8003 9901
1615 3525 4762 6289 8189
1645 3668 4981 6517 8275

KUIL SERIES Dr No:10
1st Prize Rs.100000/- 418745
2nd Prize Rs.7000/- 19301
3rd Prize Rs.3500/-
00920 08871 34155 39774 45990
80990 82473 84018 88547 97138
4th Prize Rs.200/-
2475 4498 5605 5640 5789
6785 6907 7296 7759 8892
5th Prize Rs.100/-
0441 1903 2069 2214 2646
4347 4576 5408 6041 7682
6th Prize Rs.50/-
0128 2039 3325 5043 7146 8587
0190 2059 3329 5052 7186 8602
0362 2234 3470 5263 7217 8968
0480 2275 3554 5364 7267 9029
0597 2298 3747 5784 7290 9105
0753 2408 3780 6044 7301 9174
0765 2767 3889 6315 7479 9351
1152 2844 3962 6492 7600 9378
1262 2908 4676 6611 7775 9458
1338 2943 4683 6774 7779 9572
1437 3075 4727 6909 7783 9640
1478 3147 4897 6976 7906 9740
1584 3173 4904 6987 8032 9824
1680 3213 4906 6991 8102 9909
1739 3233 4913 7028 8267 9942
1806 3238 4952 7048 8404
1841 3298 5013 7074 8506

ROSA SERIES Dr No:10
1st Prize Rs.100000/- 358575
2nd Prize Rs.7000/- 28051
3rd Prize Rs.3500/-
03316 18719 50228 53892 54426
71283 82266 84742 85222 93882
4th Prize Rs.200/-
0397 2035 2220 2460 3909
6046 7005 7123 9852 9938
5th Prize Rs.100/-
0533 0776 1391 3265 5680
5716 6646 7951 9632 9763
6th Prize Rs.50/-
0103 1359 3195 5401 6673 8573
0159 1535 3212 5513 6811 8663
0188 1696 3489 5653 7074 8795
0220 1778 3658 5696 7112 8808
0401 1807 3711 5718 7266 8817
0423 1899 3933 5882 7278 8893
0448 1925 4102 5959 7478 9110
0469 2177 4189 6011 7572 9322
0701 2323 4302 6014 7722 9326
0720 2379 4375 6042 7823 9402
0756 2457 4379 6056 7850 9434
0936 2606 4698 6226 7999 9622
0995 2692 4706 6258 8097 9788
1096 3071 4820 6355 8107 9798
1152 3097 5028 6449 8305 9799
1254 3135 5258 6469 8376
1296 3153 5375 6608 8406

DEAR SERIES Dr No:10
1st Prize Rs.100000/- 943384
2nd Prize Rs.7000/- 33463
3rd Prize Rs.3500/-
20289 24710 25496 28794 41215
44951 46141 53572 88553 91572
4th Prize Rs.200/-
0066 1094 1882 2414 3196
3307 3896 5000 6326 8257
5th Prize Rs.100/-
0170 0344 2234 2959 3080
3507 6777 8323 8418 8593
6th Prize Rs.50/-
0139 1678 3447 5217 6927 8747
0198 1816 3632 5223 6958 8751
0220 1881 3748 5291 7016 8801
0577 2065 3860 5494 7299 8869
0725 2110 3916 5830 7321 8910
0779 2192 4179 5860 7757 8917
0861 2573 4210 5944 7765 8947
0863 2597 4246 5948 8007 9134
0915 2598 4538 5981 8059 9138
0935 2707 4627 6056 8125 9217
1248 2759 4652 6158 8215 9233
1401 2920 4807 6171 8264 9327
1430 3035 4838 6283 8330 9674
1460 3048 4904 6355 8513 9831
1659 3191 4935 6523 8617 9967
1668 3232 4940 6795 8652
1674 3377 4975 6902 8742

THANGAM SERIES Dr No:10
1st Prize Rs.100000/- 815738
2nd Prize Rs.7000/- 77803
3rd Prize Rs.3500/-
06845 10473 15548 22410 27287
49503 55151 61305 69158 90809
4th Prize Rs.200/-
0018 1156 1601 2070 5354
5621 6487 6981 7597 8519
5th Prize Rs.100/-
0434 1452 1504 3162 5972
7237 7413 8342 9067 9356
6th Prize Rs.50/-
0176 1971 3541 5226 6689 8223
0249 2221 3591 5437 6734 8473
0488 2480 3729 5510 6738 8533
0691 2543 3947 5588 6765 8728
0758 2550 4044 5689 7005 8917
0776 2566 4214 5713 7016 9013
0780 2581 4265 5827 7025 9047
0996 2598 4280 5917 7141 9110
1086 2658 4379 6019 7400 9271
1237 2750 4449 6137 7444 9283
1291 2892 4526 6306 7488 9318
1306 2928 4684 6411 7621 9389
1349 2945 4743 6509 7659 9741
1352 3005 4904 6512 7785 9745
1371 3098 4917 6528 7849 9800
1916 3200 4962 6564 7867
1966 3489 5134 6624 7879

## THE GOVERNMENT OF BODOLAND
Results of 06/09/2024
M.R.P. ₹.2/-

ABBLE SERIES Dr No:10
1st Prize Rs.100000/- 791203
2nd Prize Rs.7000/- 38287
3rd Prize Rs.3500/-
02188 10550 11533 11695 25079
31824 34139 76024 79365 82613
4th Prize Rs.200/-
0301 1552 1910 3214 4091
4896 5019 6023 6504 9838
5th Prize Rs.100/-
1406 1509 1900 1974 2013
2926 2967 4170 6309 9671
6th Prize Rs.50/-
0147 1995 3917 5392 6839 8692
0149 2317 3948 5461 6841 8782
0230 2319 3963 5492 7019 8819
0371 2711 4038 5613 7142 8854
0419 2745 4209 5614 7190 9009
0468 3150 4217 5625 7495 9190
0486 3185 4266 5755 7583 9222
0805 3187 4315 5758 7720 9249
1168 3338 4334 5790 7763 9258
1383 3662 4346 5904 7834 9321
1505 3730 4400 6098 8085 9428
1618 3741 4975 6222 8108 9477
1691 3786 5051 6307 8252 9527
1743 3821 5141 6548 8313 9959
1872 3866 5183 6571 8322 9997
1938 3908 5193 6647 8486
1967 3909 5297 6750 8548

NALLANERAM SERIES Dr No:10
1st Prize Rs.100000/- 326101
2nd Prize Rs.7000/- 91149
3rd Prize Rs.3500/-
06815 11132 32006 40287 69231
70802 71611 75988 80674 88381
4th Prize Rs.200/-
0104 0209 1032 2555 2615
2861 3054 8092 8294 8370
5th Prize Rs.100/-
0445 1470 2577 4300 4826
5559 5881 7359 8303 9648
6th Prize Rs.50/-
0073 2225 3518 5092 6750 8106
0100 2240 3568 5163 6751 8111
0275 2390 3606 5236 6775 8223
0338 2468 3674 5377 6849 8256
0340 2484 3747 5507 6888 8281
0473 2506 3779 5717 6912 8346
0562 2521 3852 5847 7066 8512
0926 2562 4133 5892 7069 8776
1042 2578 4173 6098 7075 8784
1229 2725 4209 6131 7134 9072
1249 2860 4241 6206 7249 9409
1272 2872 4305 6285 7296 9429
1381 2911 4443 6304 7377 9505
1434 2985 4615 6366 7705 9595
1466 2988 4902 6436 7797 9904
1799 3256 4952 6515 7840
1965 3303 5056 6627 7887

KUMARAN SERIES Dr No:10
1st Prize Rs.100000/- 635854
2nd Prize Rs.7000/- 16399
3rd Prize Rs.3500/-
03770 19362 19876 24815 30701
60476 69645 71290 76439 90069
4th Prize Rs.200/-
0838 1078 1746 2209 3169
3730 6239 8175 8552 9128
5th Prize Rs.100/-
0105 3268 3884 4064 5026
5655 6071 6538 7531 8580
6th Prize Rs.50/-
0010 2095 3046 4888 6298 8006
0275 2106 3144 4996 6359 8027
0356 2163 3194 5037 6517 8036
0465 2438 3240 5192 6634 8195
0494 2509 3479 5316 6892 8274
0534 2576 3529 5332 6903 8374
0746 2599 3557 5352 6930 8404
0844 2661 3791 5643 7046 8972
1194 2698 3978 5652 7063 8978
1409 2719 3979 5726 7155 9011
1470 2782 3993 5769 7411 9468
1705 2791 4120 5828 7460 9506
1751 2831 4354 5861 7525 9707
1837 2891 4633 5899 7613 9747
1880 2959 4651 5943 7864 9912
1911 2994 4753 6045 7878
2059 2998 4777 6228 8000

VISHNU SERIES Dr No:10
1st Prize Rs.100000/- 574792
2nd Prize Rs.7000/- 45415
3rd Prize Rs.3500/-
15313 24431 32918 39658 41669
42788 44290 47980 51645 87429
4th Prize Rs.200/-
0819 1139 1321 2045 2921
3022 4206 8031 8250 9882
5th Prize Rs.100/-
0016 2110 2296 2665 3798
4494 6808 8071 8680 9645
6th Prize Rs.50/-
0216 3325 4259 5477 6929 8525
0556 3393 4264 5516 7010 8627
1270 3428 4286 5633 7081 8727
1361 3481 4398 5652 7238 8853
1410 3507 4447 5676 7387 8934
1447 3604 4502 5699 7457 9014
1539 3704 4626 5797 7475 9033
1815 3706 4675 5870 7518 9180
2070 3761 4787 5880 7575 9186
2259 3831 4798 5958 7631 9194
2307 3846 4802 6012 7771 9266
2438 3927 4806 6242 8072 9456
2558 3946 4893 6469 8136 9839
2703 3988 5012 6485 8279 9915
2727 4042 5210 6588 8412 9939
2732 4061 5335 6679 8426
3163 4237 5475 6900 8521

SWARNALAXMI SERIES Dr No:10
1st Prize Rs.100000/- 454687
2nd Prize Rs.7000/- 32838
3rd Prize Rs.3500/-
19881 21796 32511 43529 43711
54323 65328 76465 98294 98711
4th Prize Rs.200/-
0906 1017 1128 5778 6363
6652 7804 8579 8815 9077
5th Prize Rs.100/-
0155 2556 2839 3195 3757
5219 5312 5540 7106 8159
6th Prize Rs.50/-
0110 1606 3105 4581 6947 8251
0201 1679 3153 5182 7042 8313
0257 2323 3155 5305 7063 8358
0259 2353 3179 5310 7341 8383
0261 2358 3244 5403 7360 8549
0440 2373 3289 5944 7415 8682
0463 2378 3361 5958 7424 8823
0794 2379 3396 6291 7454 9412
0799 2491 3630 6402 7480 9432
0925 2538 3673 6421 7497 9520
1004 2574 3712 6427 7616 9701
1188 2665 3825 6509 7624 9767
1397 2688 3947 6512 7646 9781
1475 2722 4216 6566 7901 9842
1485 2740 4245 6650 7974 9932
1523 2742 4444 6863 8008
1540 2978 4518 6921 8214

LION SERIES Dr No:10
1st Prize Rs.100000/- 564584
2nd Prize Rs.7000/- 75950
3rd Prize Rs.3500/-
18615 29452 31244 31766 42443
53396 64286 75435 86371 97260
4th Prize Rs.200/-
0805 3436 3503 3591 6327
6746 6750 7500 8860 9015
5th Prize Rs.100/-
1736 4050 4304 4681 4693
6124 6451 7504 8404 9982
6th Prize Rs.50/-
0174 1520 2986 4851 7266 8786
0204 1544 3138 5124 7308 8910
0261 1594 3193 5250 7460 9153
0263 1596 3425 5474 7463 9207
0310 1674 3534 5818 7566 9255
0334 1704 3582 5821 7796 9278
0434 2008 3704 5839 7993 9321
0437 2019 3710 5878 8162 9342
0453 2084 4049 6067 8177 9430
0600 2226 4166 6215 8213 9444
0658 2340 4210 6264 8216 9581
0837 2513 4439 6294 8309 9627
0979 2586 4448 6571 8311 9812
0987 2603 4473 6677 8342 9830
0988 2604 4637 6705 8358 9865
1038 2610 4671 6893 8460
1199 2673 4827 7030 8553



డ్రోన్ ద్వారా యాంటీ లార్వా ఆపరేషన్లు

## డ్రోన్‌ల ద్వారా యాంటీ లార్వా ఆపరేషన్లు : కమిషనర్ ధ్యానచంద్ర

**విజయవాడ కార్పొరేషన్,సెప్టెంబరు 6,ప్రభాతవార్త** నిల్వ ఉన్న నీటిలో దోమలు వృద్ధి చెందకుండా ఉండేందుకు గాను యాంటీ ల్వారా ఆపరేషన్లను డ్రోన్ల సహాయంతో చేయమని మున్సిపల్ కమీషనర్ ధ్యానచంద్ర అధికారులను ఆదేశించారు. సిఎం చంద్రబాబు ఆదేశాల మేరకు ఆధునాతన పరికరాలను వినియోగించి దోమల సమస్యలను అరికట్టేందుకు కార్పొరేషన్ డ్రోన్ల సహాయంతో యాంటీ లార్వా ఆపరేషన్లను వరద ప్రభావిత ప్రాంతాల్లో చేస్తున్నట్లు ఈ సందర్భగా ఆయన తెలిపారు.

## ఉచిత ఇసుక పారదర్శకంగా అమలు చేయాలి

### మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి

**రాజంపేట అర్బన్, సెప్టెంబర్ 06, ప్రభాతవార్త:** రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా అమలు చేస్తున్న ఉచిత ఇసుక విధానాన్ని జిల్లాలో పారదర్శకంగా అమలు చేయాలని రాష్ట్ర మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి ఆదేశించారు. ప్రజలకు ఇబ్బంది లేకుండా ఇసుకను ఎప్పుడూ సిద్ధంగా ఉంచుకోవాలని సూచించారు. శుక్రవారం రాజంపేట మండలంలోని ఆర్.బుడుగుంటపల్లె ఇసుక క్వారీని బాలరాజు పల్లె వద్ద మంత్రి ప్రారంభించారు. అనంతరం జిల్లా కలెక్టర్ చామకూరి శ్రీధర్‌తో కలిసి వాహణాలకు జెండా ఊపి ఇసుక సరఫరాను ప్రారంభించారు. ఈ సంధర్భంగా మంత్రి మాట్లాడుతూ ఇసుకను ఉచితంగా ప్రజలకు అందించడమే రాష్ట్ర ప్రభుత్వ ధ్యేయం అన్నారు. ఉచిత ఇసుక విధానాన్ని తీసుకువచ్చిన ఘనత ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడుకే దక్కుతుందన్నారు. లాభాపేక్ష లేకుండా ప్రభుత్వం ఇసుక సరఫరాను ప్రజలకు అందజేసేందుకు ఈ నిర్ణయం తీసుకుందన్నారు. కేవలం ఇసుక ప్రజలకు అందించేందుకు నిర్వహణ ఛార్జీలు మాత్రమే డిపోల ద్వారా వసూలు చేస్తున్నట్లు తెలిపారు. ఇసుక నిర్వాహకులు ప్రజలకు సరఫరా విశయంలో సమస్యలు రాకుండా చూడాలని సూచించారు. ప్రభుత్వ నిబంధనల ప్రకారం ఉచిత ఇసుక విధానాన్ని సద్వినియోగం చేసుకోవాలని ప్రజలను కోరారు. గత ప్రభుత్వంలో జరిగిన అవకతవకల కారణంగా ప్రస్తుతం ఇసుక లభించక ప్రజలు కొంతకాలం ఇబ్బంది పడిన విశయం వాస్తవమే అన్నారు. జగన్ సర్కార్ అరాచకం వల్లే ఈ పరిస్థితి ఏర్పడిందన్నారు. ఆర్థికంగా ప్రభుత్వానికి ఎంతో ఇబ్బంది ఉన్నా ముఖ్యమంత్రి తీసుకున్న నిర్ణయం ఎంతో గొప్ప సాహసోపేతమైన నిర్ణయం అని కోనిడారు. అన్నమయ్య జిల్లాలో మొదటి ఇసుక రీచ్‌ను ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ చామకూరి శ్రీధర్, సబ్ కలెక్టర్ వైఖోమ్ నైదియా దేవి, మైనింగ్ ఏడీ రవికిరణ్‌లు పాల్గొన్నారు.




బాలరాజు పల్లెలో ఇసుక రీచ్‌ను ప్రారంభిస్తున్న మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి

రాజంపేట నియోజకవర్గంలో రాష్ట్ర ప్రభుత్వం అధికారికంగా ఇసుక రీచ్‌ను ప్రారంభించిన రాష్ట్ర మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డిని రాష్ట్ర కల్లుగీత ఆర్థిక సహకార సంస్థ మాజీ డైరెక్టర్ కొమర వెంకటనరసయ్య ఆధ్వర్యంలో ఒంటిమిట్ట టీడీపీ నేతలు సన్మానించారు. ఇసుకను ప్రజలకు అందుబాటులోకి తీసుకువచ్చినందుకు మంత్రికి కృతజ్ఞతలు తెలిపారు. ఈ సంధఋంగా ఒంటిమిట్ట మండలంలో పలు సమస్యలను మంత్రి దృష్టికి తీసుకువెల్లారు. సమస్యల పరిష్కారానికి సానుకూలంగా స్పందించారని కొమర వెంకటనరసయ్య పేర్కొన్నారు. మంత్రిని కలిసిన వారిలో రామదాసు, మోదుగుల నరసింహులు, మామిళ్ల ఈశ్వరయ్య, ఆదినారాయణ, దేవిల్ల బాలమునయ్య, కృష్ణయ్య, శ్రీహరి తదితరులు పాల్గొన్నారు.

## తిరుమల సమాచారం

### అక్టోబర్ 4నుండి శ్రీవారి బ్రహ్మోత్సవాలు - బుక్‌లెట్ ఆవిష్కరణ



**తిరుమల,సెప్టెంబర్ 6 ప్రభాతవార్తప్రతినిధి:** అఖిలాండ కోటి బ్రహ్మాండ నాయకుడు... కలియుగప్రత్యక్ష దైవమ్ తిరుమల శ్రీవేంకటేశ్వరస్వామి తొమ్మిదిరోజులు ఉత్సవాలు అక్టోబర్ 4వతేదీ నుండి 12వతేదీ వరకు అంగరంగవైభవంగా జరగనున్నాయి. బ్రహ్మోత్సవాలను వైభవంగా జరిపించేలా టిటిడి ఇఒ జె.శ్యామలరావు,అదనపు ఇఒ చిరుమామిళ్ళ వెంకయ్యచౌదరి ప్రణాళికలు రూపొందించారు. బ్రహ్మోత్సవాల సమయంలో ప్రత్యేక దర్శనాలు వృద్ధులు, దివ్యాంగులు,చంటిపిల్లల తల్లిదండ్రులకు దర్శనాలు రద్దుచేశారు. తొలిరోజు అక్టోబర్ 4వతేదీన ధ్వజారోహణం రోజునే రాష్ట్ర ముఖ్యమంత్రి నారాచంద్రబాబు నాయుడు తిరుమలకు చేరుకుని శ్రీవారికి పట్టువస్త్రాలు సమర్పించనున్నారు. బ్రహ్మోత్సవాల బుక్‌లెట్‌ను శుక్రవారం సాయంత్రం తిరుమలలో విడుదల చేశారు.

అక్టోబర్ 3వతేదీ సాయంత్రం అంకురార్పణం, 4న సాయంత్రం ధ్వజారోహణంతో బ్రహ్మోత్స వాలకు శ్రీకారం చుడతారు. ప్రతిరోజూ ఉదయం వాహనసేవ 8గంటలకు ప్రారంభ మవుతుంది. రాత్రి వాహనసేవ 7గంటలకు జరగనున్నాయి. 8వతేదీ గరుడసేవ, 12న చక్రస్నానం ఉంటుంది.

### భక్తిభావం ఉట్టిపడేలా తిరునామధారణ



**తిరుమల,సెప్టెంబర్ 6 ప్రభాతవార్తప్రతినిధి:** పుణ్యక్షేత్రం తిరుమల పవిత్రతను భక్తుల్లో మరింత ఇనుమడింపజేసేందుకు భక్తులు తిరునామం తిలకధారణ చేసుకోవాలని టిటిడి ఇఒ జె.శ్యామలరావు, అదనపు ఇఒ చిరుమామిళ్ళ వెంకయ్యచౌదరి తెలిపారు. భక్తుల్లో తిరునాధారణపై గతనెలలో 'వార్త'దినపత్రిక ప్రత్యేక కథనం ప్రచురించింది. దీనిపై నిదానంగా స్టడీచేసిన అధికారులు భక్తులకు ఉచిత తిలకధారణ జరిగేలా చూస్తామని తెలిపారు. శుక్రవారం సాయంత్రం తిరుమలలో ఏటిసి కూడలి వద్ద క్యూలైన్‌లలోకి చేరుకునే భక్తులకు శ్రీవారిసేవకులు తిరునామధారణ చేయించారు. తిలకధారణ కార్యక్రమం ప్రారంభించడం చాలా సంతోషంగా ఉందన్నారు. ఈ కార్యక్రమంలో టిటిడి అదనపు ఇఒ చిరుమామిళ్ళ వెంకయ్యచౌదరి, జెఇఒ వీరబ్రహ్మం, సివిఎస్ఒ శ్రీదర్, సిపిఆర్ఒ డాక్టర్ తలారి రవి, పిఆర్ఒ నీలిమ,సిఇ సత్యనారాయణ పాల్గొన్నారు. తొలుత ఇఒ శ్యామలరావు, అనంతరం అదనపు ఇఒ వెంకయ్యచౌదరి తిలకధారణ చేసుకున్నారు.

### ఎస్ఇడి టిక్కెట్ భక్తులకు తిరుమలలో వసతి కల్పించండి

#### -'డయల్ యువర్ ఇఒ'కు భక్తులు



**తిరుమల,సెప్టెంబర్ 6 ప్రభాతవార్తప్రతినిధి:** ఆన్‌లైన్‌లో 300 రూపాయలు ప్రత్యేక ప్రవేశ దర్శన టిక్కెట్లు బుక్‌చేసుకున్న భక్తులకు తిరుమలలో వసతి పొందే సౌకర్యం కల్పించాలని తెలంగాణానుండి మోహన్‌బాబు కోరారు. దీనిపై ఇఒ శ్యామలరావు స్పందిస్తూ అధికారులతో చర్చించి పరిశీలిస్తామన్నారు. విశాఖపట్నంనుండి రమేష్‌బాబు మాట్లాడుతూ ఆన్‌లైన్‌లో గదులు పొందిన వారికి శ్రీవారిమెట్టువద్ద స్కానింగ్ ఏర్పాటుచేయాలని కోరారు. ఇందుకు సమాధానంగా సానుకూలంగా పరిశీలిస్తామని తెలిపారు. శుక్రవారం మధ్యాహ్నం తిరుమల అన్నమయ్యభవనంలో" డయల్ యువర్ ఇఒ"కార్యక్రమం జరిగింది. పలువురు భక్తులు తమతమ సూచనలు, సలహాలు, ప్రశ్నలు తెలిపి సమాధానాలు తెలుసుకున్నారు. హైదరాబాద్‌నుండి మాలతి మాట్లాడుతూ ఆన్‌లైన్ రేడియో ద్వారా ఉదయం,సాయంత్రం భక్తిపాటలు ప్రసారం చేయండని తెలిపారు. దీనిపై ఇఒ శ్యామలరావు స్పందిస్తూ పరిశీలించి తగిన విధంగా ఏర్పాట్లుచేస్తామన్నారు. విశాఖనుండి రమణమ్మ మాట్లాడుతూ శ్రీవారి కల్యాణానికి గృహస్థభక్తులతో బాటు పెళ్లయిన పిల్లలను అనుమతినిస్తారా అని అడిగారు. దీనిపై ఇఒ సమాధానంగా పెళ్లికాని పిల్లలకు 300 రూపాయలు టిక్కెట్ ద్వారా అనుమతినిస్తారని, పెళ్ళయిన పిల్లలను అనుమతించరని తెలిపారు. కర్నాటకనుండి నవీన్‌కుమార్ మాట్లాడుతూ టిటిడి ప్రతినెలా విడుదల చేస్తున్న ఆన్‌లైన్‌లో ఆర్జితసేవలను ఒకేసారి గాకుండా నాలుగువారాల్లో విడతల వారీగా విడుదల చేస్తే బావుంటుందని కోరారు. ఇది సాధ్యంకాదని ఇఒ సమాధానమిచ్చారు. విశాఖ నుండి రవి మాట్లాడుతూ ఆన్‌లైన్‌లో వసతి బుక్‌చేసుకున్న తరువాత సిఆర్ఓ వెళ్ళకుండా అలిపిరి వద్ద గదులు పొందేలా చూడాలని కోరారు. ఇఒ స్పందిస్తూ ఇదీ సాధ్యంకాదని తెలిపారు. ఈ కార్యక్రమంలో టిటిడి అదనపు ఇఒ చిరుమామిళ్ళ వెంకయ్య చౌదరి, జెఇఒలు గౌతమి, వీరబ్రహ్మం, సివిఎస్ఒ ఎస్. శ్రీధర్, సివిఎస్ఒ ఎస్టీవిరామ్‌కుమార్, అల్లం సురేంద్ర, డిప్యూటీ ఇఒలు భాస్కర్, శెల్వం, సిఇ సత్యనారాయణ, సిపిఆర్ఒ డాక్టర్ తలారి రవి, పిఆర్ఒ నీలిమ పాల్గొన్నారు.

## గోదావరి ముంపు ప్రాంతాల్లో పర్యటించిన రంపచోడవరం ఎమ్మెల్యే

### పోలవరం పరిహారం ఇప్పించాలని బాధితుల వినతి, అండగా ఉంటానని భరోసా



వరద బాధితులను పరామర్శిస్తున్న ఎమ్మెల్యే

**చింతూరు సెప్టెంబర్ 6 ప్రభాతవార్త** ఎగువ ప్రాంతాల్లో కురుస్తున్న భారీ వర్షాలతో భద్రాచలం వద్ద గోదావరి నది ఉగ్రరూపం దాల్చింది. దాంతో విలీన మండలాలైన చింతూరు, కూనవరం, వి.ఆర్.పురం, ఎటపాక మండలాల్లో అనేక గ్రామాలు జలదిగ్బంధలో చిక్కుకున్నాయి. పరిస్థితి తెలుసుకున్న రంపచోడవరం యంయల్ఏ శిరీషదేవి శుక్రవారం ముంపు మండలాల్లో పర్యటించి వరద భాధితులను పరమర్శించారు. భారీ వరదలతో గోదావరి నది ఉగ్రరూపం దాల్చటంతో కూనవరం-వి.ఆర్.పురం మద్య ఉన్న గోదావరి-శబరి సంగమం వద్ద శబరినది ఎగపోటు వేసింది. శబరి నదికి ఉపనదులైన అనే వాగులు, నదుల్లోకి వరదనీరు ఎగబాకుతుంది. దాని కారణంగా ముంపు మండలాల్లోని దాదాపు 30 గ్రామాలు జల దిగ్బందంలో చిక్కు కున్నాయి, రహదారులు నిటమున గటంతో భాహ్య ప్రపంచంతో సంబంధాలు తెగి పోయాయి. ఆటోలు, బస్సులు, కారు, బండ్లు తిరిగే రోడ్లపై పడవలు తిరుగుతున్నాయి. కమ్ముకుంటున్న కారుమబ్బులు, పెరుగుతున్న గోదావరి వరద పరిస్థితి ప్రజలకు కంటిమీద కునుకులేకుండా చేస్తుంది. నాట్లేసిన వరి పొలాలు నీటమునిగిపోయాయి. నారు కూళ్ళి పోయే పరిస్థితి దాపురించింది. దాంతో ఏ గ్రాముములో చూసిన రైతుల ముఖాల్లో విషాదఛాయలతో నిశబ్ద వాతావరణం నెలకొంది. ముంపునకు గురైన విలీన మండలాల్లోని వరరామచంద్రాపురం, కూనవరం మండలాల్లోని పలు ముంపు గ్రామాల్లో రంపచోడవరం యంయల్ఏ శిరీషదేవి వరద భాధిత కుటుంబాలను పరమర్శించటానికి కూనవరం, వి.ఆర్.పురం మండలాల్లోని వరద ముంపు గ్రామాలకు లాంచీలో చేరుకున్నారు. ముంపునకు గురైన గ్రామాల్లో ప్రజలను ఆమె ఆప్యాయంగా పలకరించి వారి యోగక్షేమాలలను ఆమె అగిడి తెల్సు కున్నారు. ప్రజలు ఎవరు అధైర్య పడవద్దని, ఎటువంటి పరిస్థితి ఎదురైనా ప్రజలను ఆదుకోవటానికి ప్రభుత్వం, అధికార యంత్రాంగాన్ని సిద్దంగా ఉందని ,అండగా ఉంటానని భుజం తట్టి ఆమె హామి ఇచ్చారు. యంయల్ఏ ఏ ఇంటికి వెళ్ళి పలకరించినా అమ్మ మాకు పోలవరం ప్యాకేజి ఇప్పించండి అనే మాటలే వినపడ్డాయి. తమకు ప్యాకేజి ఇప్పించి ఇక్కడ నుండి పంపించాలని, ప్రతి ఏడాది వరదలతో అవస్దలు పడుతున్నామని, పోలవరం బ్యాక్ వాటర్‌తో మొత్తం మునిగిపోయి వ్యవసాయం మొత్తం కుదేలు అయ్యిందని, జూన్ నుంచి సెప్టెంబర్ చివర వరకు బిక్కు బిక్కు మంటూ గడపాల్సి వస్తుందని, తమ దీన పరిస్దితిని గమనించి ప్రభుత్వం దృష్టికి పరిస్దితిని తీసుకోని వెళ్ళి ముంపు గ్రామాలకు ఆర్ అండ్ ఆర్ ప్యాకేజి ఇప్పించాలని ప్రజలు యంయల్ఏ శిరీషదేవిని అభ్యర్దించారు.

## ప్రతి గంటకు బ్లీచింగ్ పౌడర్‌ను వేయాలి: విజయవాడ మున్సిపల్ కమిషనర్ ధ్యానచంద్ర

**విజయవాడ కార్పొరేషన్,సెప్టెంబరు 6,ప్రభాతవార్త** పారిశుధ్య నిర్వహణ సక్రంగా జరుపుతూ ప్రతి గంటకు బ్లీచింగ్ ఫౌడర్‌ను వేస్తూ ప్రజలు అనారోగ్యం బారిన పడకుండా చూసుకునేటట్లు చర్యలు తీసుకోవాలని మున్సిపల్ కమీషనర్ ధ్యానచంద్ర సిబ్బందిని ఆదేశించారు. శుక్రవారం ఉదయం ఆయన సర్కిల్-1 పరిధిలో ఉన్న సితార సెంటర్లో 41 నుండి 45వ డివిజన్ వరకు పర్యటించి పరిశీలించారు. లేబర్‌కాలనీ చెక్ సెంటర్,వెంకటేశ్వర ఫౌండ్రి రోడ్‌లో వరదల వల్ల నిల్చిపోయిన నీళ్ళను క్షేత్రస్థాయిలో పరిశీలించారు. అక్కడున్న ప్రజలతో మాట్లాడి సమస్య గురించి తెలుసుకున్నారు. సర్కిల్-1 ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ ఏఎస్ఎన్ ప్రసాద్‌తో మాట్లాడి నిరంతరం అప్రమత్తంగా ఉంటూ ప్రజలను సురక్షితంగా చూసుకునే దిశగా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. ప్రతి గంటకు బ్లీచింగ్ వేస్తూ పారిశుధ్య నిర్వహణ సక్రంగా జరిగేటట్లు చూసుకోవాలని అధికారులను ఆదేశించారు. ఈ పర్యటనలో ఆయనతో పాటు ఆర్డీఎంఒ ఓబులేసు,ఎఇ ఎస్ఎన్ ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

## ఖైరతాబాద్ వినాయకుని మరిపించే రీతిలో శ్రీకాళహస్తిలో ఏర్పాట్లు: ఎమ్మెల్యే

**శ్రీకాళహస్తి,సెప్టెంబర్ 6 ప్రభాతవార్త** శ్రీకాళహస్తి పుణ్యక్షేత్రంలో రాబోవు వినాయకచవితి సందర్భంగా ఖైరతాబాద్ వినాయకుని మరిపించే రీతిలో ఏర్పాటు చేస్తామని శాసనసభ్యుడు




బొజ్జల సుధీర్‌రెడ్డి అన్నారు. శుక్రవారం ఆయన లక్ష్మీకామాక్షి కళ్యాణ మండపంలో వినాయక చారిటబుల్ ట్రస్టు ద్వారా అందించే ఉచిత వినాయక విగ్రహాల కార్యక్రమాలకు ముఖ్యఅతిదిగా హాజరయ్యారు. ట్రస్టు నిర్వాహకులు సురేంద్రకుమార్‌రెడ్డి సుమారు పాతికేళ్ళ నుంచి శ్రీకాళహస్తి నియోజకవర్గంలో వేలాది మందికి ఉచితంగా వినాయక ప్రతిమలను అందిస్తున్నారు. రెండు ఆడుగుల నుంచి 12 అడుగుల ఎత్తుగల విగ్రహాలను ఆయన అందిస్తున్నారు. ఈ నేపథ్యంలో ఈ ఏడాది కూడా ఉచిత పంపిణి కార్యక్రమాలను ఏర్పాటు చేసారు. ప్రతిమలను శాసనసభ్యుడు సుధీర్‌రెడ్డి చేతుల మీదుగా అందించుటకు నిర్ణయించారు. ఈ నేపథ్యంలో ముఖ్యఅతిథిగా వచ్చిన ఎంఎల్ఏ మాట్లాడుతూ శ్రీకాళహస్తి పుణ్యక్షేత్రంలో పండగలకు ఎ నలేని ప్రాధాన్యత ఇస్తున్నారన్నారు. వినాయక చవితికి పట్టణంలోని నాలుగుమాడావీధుల్లో వెలసిన నవసంధి వినాయక ఆలయాలకు దేవస్థానం నుంచి సారె అందించే కార్యక్రమాలు నిర్వహించటం పండగలపై గుర్తింపుకు నిదర్శనం అన్నారు .శ్రీకాళహస్తి పుణ్యక్షేత్రంలో ఈ ఏడాది వినాయక చవితిసంబరాలను 9 నుంచి 11 రోజులు నిర్వహించటం గమనించదగ్గ విషయం అన్నారు. శ్రీకాళహస్తి నియోజకవర్గాన్ని అభివృద్ధి పథంలోనూ, ఆధ్యాత్మిక పరంగా తీర్చిదిద్దుటకు ప్రణాళికా బద్దంగా ముందడుగు వేస్తున్నామన్నారు. శ్రీకాళహస్తి నియో పుటకు తాము తీసుకుంటున్న చర్యలకు ప్రజలు సహాకరించాలన్నారు. తాను బాధ్యతలు చేపట్టిన తరువాత పలు సంస్కరణలతో పాటు నిధులు సాధనకు కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాల నుంచి నిధులు సాధిస్తున్నామన్నారు. ముఖ్యంగా పట్టణంలో పారిశుద్ధ్యానికి ప్రాధాన్యత ఇస్తూ రూ.59లక్షలు సాధించి ఏళ్ళ తరబడి సిల్టుతో నిండిన ఓటేరుకాలువ పరిశుభ్రతను చేపట్టామన్నారు. నియోజకవర్గంలో తన తండ్రి గోపాలకృష్ణారెడ్డి ప్రశాంత వాతావరణం కోరుకునే వారని ఆయన ఆశయ సిద్ధికి కృషి చేస్తానన్నారు. వినాయక ట్రస్టు నిర్వాహకులు సురేంద్రకుమార్‌రెడ్డి అన్నారు.



## భోగాపురం విమానాశ్రయం 40 శాతం పనులు పూర్తి

### ప్రపంచంలోనే అత్యున్నత ఎయిర్‌పోర్టుగా తీర్చిదిద్దుతాం

**భోగాపురం (విజయనగరం), సెప్టెంబర్ 6, ప్రభాత వార్త :** భోగాపురం అంతర్జాతీయ విమానాశ్రయ పనులు శర వేగంగా జరుగుతున్నాయని కేంద్ర పౌర విమానయాన శాఖామంత్రి కింజరాపు రామ్మోహన్ నాయుడు చెప్పారు. ఇప్పటికే 40 శాతం పనులు పూర్తయ్యాయని, విమానాశ్రయ నిర్మాణాన్ని ఆరు నెలల ముందే పూర్తి చేయడానికి కృషి చేస్తున్నామని తెలిపారు. ఎయిర్ పోర్టు నిర్మాణ పనులను శుక్రవారం ఆయన పరిశీలించారు. పనుల స్థితిగతుల గురించి అధికారులను, జిఎంఆర్ ప్రతినిధులను అడిగి తెలుసుకున్నారు. రణ్‌వే, టెర్మినల్ భవనం, ఎయిర్ పోర్టు ట్రాఫిక్ కంట్రోల్ సెంటర్ నిర్మాణ పనులను పరిశీలించారు. ఈ సందర్భంగా కేంద్ర మంత్రి కింజరాపు రామ్మోహన్‌నాయుడు మాట్లాడుతూ 2026 జూన్ నాటికి భోగాపురం విమానాశ్రయాన్ని పూర్తి చేసి ప్రజలకు అందుబాటులోకి తెచ్చేందుకు కృషి చేస్తున్నామని చెప్పారు. ఎయిర్ పోర్టు నిర్మాణానికి కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలతో పాటు జిల్లా యంత్రాంగం, స్థానికులు నుంచి కూడా సంపూర్ణ సహకారం అందుతోందన్నారు. గత నెలలో పరిశీలించే సమయానికి సుమారు 36% పనులు జరిగాయని, ప్రస్తుతం దాదాపు 40 శాతం వరకు పూర్తి కావస్తున్నాయని తెలిపారు. అంతర్జాతీయ స్థాయి ప్రమాణాలతో, అత్యాధునిక నమూనాతో ఈ ఎయిర్ పోర్టు నిర్మాణం జరుగుతోందన్నారు. దేశంలో పౌర విమానయాన రంగం శరవేగంగా అభివృద్ధి చెందుతోందని, పదేళ్ల క్రితం 74 ఎయిర్ పోర్టులు ఉండగా, ప్రస్తుతం 157కి పెరిగాయన్నారు. భవిష్యత్‌లో వీటి సంఖ్య 400కు చేరుతుందన్యానరు. ప్రకృతి విపత్తులను కూడా మాజీ ముఖ్యమంత్రి జగన్ మోహన్ రెడ్డి బాధ్యతా రాహిత్యంగా, రాజకీయం చేస్తున్నారన్నారు. నష్టాన్ని అంచనా వేసిన వెంటనే వరద బాధితులను ఆదుకునేందుకు కేంద్రం సిద్ధంగా ఉందని రామ్మోహన్‌నాయుడు అన్నారు. ఈ పర్యటనలో ఎంపీ కలిశెట్టి అప్పలనాయుడు, నెల్లిమర్ల శానససభ్యురాలు లోకం నాగ మాధవి, జిల్లా కలెక్టర్ బి.ఆర్.అంబేద్కర్, ఎస్పీ వకుల్ సింధాల్, జిఎంఆర్ సీఈఓ మనోమే రాయ్, సిడివో ఎం.కోటేశ్వరరావు, ఆర్డిఓ ఎం.వి. సూర్యకళ, తహశీల్దార్ సురేషష, ఇతర అధికారులు, జిఎంఆర్, ఎల్ అండ్ టి సంస్థల ప్రతినిధులు, టీడీపీ నాయకులు పాల్గొన్నారు.

## ఎమ్మెల్యే ఆదిమూలంపై తిరుపతిలో కేసు నమోదు

### బాధిత మహిళ ఫిర్యాదుపై హోటల్‌లో సిసిటివి పుటేజ్‌ల పరిశీలన - గుండెపోటుతో చెన్నైలో చికిత్స

**తిరుపతి,సెప్టెంబర్ 6ప్రభాతవార్తప్రతినిధి:** తిరుపతి జిల్లా సత్యవేడు నియోజకవర్గ ఎమ్మెల్యే కోనేటి ఆదిమూలంపై ఈస్టు పోలీసుస్టేషన్‌లో కేసు నమోదైంది. సెక్సువల్ వేధింపులకు గురిచేసి, శారీరకంగా అనుభవించి తనపై అఘాయిత్యం చేశాడని బాధిత మహిళ ఫిర్యాదుపై తిరుపతి ఈస్టు సిఐ మహేశ్వర్‌రెడ్డి క్రైమ్ నంబర్ 430/2024 కేసు నమోదు చేశారు. తిరుపతిలోని ఆ హోటల్‌లో వీరిద్దరూ పలు మార్లు రావడం, గదిని అద్దెకు తీసుకోవడం ఆ తరువాత వెలుపలకు పోవడం వంటివాటిపై ఆధారాల కోసం హోటల్‌లోని సిసిటివి పుటేజీలను ఈస్టు పోలీసులు సేకరించారు. ఈ ఆధారాలతో కేసు నమోదు చేసి తదుపరి విచారణకు చర్యలు తీసుకోనున్నారు. కాగా ఎమ్మెల్యే ఆదిమూలంను ఇప్పటికే బాధిత మహిళ తెలుగుదేశంకు చెందని నేత ఫిర్యాదుతో ఆయనను టిడిపి అధిష్టానం సస్పెండ్ చేసిన విషయం విదితమే. ఈ నేపథ్యంలో ఆయనపై అత్యాచారం కేసు నమోదు కావడంతో శుక్రవారం ఉదయం ఒక్కసారిగా తీవ్రమైన గుండెపోటుకు గురయ్యాడు. వెంటనే అతనిని కుటుంబసభ్యులు చెన్నైలోని అపోలా ఆస్పత్రికి తరలించినట్లు తెలిపారు. బాధిత మహిళ ఆరోపణలు చేసిన మేరకు తిరుపతిలో ఆ హోటల్‌ను తనిఖీచేసిన ఈస్టు డిఎస్పీ వెంకటనారాయణ, ఈస్టు సిఐ మహేశ్వరరెడ్డి తదుపరి చర్యలుకు ఉపక్రమించనున్నారు. ఇప్పటికే ఈ కేసులో ఆయనను పార్టీ సభ్యత్వంనుండి, ఎమ్మెల్యేగా కూడా రాజీనామా కోరే అవకాశాలు ఉన్నట్లు పార్టీ నేతలు చెబుతున్నారు. ఇదిలా ఉండగా బాధ్యతగల ప్రజాప్రతినిధిగా ఆదిమూలం నిర్వాకంపై తెలుగుదేశంపార్టీ శ్రేణులు మండిపడుతున్నాయి.

## వరద ప్రభావిత ప్రాంతాల్లో వ్యాధులు ప్రబలకుండా చర్యలు తీసుకోవాలి: మంత్రి పార్థసారధి

**విజయవాడ సెప్టెంబరు 6 ప్రభాతవార్త ప్రతినిధి:** విజయవాడలోని 32,52 డివిజన్లలో శుక్రవారం రాష్ట్ర గృహ నిర్మాణం,సమాచార పౌర సంబంధాల శాఖ మంత్రి కొలుసుపార్థసారధి పర్యటించి బాధితులకు ఆహారం పాలు పంపిణీ చేశారు. అలాగే ఫైర్ ఇంజిన్ నీటితో పరిసరాలను శుభ్రం చేశారు. వరద ప్రభావిత ప్రాంతాల్లో శానిటేషన్ నిరంతరం జరగాలని కాలనీలను పరిశుభ్రంగా ఉంచాలని అధికారులను ఆదేశించారు. వరద దెబ్బతిన్న ప్రాంతాల్లో అంటువ్యాధులు ప్రబలకుండా చూడాలని మందులు, ఇతర మెడికల్ కిట్లతో వైద్య బృందాలు సిద్దంగా ఉండాలని మంత్రి పార్థసారథి వైద్య అధికారులను ఆదేశించారు.



విజయవాడలో వరద సహాయక చర్యల్లో మంత్రి కొలుసుపార్థసారథి

## అంగరంగ వైభవంగా వెంకన్న బ్రహ్మోత్సవాలు

**తిరుమల,సెప్టెంబర్ 6 ప్రభాతవార్తప్రతినిధి:** దేవదేవుడు తిరుమలేశుని బ్రహ్మోత్సవాలు ఈ ఏడాది అక్టోబర్ 4వతేదీ నుండి 12వరకు అంగరంగవైభవంగా నిర్వహించనున్నామని టిటిడి ఇఒ జె.శ్యామలరావు, అదనపు ఇఒ చిరుమామిళ్ళ వెంకయ్యచౌదరి తెలిపారు. బ్రహ్మోత్సవాలు జరిగే ఆ తొమ్మిదిరోజులు నాలుగుమాఢవీధుల్లోని గ్యాలరీల్లో ఉండే ప్రతి భక్తునికి సంతృప్తికరంగా వాహనసేవల దర్శనం కల్పించడానికి ఏర్పాట్లు చేస్తామని చెప్పారు. కాలినడకన తిరుమలకు వచ్చే భక్తులకు అలిపిరి పాదాలమండపం వద్ద దివ్యదర్శనం టోకెన్లు జారీ చేసే కౌంటర్లు, గాలిగోపురం వద్ద స్కానింగ్ కౌంటర్లను త్వరలో పున:ప్రారంభించేందుకు చర్యలు తీసు కుంటున్నామన్నారు. శుక్రవారం మధ్యాహ్నం తిరుమల అన్నమయ్యభవనంలో జరిగిన "డయల్ యువర్ ఇఒ"కార్యక్రమానికి ముందు భక్తులనుద్దేశించి ఇఒ మాట్లాడారు. తిరుమలలో భక్తులకు ఆధార్‌ప్రామాణికంగా టిటిడి సేవలందించేందుకు ,కేంద్ర ప్రభుత్వం నుండి ప్రాధమికంగా అనుమతి లభించిందని శ్యామలరావు తెలిపారు. ఇందుకు సంబంధించి నోటిఫికేషన్ త్వరలో రాష్ట్రప్రభుత్వం నుండి వెలువడనుందని, తద్వారా దర్శన, వసతి ఇతర సేవలను దుర్వినియోగం చేస్తున్న దళారులను అరికట్టవచ్చని చెప్పారు. భక్తులకు లడ్డూలు పారదర్శకంగా అందించేందుకు దర్శన టోకెన్ లేని భక్తులకు ఆదార్ ఆదారంగా 2లడ్డూలు, దర్శనం చేసుకున్న భక్తులకు ఒక ఉచిత లడ్డూతోబాటు 50రూపాయలు ఎన్ని లడ్డూలు అవసరమైతే అన్ని నిల్వను బట్టి విక్రయిస్తామన్నారు. బయటి ప్రాంతాల్లో శాశ్వతంగా లడ్డూలు విక్రయాలు జరుగుతాయన్నారు. ప్రసాదాల నాణ్యత పాటించేందుకు ఆవునెయ్యి వినియోగిస్తున్నామని, అన్నప్రసాదాలు నాణ్యత పెంచామన్నారు. జూన్‌లో వారానికి 1.05లక్షల టైమ్‌స్లాట్ ఎస్ఎస్‌డి టోకెన్లు జారీచేయగా, ఇప్పుడు వారానికి 1.63లక్షల టోకెన్లు జారీచేస్తున్నామన్నారు.


nidm Resilient India - Disaster Free India

**నేషనల్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ డిజాస్టర్ మేనేజిమెంట్**
(భారత ప్రభుత్వం గృహ వ్యవహారాల మంత్రిత్వ శాఖ)

**ఖాళీల భర్తీ ప్రకటన**

విపత్తు నిర్వహణల యొక్క జాతీయ సంస్థ, దక్షిణాది క్యాంపస్, ఈ క్రింది కాంట్రాక్చుయల్ స్థానాలకు అర్హులైన అభ్యర్థులను కోరుతోంది.

| క్ర.సం. | స్థానం యొక్క పేరు | వేతన సంబంధిత బాండ్ (రూ.) |
|---|---|---|
| 1 | కన్సల్టెంట్ (IT) | 75,000/- - 1,00,000/- నెలకు |
| 2. | జూనియర్ కన్సల్టెంట్ (హాస్టల్) | 50,000/- - 65,000/- నెలకు |
| 3. | జూనియర్ కన్సల్టెంట్ (ట్రైనింగ్) | 50,000/- - 65,000/- నెలకు |

అభ్యర్థులు నియామక వివరాలు మరియు సమాచారం వెబ్‌సైట్ **https://nidm.gov.in** వద్ద పొందవచ్చును. ఆన్‌లైన్ దరఖాస్తుకు చివరి తేది: 18.09.2024, 23.59.59 గం.లు.

CBC 19107/11/0011/2425 ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్, NIDM

7-9Pg6exHMNWJQE.qxdo/p:7-9Pg6exHMNWJQE.qxd 1/1/02 7:58 AM Page 1



# మంత్రి లోకేష్ చొరవతో ఆక్వా రైతుల సమస్య పరిష్కారం

## - పసిఫిక్ మహాసముద్రం నుంచి తల్లిరొయ్యలు రప్పించేలా సరఫరా సంస్థతో చర్చలు

**మంగళగిరి,సెప్టెంబర్ 6,ప్రభాతవార్త :** దీర్ఘకాలంగా పేరుకుపోయిన సమస్యలను వేగంగా పరిష్కరిస్తూ ప్రజల మన్ననలు పొందుతున్నారు.రాష్ట్ర విద్య,ఐటి శాఖల మంత్రి యువనేత నారా లోకేష్ సమస్య ఏదైనా కావచ్చు...వ్యక్తిగతమైందైనా, సంస్థాగతమైందైనా..తన దృష్టికి వచ్చిన వేంటనే సంబంధిత విభాగాలతో మాట్లాడి పరిష్కారం చూపుతున్నారు.గత రెండేళ్ళుగా సుమారు 20వేల మంది రొయ్య రైతులు ఎదుర్కొంటున్న ఓ జటిలమైన సమస్యను తన దృష్టికి రాగానే వెంటనే పరిష్కరించి నాయకుడంటే ఇలా ఉండాలంటూ శహబాష్ అన్పించుకున్నారు. రాష్ట్రంలో ఆక్వా రైతులు రెండు రకాల రొయ్యలను ప్రధానంగా పండిస్తున్నారు.ఒకటి వనామీ రకం కాగా,రెండోది మోనోడాన్ బ్లాక్ టైగర్ రకం,ఆక్వా రైతులు తమకు అవసరమైన సీడ్‌ను కేంద్ర ప్రభుత్వ సంస్థ సిఎఎ (కోస్టర్ అక్వాకల్చర్ అథార్టి) చే గుర్తించబడిన హేచరీస్ నుంచి కొనుగోలు చేస్తారు.మన రాష్ట్రంలో రైతులకు సీడ్ సరఫరా చేసేందుకు వైష్ణవి హేచరీస్ సంస్థ గుజరాత్ లో బిఎంసి ని ఏర్పాటుచేసింది.అక్కడకు పసిఫిక్ సముద్రం నుండి పిపిఎల్ స్థాయి తల్లిరొయ్యలు దిగుమతి చేసుకొని,వాటిని స్థానిక హేచరీలకు పంపి సీడ్ ఉత్పత్తి చేసి స్థానిక రొయ్య రైతులకు మోనోడాన్ టైగర్ సీడ్ సరఫరా చేస్తున్నారు.మోనోడాన్ టైగర్ రకానికి అమెరికా,యూరప్,గల్ఫ్‌లో డిమాండ్ ఉన్న కారణంగా ఈ రకం రొయ్యల సాగుకు దక్షిణ కోస్తాలోని ప్రకాశం,బాపట్ల, నెల్లూరు,తిరుపతి జిల్లాల ఆక్వా రైతులు మొగ్గుచూపుతున్నారు.ఈ రకం రొయ్య 10కౌంట్ వరకు వచ్చే అవకాశముంది,ఈ రకం 30కౌంట్‌కి రూ.410లు ధర లభిస్తుండగా, 10కౌంట్‌కు గరిష్టంగా రూ.1000ల వరకు ధర పలుకుతుంది.ఇదిలా ఉండగా మోనోడాన్ రకం రొయ్య సీడ్‌ను సరఫరా చేసే వైష్ణవి హేచరీస్ వారు గుజరాత్ బిఎంసీలో పెంచిన తల్లి రొయ్యల నుండి సీడ్ ఉత్పత్తి చేసి స్థానిక రైతులకు సరఫరా చేయడం వల్ల సరిగా కౌంట్ రాక రైతాంగం నష్టపోతున్నారు.పసిఫిక్ మహా సముద్రం నుంచి నేరుగా తల్లిరొయ్యలను ఇక్కడకు తెప్పించి,స్థానిక హేచరీస్ ద్వారా సీడ్ తయారు చేసి ఇవ్వాలని,దీనివల్ల మంచి కౌంట్ లభిస్తుందని స్థానిక రైతులు ఎప్పటినుంచో కోరుతున్నారు.గత ప్రభుత్వం ఈ సమస్యను పట్టించుకోలేదు.ప్రకాశం జిల్లా రొయ్య రైతుల సంఘం అధ్యక్షుడు గోపినాథ్ మెయిల్ ద్వారా తమ సమస్యను మంత్రి లోకేష్ దృష్టికి తెచ్చారు.మంత్రి లోకేష్ వెంటనే స్పందించి ఫిషరీస్ అధికారులను ఈ సమస్యను పరిష్కరించాలని ఆదేశించారు.దీంతో ఫిషరీస్ కమీషనర్ సంస్థ ప్రతినిధులతో మాట్లాడి పసిఫిక్ మహా సముద్రం నుంచి తల్లిరొయ్యను తెప్పించి,స్థానికంగానే సీడ్ తయారుచేసి ఇక్కడి రైతులకు ఇచ్చేందుకు అంగీకరించారు.అంతేకాక ప్రకాశం జిల్లాలో ఇటీవల సరఫరా చేసిన సీడ్ సరిగా లేకపోవడంతో నష్టపోయామని రైతులు చెప్పడంతో మత్స్యశాఖ కమీషనర ,సంబంధిత అధికారులను అక్కడకు పంపించారు.



ఆంధ్ర క్రికెట్ అసోషియేషన్ ప్రతినిధులు, పోలీసు అధికారులతో మాట్లాడుతున్న ఆర్డిటి ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ మాంఛో ఫెర్రర్

# అనంతలో హోరాహోరీగా దులీప్ ట్రోఫీ క్రికెట్ మ్యాచ్

## - అర్థసెంచరీలో రాణించిన శ్రేయస్స్ అయ్యర్, పడిక్కిల్

దులీప్ ట్రోఫీలో భాగంగా అనంతపురంలోని ఆర్డిటి స్పోర్ట్స్ విలేజ్ ప్రధాన మైదానంలో జరుగుతున్న ఇండియా-సి, డి జట్ల మధ్య మ్యాచ్ శుక్రవారం హోరాహోరీగా సాగింది. ఇరు జట్ల బౌలర్లు పోటాపోటీగా రాణిస్తుండటంతో మూడో రోజే ఫలితం వెలువడే అవకాశం కనిపిస్తోంది. శుక్రవారం ఆట ముగిసే సమయానికి ఇండియా డీ జట్టు రెండో ఇన్నింగ్స్‌లో 49 ఓవర్లలో 8 వికెట్లు కోల్పోయి 206 పరుగులు చేసింది. ప్రస్తుతం ఆ జట్టు 202 పరుగుల ఆధిక్యంతో కొనసాగుతోంది.

**రాణించిన ఇంద్రజిత్.. ఇండియా-సికి స్వల్ప ఆధిక్యం :** ఓవర్‌నైట్ స్కోర్ 91/4తో ప్రారంభించిన ఇండియా-సిజట్టు 48.3 ఓవర్లలో 168 ఆలౌట్ అయ్యింది. రెండో రోజు కేవలం 77 పరుగులు మాత్రమే చేసి మిగతా ఆరు వికెట్లను ఇండియా సి జట్టు కోల్పోయింది. జట్టులో బాబా ఇంద్రజిత్ అర్థ సెంచరీతో ఆకట్టుకున్నాడు. 149 బంతులు ఎదుర్కొన్న బాబా ఇంద్రజిత్ 9 బౌండరీ సహాయంతో 72 పరుగులు చేశారు. వికెట్ కీపర్ అభిషేక్ పోరెల్ 34 పరుగులు మాత్రమే చేశారు. ఎక్స్‌ట్రాల రూపంలో 16 పరుగులు వచ్చాయి. ఇండియా డీ జట్లు బౌలర్లలో పేసర్ హర్షిత్ రాణా 4, అక్షర్ పటేల్ 2, సరాన్ష్ జైన్2 అర్ష్‌దీప్ సింగ్, ఆదిత్య థాకరే చెరో వికెట్ తీసుకున్నారు.

**ఇండియా జట్టు-డి జట్టు తడబాటు :** ఇండియా డీ జట్టు రెండో ఇన్నింగ్స్‌లోనూ తడబడింది. ఇండియా సిలెఫ్టార్మ్ స్పిన్నర్ మనవ్ సుతార్ 5 వికెట్లు తీసి, ఇండియా-డీను కట్టడీ చేశారు. 15 ఓవర్లలో 30 పరుగులిచ్చి 5 వికెట్లు తీసుకున్న సుతార్, పడిక్కిల్, శ్రీకర్‌భరత్, సరాన్ష్‌జైన్, అర్ష్‌దీప్‌సింగ్, రికీబుయిలను పెవిలియన్‌కు పంపారు. అతనికితోడుగా పేసర్ వైశాక్ రెండు వికెట్లు తీసి రాణించారు. దీంతో ఇండియా-డీ జట్టు ఆటముగిసే సమయానికి 8 వికెట్లు కోల్పోయి 206 పరుగులు చేసింది. క్రీజ్‌లో అక్షర్ పటేల్ 11, హర్షిత్ రాణా 0 ఉన్నారు. జట్టులో కెప్టెన్ శ్రేయస్ అయ్యర్,

దేవదత్ పడిక్కిల్ అర్థ సెంచరీలతో జట్టుకు గౌరవ ప్రదమైన స్కోర్ నందించే ప్రయత్నం చేసినా మిగతా బ్యాట్స్‌మెన్‌లు విఫలం కావడంతో డీ జట్టు భారీ స్కోర్ చేయలేకపోయింది. శ్రేయస్ అయ్యర్ కేవలం 44 బంతుల్లో 9 ఫోర్లు,

ఒక సిక్సర్ సహాయంతో 54, పడిక్కల్ 70 బంతుల్లో 8 బౌండరీల సహాయంతో 56 పరుగులు చేశారు. మరో బ్యాట్స్‌మెన్ రికీబుయా 44 (5 ఫోర్లు, ఒక సిక్సర్) పరుగులు చేశారు. ఇండియా-డి జట్టు 202 పరుగుల ఆధిక్యంలో ఉంది.

# దక్షిణ మధ్య రైల్వే అదనపు జనరల్ మేనేజర్‌గా బాధ్యతలు చేపట్టిన నీరజ్ అగర్వాల్



దక్షిణ మధ్య రైల్వే అదనపు జీఎం బాధ్యతలు చేపట్టిన నీరజ్ అగర్వాల్

**గుంతకల్లు రైల్వే, సెప్టెంబర్ 6 ప్రభాతవార్త** దక్షిణ మధ్య రైల్వే అదనపు జనరల్ మేనేజర్ (ఏజిఎం)గా నీరజ్ అగర్వాల్ బాధ్యతలు చేపట్టారు. రైల్వే జోనల్ ప్రధాన కేంద్రంలోని రైల్ నిలయంలో ఆయన గురువారం బాధ్యతలు చేపట్టారు. 1987 ఇండియన్ రైల్వే సర్వీస్ ఆఫ్ ఇంజనీర్స్ ( ఐఆర్ఎస్ఈ) బ్యాచ్‌కి చెందిన దక్షిణ మధ్య రైల్వే నిర్మాణ విభాగపు ముఖ్య పరిపాలన అధికారిగా పని చేశారు. భారతీయ రైల్వేలో తన ఉద్యోగ ప్రస్తానాన్ని పశ్చిమ రైల్వేలో నుంచి ప్రారంభించిన ఆయన భారతీయ రైల్వేలో అనేక ముఖ్యమైన పదవులను నిర్వహించారు. డెడికేట్ ఫ్రైట్ కారిడార్ కార్పోరేషన్ ఆఫ్ ఇండియా లిమిటెడ్, కె-రైడ్ (కర్ణాటక ప్రభుత్వానికి చెందిన జెవి) వంటి కంపెనీలలో సీనియర్ ఎగ్జిక్యూటివ్‌గా పని చేశారు. దక్షిణ రైల్వే, నైరుతి రైల్వే, తూర్పు మధ్య రైల్వే, దక్షిణ మధ్య రైల్వే వంటి వివిధ జోన్లలో సేవలను కొనసాగించారు. అలహాబాద్‌లోని డిఎఫ్‌సిసిఐఎల్‌కు చీఫ్ ప్రాజెక్ట్స్ మేనేజర్‌గా న్యూ ఢిల్లీలోని డిఎఫ్‌సిసిఐఎల్‌కు జనరల్ మేనేజర్‌గా, న్యూ ఢిల్లీలోని ఎంఆర్‌టిఎస్‌కు చీఫ్ ఇంజనీర్‌గా, తూర్పు మధ్య రైల్వే హాజీపూర్‌లో సీనియర్ డిప్యూటీ జనరల్ మేనేజర్‌గా, బెంగుళూరులోని కె-రైడ్‌కు డైరెక్టర్‌గా, నైరుతి రైల్వేలో చీఫ్ ప్రాజెక్ట్స్ డైరెక్టర్‌గా కీలకమైన పదవులలో ఆయన నిర్వహించారు. నీరజ్ అగర్వాల్, అమెరికాలోని ప్రఖ్యాత సంస్థలైన మాక్స్‌వెల్ స్కూల్ ఆఫ్ సిటిజన్‌షిప్ అండ్ పబ్లిక్ అఫైర్స్ సిరక్యూస్ నుంచి పబ్లిక్ పాలసీపై అంతర్జాతీయ దృక్పథంపై శిక్షణా కార్యక్రమంలో శిక్షణ పొంది విస్తారమైన పరిపాలనా చతురతను కలిగి ఉన్నారు. గుర్గామ్ ఎండిఐ నుంచి మ ఆనవ వనరులలో పనితీరు నైపుణ్యం, ఐఎస్‌బి మొహాలీ నుంచి ఎంటర్ ప్రైజ్ రిస్క్ మేనేజ్‌మెంట్, ఐపిఈ, హైదరాబాద్ నుంచి టెండర్లు, ఒప్పందాల వ్యూహాత్మక నిర్వహణ, ఖరగ్‌పూర్ ఐఐటి నుంచి శీతాకాలంలో హై స్పీడ్ రైళ్లను నడిపే అంశంపై ఐఎస్‌బి మొహాలి నుంచి వ్యూహాత్మక నిర్వహణ, బ్రిటన్‌లోని యూనివర్సిటీ ఆఫ్ మాంచెస్టర్ ద్వారా ప్రజా స్వామ్యంలో భారీ మౌలిక సదుపాయాల అభివృద్ధికి మెగా ప్రాజెక్టు నాయకత్వమిలన్, పారిస్, బార్సిలోనాలో డిఎఫ్‌సిసిఐఎల్ నుంచి ఎలక్ట్రిక్ మాడ్యూల్‌పై అంతర్జాతీయ శిక్షణ, ఐఎసిఎ వియన్నా, ఆస్ట్రియాలో యాంటీ కరప్షన్, ఎథిక్స్, కెపాసిటీ బిల్డింగ్ మొదలైన ఉత్తమ అభ్యాసాలపై కోర్సులను పూర్తి చేశారు. నీరజ్ అగర్వాల్ బ్యాచిలర్ ఆఫ్ ఇంజినీరింగ్ (సివిల్)ని రాయ్‌పూర్‌లోని ప్రభుత్వ ఇంజినీరింగ్ కళాశాల నుంచి పూర్తి చేశారు. బోపాల్‌లోని మౌలానా ఆజాద్ నేషనల్ ఇన్స్‌ట్యూట్ ఆఫ్ టెక్నాలజీ నుంచి మాస్టర్స్ ఆఫ్ టెక్నాలజీ డిగ్రీని, బెంగుళూరులోని ఇండియన్ ఇన్స్‌ట్యూట్ ఆఫ్ మేనేజ్‌మెంట్ నుంచి పబ్లిక్ పాలసీ అండ్ మేనేజ్‌మెంట్‌లో పోస్ట్ గ్రాడ్యుయేట్ ప్రోగ్రామ్‌ను కూడా పూర్తి చేశారు.

# జగనే ఒక విపత్తు : మంత్రి అనగాని సత్యప్రసాద్

**సచివాలయం,సెప్టెంబర్ 6,ప్రభాతవార్త :** రాష్ట్రానికి జగనే ఒక పెద్ద విపత్తు అని రాష్ట్ర రెవెన్యూ,రిజిస్ట్రేషన్ అండ్ స్టాంప్స్ శాఖమంత్రి అనగాని సత్యప్రసాద్ పేర్కొన్నారు.మానవ తపి ్పదం వల్లనే వరదల వల్ల పెద్దఎత్తున ఆస్తి,ప్రాణ నష్టం జరిగిన విషయం వాస్తవమని,ఆ మానవ తప్పిదానికి ప్రధాన కారణం జగన్ రెడ్డినేనని అన్నారు.ఈ మేరకు శుక్రవారం పత్రికా ప్రకటన విడుదల చేశారు.జగన్‌రెడ్డి ఐదేళ్ళ పాలనలో సాగునీటి ప్రాజెక్టులన్నీంటిని గాలికొదిలేశారన్నారు.ఈ ప్రాజెక్టులకు జగన్‌రెడ్డి తట్ట మట్టి కూడా వేయలేదన్నారు. ప్రాజెక్టుల గేట్లకు కనీసం గ్రీజు కూడా పెట్టలేదన్నారు.దాని ఫలితంగానే మ్యాన్ మేడ్ డిజాస్టర్స్ జరుగుతున్నాయని,ఆ మ్యాన్ జగన్‌రెడ్డినే అన్నారు.2019 ఆగస్టులో చంద్రబాబు ఇల్లు ముంచడానికి ప్రకాశం బ్యారేజ్‌లో నీటి ప్రవాహాన్ని అడ్డుకోని జగన్‌రెడ్డి మానవ తప్పిదానికి పాల్పడ్డారని అన్నారు.2021లో అన్నమయ్య డ్యామ్ కొట్టుకుపోయి 44మంది చనిపోయి వేలాది మంది నిరాశ్రయులవడానికి కారణం జగన్ ఇసుక మాఫియానే కారణమన్నారు.2023డిసెంబర్‌లో గుండ్లకమ్మ ప్రాజెక్టులో రెండో గేటు కొట్టుకుపోవడం,2023ఆగస్టులో పోలవరం గైడ్ బండ్ కుంగిపోవడం వంటివన్నీ జగన్ చేసిన మాన తప్పిదాలేనని మంత్రి అనగాని అన్నారు.బుడమేరుకు గండ్లు పడి విజయవాడ మునిగిపోవడానికి కూడా జగన్ రెడ్డినే కారణమన్నారు.బుడమేరు కాలువలను కబ్జా చేసి ఆక్రమణలకు పాల్పడిన వైసీపీ నేతలు,జగన్‌రెడ్డినే విజయవాడకు వచ్చిన విపత్తుకు కారణమన్నారు.బుడమేరు నుంచి వరద నీటిని కృష్ణానదికి తరలించేందుకు 2017లో టిడిపి ప్రభుత్వం 150కోట్లు ఖర్చు చేసిందని,కానీ జగన్ ప్రభుత్వం మాత్రం వచ్చిన వెంటనే పనులు ఆపేసిందని,దీనివల్లే వరదల వల్ల విజయవాడ మునిగిపోయిందన్నారు

# గుంతకల్లు-రాయ్‌చూర్ పాసింజర్ రైళ్లు రద్దు

**గుంతకల్లు రైల్వే, సెప్టెంబర్ 6 ప్రభాతవార్త** రాయలసీమ జిల్లాలైన అనంతపురం, కర్నూలు,జిల్లాల మీదుగా ప్రతిరోజు గుంతకల్లు-రాయచూర్-గుంతకల్లు మధ్య తిరిగే డెమో ప్రత్యేక పాజింసర్ రైలు సర్వీసులను రద్దు చేసినట్లు రైల్వే వర్గాలు తెలిపాయి. గుంతకల్లు నుంచి రాయచూరు వెళ్లే నెంబర్ 07799 డెమో ప్రత్యేక పాసింజర్ రైలు గురువారం నుంచి ఈ నెల 08 వరకు రద్దు చేశారు. అలాగే రాయచూరు నుంచి గుంతకల్లు వెళ్లే నెంబర్ 07800 డెమో ప్రత్యేక పాసింజర్ రైలు సర్వీసులను ఈ నెల 06 శుక్రవారం (నేటి) నుంచి ఈ నెల 09 వరకు రద్దు చేశారు.

# ముఖ్యమంత్రి సహాయ నిధికి రూ.1,50,000 విరాళం అందించిన సర్వోదయ ట్రస్టు

**విజయవాడ సెప్టెంబరు 6 ప్రభాతవార్త ప్రతినిధి:** కృష్ణా జిల్లా స్వాతంత్ర్య సమరయోధుల సంఘం విజయవాడ ఆధ్వర్యంలో గాంధీ విజ్ఞాన మందిరంలో ఏర్పాటు చేసిన సర్వోదయ ట్రస్ట్ ముఖ్యమంత్రి సహాయ నిధికి రూ.1,50,000 విరాళం అందించింది. శుక్రవారం ఎన్టీఆర్ జిల్లా కలెక్టరేట్ కార్యాలయంలో ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడును కలిసి సంబంధిత చెక్కును అందజేశారు. ఈ సందర్భంగా సర్వోదయ ట్రస్ట్ ప్రెసిడెంట్ డా.జివి మోహన్‌రాఉ కాలనీ, అజిత్ సింగ్ నగర్ వంటి ప్రాంతాల్లో స్వాతంత్ర్య సమరయోధుల సంఘం తరపున ఏర్పాటైన ట్రస్టు సభ్యులు భాధిత ప్రజలకు ఆహార పొట్లాలు అందించారని పేర్కొన్నారు.

# పశు సంవర్ధక శాఖ అధికారులతో మంత్రి అచ్చెన్నాయుడు అత్యవసర సమీక్ష



**విజయవాడ సెప్టెంబరు 6 ప్రభాతవార్త ప్రతినిధి:** వరద ప్రభావం, అధిక వర్షాల ప్రభావం, ఎక్కువగా ఉన్న ఆరు జిల్లాల్లో ప్రస్తుత పరిస్థితి జరిగిన నష్టం పై సమీక్ష, అధిక వర్షాల కారణంగా ఇప్పటి వరకు 126 పశువులు 318 గొర్రెలు, మేకలు మృతి చెందినట్లు ప్రాథమిక నివేదిక. పూర్తి స్థాయిలో నష్టం అంచనా వేయాలని అధికారులను ఆదేశించిన మంత్రి అచ్చెన్నాయుడు. విజయవాడ ముంపు ప్రాంతాల్లో పశువుల కళేబరాల తొలగింపు మరింత వేగవంతం చేసి త్వరితగతిన పూర్తి చేయాలని ఆదేశాలు.

# నిత్యావసర వస్తువులు వరద ప్రభావిత ప్రాంతాలకు చేరేలా చర్యలు : విజయవాడ కమిషనర్ ధ్యానచంద్ర



**విజయవాడ కార్పొరేషన్,సెప్టెంబరు 6,ప్రభాతవార్త** సిఎం చంద్రబాబునాయుడు ఆదేశాల మేరకు బిఆర్టీఎస్ రోడ్డులో నిత్యావసర సరుకుల పంపిణీ కోసం ఏర్పాటు చేసిన మొబైల్ డిస్ట్రిబ్యూషన్ వ్యాన్లు,ఇతర వాహనాలను విజయవాడ మున్సిపల్ కమీషనర్ ధ్యానచంద్ర శుక్రవారం ఉదయం పరిశీలించి, సిబ్బందికి ఆదేశాలు జారీ చేశారు. నిత్యావసర సరుకులైన 25 కిలోల బియ్యం,రెండు కిలోల బంగాళా దుంపలు,రెండు కిలోల పంచదార,ఫామాయిల్ ,రెండు కిలోల కందిపప్పు,ప్రతి సచివాలయం పరిధిలో వాహనాల సహాయంతో వరద ప్రభావిత ప్రాంతాల్లో ప్రజలకు చేరేలా చర్యలు తీసుకున్నారు.

# వరద బాధితులకి శ్రీచైతన్య భారీ విరాళం

## రూ. 2 కోట్లను సిఎం చంద్రబ్రాబుకి అందజేసిన డైరెక్టర్లు



**హైదరాబాద్, సెప్టెంబర్ 06, ప్రభాతవార్త:** ఆంధ్రప్రదేశ్‌లోని వరదబాధితులకి తామున్నామంటూ శ్రీచైతన్య విద్యా సంస్థలు ముందుకొచ్చి భారీ విరాళం అందించాయి. రూ. 2 కోట్లను ముఖ్యమంత్రి సహాయనిధికి అందించి తామున్నామంటూ అభయహస్తం అందించారు. రూ. 2 కోట్ల భారీ విరాళాన్ని శ్రీచైతన్య విద్యా సంస్థల డైరక్టర్లు శ్రీధర్, నాగేంద్రలు శుక్రవారం ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడికి అందజేశారు. ఏపీలో తుఫాన్ సృష్టించిన విలయంతో విజయవాడ అతలాకుతలం అయింది. ఎక్కడ చూసినా ఆర్తనాదాలు మిన్నంటుతున్నాయి. ఇలాంటి వితపత్కర పరిస్థితుల్లో మీకు మేము అండగా ఉన్నామంటూ శ్రీతన్య విద్యా సంస్థలు వరదబాధితులకి విరాళాలను అందించాయి. ఈ సందర్భంగా డైరక్టర్స్ శ్రీధర్, నాగేంద్ర మాట్లాడుతూ నాణ్యతతో కూడిన విద్యను విద్యార్థులకి అందించడమే కాకుండా ప్రకృతి వైపరీత్యాల సమయంలో సహాయం అందించడంలోనూ మేము సైతం అంటూ మరోసారి ముందుకొచ్చినట్టు తెలిపారు. ఇలాంటి దారుణమైన పరిస్థితుల నుంచి విజయవాడతోపాటు వరద ముంపుకు గురైన ప్రాంతాలు త్వరగా కోలుకోవాలని దేవుణ్ణి ప్రార్థిస్తున్నట్టు తెలిపారు. ఇప్పటికే శ్రీచైతన్య బృందం సహాయక చర్యల్లో పాల్గొంటూ వరద బాధితులకి ఆహారం పంపిణీ చేస్తున్నారని తెలిపారు.

# వరద బాధితులందరికీ రేషన్ అందేలా విధులు నిర్వహించాలి : పోలీస్ కమిషనర్ ఎస్‌వి రాజశేఖరబాబు



**విజయవాడ క్రైం,సెప్టెంబరు 6,ప్రభాతవార్త** గత ఆరు రోజులుగా విజయవాడ నగరంలో నీట మునిగిన ప్రాంతాల లోని ప్రజలందరికీ రేషన్ అందించాలని,సిఎం చంద్రబాబు నాయుడు ఆదేశాల మేరకు సంబంధిత అధికారులు ఈ రోజు వరద ప్రభావిత ప్రాంతాల్లోని భాధితులకు రేషన్ అందించే విధంగా చర్యలు తీసుకోవాలని నగర పోలీస్ కమీషనర్ ఎస్‌వి.రాజశేఖరబాబు సిబ్బందిని ఆదేశించారుఏ. సదరు డిస్ట్రిబ్యూషన్ కార్యక్రమంలో ఎటువంటి అవాంఛనీయ సంఘటనలు జరుగకుండా అన్ని ప్రదేశాలలో ఆయన అధ్వర్యంలో ప్రణాళికాబద్ధంగా పటిష్టమైన పోలీసు బందోబస్తును ఏర్పాటు చేశారు. అంతేకాక లోతట్టు ప్రాంతాల లోని ప్రజలను బోటుల ద్వారా సురక్షిత ప్రాంతాలకు తరలించారు. లోతట్టు ప్రాంతాలలోని ప్రజలకవసరమైన ఆహారం,మంచినీటి సదుపాయాలను స్వయంగా అందిస్తున్నామని ఆయన తెలిపారు.

# నేటి నుండి కాణిపాకం బ్రహ్మోత్సవాలు

**కాణిపాకం, సెప్టెంబర్ 6 ప్రభాతవార్త:** సత్య ప్రమాణాలకు నెలవైన కాణిపాకం శ్రీవరసిద్ధి వినాయకస్వామివారి దేవస్థానంలో శనివారం నుండి స్వామివారి వార్షిక బ్రహ్మోత్సవాలు ప్రారంభం కానున్నాయి. ప్రతి ఏటా ఆలయంలో 21 రోజుల పాటు స్వామివారి వార్షిక బ్రహ్మోత్సవాలు జరుగుతుంటాయి. ఇందులో భాగంగా సెప్టెంబర్ 7న వినాయకచవితి, 8న ధ్వజారోహణం, హంసవాహనసేవతో ప్రారంభమయ్యే నవరాత్రి ఉత్సవాలు 16న జరిగే ధ్వజావరోహణం కార్యక్రమంతో ముగుస్తాయి. అలాగే 17న అధికార నంది వాహనంతో ప్రారంభమయ్యే ప్రత్యేక ఉత్సవాలు 27న జరిగే తెప్పోత్సవంతో ముగియనుంది. ఈమేరకు 7న వినాయక చవితి, 8న ధ్వజారోహణం,హంసవాహనసేవ, 9న బంగారు నెమలివాహన సేవ, 10న మూషికవాహన సేవ, 11న బంగారు చిన్నశేష వాహనం, బంగారు పెద్ద శేశవాహనసేవ, 12న చిలుక వాహనం (పగలు), వృషభవాహనసేవ (రాత్రి), 13న గజవాహన(ఏనుగు)సేవ, 14న రథోత్సవం, 15న భిక్షాండి, తిరుకళ్యాణం, అశ్వవాహన సేవ, 16న ధ్వజావరోహణం, వడాయత్తుఉత్సవం, ఏకాంతసేవ జరుగనుంది. అదేవిధంగా ప్రత్యేక ఉత్సవాలలో భాగంగా 17న అధికార నందివాహనసేవ, 18న రావణ బ్రహ్మ వాహనసేవ ఉంటాయి.

# పుంగనూరు స్త్రీనిధి నిర్వహణల్లో మొత్తం గోల్‌మాల్

## - పలు సంఘాలలో లెక్కలు తేలని లక్షలు - పదిహేను సంఘాలలో అరకోటికిపైగా స్వాహా

**పుంగనూరు, సెప్టెంబరు 6 ప్రభాతవార్త :** పుంగనూరు మండల పరిధిలో స్వయంసహాయక సంఘాలకు చెందిన స్త్రీనిధి నిర్వహణలు మొత్తం గోల్‌మాల్ వ్యవహారంగా మారిపోయింది. గత నాలుగునెలలుగా ఇదే పరిస్థితి నెలకొన్నప్పటికీ, వీటిపై ఆరా తీసే అధికారి,చర్యలు తీసుకునే నాధుడు లేకపోతున్నారు. వివరాలిలా ఉన్నాయి. మండలంలో మహిళా సమాఖ్యల అధ్యర్యంలో నడుస్తున్న వందలాది సంఘాలలో ప్రతినెలా రుణజమ జరుగుతుంది. అయితే,పాతరుణాలు, జమాచెల్లింపులు,కొత్తరుణాల వ్యవహారంలో ఆరితేరిన సంఘమిత్రలను కొందరిని ఉపయోగించుకుని ఏపిఎం భారీఎత్తున నగదుస్వాహాకు పాల్పడినట్లు ఆరోపణలున్నాయి. గత ఏడాదిగా గుట్టుచప్పుడు కాకుండా నడస్తున్న ఈవ్యవహారంలో తనకు సహకరించని కొందరు సంఘమిత్రలను తొలగించేసిన ఏపిఎం రవికుమార్ తనకు సహకరించే సంఘమిత్రలతో ఎంతో చాకచక్యంగా నిధులు స్వాహాచేసారిన బాధితులు ఆరోపిస్తున్నారు.అంతే కాకుండా పనిచేసిన పుంగనూరు ప్రాంతం నుంచి బదలీపై వెళ్లిపోయి మళ్ళీ గత ప్రభుత్వంలో కాళ్ళుచేతులు పట్టుకుని ఇదే మండలానికి వచ్చిన తరువాత సంఘమిత్రలను బెదిరించి సంఘాల ద్వారా నిధులు భారీఎత్తున ఉపయోగించుకున్నట్లు వెల్లడౌతోంది. ఇటీవల సింగిరిగుంట సంఘాల తనిఖీలో వెలువడిన నిజాల ద్వారా రూ.6.5 లక్షలు నిధులు దారిమళ్ళాయిని తెలుస్తోంది. ఇలాంటి సంఘాల సభ్యులకు తెలియకుండా అక్రమమార్గంలో లాగేసినట్లు తెలుస్తోంది.

# వరద బాధితులకు 40 టన్నుల టమోటా సరఫరా

## - టమోటా మండి ఓనర్స్, ట్రాన్స్‌పోర్టు వారిని అభినందించిన ఎమ్మెల్యే పరిటాల సునీత



మాట్లాడుతున్న ఎమ్మెల్యే పరిటాల సునీత మాట్లాడుతున్న ఎమ్మెల్యే పరిటాల సునీత

**అనంతపురం, సెప్టెంబర్ 6 ప్రభాతవార్త బ్యూరో** వరద బాధితులను ఆదుకోవడంలో రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు 74 ఏళ్ల వయస్సులో కూడా నిత్య యువకుడిలా పని చేస్తున్నారని రాప్తాడు ఎమ్మెల్యే పరిటాల సునీత అన్నారు. విజయవాడ ప్రాంత వరద బాధితులను ఆదుకునేందుకు తమ వతు సాయంగా టమోటా మండి ఓనర్స్ అసోషియేషన్ వారు ముందుకొచ్చారు. అనంతపురం మార్కెట్ నుంచి 40 టన్నుల టమోటాను ప్రత్యేక వాహనాల్లో పంపే ఏర్పాట్లు చేశారు. ఈ టమోటాను విజయవాడకు రవాణా చార్జీలు లేకుండా తీసుకెళ్లేందుకు లారీ ఓనర్స్ అసోషియేషన్ వారు ముందుకొచ్చారు. శుక్రవారం రాప్తాడు ఎమ్మెల్యే పరిటాల సునీత చేతుల మీదుగా వాహనాలను విజయవాడకు పంపారు. సునీత జెండా ఊపి వాహనాలను లాంఛనంగా పంపారు. ఈ సందర్భంగా పరిటాల సునీత మాట్లాడుతూ9.. కనివిని ఎరుగని రీతిలో విజయవాడ ప్రాంతంలో వరదలు వచ్చి, వేలాది కుటుంబాలు నిరాశ్రయులయ్యారన్నారు. బాధితుల్ని ఆదుకునేందుకు టమోటా మండి ఓవనర్స్ ముందుకు రావడంపై ఆమె అభినందించారు. అలాగే రవాణా సౌకర్యం ఏర్పాటు చేసిన లారీ, ఐచర్ వాహనాల అసోషియేషన్ సభ్యుల్ని కూడా అభినందించారు. ఇంకా చాలా మ ంది వరద బాధితుల్ని ఆదుకునేందుకు ముందుకు రావాలన్నారు. వీరిని ఆదుకునేందుకు చంద్రబాబు గత ఐదు రోజులుగా అక్కడే ఉన్నారన్నారు. రాత్రి పగలు తేడా లేకుండా వరద ప్రభావిత ప్రాంతాల్లో పర్యటిస్తూ.. బాధితులను ఆదుకుంటు న్నారన్నారు. 74 ఏళ్ల వయస్సులో జేసిబిలు, ట్రాక్టర్లు ఎక్కి ఆ ప్రాంతాలకు వెళ్తున్నారన్నారు. ప్రభుత్వం ఇంత సాయం చేస్తుంటే ప్రతిపక్షాలు ఇలాంటి వరదల సమయంలో కూడా బురద రాజకీయాలు చేస్తున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. వైసీపీ నాయకులు చేస్తున్న వ్యాఖ్యలను వెనక్కు తీసుకోవాలన్నారు. గతంలో ప్రకృతి వైపరీత్యాలు సంభవించినప్పుడు మీ ముఖ్యమంత్రి క్షేత్రస్థాయికి వెళ్లకుండా విమానాల్లో పర్యటించిన విషయం మరువద్దని సూచించారు. ఇలాంటి కష్ట సమయంలో కూడా ర ఆజకీయాలు మానుకోకపోతే ప్రజలు క్షమించరని సునీత హితవు పలికారు.

# మంచినీటి సరఫరా చేసేందుకు యుద్ధప్రాతిపదికన చర్యలు

## ఎన్‌టిఆర్ జిల్లా జగ్గయ్యపేట మున్సిపల్ హెడ్‌వాటర్ వర్క్స్ యూనిట్‌ను పరిశీలిస్తున్న ఎమ్మెల్యే రాజగోపాల్, మున్సిపల్ చైర్మన్ రాఘవేంద్ర



**జగ్గయ్యపేట, సెప్టెంబర్ 6, ప్రభాతవార్త :** ఎన్‌టిఆర్ జిల్లా జగ్గయ్యపేట మున్సిపల్ పట్టణంలో పాలేటి వరద తాకిడికి గురై మంచినీటి సరఫరాకు వాటిల్లిన అవరోధాలను అధిగమించేందుకు యుద్ధప్రాతిపదికన మరమ్మతు పనులు పూర్తి చెయ్యాలని జగ్గయ్యపేట ఎంఎల్ఏ శ్రీరాం రాజగోపాల్ ఇంజనీరింగ్ సిబ్బందిని ఆదేశించారు. మున్సిపల్ చైర్మన్ రంగాపురం రాఘవేంద్రతో కలిసి శుక్రవారం మున్సిపల్ హెడ్‌వాటర్ వర్క్స్ యూనిట్‌ను ఎంఎల్ఏ రాజగోపాల్ పరిశీలించారు. నాలుగు రోజుల వ్యవధిలోనే జగ్గయ్యపేట పట్టణంలోని పాతపేట ప్రాంతానికి మంచినీటి సరఫరా పునరుద్ధరించామని, 60 హెచ్‌పి మోటార్లకు సంబంధించిన మరమ్మతు పనులు, పైపులైన్ లీకేజి పనులు పూర్తిచేసి త్వరలో పట్టణమంతటా యధావిధిగా మంచినీటి సరఫరా చేస్తామని చైర్మన్ రాఘవేంద్ర వెల్లడించారు. యుద్ధప్రాతిపదికన పనులు నిర్వర్తించాలని, సిఎం చంద్రబాబు అవిశ్రాంతంగా శ్రమిస్తున్న రీతిలో వరద బాధితులను ఆదుకోవాల్సి ఉందని ఈసందర్భంగా రాజగోపాల్ అన్నారు. కాగా కార్యక్రమంలో పట్టణ తెలుగుదేశం పార్టీ ప్రధాన కార్యదర్శి మైనేని రాధాకృష్ణ, ఎన్‌టిఆర్ జిల్లా తెలుగుదేశం పార్టీ కార్యదర్శి గట్టిడి దుర్గాప్రసాద్, డిఇఇ ఉలిసి శివకోటేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

జగ్గయ్యపేట మండలంలోని బూదవాడ గ్రామం పాలేటి వరద తాకిడికి తీవ్రంగా నష్టపోగా ఇబ్బందులు పడుతున్న ప్రజలను ఆదుకునేందుకు వారికి అవసరమైన సేవలను అందించే ప్రయత్నం చేస్తున్న ఎంఎల్ఏ రాజగోపాల్ వినూత్న సేవా కార్యక్రమాలను ఏర్పాటుచేశారు. వరద ముంపుతో ఇళ్లు మునిగిపోయి, కూలిపోయి అవస్థలు పడుతున్న కుటుంబాలు వంట చేసుకునేందుకు గ్యాస్ స్టౌవ్‌లు పనిచేయని పరిస్థితులను అధిగమించేందుకు శుక్రవారం ఉచిత ఫ్రీ గ్యాస్ స్టవ్ సర్వీస్ శిబిరాన్ని గ్రామంలో ఏర్పాటుచేశారు. జగ్గయ్యపేట హెచ్‌పి గ్యాస్ ఆథరైజ్డ్ డీలర్, అన్నపూర్ణ గ్యాస్ ఏజెన్సీ ఆధ్వర్యంలో ఈ శిబిరాన్ని నిర్వహించారు.

7-9Pg5.qxd:7-9Pg5.qxd 1/1/02 6:20 AM Page 1



# భారత్-సింగపూర్ బంధం మరింత బలోపేతం

## ద్వైపాక్షిక సంబంధాలను ఉన్నతీకరించుకున్న భారత్

**సింగపూర్, సెప్టెంబరు 6:** భారత్-సింగపూర్ బంధం మరింత బలపడనుంది. ద్వైపాక్షిక సంబంధాలను ఇరు దేశాలు తాజాగా 'సమగ్ర వ్యూహాత్మక భాగస్వామ్యం' స్థాయికి ఉన్నతీకరించుకున్నాయి. సెమీకండక్టర్లు, డిజిటల్ సాంకేతికతలు, నైపుణ్యాభివృద్ధి, ఆరోగ్య సేవల రంగాలకు సంబంధించి నాలుగు కీలక అవగాహన ఒప్పందాలను (ఎంఒయులు) కూడా కుదుర్చుకున్నాయి. సింగపూర్‌లో ప్రధానమంత్రి నరేంద్ర మోడీ పర్యటనవేళ గురువారం ఈ కీలక పరిణామాలు చోటుచేసుకున్నాయి. సింగపూర్ ప్రధాని లారెన్స్ వాంగ్, ఆ దేశాధ్యక్షుడు ధర్మన్ షణ్ముగరత్నంలతో మోడీ విడివిడిగా భేటీ అయ్యారు. పలు రంగాల్లో పరస్పర సహకారాన్ని మరింత పెంపొందించుకోవడంపై వారితో విస్తృతంగా చర్చలు జరిపారు. ఐక్యరాజ్య సమితి భద్రతా మండలిలో భారత్ శాశ్వత సభ్యత్వానికి సింగపూర్ మద్దతు ప్రకటించింది.

**అభివృద్ధి చెందుతున్న దేశాలకు స్ఫూర్తి:** ప్రగతి పథంలో సింగపూర్ ప్రస్థానాన్ని లారెన్స్ వాంగ్‌తో సమావేశంలో మోడీ కొనియాడారు. అభివృద్ధి చెందుతున్న ప్రతి దేశానికీ సింగపూర్ స్ఫూర్తిదాయకమని పేర్కొన్నారు. దేశీయంగా అనేక సొంత సింగపూర్‌లను తయారు చేసుకోవాలని భారత్ కోరుకుంటున్నట్లు చెప్పారు. ఆ దిశగా సింగపూర్‌తో కలిసి పనిచేస్తుండటం సంతోషాన్నిస్తోందన్నారు. అనుసంధానత, డిజిటలైజేషన్, ఔషధాలు- ఆరోగ్య సేవలు, అడ్వాన్స్‌డ్ మాన్యుఫ్యాక్చరింగ్, రక్షణ, భద్రత, విద్య, కృత్రిమ మేధ (ఎఐ), ఫిన్‌టెక్, శాస్త్ర సాంకేతికత తదితర రంగాల్లో ద్వైపాక్షిక సహకార స్థాయిలను మోడీ, వాంగ్ సమీక్షించారు. సింగపూర్‌ను ఢిల్లీకి కీలక భాగస్వామిగా ప్రధాని అభివర్ణించారు. భారత్‌లో ఆ దేశ పెట్టుబడులు 16వేలకోట్ల డాలర్ల వరకు ఉన్నట్లు గుర్తు చేశారు. ఇరు దేశాల మధ్య పెట్టుబడులు ప్రవాహం మరింత పెరగాల్సిన ఆవశ్యకతను నొక్కిచెప్పారు.



**భారత్‌లో పెట్టుబడులకు అపార అవకాశాలు:** సింగపూర్‌లోని పలు ప్రముఖ కంపెనీల సిఇఒలు, పలువురు వ్యాపారవేత్తలతో రౌండ్‌టేబుల్ సమావేశంలో మోడీ పాల్గొన్నారు. భారత్‌లో విమానయానం, ఇంధనం, మౌలిక వసతులు, నైపుణ్యాభివృద్ధి తదితర రంగాల్లో పెట్టుబడులకు అపార అవకాశాలు ఉన్నాయని వారితో అన్నారు. వాటిని అందిపుచ్చుకోవాలని పిలుపునిచ్చారు. విమానయాన రంగంలో దేశీయంగా ట్రాఫిక్ రద్దీ పెరుగుతోందని.. భవిష్యత్ అవసరాలను తీర్చేందుకు భారత్‌కు 100కుపైగా కొత్త విమానాశ్రయాలు, మరిన్ని విమానయాన సంస్థలు అవసరమని తెలిపారు. వచ్చే కొన్నేళ్లలో భారత్‌లో రూ.5లక్షల కోట్లకుపైగా పెట్టుబడులు పెడతామని సింగపూర్ కంపెనీలు తాజాగా హామీ ఇవ్వడం విశేషం.

**తిరువళ్లువర్ సాంస్కృతిక కేంద్రాన్ని ఏర్పాటు చేస్తాం**
సింగపూర్‌తో సాంస్కృతిక సంబంధాలను పెంపొందించుకోవడం కోసం ఆ దేశంలో తిరువళ్లువర్ సాంస్కృతిక కేంద్రాన్ని భారత్ ఏర్పాటు చేయనున్నట్లు మోడీ ప్రకటించారు. ఈ తరహా కేంద్రం ప్రపంచంలో ఇదే మొట్టమొదటిది అవుతుందని తెలిపారు. వాణిజ్యం, పెట్టుబడుల రంగాల్లో ద్వైపాక్షిక సంబంధాలను మరింత బలోపేతం చేసుకునేందుకు సింగపూర్‌లో 'ఇన్వెస్ట్ ఇండియా' కార్యాలయాన్ని స్థాపిస్తామని కూడా ప్రధాని చెప్పారు.



# వినేశ్‌ఫొగట్, పునియాకు కాంగ్రెస్ తీర్థం

## ఖర్గే సమక్షంలో చేరిక

**న్యూఢిల్లీ, సెప్టెంబరు 6:** అసెంబ్లీ ఎన్నికలు దగ్గరపడుతున్న హర్యానాలో రాజకీయ వేడి పెరిగింది. కాంగ్రెస్ పార్టీలో చేరికలు కూడా పెరిగాయి. ప్రముఖ రెజ్లర్లు వినేశ్‌ఫొగట్, భజరంగ్‌పునియాలు కాంగ్రెస్ పార్టీలో చేరుతున్నట్లు ప్రకటించారు. ఇద్దరూ ఒలింపిక్‌క్రీడాకారులే. గత ఏడాది రెజ్లింగ్ సమాఖ్య చీఫ్ బ్రిజ్‌భూషణ్ శరణ్‌సింగ్‌కు వ్యతిరేకంగా లేవనెత్తిన నిరసనల్లో వీరు కీలకంగా వ్యవహరించారు. శుక్రవారం సీనియర్ కాంగ్రెస్‌నాయకుడు, లోక్‌సభ ప్రతిపక్ష నేత రాహుల్ గాంధీని కలిసి తమ అభిమతాన్ని స్పష్టంచేసారు. 30ఏళ్ల ఈ కీలక రెజర్లరు ఫొగ్, పూనియాలు కాంగ్రెస్ అధ్యక్షుడు మల్లిఖార్జున్ ఖర్గేను ఆయన నివాసంలో కలిసి పార్టీలో చేరుతున్నట్లు ప్రకటించారు. చక్‌దే ఇండియా, చక్‌దే హర్యానా మా ప్రతిభ కగలిగిన ఛాంపియన్లు వినేశ్ ఫొగట్; భజరంగ్‌పూనియాలను కలిసాను. ప్రపంచంలోనే భారత్‌ను గర్వకారణంగా నిలిపిన వీరిని పార్టీలోకి ఆహ్వానిస్తున్నాం అంటూ ఎఐసిసి అధ్యక్షుడు మల్లిఖార్జునఖర్గే సోషల్ మీడియాలో పోస్టుచేసారు.

**రైల్వే ఉద్యోగానికి రాజీనామా:** కాంగ్రెస్ పార్టీలో చేరడానికి కొన్ని గంటలముందే వినేష్ ఫొగట్ తన రైల్వే ఉద్యోగానికి రాజీనామాచేసారు. ఉత్తరరైల్వేలో ఆఫీసర్ ఆన్ స్పెషల్ డ్యూటీ పోస్టుకు వ్యక్తిగత కారణాలను చూపిస్తూరాజీనామాచేసారు. తన రాజీనామా పత్రాన్ని సోషల్ మీడియాలోపోస్టుచేసారు. రైల్వేలకు సేవలందించడం తనకు జీవితంలో గుర్తుండిపోతుందని ప్రస్తుతపరిస్థితుల్లో తన జీవితాన్ని రైల్వే సేవలనుంచి వేరుచేసుకోవాలని భావిస్తూ రాజీనామా పత్రాన్ని సంబంధిత అధికారులకు పంపిస్తున్నట్లు తెలిపారు. 50 కిలోల విభాగంలో ఫైనల్స్‌వరకూ వెళ్లిన ఫొగట్ బరువు కారణంగా అనర్హత వేటుకు గురయిన సంగతి తెలిసిందే. తీవ్రమన స్థాపానికి గురయిన ఫొగట్ రెజ్లింగ్‌కు రిటైర్మెంట్‌కూడానరపకటించింది. గత వారంలోనే ఆమె హర్యానా పంజాబ్ శంభు సరిహద్దుల్లోకి వచ్చిన తర్వాత ఆమె రైతులకు సైతం తన మద్దతును తెలిపింది. హర్యానా బిడ్డగా తాను రైతులకు మద్దతునిస్తానని ఆమె ప్రకటించింది. రైతుల ఆందోళన 200 రోజులకు చేరిం దని, మీహక్కులు నెరవేరాలని, మీ లక్ష్యం సిద్ధించాలని తాను ఆ దేవుడిని ప్రార్థిస్తున్నానని అన్నారు. మనం కూడా భారత పౌరులమేనని మనవాణి వినిపించడం రాజకీయంకాదని, ప్రభుత్వాలు రైతుల గోస పట్టించుకోవాలని కోరారు.

**కాంగ్రెస్‌కు మంచి బూస్ట్**
అంతర్జాతీయంగా పేరుపొందిన రెజ్లర్లు భజరంగ్ పూనియా, వినేశ్ ఫొగట్‌లు కాంగ్రెస్ పార్టీలో చేరడం ఆ పార్టీకి బూస్ట్ ఇచ్చినట్లయిందని నేతలు చెపుతున్నారు. రైతుల మద్దతు కూడా పొందుతామని హర్యానా బ్లాక్‌లో కాంగ్రెస్ భావిస్తోంది. 2014నుంచి హర్యానాలో ఉన్న బిజెపిని గద్దెదించేందుకు రైతుల మద్దతు ఎంతో మేలుచేస్తుందని కాంగ్రెస్ భావిస్తోంది. అలాగే ఇండియా కూటమి మిత్ర పక్షం ఆప్‌తో కూడా చర్చలు జరిపేందుకు మరింత మార్గం ఏర్పడుతుందన్నారు. ఆప్ పది స్థానాలు కావాలని కోరుతుంటే కాంగ్రెస్ పార్టీకే వలం ఐదు సీట్లుమాత్రమే ఇస్తామని చెపుతోంది. సార్వత్రిక ఎన్నికల్లో ఐదు లోక్‌సభ స్థానాలు గెలుచుకున్న తర్వాత కాంగ్రెస్‌పార్టీకి హర్యానాలో అధికారం ఖాయం అన్న ధీమా పెరిగింది.

### పొగట్, పునియా రాజీనామాలకు రైల్వేలు బ్రేక్

కాంగ్రెస్‌లో చేరిన ఒలింపిక్స్ రెజర్లు రాజీనామాలకు రైల్వేలు మెలికపెట్టాయి. వారి రాజీనామాలను ఇప్పటివరకూ ఆమోదించలేదని, కనీసం పరిశీలనలోకి కూడా తీసుకోలేదని చెపుతున్న రైల్వే అధికారులు వినేష్‌ఫొగట్, భజరంగ్‌పూనియాల రాజీనామాలు ఆమోదించేంతవరకూ వారు ఎన్నికల్లో పోటీచేయడానికి అర్హులుకాదని చెపుతున్నారు. దీనితో రాజకీయాల్లోకి రావాలన్న పూనియా, ఫొగట్‌ల లక్ష్యానికి రైల్వేలు బ్రేకులు వేసినట్లయింది. ఇప్పటివరకూ వారి రాజీనామాలు ఆమోదించలేదని, అలాంటప్పుడు ఎన్నికల్లో పోటీ ప్రసక్తి రాదని అధికారులు స్వయంగా కొందరు వెల్లడించారు.


# కుటుంబ పెద్ద మహిళకు సాలీనా రూ.18 వేలు

## డిగ్రీ నిరుద్యోగులకు ప్రయాణభత్యంగా మూడువేలు

## యేడాదికి మహిళలకు రెండు ఉచిత సిలిండర్లు

## జమ్ముకాశ్మీర్‌లో బిజెపి ఎన్నికల మేనిఫెస్టో

**శ్రీనగర్, సెప్టెంబరు 6:** జమ్ముకాశ్మీర్ అసెంబ్లీ ఎన్నికలకుగాను భారతీయ జనతాపార్టీ తన ఎన్నికల మేనిఫెస్టోను విడుదలచేసింది. కేంద్ర హోంమంత్రి అమిత్‌షా శుక్రవారం జమ్ములో ఈమేని ఫెస్టోను విడుదల చేసారు. అభివృద్ధి, భద్రత ఆర్థికవృద్ధి తమ ప్రాధాన్యతాంశాలని మేనిఫెస్టోలో బిజెపి స్పష్టంచేసింది. జమ్ము కాశ్మీర్‌లో సుస్థిరత ప్రగతికి బిజెపి కట్టుబడి ఉంటుందని వెల్లడించింది. కుటుంబ పెద్ద అయిన మహిళలకు ఏటా 18 వేల రూపాయలు ఇచ్చేందుకు మా సమ్మాన్‌యోజన అనేపథకం తీసుకువస్తామని బిజెపి హామీ ఇచ్చింది. ఉజ్వల స్కీమ్ కింద ఏటా రెండు సిలిండర్లు ఉచితంగా ఇస్తామని తెలిపింది. ప్రగతి శిక్షా యోజన కింద కళాశాల విద్యార్థులకు ట్రావెల్ అలవన్స్‌గా ఏటా 3వేల రూపాయలు ఇస్తామని హామీ ఇచ్చింది. పండిట్‌ప్రేమ్‌నాథ్ డోగ్రా రోజ్‌గార్ యోజన కింద జమ్ముకాశ్మీర్‌లో ఐదు లక్షల ఉపాధి అవకాశాలు కల్పిస్తామని ప్రకటించింది. మారుమూల ప్రాంతాల్లోని విద్యార్థులకు ట్యాబ్‌లు, లాప్‌టాప్‌లు ఇస్తామని వాగ్దానంచేసింది. ఈసందర్భంగా కేంద్ర హోంమంత్రి అమిత్‌షా మాట్లాడుతూ 370వ అధికరణం రద్దు చరిత్రాత్మక నిర్ణయమని అన్నారు. జమ్ముకాశ్మీర్‌లో శాంతి, ప్రగతి సామాజిక న్యాయం సుసాధ్యమైందని చెప్పారు. కాంగ్రెస్ పార్టీ మౌనంగా నేషనల్ కాన్ఫరెన్స్ అజెండాను సమర్థించిందని విమర్శించారు. మౌనం వల్ల లాభంలేదని, నేషనల్ కాన్ఫరెన్స్ అజెండాను అంగీకరిస్తున్నారా లేదా అనేది రాహుల్‌గాంధీ దేశ ప్రజలు, జమ్ముకాశ్మీర్ ప్రజలకు వివరణ ఇవ్వాలన్నారు. 370 అధికరణం అనేది గతచరిత్ర అని ఎట్టిపరిస్థితుల్లోను పునరుద్ధరణ జరగదని చెప్పారు. అధికరణం 370 కారణంగానే జమ్ముకాశ్మీర్‌యువకులు హింసవైపు మళ్లారని ఆయన గుర్తుచేసారు. బిజెపికి జమ్ముకాశ్మీర్‌తో చారిత్రక బంధం ఉందన్నారు. పండిట్‌ప్రేమ్‌నాథ్ డోగ్రా శ్యామ్‌ప్రసాద్ ముఖర్జీ వంటి ప్రముఖులుచేసిన కృషిని గుర్తుచేసారు. స్వాతంత్ర్యం వచ్చిన ప్పటినుంచి జమ్ముకాశ్మీర్ అంశం మా పార్టీకి కీలకంగా ఉంది. ఈ ప్రాంతాన్ని ఇండియాతో కలిపి ఉంచేందుకు మేం నిరంతరం ప్రయత్ని స్తున్నామని కశ్మీర్ భారత అంతర్భాగమని ఎప్పటికీ భారత్‌లో అంతర్భాగంగానే కొనసాగుతుందని, కాశ్మీర్ భారత అభివృద్ధిలో భాగంగా ఉంటుందని, అందుకు బిజెపి ధృడసంకల్పంతో ఉందన్నారు.





## 30యేళ్ల కిందట రూ.20 లంచం తీసుకున్నాడని అరెస్ట్ వారెంట్!

**పాట్నా, సెప్టెంబరు 6:** 34 యేళ్ల కిందట రూ.20 లంచం తీసుకున్నాడనే కేసులో ఓ కానిస్టేబుల్‌పై కోర్టు తాజాగా అరెస్ట్ వారెంట్ జారి చేసిన అరుదైన ఘటన బీహార్‌లో చోటుచేసుకుంది. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం 1990లో బీహార్‌లోని సహర్సా రైల్వేస్టేషన్‌లో అప్పటి కానిస్టేబుల్ సురేశ్ ప్రసాద్ సింగ్ విధులు నిర్వర్తించేవాడు. 1990 మే 6న స్టేషన్ ప్లాట్‌ఫారమ్‌పై కూరగాయల మూటను తీసుకువెళుతున్న సీతాదేవి అనే మహిళను ఆపి, రూ.20 లంచం ఇవ్వాలని సురేశ్ ప్రసాద్ డిమాండ్ చేశాడు. ఆమె అతడికి డబ్బులు ఇస్తున్న సమయంలో అప్పటి రైల్వేస్టేషన్ ఇన్‌ఛార్జి కానిస్టేబుల్‌ను రెడ్‌హ్యాండెడ్‌గా పట్టుకుని పోలీసులకు అప్పగించడంతో అతడిని అరెస్ట్ చేశారు. అయితే 1999లో ఆ కానిస్టేబుల్ బెయిల్ తీసుకుని పరారయ్యాడు. దీంతో అతడికి బెయిల్ రద్దు చేసి, అరెస్ట్ వారెంట్ జారీ చేశారు. నిందితుడు తప్పుడు చిరునామా, వివరాలు ఇవ్వడంతో అతడి ఆచూకీ పోలీసులకు దొరకలేదు. మాజీ కానిస్టేబుల్‌ను అప్పటి నుంచి పోలీసులు అదుపులోకి తీసుకోకపోవడంతో ఈ కేసులో నిందితుడిని అరెస్టు చేసి, కోర్టు ముందు హాజరు పరచాలని ముప్పైనాలుగు యేళ్ల తర్వాత స్పెషల్ విజిలెన్స్ జడ్జి సుదేష్ శ్రీవాస్తవ డైరెక్టర్ జనరల్ ఆఫ్ పోలీస్‌ని ఆదేశించారు. పోలీసు శాఖలో అవినీతి, దుష్ప్రవర్తనకు సంబంధించి దీర్ఘకాలంగా పెండింగ్‌లో ఉన్న కేసులను పరిష్కరిస్తున్న సమయంలో తాజాగా ఈ కేసుపై కోర్టు దృష్టి సారించినట్లుగా అధికారులు పేర్కొన్నారు.

# స్వతంత్ర అభ్యర్థిగా సావిత్రి జిందాల్!

**న్యూఢిల్లీ, సెప్టెంబరు 6:** భారత సంపన్న మహిళ సావిత్రి జిందాల్ హర్యానా ఎన్నికల్లో స్వతంత్ర అభ్యర్థిగా బరిలోకి దిగాలని నిర్ణయించినట్లు తెలుస్తోంది. కొన్నాళ్లక్రితం వరకు ఆమె బిజెపి టికెట్‌తో హిస్సార్ నుంచి బరిలోకి దిగుతారని భావించారు. కానీ ఇటీవలే కమలం పార్టీ 67 మంది అభ్యర్థులతో ఓ జాబితాను విడుదల చేసింది. అందులో హిస్సార్ నియోజకవర్గం ఉన్నా, సావిత్రికి ఆ పార్టీ టికెట్ ఇవ్వలేదు. ఆ అసెంబ్లీ నియోజకవర్గ టికెట్‌ను రాష్ట్ర ఆరోగ్యశాఖ మంత్రి కమల్‌గుప్తాకు కేటాయించింది. ఆయన గత రెండుసార్లుగా అక్కడి నుంచి పోటీ చేసి విజయం సాధించారు. బిజెపి ప్రకటన తర్వాత ఆమె జిందాల్ చౌక్‌కు చేరుకోగా భారీ సంఖ్యలో అభిమానులు తరలివచ్చారు. ఈ నేపథ్యంలో ఆమె విలేకరులతో మాట్లాడుతూ హిస్సార్ నా ఇల్లు. అక్కడి ప్రజల గోడును వినాల్సిన బాధ్యత నాపై ఉంది అని పేర్కొన్నారు. తాను బిజెపిలో చేరలేదని, కాంగ్రెస్‌ను వీడలేదని నర్మగర్భంగా వ్యాఖ్యానించారు. తన కుమారుడు, కురుక్షేత్ర ఎంపి నవీన్ జిందాల్ ఆధ్వర్యంలో కురుక్షేత్రలో జరుగుతున్న బిజెపి సభ్యత్వ నమోదులో తాను పాల్గొనలేదని వెల్లడించారు. తాను బిజెపి సీనియర్ నాయకత్వం తీసుకొన్న నిర్ణయంతో ఆగ్రహంగా లేనని పేర్కొన్నారు. ఇదే తన చివరి ఎన్నికలని ఆమె ప్రకటించారు. బిజెపి హయాంలో చాలా పనులు చేసినా ఇంకొన్ని మిగిలే ఉన్నాయని వెల్లడించారు. ఈసారి విజయం సాధిస్తే పెండింగ్‌లో ఉన్న పనులు మొత్తం పూర్తిచేస్తానని హామీ ఇచ్చారు. బిజెపి టికెట్ ఇచ్చిన కమల్‌గుప్తాకు స్థానికంగా వ్యతిరేకత వ్యక్తమవుతోంది. పార్టీ నిర్ణయానికి వ్యతిరేకంగా జిల్లా కార్యదర్శి తరుణ్‌జైన్ నిరసన వ్యక్తం చేశారు. తన ఇంట్లో సమావేశం నిర్వహించి పార్టీకి రాజీనామా చేశారు. ఈసారి నియోజకవర్గ ప్రజలు ఆయన డిపాజిట్ గల్లంతు చేస్తారని పేర్కొన్నారు. ప్రముఖ పారిశ్రామిక కుటుంబానికి చెందిన సావిత్రి జిందాల్ ఆస్తిమొత్తం ఆగస్టు 21 నాటికి 39.5 బిలియన్ డాలర్లు. వీరి కుటుంబానికి పలు రంగాల్లో భారీ పరిశ్రమలు ఉన్నాయి. ఈమె కుమారుడు నవీన్ జిందాల్ ప్రస్తుతం బిజెపి ఎంపిగా ఉన్నారు.



# కర్ణాటకలో 'కొవిడ్' స్కాం కలకలం.. కీలక పత్రాలు గల్లంతు!



**బెంగళూరు, సెప్టెంబరు 6:** కర్ణాటకలో మరో కుంభకోణం కలకలం సృష్టిస్తోంది. కొవిడ్ సమయంలో కోట్లాది రూపాయల మేర అవకతవకలు జరిగినట్లు తాజా నివేదికలో వెల్లడైంది. జస్టిస్ జాన్ మైఖెల్ కమిటీ ఈ నివేదికను రాష్ట్ర ప్రభుత్వానికి సమర్పించింది. కొన్ని కీలక పత్రాలు కనిపించకుండా పోయినట్లు ఆ కమిటీ గుర్తించింది. దీనిపై కేబినెట్‌లో చర్చించిన సిద్ధరామయ్య ప్రభుత్వం బిజెపి హయాంలో చోటు చేసుకున్న ఈ అక్రమాలపై చర్యలకు సిద్ధమవుతోంది. సిఎం సిద్ధరామయ్య ప్రభుత్వాన్ని ముడా స్కామ్ ఇబ్బందిపెడుతోంది. ఆయన భార్య పార్వతమ్మ పేరిట మైసూర్ ప్రాంతంలో ఉన్న భూములను గతంలో అభివృద్ధి పనుల కోసం ముడా సేకరించింది. పరిహారంగా ఆమెకు మైసూరు, విజయనగరంలో స్థలాలు కేటాయించింది. సిఎం మౌఖిక ఆదేశాలతో మైసూరు నగరాభివృద్ధి సంస్థ అధికారులు ఆమెకు ఖరీదైన ప్రాంతంలో విలువైన స్థలాలు కట్టబెట్టారని బిజెపి ఆరోపించింది. ఈ తరుణంలో బిజెపి నేత, మాజీ ముఖ్యమంత్రి యడియూరప్ప హయాంలో చోటుచేసుకున్న అవకతవకలపై తాజా నివేదిక వెలువడింది. కేబినెట్ సమావేశంలో ఈ నివేదికపై చర్చించిన సిద్ధరామయ్య కొన్ని కీలక విషయాలను గుర్తించారని సంబంధిత వర్గాలు వెల్లడించాయి. వందల కోట్లు దుర్వినియోగం, కొన్ని కీలక పత్రాలు మిస్ అయ్యాయని కమిటీ గుర్తించిందని సిద్దా ఆ సమావేశంలో ప్రస్తావించినట్లు సమాచారం. అలాగే కొవిడ్ సమయంలో రాష్ట్రం వెచ్చించిన సొమ్ము మొత్తం విలువ రూ.13 వేల కోట్లు. కానీ దానిని అధికారికంగా ఎక్కడా వెల్లడించలేదు. అందులో రూ.1,000 కోట్లు స్వాహా అయినట్లు తెలుస్తోంది. ఇప్పుడు ఇచ్చిన ప్రాథమిక నివేదికకు రానున్న ఆరునెలల్లో తుదిరూపు ఇవ్వనున్నారు. ముడా స్కామ్ వచ్చిన తరుణంలోనే కొవిడ్ కుంభకోణం నివేదిక వచ్చిన తరువాత మీడియా అడిగిన ప్రశ్నపై న్యాయశాఖ మంత్రి హెచ్‌కె పాటిల్ అసహనం వ్యక్తం చేశారు. ముడా వ్యవహారంపై విమర్శలు రాబట్టి రెండు నెలలు కూడా కావడం లేదు. జస్టిస్ జాన్ మైఖెల్ కమిటీని ఏడాదిక్రితం ఏర్పాటు చేశారు. అసలు రెండింటిని ఎలా పోలుస్తారు. ఇది దురదృష్టకరం అని వ్యాఖ్యానించారు.

## కెన్యాలో భారీ అగ్నిప్రమాదం..

# స్కూల్ హాస్టల్‌లో అగ్నికీలలకు 17 మంది విద్యార్థులు సజీవదహనం



**నైరోబి, సెప్టెంబరు 6:** కెన్యాలోని నైరోబీలో నైరీ కౌంటీ పట్టణంలో ఓ పాఠశాల హాస్టల్‌లో భారీ అగ్నిప్రమాదం జరిగింది. ఈ విషాద ఘటనలో 17మంది విద్యార్థులు సజీవదహనం కాగా మరో 13 మంది తీవ్రంగా గాయపడ్డారు. హాస్టల్ భవనంలో ఆకస్మాత్తుగా చెలరేగిన మంటలు భవనం మొత్తాన్ని చుట్టుముట్టడంతో ఈ పెనువిషాదం చోటుచేసుకుంది. హిల్‌సైడ్ ఎండరాషా ప్రైమరీ పాఠశాల హాస్టల్ భవనంలో గురువారం అర్థరాత్రి భారీ అగ్నిప్రమాదం సంభవించిందని అధికారులు తెలిపారు. సమాచారం అందుకున్న పోలీసులు, అగ్నిమాపక సిబ్బంది ఘటనాస్థలానికి చేరుకుని మంటలను ఆర్పివేశారు. అలాగే తీవ్రంగా గాయపడిన వారిని ఆస్పత్రికి తరలించారు. ఈ అగ్నిప్రమా దానికి గల కారణాలపై దర్యాప్తు చేస్తున్నామని పోలీసులు తెలిపారు. అగ్నిప్రమాదానికి షార్ట్‌సర్క్యూట్ కారణమని ప్రాథమిక విచారణలో చెబుతున్నా, పాఠశాల యాజమాన్యం, హాస్టల్ సిబ్బంది నిర్లక్ష్యంగా వ్యవహరిస్తే కఠిన చర్యలు తీకుంటామని అన్నారు. ఈ అగ్రిప్రమాదంపై దర్యాప్తు నివేది కను కోరిన కెన్యా ప్రభుత్వం, ప్రమాదంపై సమగ్ర విచారణకు ఆదేశించింది. మరోవైపు ఈ అగ్నిప్రమాదంలో హాస్టల్ మొత్తం బూడిద కాగా, మృతులు, క్షతగాత్రుల కుటుంబాలు దిక్కుతోచని స్థితిలో ఉన్నాయి. ఈ ప్రమాదం దేశవ్యాప్తంగా సంచలనం సృష్టించింది.

**2017 నాటి ప్రమాదం:** నిజానికి కెన్యాలోని ఏదైనా బోర్డింగ్ స్కూల్‌లో ఇంత భారీ అగ్నిప్రమాదం జరగడం మాములు విషయం కాదు. విద్యార్థులు చాలా సంవత్సరాలు బోర్డింగ్ పాఠశాలల్లో ఉంటారు. ఇలాంటి సమయాల్లో ప్రమాదాలు జరగడం అంటే ఆలోచించాల్సిన విషయమని నిపుణలు అంటున్నారు. 2017లో నైరోబీలోని ఒక ఉన్నత పాఠశాలలో ఇదే విధమైన అగ్నిప్రమాదం జరిగింది. అప్పుడు 10 మంది విద్యార్థులు సజీవదహనమయ్యారు. తాజాగా జరిగిన ప్రమాదం అప్పటి ప్రమాద జ్ఞాపకాలను గుర్తు చేస్తుంది.

# అమ్మా.. నాకు డబ్బు వద్దు: చెదిరిన కూతురి కల..

## కన్నీరు పెట్టిస్తోన్న కోలకతా డాక్టర్ తల్లి పోస్టు

**కోల్‌కతా, సెప్టెంబరు 6:** తమకు పుట్టిన ఆడపిల్లను మహాలక్ష్మీ అనుకుంది ఆ కుటుంబం అమ్మాయికి ఖర్చు ఎందుకు అనే ఆలోచన లేకుండా నచ్చిన చదువు చదివించారు. ఒకవైపు ఉన్నత విద్యనభ్యసిస్తూ మరోవైపు వైద్యసేవలు అందిస్తోన్న ఆ బిడ్డను చూసి మురిసిపోయింది ఆ తల్లి. పేదలకు సేవ చేయాలన్న తన కూతురి ఆరాటానికి ఉప్పొంగిపోయింది ఆ తల్లి. కానీ ఓ మృగాడి కామవాంఛకు ఆమె కలలన్నీ చెదిరిపోయాయి. పోలీసుల దర్యాప్తు విపక్షాల విమర్శలు దేశమంతా ఆందోళనలు వీటన్నింటి మధ్య బెంగాల్ డాక్టర్ తల్లి వేదనంతా వెళ్లగక్కింది. ఒక లేఖ రూపంలో తన కుమార్తె గురించి వెల్లడించింది. ఉపాధ్యాయ దినోత్సవం సందర్భంగా ఆ తల్లి రాసిన లేఖ ఇప్పుడు వైరల్‌గా మారింది. మమ్మల్ని ఒంటరిని చేసి, మధ్యలో వదిలేసి వెళ్లిపోయిన ఆ డాక్టర్ తల్లిని నేను. ఈ టీచర్స్ డే సందర్భంగా నా కుమార్తె తరఫున ఉపాధ్యాయులందరికీ సెల్యూట్ చేస్తున్నాను. చిన్నప్పటి నుంచి నా బిడ్డది ఒకటే కల. డాక్టర్ కావాలని ఆరాటపడేది. తనలో ఆ స్ఫూర్తిని నింపింది మీరే. మీలాంటి గొప్ప టీచర్లు తనకు తారసపడటంవల్లే తన కలను నెరవేర్చుకోగలిగింది అంటూ ఉపాధ్యాయులకు వందనాలు చెల్లించుకున్నారు ఆ తల్లి. అలాగే ఓ సందర్భంలో తన కుమార్తెతో జరిపిన సంభాషణను పంచుకున్నారు. అమ్మా నాకు డబ్బు వద్దు. నా పేరు ముందు చాలా డిగ్రీలుండాలి. సాధ్యమైనంత ఎక్కువమంది రోగులకు వైద్యం అందించాలి అంటూ నాతో చెప్పేది. ఆ ఘోరం జరిగిన రోజు కూడా ఇంటి నుంచి ఆసుపత్రికి వెళ్లి ఎంతో మంది రోగులకు సహాయం చేసింది. కానీ ఆమె విధుల్లో ఉండగానే హత్య చేశారు. ఆమె కలలను గొంతునొక్కి చిదిమేశారు. నా బిడ్డకు న్యాయం కావాలి అంటూ ఆ తల్లి చేసిన అభ్యర్థనతో ప్రతి హృదయం చెమ్మగిల్లుతోంది. ఇదిలా ఉంటే వైద్యురాలిపై హత్యాచార ఘటనకు కోల్‌కతాలో జరిగిన ఆందోళనల్లో బాధితురాలి తల్లిదండ్రులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా మృతురాలి తండ్రి మాట్లాడుతూ ప్రజలకు వాస్తవాలు తెలియనీయకుండా కేసును అణగదొక్కేందుకు పోలీసులు మొదటి నుంచీ ప్రయత్నించారు. మృతదేహాన్ని చూసేందుకు కూడా మమ్మల్ని అనుమతించలేదు. పోస్టుమార్టం పూర్తయ్యేంతవరకు పోలీస్‌స్టేషన్‌లోనే వెయిట్ చేయించారు. ఆ తర్వాత మృతదేహాన్ని మాకు అప్పగిస్తుండగా ఓ సీనియర్ పోలీస్ అధికారి మా వద్దకు వచ్చి డబ్బులు ఆఫర్ చేశారు. మేం దాన్ని తిరస్కరించాం అని వెల్లడించారు. ఈ నేపథ్యంలోనే ఈ లేఖవచ్చింది.






## బిజెడి ఎంపి సుజిత్‌కుమార్ రాజీనామా

### వెనువెంటనే బిజెపిలో చేరిక

**భువనేశ్వర్, సెప్టెంబరు 6:** ఒడిశాలోని బిజు జనతాదళ్ రాజ్యసభ సభ్యుడు సీనియర్ బిజెడి నాయకుడు సుజిత్‌కుమార్ తన ఎంపి సభ్యత్వానికి రాజీనామాచేసారు. రాజ్యసభ ఛైర్మన్ జగదీప్‌ధన్‌కడ్ ఆయన రాజీనామాను ఆమోదించారు. రాజీనామా చేసిన తర్వాత వెంటనే సుజిత్‌కుమార్ ఢిల్లీలోని పార్టీ కేంద్ర కార్యాలయంలో బిజెపిలో చేరారు. కేంద్ర విద్యామంత్రి ధర్మేంద్రప్రధాన్ ఇతర పార్టీ సీనియర్ల సమక్షంలో ఆయన కాషాయ తీర్థం తీసుకున్నారు. అయితే బిజెడి అధ్యక్షుడు నవీన్ పట్నాయక్ సుజిత్ కుమార్‌ను పార్టీనుంచి బహిష్కరించారు. అంతకుముందు మమతా మొహంతా కూడా ఇదే విధంగా రాజీనా మాచేసారు. అయితే బిజెపి టికెట్‌పై ఇటీవల ముగిసిన ఉపఎన్నికల్లో మళ్లీ రాజ్యసభకు ఎన్నికయ్యారు. ఒడిశాలో రాజ్యసభ ఎంపిల రాజీనామాల్లో సుజిత్‌కుమార్ రాజీ నామా రెండోదిగా చెప్పుకోవచ్చు.

# కమలాహారిస్‌కు విరాళాల వెల్లువ..

## ఆగస్టులో ట్రంప్ కంటే రెట్టింపు!



**వాషింగ్టన్, సెప్టెంబరు 6:** అమెరికా అధ్యక్ష ఎన్నికల్లో డెమోక్రట్, రిపబ్లికన్ అభ్యర్థుల మధ్య తీవ్ర పోటీ కొనసాగుతోంది. ప్రచారంలో దూసుకెళుతున్న ఉపాధ్యక్షురాలు కమలా హారిస్ మాజీ అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్‌కు గట్టి పోటీ ఇస్తున్నారు. ఈ క్రమంలో ఆమెకు భారీ స్థాయిలో మద్దతు వస్తున్నట్లు తెలుస్తోంది. ఆగస్టులో ట్రంప్‌కు వచ్చిన విరాళాల కంటే హారిస్ రెట్టింపు విరాళాలు సేకరించడం గమనార్హం. డెమోక్రట్ తరఫున అభ్యర్థిత్వం ఖరారైన తర్వాత కమలా హారిస్ పూర్తి స్థాయి ప్రచారాన్ని మొదలుపెట్టారు. ఇందులో భాగంగా ఆగస్టులో 30 లక్షల మంది దాతల నుంచి 36.1 కోట్ల డాలర్ల విరాళాలను సేకరించారు. సెప్టెంబర్‌లో న్యూయార్క్, అట్లాంటా, లాస్‌ఏంజిల్స్, శాన్‌ఫ్రాన్సిస్కోలలో పలు కార్యక్రమాలు నిర్వహించేందుకు హారిస్ బృందం ఏర్పాట్లు చేస్తోంది. ట్రంప్ మాత్రం ఆగస్టులో 13 కోట్ల డాలర్లను మాత్రమే సేకరించినట్లు ఆయన బృందం వెల్లడించింది. నవంబర్‌లో జరగనున్న అధ్యక్ష ఎన్నికల్లో గెలుపే లక్ష్యంగా డెమోక్రటిక్, రిపబ్లికన్ పార్టీలు ముమ్మర ప్రచారం చేస్తున్నాయి. ఇందుకోసం మొత్తంగా 1 బిలియన్ డాలర్లు ఖర్చు చేయనున్నట్లు అంచనా. ప్రకటనలు, ఆయా రాష్ట్రాల్లో ప్రచారానికయ్యే ఖర్చుల కోసం నిధులను సేకరిస్తున్నాయి.



## ఉచిత కంటి వైద్య శిబిరానికి అనూహ్య స్పందన

ఆరిలోవ, సెప్టెంబర్ 6, ప్రభాతవార్త

చినగదిలి నార్త్ షిరిడి సాయిబాబా ఆలయంలో శంకర్ ఫౌండేషన్ కంటి ఆసుపత్రి శుక్రవారం ఉదయం ఏర్పాటు చేసిన ఉచిత కంటి వైద్య శిబిరానికి అనూహ్య స్పందన నెలకొంది. వివిధ ప్రాంతాల నుండి అనేక సంఖ్యలో ప్రజలు వచ్చి కంటి పరీక్షలు చేయించుకున్నారు. వీరిలో 25 మందికి కాట్రేక్ట్ ఆపరేషన్ అవసరమని కంటి వైద్య నిపుణులు డా॥ సుచిత్ర నిర్ధారించారు. వీరికి సోమవారం తమ ఆసుపత్రికి తరలించి మంగళవారం వైద్య పరీక్షలు జరిపి బుధవారం శస్త్ర చికిత్స నిర్వహిస్తామని క్యాంప్ కో-ఆర్డినేటర్ వై రాజు తెలిపారు. ఈ శిబిరంలో సాధారణ కంటి పరీక్షలు, మధుమేహము, రక్తపోటు పరీక్షలు నిర్వహించి స్వల్పమైన కంటి సమస్యలు ఉన్నవారికి వైద్య సలహాలు అందించి మందులు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో ఆలయ చైర్మన్ వానపల్లి అప్పారావు, చీఫ్ సెక్రటరీ ఆర్ ఏ పాత్రో, శంకర్ ఫౌండేషన్ సిఆఫ్తాల్మలజిస్టులు వివేక్, వర్మ, నర్సింగ్ తదితరులు పాల్గొన్నారు.

## చంద్రబాబు పాలన అంటేనే రామరాజ్యం

### కష్టాలు ఉంటే అక్కడ పెద్ద కొడుకు మాదిరగా కష్టాలు తీరుస్తున్నారు - తెలుగు శక్తి అధ్యక్షుడు బి వి రామ్

విశాఖపట్నం, సెప్టెంబర్ 6, ప్రభాతవార్త



చంద్రబాబు పాలన అంటేనే రామరాజ్యమని తెలుగుశక్తి అధ్యక్షుడు బి వి రామ్ అభివర్ణించారు. ప్రజలకు ఎక్కడ కష్టాలు ఉంటే అక్కడ పెద్ద కొడుకు మాదిరిగా వ్యవహరించి కష్టాలను కడతేరుస్తున్నారన్నారు. శుక్రవారం ఎమ్మెల్యే గంటా కార్యాల యంలో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో రామ్‌మాట్లాడుతూ చంద్రబాబు వయ సును కూడా పక్కనపెట్టి ప్రజల కోసం కష్టపడుతుంటే చూసి తట్టుకోలేని పులివెందుల ఎమ్మెల్యే వైఎస్ జగన్మోహన్‌రెడ్డి ఇష్టానుసారంగా మాట్లాడుతున్నారన్నారు. జగన్ అసమ ర్థపాలన వల్లే బుడమేరు ముంపు ఏర్ప డిందని విజయవాడలో లక్షలాదిమంది ప్రజలకు శాపంగా మారిందన్నా రు. మరోవైపు పవన్‌కళ్యాణ్ కోసం అవా కలు చవాకులు ఆరోపించారు. పవన్‌కళ్యాణ్ విజయవాడ వచ్చి సహాయ పనులలో పాల్గొంటే ఆటంకం కలుగుతుందనే ఉద్దేశంతో ఆయన రాలేదన్నారు. లక్షల కోట్లు రూపాయలను అక్రమంగా సంపాదించిన జగన్ కనీసం 100కోట్ల రూపాయలను వరద సాయంగా ప్రకటించాల్సి ఉందన్నారు. ఇటు సాయం చేయక అటు ఇష్టానుసారం శవరాజకీయాలు చేస్తున్నారని అన్నారు. చంద్రబాబు ప్రజాస్వామ్యబ ద్ధంగా వ్యవహరిస్తున్నప్పటికీ అదే పనిగా బురద జల్లుతున్నారని ఎద్దేవా చేశారు. ఈసమావేశంలో డా.పప్పూర్ నికుంజ్ ఆడారి ఉమా శంకర్ గండిబోయిన పోలరాజు కొక్కరి అప్పన్న రాజగిరి రమణ, యానపు శ్రీనివాసరావు వియ్యపు పోతురాజు కందుల సుందరావు, చురకల రమణ తదితరులు పాల్గొన్నారు.



## మట్టి గణపతి విగ్రహాలు పంపిణీ

### సదరన్ ఇంటర్నేషనల్ హోటల్‌మేనేజ్‌మెంట్ అకాడమీ

విశాఖపట్నం, సెప్టెంబర్ 6, ప్రభాతవార్త

వినాయక చవితి సందర్భంగా నగరంలోని సదరన్ ఇంటర్నేషనల్ హోటల్ మేనేజ్‌మెంట్ అకాడమి వ్యవస్థాపకులు సతీష్ ఆధ్వర్యంలో పర్యావరణ రహిత మట్టి గణపతి 2వేల విగ్రహాలను ఎమ్మెల్యే వంశీకృష్ణ శ్రీనివాస్, తూర్పు ఎమ్మెల్యే వెలగపూడి రామకృష్ణ చేతులమీదుగా పంపిణీ చేశారు. అనం తరం ఎమ్మెల్యేలు వంశీకృష్ణ శ్రీనివాస్ వెలగపూడి రామకృష్ణ బాబు అకాడమీ సతీష్‌లు మీడియాతో మాట్లాడుతూ మట్టిగణపతులను పూజించి పరా ్యవరణాన్ని కాపాడాలని పిలుపునిచ్చారు. ఈసందర్భంగానే విద్యార్థులతో కలిసి దాండియో ఏర్పాటు చేశారు. విద్యార్థులు సంప్రదాయ దుస్తుల్లో చేసిన నృత్యాలు అందరినీ ఎంతగానో ఆకట్టుకున్నాయి. గడిచిన ఏడేళ్లుగా నగర ప్రజలకు మాసంస్థ ద్వారా మట్టి వినాయక ప్రతిమలను పంపిణీ చేస్తున్నామన్నారు.

## మట్టిగణపతిని పూజిస్తే పుణ్యం కలుగుతుంది

### దేవాదాయశాఖ అసిస్టెంట్ కమిషనర్ కె.శిరీష

జగదాంబ, సెప్టెంబర్ 5, ప్రభాతవార్త



మట్టిగణపతిని పూజిస్తే పుణ్యం కలుగుతుందని దేవాదా య ధర్మాదాయ శాఖ అసిస్టెంట్ కమిషనర్ కె.శిరీష పేర్కొ న్నారు. శుక్రవారం రామ్‌నగర్ మెయిన్‌రోడ్డులో గల న్యూభా రత్ సప్లయర్స్ ప్రాంగణం ముందు సంస్థ అధినేత చిట్లూరి గిరధర్ సారథ్యంలో 2000 మట్టి వినాయక ప్రతిమలు, 2000 తులసి మొక్కలు, 2000 వినాయక వ్రతకల్పం పుస్తకాలు పంపిణిచేసారు. ఈ సందర్భంగా ముఖ్యఅతిధిగా హాజరైన దేవాదాయ ధర్మాదాయశాఖ అసిస్టెంట్ కమిషనర్ చేతుల మీదుగా మట్టి గణపతి ప్రతిమలను స్థానిక పాదచారులకు, పరిసర ప్రాంతవాసులకు అందచేసారు. మట్టిగణపతి ప్రతిమ లు సాంప్రదాయరీతిలో పూజిస్తే పుణ్యంతోపాటు దైవానుగ్రహం కలుగుతుందన్నారు. గత 21 సంవత్స రాలుగా మట్టిగణపతి ప్రతిమలను పంపిచేస్తున్న చిట్లూరి గిరిధర్ దంపతులను ప్రశంసించారు. ప్రముఖ ఆధ్యాత్మికవేత్త ఎంవిరాజశేఖర్, సిహెచ్.విజయలక్ష్మి, సిహచ్ నవ్యశ్రీ, దశరథ్, మన్మధగుప్తా పలువురు ప్రముఖులు, సిబ్బంది పాల్గొన్నారు.

## మీ గుర్తింపును రక్షించుకోవడం, ఆధార్‌కార్డ్ మోసాన్ని నివారించడం ఎలా?

విశాఖపట్నం, సెప్టెంబర్ 6, ప్రభాతవార్త

ప్రపంచంలోనే అతిపెద్ద బయోమెట్రిక్ సిస్టం ఆధార్ బయోమెట్రిక్‌స డెమోగ్రాఫిక్ సమాచారం ఆధారంగా ఒక విశష్టమైన 12అంకెల గుర్తింపును స్వచ్ఛందంగా పొందేందుకు అనుమతిస్తుంది బ్యాంక్ అకౌంట్ తెరవడం పాస్ట్ పోర్ట్ పొందడం రాయితీలను అందుకోవడం ప్రభుత్వ పథకాలను దరఖాస్తు, సులభతరమైన ప్రామాణీకీ కరణను అందిస్తుంది. మొబైల్ నెంబర్‌కు కూడా ఆధార్ లింక్ చేయడుతుంది. ఆధార్‌నంబర్లు బ్యాంక్ అకౌంట్ల మధ్య లింకేజ్‌ను మోసగాళ్లు డబ్బును కొల్లగొట్టేందుకు లేదా అనేక మార్గాల్లో అనధికారిక లావాదేవీలను జరిపేం దుకు దుర్వినియోగం చేస్తున్నారు. ఫిషింగ్ చర్యలో భాగంగా ఆధార్ వివరాలు లేదా యుపిఐ పిన్ అప్‌డేట్ చేయాలని యూజర్లను మోసపూరిత ఇమెయిళ్లు లేదా సందేశాలు పంపి, తప్పుడు కారణాలతో సున్నితమైన సమాచారానిన షేర్ చేసుకునేలా చేస్తారు. బాధితుని సిమ్‌కార్డు డూప్లికేట్ చేసి మోసగించడం జరుగుతుంది. మీ బ్యాంక్ నుంచి లేదా పేమెంట్ సర్వీస్ ప్రొవైడర్ నుంచి చేస్తున్నామని వచ్చే కమ్యూనికేషన్ దేనినౌనా సరి చూసుకోండి మీ ఆధార్ బ్యాంక్ అకౌంట్లకు లింక్ చేసిన మీ మొబైల్ నంబర్‌ను సురక్షితంగా ఉంచుకోండి వెరిఫై చేసిన యాప్ స్టోర్లలో లభించే అధికారిక విశ్వసనీయమైన యుపిఐ యాప్‌లను ఉపయోగించండి. కస్టమర్ కేర్ నంబర్లు 080-68727374, ఫోన్ చేయడం ద్వారా లేదా ఫోన్‌పే అధికారిక సోషల్ మీడియా హ్యాండిళ్లద్వారా ఫిర్యాదు చేయవచ్చు ఇవేవీ చేయలేకుంటే చివరిగా మీరు మోసానికి సంబంధించిన ఫిర్యాదులను మీకు దగ్గర్లో ఉన్న సైబర్ క్రైమ్ సెల్ లో ఫిర్యాదు చేయవచ్చు.

## ఓజోన్, ఓజెన్ అనధికారిక వినియోగంపై చట్టపరమైన చర్యలు

విశాఖపట్నం, సెప్టెంబర్ 6, ప్రభాతవార్త

ప్రముఖ ఆర్కిటెక్చరల్ హార్డ్‌వేర్ ఫిట్టింగ్‌లు సెక్యూరిటీ సొల్యూషన్స్ ప్రదాత ఓజోన్ ఓవర్సీస్ ప్రైవేట్ లిమిటెడ్ దక్షిణ భారతదేశంలో ప్రత్యేకంగా ఏపీ తెలంగాణా, కార్ణటక, హైదరాబాద్ విశాఖలో తమ ట్రేడ్‌మార్క్ ఇతర మేధో సంపత్తి హక్కులతో పాటుగా తమ బ్రాండ్ యొక్క అనధికారిక వినియోగంను అడ్డుకోవడానికి చట్టఫరమైన చర్యలను చేపట్టింది. ఇటీవల కంపెనీ తమ ట్రేడ్‌మార్క్ ఓజోన్, ఓజెన్ ను అనధికారికంగా పవలు సంస్థలు వినియోగస్తున్నాయని అనేక సందర్భాలను నివేదించింది. ఈ సంస్థలు అనధికారికంగా బ్రాండ్ ట్రేడ్ మార్క్ ను వినియోగించటం వల్ల వినియోగదారుల మధ్య గందరగోళానికి దారితీసింది బ్రాండ్ ప్రతిష్టకు సైతం భంగం కలిగింది. తమ బ్రాండ్ విలువను భద్రపరుచుకునే ప్రయత్నంలో భాగంగా డిజైన్ కాపీరైట్ ఉల్లం ఘన సంఘటనలను ఢిల్లీ హైకోర్టుకు నివేదించటంతో పాటుగా చట్టపరమైన చర్యలను తీసుకోవాల్సిందిగా అభ్యర్ధించింది దీంతో ఓజోన్ అనుకూలంగా కోర్టు మధ్యంతర ఉత్తర్వులు జారీ చేసింది.

## శ్రీరామ్ ఫైనాన్స్ జిత్నే సమయ్‌కా లోన్ ఉత్నేకా హై బయాజ్ ప్రారంభం

అల్లిపురం, సెప్టెంబర్ 6, ప్రభాతవార్త

శ్రీరామ్ ఫైనాన్స్ లిమిటెడ్ రాబోయే పండుగ సీజన్‌కు ముందు కస్టమర్లకు సులభంగా సౌకర్యవంతంగా నిధులను అందజేసే లక్ష్యంతో ఏపీలో జిత్నే సమయ్ కాలోన్ ఉత్నే కా హిబయాజ్ కార్యక్రమాన్ని ప్రారంభిం చింది. శ్రీరామ్ ఫైనాన్స్ మద్దతుగా ఏపీ వ్యాప్తంగా తన శాఖల్లో మౌలిక సదుపాయాలను అప్‌గ్రేడ్ చేసి గోల్డ్ లోన్ శాఖలుగా మార్చడానికి పెట్టుబడి పెడుతుంది ప్రస్తుతం ఏపీలోని 304శాఖల్లో 184శాఖలు గోల్డ్ లోన్‌ల ను అందిస్తున్నాయి. క్యూఈ, ఎఫ్ వై 25 నాటికి ఏపీ రాష్ట్రానికి మొత్తం ఏయుఎం రూ. 22,198.21 కోట్లు అందులో 1,273,26కోట్లు గోల్డ్‌లోన్ పోర్ట్‌ఫోలియో నుంచి వచ్చాయని శ్రీరామ్ ఫైనాన్స్ ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ ఎలిజబెత్ వెంకటరామన్ తెలిపారు. కస్టమర్‌లతో మా పరస్పర చర ్యల ద్వారా కస్టమరల్‌ఉ తమ విభిన్న ఆర్థిక అవసరాల కోసం గోల్డ్‌లోన్‌లను సాదారణ క్రెడిట్ రూపంలో ఉపయోగించడాన్ని గమనించా మన్నారు. ఈ ఫీచర్ కీలకమైనది హాలిడే సీజన్ సమీపిస్తున్న నేపధ్యంలో ఇది సహాయకారిగా ఉంటుందని చెప్పారు.

## టాయోటా సమగ్ర పరిష్కారాలకు టీ కేర్‌ను తీసుకువచ్చిన టికేయం

ఆరిలోవ, సెప్టెంబర్ 6, ప్రభాతవార్త

అసాధారణమైన అనుభవాలను అందించడం ద్వారా కస్టమర్ అంచనాలను అధిగమించాలనే దాని నిరంతర ప్రయత్నంలో భాగంగా, టొయోటా కిర్లోస్కర్ మోటర్ కస్టమర్‌లకు సంపూర్ణ యాజమాన్య అనుభవాన్ని అందించడానికి ఉద్దేశించిన వినూత్న కార్యక్రమం టి కేర్ ని పరిచయం చేసిందని టికేయం ప్రతినిధి శబరి మనోహార్ తెలిపారు. కస్టమర్ సెంట్రిక్ విధానం ద్వారా నడిచే టి కేర్ కస్టమర్ ఆనందాన్ని మెరుగుపరచడానికి, దీర్ఘకాలిక సంబంధాలను పెంపొందించడానికి కం పెనీ యొక్క అంకితభావాన్ని ప్రదర్శిస్తూ సమగ్రమైన సేవలు అందిస్తుందన్నారు. ప్రీసేల్స్ నుండి ఆఫ్టర్‌సేల్స్ వరకు ప్రతిదానిని కవర్ చేస్తూ, టి కేర్ ఈ ఆఫర్‌లను ఒక ఏకీకృత బ్రాండ్‌తో అనుసం ధానిస్తుందన్నారు. టి వెబ్ పేరుతో టొయోటా వాహనాలను కొనుగోలు చేయడానికి ఆన్ లైన్ ఫ్లాట్‌ఫారమ్, టి అసిస్ట్ ద్వారా 5 ఏళ్ళ పాటు 24బై7 రోడ్‌సైడ్ సహాయాన్ని అందించడం, టి సెక్యూర్‌తో అదనపు 2సం.ల పాటు పొడిగించిన వారంటీతో, మనశ్శాంతిని అందిస్తుందన్నారు.

## పెరుగుతున్న ప్రీ-డయాబెటిస్ కేసులు

### పోషకాహారం ఒక్కటే సరైన పరిష్కారం : డాక్టర్ రోహిణి పాటిల్

ఆరిలోవ, సెప్టెంబర్ 6, ప్రభాతవార్త

దేశవ్యాప్తంగా ప్రీ డయాబెటిస్ కేసులు గణనీయ సంఖ్యలో పెరుగుతున్నాయని, దీని నిర్వహణకు పోష కాహారం ఒక్కటే సరైన పరిష్కార మార్గమని ప్రముఖ వైద్యులు పోషకాహార నిపుణులు డా॥ రోహిణి పాటిల్ తెలిపారు. ది లాన్సెట్ డయాబెటిస్ అండ్ ఎండోక్రినాలజీలో ప్రచురించబడిన ఒక అధ్యయనం ప్రకారం, భారత దేశంలో 136 మిలియన్ల మంది లేదా జనాబాలో 15.3% మంది ప్రీ డయాబెటిస్‌తో జీవిస్తున్నారన్నారు. జనా భాలో 6-15% మందికి ప్రీ డయాబెటిస్ ఉన్నట్లు అంచనా ఉందన్నారు. 2017తో పోలిస్తే ఇది గణ నీయమైన పెరుగుదల కనిపిస్తుందన్నారు. పోషకాహారంతో దీన్ని అధిగమించవచ్చుని ప్రీ-డయాబెటిక్ డైట్‌లో బాదం, ఆకుకూరలు, క్లీన్ ప్రోటీన్, తృణధాన్యాలు తప్పకుండా ఉండేలా చూసుకోవాలన్నారు. బాదంలో ప్రోటీన్లు, ఆరోగ్యకరమైన కొవ్వులు ఫైబర్ పుష్కలంగా ఉంటాయని షుగర్‌ని అదుపులో ఉంచుతాయన్నారు. బచ్చలికూర, మెంతికూర, తోటకూర వంటి ఆకు కూరలు తక్కువ పిండి పదార్థాలు, అధిక ఫైబర్ కలిగి ఉంటా యని, ఇవి రక్తంలో చక్కెర స్థాయిలను నిర్వహించడానికి తోడ్పడతాయన్నారు. లీన్ ప్రోటీన్ కలిగిన చేపలు, చికెన్, గుడ్లు, చిక్కుళ్ళు వంటి లీన్ ప్రోటీన్లు రక్తంలో చక్కెర నిర్వహిణకు చాలా ముఖ్యమైనవని తెలిపారు.

## హైడ్రా తరహాలో ఏపీలో అక్రమణ గురైన చెరువులను స్థలాలను కాపాడాలి

### మానవ హక్కుల కౌన్సిల్ రాష్ట్ర కార్యదర్శి మంత్రి శ్యాంప్రసాద్



విశాఖపట్నం, సెప్టెంబర్ 6, ప్రభాతవార్త

ప్రతి ఒక్కరూ ప్రకృతిని కాపాడుకుంటే విజయ వాడలో వచ్చిన వరదల వంటి ఉపద్రవాలు ఎదుర వవని మానవ హక్కుల కౌన్సిల్ రాష్ట్ర కార్యదర్శి మంత్రి శ్యాంప్రసాద్ వెల్లడించారు. రామ్‌నగర్‌లోగల హ్యూమన్ రైట్ కౌన్సిల్ కార్యాలయంలో జరిగిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడుతూ రాష్ట్ర వ్యాప్తంగా అనేక చోట్ల గడ్డల చెరువులు ప్రభుత్వ భూములు ఆక్రమణకు గురయ్యాయని దాని ద్వారానే ప్రకృతి విలయాన్నిచవిచూడాల్సి వస్తుందన్నారు. దాని ప్రధాన కారణం కొండవాలు ప్రాంతాలు కబ్జా చేయడమే అని పర్యావరణాన్ని కాపాడుకోవాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరిపై ఉందని కాలుష్య కోరల్లో ప్రజలు చిక్కుకుంటున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. కేరళలో జరిగేలే వచ్చిన వరద బీభత్సాన్ని ఎందరో మరణించారని దానికి ప్రధాన కారణం కొండవాలు ప్రాంతం ఆక్రమ ణకు గురైనందున, తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం జీవిఒ తీసుకొచ్చిన హైడ్రా తరహాలో ఏపీలో కూడా తీసుకురావాలని అక్రమణకు గురైన ప్రాంతాలను పరిశీలించి అక్రమ కట్టడాలను తక్షణమే కొట్టివేయాలని తెలిపారు. నేషనల్ గ్రీన్ ట్రిబ్యునల్లో ఎండాడ, బుషికొండ, భీమిలి, వసరవ ప్రాంతంలో చెరువులు, గెడ్డలు, వాగులు, ఆక్రమించి పలు భారీ నిర్మాణాలు చేసారని వాటిని తొలగించాల్సినదిగా ఫిర్యాదు దాఖలు చేసామని చెప్పారు. ఎస్వీ రమణ పాల్గొన్నారు.

## 98వ వార్డు సచివాలయం పరిధిలో పట్టణ ఆరోగ్య కేంద్రం సందర్శన

### -జిల్లా వైద్య ఆరోగ్య శాఖాధికారి డా.పి.జగదీశ్వరరావు

మధురవాడ, సెప్టెంబర్ 6, ప్రభాతవార్త

జిల్లా వైద్య ఆరోగ్య శాఖాధికారి వారు ఫిషర్ మెన్ కాలనీ 98వ వార్డు సచివాలయం పరిధిలో పట్టణ ఆరోగ్య కేంద్రమును సందర్శించి అక్కడ సచివాలయ సిబ్బందిని డెంగ్యూ బారిన పడిన వారి గృహ మును సందర్శించి అక్కడ చుట్టుపక్కల యాంటీ లార్వల్ ఆపరేషన్ జరిగాయా లేదో తెలుసు కుని ప్రజలకు ఆరోగ్య అవగాహన కలిగించారు. డ్రైడే ప్రైడే ప్రాముఖ్యతను తెలియజేస్తూ ఆ ప్రాంతంలో లార్వా అధికంగా ఉండడం గమనించి సత్వర చర్యలు తీసుకోవాలని ఏ.ఎం.ఓ.హెచ్ కి ఆదేశిం చారు. పరిసర ప్రాంత ప్రజలందరికీ కూడా నీటి నిల్వలు లేకుండా చూసుకోవాలని సార్వజనికంగా వరకు దోమల నుంచి రక్షణగా దోమతెరలు వాడాలని ఇళ్లల్లో ఫ్రిడ్జ్ వెనుక భాగంలో వాటర్ హెడ్ ట్యాంకులో నీటి కుండీలలో నీరు నిల్వ లేకుండా చూసుకోవాలని తెలియజేశారు. డెంగ్యూ అడల్ట్ బిసిజి వాక్సిన్, సెప్స్ స్క్రీనింగ్ లబ్దిదారుల జాబితా తనిఖీ చేసి సిబ్బందికి సూచనలు చేశారు. పట్టణ ఆరోగ్య కేంద్ర వైద్యులు నాగభూషణం ఎంపిహెచ్ఈఒ ఆరోగ్య సిబ్బంది పాల్గొన్నారు.

## హైవే వెంచర్స్ సంస్థ సౌజన్యంతో మట్టి వినాయక విగ్రహాలు వితరణ

మధురవాడ, సెప్టెంబర్ 6, ప్రభాతవార్త



వికాస నందగిరి ప్రభుత్వ కెమికల్ ఇంజనీరింగ్ కళాశాలలో హైవే వెంచర్స్ సంస్థ సౌజన్యంతో కళా శాల ప్రిన్సిపాల్ డా.కెవి రమణ, మట్టి వినాయక విగ్రహాలను సిబ్బందికి వితరణ చేశారు. పర్యావరణ పరిరక్షణే ధ్యేయంగా ప్రజలు ముందుకు సాగాలని పిలుపునిచ్చారు. ఈకార్యక్రమంలో విభాగాధిపతులు డా.బివి లక్ష్మణరావు, సిహెచ్ జయప్ర కాష్‌రెడ్డి, డి.దామోదర్, డా.ఎస్.ప్రశాంతికుమారి, ఆఫీస్ సూపరింటెండెంట్ వెంకటేశ్వరరావు అధ్యాపకులు సిబ్బంది విద్యార్థులు పాల్గొన్నారు.

## సీతంరాజు మట్టి వినాయక విగ్రహాలు పంపిణీ

విశాఖపట్నం, సెప్టెంబర్ 6, ప్రభాతవార్త



మట్టి వినాయకుడును పూజిద్దాం పర్యావరణాన్ని కాపాడుకుందాం అనే నినాదంతో స్థానిక 29వ వార్డు కార్పొరేటర్ పరిశీలి నారాయణరావు ఆధ్వర్యంలో విశాఖ దక్షిణ నియోజకవర్గం ఇన్చార్జ్ సీతంరాజు సుధాకర్ ముఖ్య అతిథిగా పాల్గొని రాంజోగిపేటలో సుమారు 5వందల మట్టి విగ్రహాలను పం పిణీ చేశారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ పర్యావరణాన్ని కాపాడేందుకు వినాయకుడు పూజకు మట్టి విగ్రహాలను పూజించడం శుభపరిణామమని తెలియజేస్తూ ఈకార్యక్రమాన్ని ప్రారంభించినందుకు కార్పొరేటర్ నారాయణను అభినందనలు తెలిపారు. ఈకార్యక్రమంలో వార్డు నాయకులు కండిపల్లి సతీష్, వోల్లంగి శేఖర్, పల్లా రాధా లక్ష్మీ కీలాని కుమార్, సింగంపల్లి కొండ బాబూరావు బుజ్జి అప్పలరాజు తదితరులు పాల్గొన్నారు.

## నిరుద్యోగులకు ఉపాధి కల్పించేందుకు నైపుణ్యాభివృద్ధి శిక్షణకు శ్రీకారం

విశాఖపట్నం, సెప్టెంబర్ 6, ప్రభాతవార్త

నిరుద్యోగులకు ఉపాధి కల్పించేందుకు విశాఖపట్నం, పోర్టు అథారిటీ, సెంటర్ ఆఫ్ ఎక్సలెన్స్ ఇన్ మారిటైం అండ్ షిప్ బిల్డింగ్‌లు సంయుక్తంగా నూపుణ్యాభివృద్ధి శిక్షణకు శ్రీకారం చుట్టాయి. ఇందులో భాగంగా ఇప్పటికే మూడు బ్యాచ్‌లు శిక్షణ పూర్తి చేసుకుని చెన్నై హైదరాబాద్ లలోని ప్రముఖ సంస్థలలో ఉపాధి పొందారు. తాజాగా 4, 5 బ్యాచ్‌ల విద్యార్థులు సైతం శిక్షణ పూర్తిచేసుకున్నారు. రెండు బ్యాచ్‌లలో కలిపి 50మందికి శిక్షణ పూర్తవగా వారిలో 85శాతం మందికి ఉపాధి లభించింది. సిఎన్‌సి మెషీన్ ఆపరేటర్, ఎలక్ట్రీషియన్లుగా పలువురు విద్యార్థులు చెన్నై హైదరాబాద్ లలోని ప్రముఖ సంస్థలలో ఉపాధిని పొందారు. పోర్టు పరిపాలనా భవనంలో మంథన్ మందిరంలో జరిగిన కార్యక్రమంలో వీరికి పోర్టు డిప్యూటీ చైర్మన్ దుర్గేష్‌కుమార్ దూబె, ఐఆర్‌టిఎస్, నియామక పత్రాలను అందజేశారు. ఈసందర్భంగా డిప్యూటీ చైర్మన్ మాట్లాడుతూ నిరుద్యగ యువత ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. 85శాతం ఉపాధి పొందడంపై సెమ్స్ ప్రతినిధులు సంతోషం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో పోర్టు, సెమ్స్‌కు చెందిన ఉన్నతాధికారులు పాల్గొన్నారు.

## విశాఖ ఎయిర్‌పోర్టులో అందుబాటులోకి డీజీ యాత్ర సేవలు

7వ పేజీ తరువాయి

అందుబాటులో తీసుకొచ్చారు. డిజి యాత్ర యాప్ డౌన్లోడ్ చేసుకుంటే పేస్ రికగ్నైజేషన్ టెక్నాలజీ ద్వారా స్మార్ట్ ఫోన్లోనే సేవలు అందుబాటులో ఉంటాయన్నారు. 5సెంకడ్లలో ఎంట్రీ అయ్యేలా సౌకర్యం అందుబాటులో తీసుకొచ్చామన్నారు. ఈసందర్భంగా ఏపిఏటిఏ అభ్యర్థిం చింది, పునరుద్ధరణ వంటి అభివృద్ధి కార్యక్రమాలను మంత్రి విమానయాన సంస్థలు, విమానాల రాత్రిపూట పార్కింగ్, ప్రత్యేక కార్గో విమానాలు, పౌర విమానయాన విశ్వవిద్యాలయాన్ని స్థాపించడం వంటి కార్యక్రమాలు గురించి తెలుసుకున్నారు. నైపుణ్యం పైలట్ శిక్షణ కోసం ఆప్‌గ్రేడేషన్ సౌకర్యం ప్రతిపాదించారు. విశాఖపట్నం మధ్య 12ప్రతి పాదిత ఫ్లైఓబర్‌లను పూర్తి చేయడం వంటి అంశాలపై చర్చించారు. భోగాపురం అభ్యర్థన కాపీ ఇక్కడ జతచేయబడింది. ఏపీఏటిఏ అన్నింటిలో అరుకు కాఫీ అవుట్‌లెట్‌లను స్థాపించడం ద్వారా అరకు కాఫీని ప్రోత్సహించాలని అభ్యర్థించింది. విశాఖలో ఏజెన్సీ లోని గిరిజన రైతులకు మద్దతుగా భారతదేశం అంతటా విమానాశ్రయాలు ఉండాలని అన్నారు.

## చవితి సందడి


జగదాంబ, సెప్టెంబర్ 6, ప్రభాతవార్త

వినాయకచవితి పండుగను పురస్కరించుకుని నగర ప్రజలు వివిధ మార్కెట్లలో వినాయక ప్రతిమలు, వివిధ రకాల పండ్లు, పూజకు సంబంధించిన వినాయక వ్రతకల్పాలు తదితరాలను కొనుగోలుచేయడం కోసం మార్కెట్లకు చేరుకోవడంతో జనసందోహంతో రోడ్లు నిండిపోయాయి. కుటుంబాలతో బజార్లకు తరలివచ్చి పండగసామాగ్రికి చేరుకోవడంతో ఈ సందర్భంగా రోడ్లుఅన్ని ట్రాఫిక్‌తో నిండిపోయాయి. ఇళ్ళల్లో భక్తిశ్రద్ధలతో పూజలు నిర్వహించడానికి కావాల్సిన ఇతర సామగ్రిని కూడా కొనుగోలు చేసారు. ముఖ్యంగా పూర్ణామార్కెట్, కురుపాం మార్కెట్, ఎంవిపి రైతుబజార్, మద్దిలపాలెం కళాభారతి ఏరియా, అల్లిపురం మార్కెట్, న్యూకాలనీ తదితర మార్కెట్లు జనాలతో కిక్కిరిసాయి. ఈ సందర్భంగా మట్టి వినాయక ప్రతిమలు, పూజాసామ గ్రి, వినాయకవ్రత కల్పంలు, వివిధ రకాల పువ్వుల ధరలు ఎక్కువగా ఉన్నాయి.

## 9,10,11 తేదీల్లో విడిసిఏ స్టేడియంలో యునైటెడ్ ఇన్ క్రిస్టియన్ లీగ్ టోర్నమెంట్

### ముఖ్య అతిథి రాష్ట్ర మైనార్టీ కార్పొరేషన్ మాజీ చైర్మన్ జాన్‌వెస్లీ

జగదాంబ, సెప్టెంబర్ 6, ప్రభాతవార్త



సిరిపురం సెయింట్‌పాల్స్ చర్చిలో యునైటెడ్ ఇన్ క్రిస్టియన్ క్రికెట్ లీగ్ టోర్నమెంట్ 4వ సీజన్ ప్రారంభ వేడుక ఘనంగా జరిగింది. ఈ కార్యక్ర మానికి సభాధ్యక్షతవహించిన టోర్నమెంట్ నిర్వాహ కుడు మండపాక సునీల్ ఐజక్ మాట్లాడుతూ స్వర్గీయ ప్రజ్వల కిరణ్‌కుమార్ జ్ఞాపకార్థం నిర్వహిస్తున్న ఈ టోర్నమెంట్ విశాఖపట్నం నుండి మంచి క్రీడాకారులను భారతదేశం గర్వి ంచే విధంగా తయారుచేయాలన్న ఉద్దేశ్యంతో గత నాలుగు సంవత్సరాలుగా ఈ యునైటెడ్ ఇన్ క్రిస్టియన్ క్రికెట్ లీగ్ టోర్నమెంట్ నిర్వహిస్తున్నామన్నారు. అందుకు సహకరిస్తున్న విశాఖపట్న ంలోని క్రైస్తవ సంఘాలన్నింటికీ కృతజ్ఞతలు తెలియచేసారు. ఈ టోర్నీ మూడురోజులపాటు నిర్వహిస్తామని, ఈనెల 9,10,11 తేదీల్లో పోతినమల్లయ్యపాలెంలోని విడిసిఏ డాక్టర్ వైయస్ రాజశేఖర్‌రెడ్డి స్టేడియం బి గ్రౌండ్‌లో ఉదయం 9 గంటల నుండి ప్రారంభించడం జరుగుతుందని తెలియచేసారు. ముందుగా ఈ టోర్నమెంట్‌కు సంబంధించి సిల్వర్ యానిన్ లోగోను ఓక్రిడ్జ్ స్కూల్ విద్యార్థి వండర్‌కిడ్ మాస్టర్ నేతన్ ఐజక్ చేతుల మీదుగా ఆవిష్కరించారు. అనంతరం ముఖ ్యఅతిధిగా విచ్చేసిన ఎపి స్టేట్ క్రిస్టియన్ మైనార్టీ ఫైనాన్స్ కార్పొరేషన్ మాజీ చైర్మన్ బొల్లవరపు జాన్‌వెస్లీ మాట్లాడుతూ క్రికెట్ అనేది ఒక జెంటిల్మెన్ ఆటని, ఈ ఆటను ఆ విధంగానే ఐకమత్యంతో అన్ని జట్లు ఐకమత్యంతో సామర్థ్యం, సమారస్యంతో విజేతలుగా నిలవాలన్నారు. దీనిలో క్రీడాకారుల నైపుణ్యం తెలుస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో రెవరెండ్‌లు జి.మాథ్యూపీటర్, రమేష్‌జాన్వుడ్, సన్నీజోసెఫ్, కరుణాకర్, మండపాక ప్రసాద్, జగన్నాధ రావు, సాగర్ విద్య, డయానాస్మిత్, శిరోమణిరావు, జి.సునీల్ అధిక సంఖ్యలో క్రీడాకారులు, వివిధ సంఘాల సభ్యులు పాల్గొన్నారు.

## 11న తెలుగింటి అత్తగారు సూర్యకాంతం శతజయంతి వేడుకలు

జగదాంబ, సెప్టెంబర్ 6, ప్రభాతవార్త

తెలుగింటి అత్తగారు నటి స్వర్గీయ సూర్యాకాంతం శతజయంతి వేడుకలు వైజాగ్ ఫిల్మ్ సొసైటీ ఆధ్వర్యంలో పద్మభూషణ్ సత్కారగ్రహీత ఆచార్యయార్లగడ్డ లక్ష్మిప్రసాద్ సహకారంతో ఈనెల 11వ తేదీ ఉదయం 10 గంటలకు ఎయు హిందిభవన్‌హాల్లో ఘనంగా నిర్వహించాలని వైజాగ్ ఫిల్మ్ సొసైటీ నిర్ణయించింది. అతిధులుగా జస్టిస్ జాస్తీ చలమేశ్వర్, నటులు డాక్టర్ తనికెళ్ళభరణి, సూర్యకాంతం గారి తనయుడు డాక్టర్ అనంతపద్మనాభమూర్తి (చెన్నై), ఆచార్య వి.బాలమోహన్‌దాస్ పాల్గొననున్నారు. కార్యక్రమంలో భాగంగా రామారావు (హైదరాబాద్) రూపొందించిన సూర్యకాంతం డాక్యుమెంటరీ ఫిల్మ్ ప్రదర్శిస్తారు.

## వరద ప్రభావిత ప్రాంతాల్లో జిల్లా కలెక్టర్ పర్యటన

### రహదారులు నీటమునగటంతో తప్పని పడవ ప్రయాణం

చింతూరు సెప్టెంబర్ 6 ప్రభాతవార్త



పాడేరు జిల్లా కలెక్టర్ దినేష్‌కుమార్ శుక్రవారం విలీన మండలాల్లోని వరద ప్రభావిత ప్రాంతాల్లో పర్యటించారు. గోదావరి, శబరి నదులు ఉప్పొ ంగి నాలుగు మండలాల్లోని రహదారులు అన్ని నీటమునిగి 30 గ్రామాలు జలదిగ్భంధంలో చిక్కుకున్నాయి. రహదారులు నీటమునగటంతో జిల్లా కలెక్టర్‌తో పాటు మిగిలిన ఐఎయస్ అధికారులకు ఈ సారి కూడా పడవ ప్రయాణం తప్పలేదు. వరదల పరిస్థితిని ఎప్పటికప్పుడు సమీక్షిస్తున్న జిల్లా కలెక్టర్ దినేష్‌కుమార్ శుక్రవారం ఉదయం చింతూరు చేరుకున్నారు. చింతూరు నుండి నేరుగా రహదారి మార్గంలో కూనవరం, అక్కడి నుండి వి.ఆర్.పురం చేరుకోని వరద ముంపుకు గురైన శ్రీరామగిరి, సీతంపేట తదితర గ్రామాల్లో పర్యటించారు. ప్రజలకు ఎటువంటి అసౌకర్యం కలగకుండా ముందస్తు జాగ్రత్త చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. వి.ఆర్.పురం మండల కేంద్రం నుండి చింతరేవుపల్లి తదితర గ్రామాలను కలిపే అన్నవరం వాగు ఉప్పొంగటంతో ఆయా గ్రామాల్లో పరిస్థితిని సమీక్షించటానికి నాటుపడవలో జిల్లా కలెక్టర్ చింతరేవు గ్రామానికి చేరుకున్నారు. అక్కడ పాఠశాలను సందర్శించి పరిస్థితి అడిగితెల్సు కున్నారు. జిల్లా కలెక్టర్‌తో పాటు చింతూరు ఐటిడిఏ ప్రాజెక్టు అధికారి అపూర్వభరత్, రంపచోడవరం సబ్ కలెక్టర్ కల్పశ్రీ తదితర అధికారులు పర్యటించారు.

## ప్రభుత్వం పోలవరం నిర్వాసితులకు ప్యాకేజీతో పాటు పునరావాసం కల్పిస్తుంది..!

### నిర్వాసితులు సమస్యలు ముఖ్యమంత్రి దృష్టికి తీసుకువెళ్తా - ఎమ్మెల్యే మిరియాల శిరీషాదేవి



కూనవరం, సెప్టెంబర్ 6, ప్రభాతవార్త:

పోలవరం నిర్వాసితులకు ఆర్అండ్ఆర్ ప్యాకేజీతో పాటు పునరావాసం కల్పించడం జరుగుతుందని, నిర్వాసితులు ఎదుర్కొంటున్న సమస్యలను రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్ర బాబు నాయుడు దృష్టికి మరలా తీసుకువెళ్తానని రంపచోడవరం ఎమ్మెల్యే మిరియాల శిరీషాదేవి అన్నారు. శుక్రవారం విఆర్‌పురం మండలంలోని వరద బాధితులను పరామ ర్శించిన అనంతరం కూనవరంలో వరద ప్రాంతాలైన గిన్నెల బజారులో పర్యటించి బాధితులను పరామర్శించారు. ఈ సందర్భంగా పోలవరం నిర్వాసితులు తాము వరదల సమయంలో ఎదుర్కొంటున్న బాధలను ఎమ్మెల్యేకు వివరించారు. పోలవరం కాఫర్ డ్యాం వల్ల బ్యాక్ వాటర్ కారణంగా రోజుల తరబడి వరదనీరు ఉంటుందని, వరదల కారణంగా ప్రతీ ఏడాది ఆస్థినష్టం సంభవిస్తుందని ఎమ్మెల్యేకు బాధితులు వివరించడం జరిగింది. దీనిపై స్పందించిన ఎమ్మెల్యే మాట్లాడుతూ ఈ ప్రాంతం ఏ విధంగా మునిగిపోతుందో, ముఖ్యమంత్రికి తెలుసునని, తప్పకుండా నిర్వాసితులకు పూర్తి న్యాయం జరుగుతుందని ఆమె అన్నారు. కూనవరంలో రెండు పంచాయతీలలో ప్రజ లు ఎదుర్కొంటున్న పరిస్థితులను తాను చూశానని, నిర్వాసితులకు పూర్తి న్యాయం జరుగుతుందని ప్యాకేజీతో పాటు పునరావాసం కల్పించడం జరుగుతుందని ఆమె భరోసా ఇచ్చారు. ఎమ్మెల్యే వెంట తెలుగు యువత అధ్యక్షులు మటం భాస్కర్, కూట మి నాయకులు తెలుగుదేశం మండల నాయకులు బరపాటి ప్రకాష్, గడ్డిపాటి ప్రసాద్, గడేసుల రంజిత్ కుమార్, చలకాని ఉమ, జనసేన నాయకులు బండారు సాంబశివ రావు, మల్లంపల్లి హేమంత్, దాసరి నరేంద్ర, బిజెపి నాయకులు నోముల రామారావు, సత్యనారాయణ పాల్గొన్నారు.



## విదేశాలలో ఉద్యోగాల మోసానికి పాల్పడిన రిక్రూట్మెంట్ ఏజెంట్లపై కేసులు నమోదు

7వ పేజీ తరువాయి

హెచ్‌ఆర్ కన్సల్టెన్సీ ఇంటర్వ్యూలు నిర్వహించిందని నిందితుడు దొంకాడ నరేష్‌కుమార్ చాలా మంది నిరుద్యోగ యువకులకు వేర్వేరు స్పెల్‌లలో ఇంటర్వ్యూలు నిర్వహించాడు. తరువాత బాధితుడు నారంచిన్నారావును ఉద్యోగానికి ఎంపికచేసి అతని పాస్‌పోర్టును సేకరించి 2024ఆగస్టు నెల పోస్టింగ్ ఇచ్చే సమయంలో డబ్బు చెల్లించమని అడిగాడు. కానీ నిందితుడు ఉద్యోగం కల్పించడంలో విఫలమవడంతో పాటుగా అతని పాస్‌పోర్టును తిరిగి ఇవ్వలేదు తద్వారా అతన్ని మోసం చేశాడు సెప్టెంబర్ 4న 2024న బాదితుడు ఫిర్యాదు మేరకు గాజువాక పోలీస్ స్టేషన్‌లో ఇమిగ్రేషన్‌యాక్ట్ 1983 నందు కేసు నమోదు చేసి నింది తుడిని అరెస్టు చేసి రిమాండుకు తరలించారు. అలాగే రెండేళ్ల క్రితం బాధితుడు మాడగల రమేష్ కుమార్ నిందితుడు కరణం బాబురావు అనే ప్రైవేట్ ఏజెంట్‌ని సంప్రదించాడు నిందితడు మయన్మార్ దేశంలో డేటా ఎంట్రీ ఆపరేటర్‌ఉద్యోగం ఇప్పించడానికి బాధితుడుకి ఆఫర్ ఇచ్చాడు. నిందితుడి మాటలు నమ్మి బాధితుడు నగదు ఫోన్ పే ద్వారా రూ.90వేలు మొత్తాన్ని చెల్లించాడు. తరువాత అతను మయన్మార్‌కు వెళ్లి, అక్కడ తెలియని వ్యక్తులు నిందితుడితో బలవంతముగా కొన్ని సెల్ ఫోన్ నంబర్లు ఇచ్చివారి నుంచి బలవంతంగా డబ్బు వసూలు చేయించారు. అప్పుడు నిందితుడు భయం కారణంగా అక్కడ రాయబార కార్యాలయానికి నివేదిక ఇచ్చి విశాఖ తిరిగి వచ్చి, అతను చెల్లించిన డబ్బు గురించి ఏజెంట్‌ని అడుగగా నిందితుడు వాయిదా వేసేవాడు తద్వారా అతన్ని మోసం చేశాడు ఈనెల బాధితుడి ఫిర్యాదు మేరకు పోలీసులు కేసు నమోదు చేసి నిందితుడిని అరెస్టు చేసి రిమాండుకు తరలించారు. నిబంధనలకు విరుద్ధంగా ఎవరైనా రిక్రూట్మెంట్ ఏజెంట్లు కన్సల్టెన్సీలు ప్రజలను మోసగిస్తే ఇమ్మిగ్రేషన్ యాక్ట్-1983ప్రకారం కఠిన చర్యలు తీసుకోవడం జరుగుతుందను ఈ సందర్భంగా సీపీ హెచ్చరించారు.

## సాయికృష్ణ ఆధ్వర్యంలో మట్టి గణపతి విగ్రహాలు పంపిణీ

విశాఖపట్నం, సెప్టెంబర్ 6, ప్రభాతవార్త

మట్టి గణపతిని పూజించండి పర్యావరణాన్ని రక్షించండి అనే నినాదంతో శుక్రవారం శ్రీధర్మఫౌండేషన్ చైర్మన్, రాష్ట్ర టీడీపీ రాష్ట్ర కార్యదర్శి కర్రి సాయికృష్ణ ఆధ్వర్యంలో 2వలే వినాయక మట్టి బొమ్మలు పంపిణీ కార్యక్రమంజరిగింది. ఈకార్యక్రమానికి ముఖ్య అతిధులుగా ఎలమంచిలి నియోజకవర్గం ఇన్చార్జ్ ప్రగడ నాగేశ్వరరావు, జనసేన పార్టీ ఉత్తరాంధ్ర ఇన్చార్జి సుందరపు సతీష్‌కుమార్, పాల్గొన్నారు. ఈకార్యక్రమంలో ప్రగడ నాగేశ్వరరావు సుందరపు సతీ ష్మాట్లాడుతూ మట్టి వినాయకుల పూజించడం వలన పర్యావరణానికి ఎంతో మేలు కలుగు తుందని ప్రజలకు తెలియజేశారు. ఈకార్యక్రమానికి టీడీపీ బిసి సెల్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి భీమరశెట్టి శ్రీనివాసరావు దాడి ముసిలి నాయుడు, జనసేన పార్టీ మండల అధ్యక్షులు టెక్కలి పరశురామ్ దొక్కా నాగభూషణం దాడి శివ, పెంటకోట శ్రీరామమూర్తి బొడ్డేడ అప్పల నాయుడు విల్లూరి సాయరామ్ దాడి అప్పలనా యుడు వేగి కృష్ణ అదారి శ్రీకాంత్, మల్ల నర్సింగరావు మల్ల శేషు, కాంద్రేగుల శంకర్ రామగిరి రాము, అరబుపాలెం బుజ్జి అదారి గోవింద్ శరగడం జగన్, బొడ్డేడ ప్రసాద్, సూరిశెట్టి అప్పల నాయుడు ఇల్లిందల గోవింద, భాగ్య రాజు, రంగాల అనిల్, సరస్వతి యశోధ కృష్ణ, మండలంలో ఉన్న కూటమి నాయకులు పాల్గొన్నారు.


CLASSIFIEDS

వార్త VAARTHA CLASSIFIEDS

CHANGE OF NAME

★ I, PALLA SREENIVASU S/o PALLA RAJA RAO, R/o 1-57/4, FNO.202, GOVINDA NILAYAM, SANDEEPINI NAGAR, YENDADA, VIZAG changing my name from PALLA SREENIVASU to PALLA SRINIVASU S/o PALLA RAJA RAO henceforth being called as PALLA SRINIVASU for all purposes. (Ro.No.22796)

★ I, MOIZ EZZI S/o SAIFUDDINBHAI R/o FNO.402, SAI KAILASH APTS, MUBARAK COLONY, RUSHIKONDA, VIZAG changing my name from MOIZ EZZI to MOIZ SAIFUDDIN EZZI S/o SAIFUDDINBHAI henceforth being called as MOIZ SAIFUDDIN EZZI for all purposes. (Ro.No.22793)

గమనిక

క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగినరీతిలో క్షుణ్ణంగా విచారించుకోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లైయిములతో "వార్త" దినపత్రికకు ఏ విధమైన సంబంధం లేదు.



इंडियन बैंक
ఇండియన్ బ్యాంక్

గాజువాక శాఖ
2-1-16, వి.వి. కృష్ణ ప్లాజా, ఎన్‌హెచ్-5, బిహెచ్‌పివి ఎదురుగా, రామ్‌నగర్, మింది రోడ్డు, విశాఖపట్నం. ఫోన్ : 0891-2700200

స్థిరాస్తుల అమ్మకానికి అమ్మకం ప్రకటన
"APPENDIX- IV-A"

[illegible]

| ఆస్తి పూర్తి వివరణ | రిజర్వు ధర | ధరావత్తు | ఈ-వేలం తేదీ మరియు సమయం | ఆస్తిపై ఎన్‌కంబ్రెన్స్ |
|---|---|---|---|---|
| ఆస్తి -1 : [illegible] ఆస్తి ఐడి నెం.: IDIB302074522911 | రూ. 65,82,400/- | రూ. 6,58,240/- | 25-09-2024 సమయం: ఉదయం 10 గంటల నుండి సాయంత్రం 5 గంటల వరకు [illegible] | లేదు |
| ఆస్తి -2 : [illegible] ఆస్తి ఐడి నెం.: IDIB302074522911 A | రూ. 32,91,200/- | రూ. 3,29,120/- | | |

[illegible] M/s PSB Alliance [illegible] (www.psballiance.com) [illegible] 8291220220 [illegible] psba@psballiance.com [illegible] https://ebkray.in/eauction-psb/bidder-registration [illegible]

ప్రదేశం : గాజువాక
తేది : 03-09-2024
సం/- అధీకృత అధికారి, ఇండియన్ బ్యాంక్

విశాఖపట్నం
అనకాపల్లి
అల్లూరి సీతారామరాజు
వార్త
శనివారం, 7 సెప్టెంబరు, 2024


## మట్టి గణనాథుల్ని పూజిద్దాం



మునగపాకలో టిడిపి నేత కర్రి సాయికృష్ణ ఆధ్వర్యంలో మట్టి వినాయక ప్రతిమల పంపిణీ

6లో

## నిరుద్యోగులకు పోర్టు అథారిటీ, సెమ్స్ ఆధ్వర్యంలో నైపుణ్యాభివృద్ధి శిక్షణ




6లో

## విశాఖ ఎయిర్ పోర్టులో కార్గో సేవలు

విశాఖపట్నం, ప్రభాతవార్త : విశాఖపట్నం ఎయిర్ పోర్టులో కార్గో సేవలు అందుబాటులోకి తీసుకొస్తామని కేంద్ర విమానయాన శాఖ మంత్రి కింజరాపు రామ్మోహన్ నాయుడు తెలిపారు. శుక్రవారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ ప్రజలకు మంచి సర్వీస్ ఇవ్వడంలో పౌర విమానయాన శాఖ ఎప్పుడూ ముందుంటుందన్నారు.



## చవితి సందడి











6లో

పాడేరులో కొనుగోలు దారులతో కిక్కిరిసిన మార్కెట్లు..



నగరంలో కొనుగోలు దారులతో కిక్కిరిసిన మార్కెట్లు -కిటకిటలాడిన పూలు, పండ్ల దుకాణాలు

### గోదావరి వరద ముంపు గ్రామాల్లో

## కలెక్టర్, ఎమ్మెల్యే పర్యటన





8లో



## మట్టి వినాయకులను పూజిద్దాం

మల్ల రమేష్

అనకాపల్లి, సెప్టెంబర్ 6, ప్రభాతవార్త

మనమంతా మట్టి వినాయకులను పూజిద్దామని మల్ల రమేష్ అన్నారు. అనకాపల్లి పట్నంలోని పూడిమడక రోడ్లో శుక్రవారం ఆయన మాట్లాడుతూ ఎంజెఆర్ మినీ ఫంక్షన్ హాల్‌లో పర్యావరణ పరిరక్షణలో భాగంగా ప్లాస్టర్ ఆఫ్ పారిస్ విగ్రహాలను పూజించొద్దని పిలుపునిచ్చారు. ఈ నేపథ్యంలో 500 మట్టి వినాయక విగ్రహాలను వేప, కాము మొక్కలను పరిసర ప్రాంతాల ప్రజలకు అందజేశారు. మొక్కలు ఇంటి దగ్గర నాటితే స్వచ్ఛమైన గాలి వీస్తుందని, వాటి పరిరక్షణే ప్రధాన లక్ష్యంగా పరిరక్షించుకోవాలని నిర్వాహకులకు తెలిపారు.

## విశాఖ ఎయిర్‌పోర్టులో అందుబాటులోకి డిజి యాత్ర సేవలు

### వరద బాధితులకు ఏపీ ఎయిర్ ట్రావెలర్స్ అసోసియేషన్ బిస్కెట్లు అందజేత -కేంద్ర పౌరవిమానయాన శాఖ మంత్రి కె.రామ్మోహన్‌నాయుడు

విశాఖపట్నం, సెప్టెంబర్ 6, ప్రభాతవార్త

విశాఖ ఎయిర్ పోర్ట్‌లో ప్రత్యేక సేవలు అందుబాటులోకి వచ్చాయి. డిజి యాత్ర విశాఖపట్నం విమానాశ్రయంలో ప్రారంభమాయ్యాయి.కేంద్ర మంత్రి రామ్మోహన్‌నాయుడు డిజి సేవలను ప్రారంభించారు. 20ఏళ్లలో దేశంలో 400ఎయిర్‌పోర్టులు ఏర్పాటు చేసే లక్ష్యంతో పని చేస్తున్నామన్నారు. వాస్తవంగా మరో ఎనిమిది మంది కోసం ప్రారంభించబడింది. శుక్రవారం కేంద్ర పౌర విమానయాన శాఖ మంత్రి కె.రామ్మోహన్‌నాయుడు సమక్షంలో విమానాశ్రయాలు విశాఖ ఎంపీ శ్రీభరత్, పశ్చిమ నియోజకవర్గం ఎమ్మెల్యే పిజివిఆర్ నాయుడు, ఎయిర్‌పోర్టు సలహా కమిటీ సభ్యులు, డైరెక్టర్, వైజాగ్ విమానాశ్రయం డా.కె కుమార్‌రాజా, ఓ.నరేష్‌కుమార్‌లు విజయవాడ వరద బాదితులకు ఆంధ్రప్రదేశ్ ఎయిర్ ట్రావెలర్స్ అసోసియేషన్ 50,000 బిస్కెట్లను కేంద్ర పౌరవిమానయాన శాఖ మంత్రి కె రామ్మోహన్ నాయుడు చేతుల మీదుగా ప్యాకెట్లు అందజేశారు.పట్నా, రాయ్‌పూర్ భువనేశ్వర్, గోవా, ఇండోర్ రాంచి, కోయంబత్తూర్, బాగ్ డోగ్రా ఎయిర్‌పోర్ట్ ల్లో కూడా డీజీ సేవలను వీడియో కాన్ఫరెన్స్ ద్వారా ప్రారంబించారు. రామ్మోహన్‌నాయుడు ఇప్పటికే హైదరాబాద్ సహదేశవ్యాప్తంగా 15ఎయిర్‌పోర్టులో ఈ సదుపాయం ఉంది. ఇప్పుడు మరో తొమ్మిది విమానాశ్రయాల్లో ఈసేవలు మిగతా 6లో




### అదనపు కట్నం కోసం కోడల్ని వేధిస్తున్న

## టీడీపీ మాజీ కార్పొరేటర్ ఒమ్మి సన్యాసిరావు



8లో

### విదేశాలలో ఉద్యోగాల మోసానికి పాల్పడిన

## రిక్రూట్‌మెంట్ ఏజెంట్లపై కేసులు నమోదు



### ప్రజలను మోసగిస్తే ఇమ్మిగ్రేషన్ యాక్ట్-1983ప్రకారం కఠిన చర్యలే : పోలీస్ కమిషనర్ శంఖబ్రత బాగ్చి

విశాఖ క్రైమ్ ప్రభాతవార్త

మాయమాటలతో విదేశాలలో ఉద్యోగాల ఆశచూపి యోసానికి పాల్పడిన అనధికారిక రిక్రూట్మెంట్ ఏజెంట్లు కన్సల్టెన్సీలపై రరెండు కేసలు నమోదు చేసి, నిందితులను రిమాండుకు తరలించినట్లు నగర పోలీస్ కమిషనర్ డా.శంఖబ్రత బాగ్చి తెలిపారు. శుక్రవారం ఆయన ప్రకటనలో తెలిపిన వివరాలు ఇలావున్నాయి గాజువాకలో చినగంట్యాడకు చెందిన ఫిర్యాదుదారుడు ఆరం చిన్నారావు ఖతార్ దేశంలో ఫిట్టర్ ఉద్యోగాలు కల్పించేందుకు గోల్డ్ యాపిల్ ఇన్‌స్టిట్యూట్‌లో గ్లోబల్ మిగతా 6లో

## డెంకాడకు రోడ్డు నిర్మించాలి..

### గిరిజనుల ఆందోళన



9లో

## శ్యామల వెంకటరెడ్డి సేవలు మరువరాదు

**వి.ఆర్.పురం,సెప్టెంబర్ 6, (ప్రభాతవార్త):**



ఎర్రజెండా ముద్దుబిడ్డ శ్యామల వెంకటరెడ్డి సేవలను సిపిఎం ఎన్నటికి మరువజాలదని, ఎంపిపి కారం లక్ష్మి, సిపిఎం జిల్లా నాయకులు పూనెం సత్యనారాయణలు అన్నారు. శుక్రవారం దివంగత సిపిఎం నేత శ్యామల వెంకటరెడ్డి 28.వ వర్ధంతి వేడుకలను రేఖపల్లిలోని ఆపార్టీ కార్యాలయంలో ఘనంగా నిర్వహించారు. వెంకటరెడ్డి చిత్రపటానికి పూలమాలలు వేసి,నివాళి అర్పించారు.ఈ సందర్భంగా ఆయన త్యాగాలను నాయకులు నెమరు వేసుకున్నారు. సిపిఎం మండల కార్యదర్శి సోయం చిన్నబాబు, మండల నాయకులు సోడి. మల్లయ్య , కారం సుందరయ్య, ప్రకాష్ రావు, తదితర నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## సత్య కళాశాలలో సెమినార్




**మాధవధార , సెప్టెంబర్ 6, (ప్రభాతవార్త):**

సత్య డిగ్రీ, పీజీ కళాశాల తృతీయ సంవత్సరం విద్యార్థులకు శుక్రవారం కెరీర్స్ ఇన్ ఎమర్జింగ్ టెక్నాలజీస్ పై సెమినార్ను ఇన్నిక్షా కెరీర్ కన్సల్టెన్సీ ప్రైవేటు లిమిటెడ్ డైరెక్టర్ సౌమ్యదీప్ చక్రవర్తితో నిర్వహించారు. ఈ సందర్భంగా చక్రవర్తి మాట్లాడుతూ విద్యార్థులకు కొత్తగా వస్తున్న టెక్నాలజీలైన ఆర్టిఫిషియల్ ఇంటిలిజెన్స్, డేటా సైన్సు 6జి లాంటి కమ్యూనికేషన్ వంటి అభివృద్ధి చెందుతున్న రంగాల్లో కెరీర్ మార్గాలను ఎలా రూపొందించాలో వివరించారు. కళాశాల సంచాలకులు డాక్టర్ ఎం, శశి భూషణరావు , ఇన్నిక్షా మరియొక డైరెక్టర్ కృష్ణ మోహన్ , ప్రిన్సిపాల్ డాక్టర్ ఎంవి సాయి దేవ మణి, విద్యార్థులు పాల్గొన్నారు.

## సోలార్ రూఫ్ టాప్ పై ప్రజలకు అవగాహన

**ఆనందపురం, సెప్టెంబర్ 6, (ప్రభాతవార్త):**



మండలంలోని బోని గ్రామంలో శుక్రవారం సోలార్ రూఫ్ టాప్ వినియోగంపై విద్యుత్ శాఖ అధికారులు అవగాహన కార్యక్రమ నిర్వహించారు. ఈ సందర్భంగా జోన్ -3 ఈ ఈ పోలాకి శ్రీనివాసరావు మాట్లాడుతూ సోలార్ రూఫ్ టాఫ్ పథకం క్రింద 1కిలో వాట్ కి రూ.30 వేలు, 2వ కిలో వాట్ కి రూ.30వేలు, 3వ కిలో వాట్ కి రూ.18 వేలు మొత్తం 3 కిలో వాట్లకు రూ.78 వేలు వినియోగదారులకు ప్రభుత్వం రాయితీ కల్పిస్తుందన్నారు. యూనిట్ కాస్ట్ లో మిగతా మొత్తానికి బ్యాంకుల ద్వారా రుణాలు సదుపాయం అందజేస్తారని ఈ అవకాశాన్ని అందరూ వినియోగించు కోవాలని కోరారు. డిప్యూటీ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ కిరణ్ కుమార్, అసిస్టెంట్ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ సురేష్ కుమార్ పంచాయతీ ప్రజలు, ప్రజాప్రతినిధులు హాజరయ్యారు.

## వాడవాడలా మట్టి గణపతుల పంపిణీ

**ఆనందపురం సెప్టెంబర్ 6, (ప్రభాతవార్త**



వరసిద్ధి వినాయక చవితి సందర్భంగా ఆనందపురం మండలంలోని పలు గ్రామాల్లో శుక్రవారం మట్టి వినాయక ప్రతిమలను పంపిణీ చేసారు. వేములవలస,వెల్లంకి,పెద్దిపాలెం, గొట్టి పల్లి గ్రామాల్లో 1500 మట్టి గణపతుల ప్రతిమ లను పంపిణీ చేశారు. కార్యక్రమంలో బిజెపి జిల్లా కిసాన్ మోర్చ అధ్యక్షుడు పి.వి.వి.ప్రసాదరావు పట్నాయక్, బిజెపి మెడికల్ సెల్ కన్వీనర్ కె.వి.వి.కృష్ణారావు(గోపి), డాక్టర్ అవధ్ రెడ్డి, బిజెపి రాష్ట్ర కౌన్సిల్ మెంబర్ ఉప్పాడ అప్పారావు, బిజెపి మండల పార్టీ అధ్యక్షులు మీసాల రాము నాయుడు పాల్గొన్నారు. ఆనందపురం జంక్షన్లో మెడిసెట్టి రాంజీ ఆధ్వర్యంలో సుమారు వేయి మట్టి గణపతి ప్రతిమలను పంపిణీ చేశారు. కార్యక్రమంలో వ్యాపారవేత్త చెన్నా వెంకటేష్, పతివాడ నరిసింగ రావు, సినగం రామారావు, రౌతు శ్రీను సతీష్ , తదితరులు పాల్గొన్నారు.

## గోదావరి వరద ముంపు గ్రామాల్లో కలెక్టర్, ఎమ్మెల్యే, పిఒ పర్యటన

**వి.ఆర్.పురం,సెప్టెంబర్ 6, (ప్రభాతవార్త):**



పోలవరం ప్రాజెక్టు ముంపు మండలాల్లోని వి.ఆర్.పురం మండలంలో గోదావరి వరద ముంపు గ్రామాల్లోని శ్రీరామగిరి, కల్లునూరు గ్రామాల్లో శుక్రవారం జిల్లా కలెక్టర్ దినేష్ కుమార్, రంపచోడవరం ఎమ్మెల్యే మిర్యాల శిరీష దేవి, చింతూరు ఐటిడిఏ పిఒ, సబ్ కలెక్టర్ అపూర్వ భరత్, రంపచోడవరం ఐటిడిఏ పిఒ కల్పశ్రీ పర్యటించారు. కలెక్టర్,ఎమ్మెల్యే,పిఒ చేతుల మీదుగా వరద బాధితులకు కందిపప్పు, నూనె ప్యాకెట్లు, దోమ తెరలను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా కలెక్టర్ దినేష్ కుమార్,ఎమ్మెల్యే శిరీష దేవి వరద బాధితులను అడిగి వారి సమస్యలను తెలుసుకున్నారు. పర్యటనలో చింతూరు ఎ.ఎస్.పి పంకజ్ కుమార్ మీద, ఎటపాక సిఐ కన్నప్ప రాజు, చింతూరు సిఐ దుర్గాప్రసాద్, తహసీల్దార్ సుబ్బారావు,ఎంపిడిఒ ఫణీంద్ర, వి.ఆర్. పురం ఎస్.టి.టి.సి వాళ్ళ రంగారెడ్డి, వైఎస్ ఎంపిపి వద్దాణపు భాగ్యలక్ష్మి, తెలుగుదేశం పార్టీ మండల అధ్యక్షులు ఆచంట శ్రీనివాస్ రావు, ఆ పార్టీ మండల ప్రధాన కార్యదర్శి బురకా కన్నారావు,తెలుగు యువత ఆర్గనైజింగ్ రాష్ట్ర కార్యదర్శి గొర్ల నరేష్ కుమార్ కుమార్, టిడిపి సీనియర్ నేతలు ముత్యాల రామారావు, బొర్రా నరసింహారావు, బీరకా సూర్య ప్రకాష్రావు, ముత్యాల రమేష్, జంగాల మల్లికార్జున్, తదితరులు పాల్గొన్నారు.

## నగర ప్రజలకు వినాయక చవితి శుభాకాంక్షలు

**మేయర్ గొలగాని హరి వెంకట కుమారి**




**(విశాఖపట్నం – ప్రభాత వార్త ):**

నగర ప్రజలకు మేయర్ గొలగాని హరి వెంకట కుమారి వినాయక చవితి శుభాకాంక్షలు శుక్రవారం పత్రికా ప్రకటన ద్వారా తెలియజేశారు.ఈ సందర్భంగా ఆమె విశాఖ నగరంలో ప్రకృతి వైపరీత్యాలు సంభవించకుండా, నగరం సస్యశ్యామలంగా, విశాఖ నగర ప్రజలు సుఖశాంతులతో వర్ధిల్లి ఆనందంగా జీవించాలని ఘనములకు అధిపతి అయిన ఆ విఘ్నేశ్వరుని ఆశీస్సులు అందరికీ కలగాలని ఆమె వేడుకుంటున్నాని అన్నారు.అలాగే ప్రజలు విశాఖ నగరాన్ని కలుషిత పరచకుండా పర్యావరణహితమైన మట్టి గణపతి ప్రతిమలతో వినాయక చవితిని జరుపుకోవాలని నగర ప్రజలను ఆమె విజ్ఞప్తి చేశారు.

## భక్తిశ్రద్ధలతో వినాయక ఉత్సవాలను జరుపుకోవాలి

**(విశాఖ క్రైమ్ –ప్రభాత వార్త):**



వినాయక చవితి ఉత్సవాలను పండుగ వాతావరణంలో అత్యంత భక్తిశ్రద్ధలతో, ప్రశాంత వాతావరణంలో జరుపుకోవాలని పిఎంపాలెం సీఐ బాలకృష్ణ సూచించారు. శుక్రవారం ప్రభాత వార్తతో ఆయన మాట్లాడుతూ వినాయక చవితి పండుగ సందర్భంగా వినాయక మండపం ఏర్పాటు చేయు ప్రజల కోసం ప్రత్యేకంగా ఒక సింగిల్ విండో క్లియరెన్స్ విధానం తీసుకుని వచ్చిందని తప్పనిసరిగా నిబంధనలు పాటించి అనుమతులు తీసుకోవాలని ఆయన తెలిపారు.

## వినాయక చవితికి ఏర్పాట్లు



**దుంబ్రిగుడ రూరల్, సెప్టెంబర్ 6, (ప్రభాత వార్త ):**

ఈనెల ఏడో తారీఖున జరుగు వినాయక చవితికి మండలంలోని దుంబ్రిగుడ, కించమండ, అరకు సంత బయలు తదితర మారుమూల ప్రాంతంతో సహా వినాయక చవితి పండుగను మండపాలను నిర్మాణించేందుకు విగ్రహ మండపాలను ఏర్పాట్లు చేశారు. ప్రతిఒక్కరూ పండగ చేసుకోనున్నారు.

## మట్టి వినాయకుని ఆరాధనతో ఆనందంగా అడుగులు వేద్దాం

**(విశాఖపట్నం – ప్రభాత వార్త) :**



తెలుగువారి మొదటి పండుగ వినాయక చవితి మట్టి వినాయకునితో ఆరాధన చేసి ఆనందంగా పర్యావరణానికి కృషి చేస్తూ అడుగులు వేద్దామని శుభం జువెలర్స్ అధినేతలు రాఘవేంద్ర గుప్తా. దివాకర్ లో పిలుపునిచ్చారు. మధురవాడ ప్రధాన రహదారిపై శుభం జువెలర్స్ ప్రాంగణంలో మట్టి వినాయక ప్రతిమలను స్థానికులకు పంపిణీ చేశారు. గతానికి భిన్నంగా చాలామందికి పర్యావరణం పై అవగాహన కలుగుతూ స్వచ్ఛంద సంస్థలు సైతం మట్టి వినాయక విగ్రహాలను ప్రజలకు అందిస్తున్నారని ఇదంతా శుభ పరిణామం రాఘవేంద్ర గుప్తా అన్నారు. 500 మందికి వినాయక విగ్రహాలతో పాటు వ్రతకల్పం పుస్తకాలు పూజ సామాగ్రి అందజేశారు. కార్యక్రమంలో పావని సుప్రియ, తదితరులు పాల్గొన్నారు.

## అదనపు కట్నం కోసం కోడల్ని వేధిస్తున్న టీడీపీ మాజీ కార్పొరేటర్ ఒమ్మి సన్యాసిరావు

**– పోలీసులను ఆశ్రయించిన బాధితురాలు**

**(విశాఖ క్రైమ్ – ప్రభాత వార్త ):**



తన మామ, విశాఖ యాదవ సంఘం అధ్యక్షుడు, టీడీపీ మాజీ కార్పొరేటర్ ఒమ్మి సన్యాసిరావు తననఅన్ని విధాలా వేధిస్తున్నారంటూ ఆయన కోడలు రోహిణి పోలీసుల్ని ఆశ్రయించారు. తనకు రక్షణ కల్పించి, సత్వర న్యాయం చేకూర్చాలంటూ నగర పోలీస్ కమిషనర్ శంఖ్రబ్రత బాగ్చికి ఆవేదన వ్యక్తం చేశారు. రూ.కోటి అదనపు కట్నం తేవాలంటూ చిత్రహింసలకు గురిచేస్తున్నారని మీడియా ఎదుట కూడా రోహిణి వాపోయారు. ఒమ్మి సన్యాసిరావు వల్ల తనకు, తన కుటుంబానికి ప్రాణహాని ఉందని ఆరోపించారు. సన్యాసిరావు వేధింపుల కారణంగా ఇప్పటికే తన తండ్రి బ్రెయిన్ స్ట్రోక్కు గురయ్యారని, అధికారం అండతో తమనుసన్యాసిరావు భయ భ్రాంతులకు గురి చేస్తున్నారని పోలీసులకు ఇచ్చిన ఫిర్యాదులో రోహిణి పేర్కొన్నారు. తన క్యారెక్టర్ను తప్పుగా చిత్రీకరిస్తున్నారని, ఆడపిల్ల పుట్టిందని.. అత్తింటికి రావొద్దంటున్నారని రోహిణి తెలియజేశారు.

## మట్టి వినాయక విగ్రహాలను పూజించండి

**అరకులోయ, సెప్టెంబర్ 6, (ప్రభాత వార్త ) :**



మట్టి వినాయక విగ్రహాలను పూజించి పర్యావరణాన్ని కాపాడండి అంటూ ఆంధ్రప్రదేశ్ వర్కింగ్ జర్నలిస్ట్ యూనియన్ విశాఖ ఉమ్మడి జిల్లా ప్రజలకు పిలుపునిచ్చింది. ఈ మేరకు శుక్రవారం ఏపీ ఎలక్ట్రానిక్ మీడియా, ఏపీయూడబ్ల్యూజే ఆధ్వర్యంలో విశాఖలోని జీవీఎంసీ గాంధీ విగ్రహం వద్ద మట్టి వినాయక విగ్రహాలను పంపిణీ చేశారు. ఏపీయూడబ్ల్యూజే ఉపాధ్యక్షులు చంద్రమోహన్, ఏపీయూడబ్ల్యూజే ఏపీ ఎలక్ట్రానిక్ మీడియా ప్రతినిధులు.. సురేష్, కిరణ్, ఎల్లాజి, అవతార్, ఉషారాణి, వృథ్వి, కమరుద్దీన్ మౌలానా పాల్గొన్నారు.

## జిల్లా ఉత్తమ ఉపాధ్యాయుడుకు సత్కారం

**ముంచంగిపుట్టు, సెప్టెంబర్ 6, (ప్రభాతవార్త):**



అల్లూరి సీతారామరాజు జిల్లా ముంచంగిపుట్టు మండలం కరిముకి పుట్టు ఎంపీ యూపీ పాఠశాలలో తెలుగు ఉపాధ్యాయుడిగా విధులు నిర్వహిస్తున్న వంతల రామదాసును గురుపూ జోత్సవం కార్యక్రమాన్ని పురస్కరించుకొని అల్లూరి జిల్లా ఉత్తమ ఉపాధ్యాయుడిగా ఎంపిక కావడంతో ఇటీవల పాడేరులో జిల్లా కలెక్టర్ దినేష్ కుమార్ చేతుల మీదుగా ఉత్తమ ఉపాధ్యాయుడిగా ప్రశంస పత్రాలు అవార్డును అందుకున్న వంతల రామదాసును శుక్రవారం కరిముకి పుట్టు ఎంపీ యూపీ పాఠశాలలో తోటి ఉపాధ్యాయులు ఎం. చిన్నగున్ని పడాల్,కె. గణపతి, కె. రాంబాబు, వి. సరస్వతి, ఎస్.ఎం.సి చైర్మన్ కె. గణేశ్వరరావుతోపాటు గ్రామస్తులంతా కలిసి ఉత్తమ ఉపాధ్యాయుడు రామదాసును దుస్సాలువాలు, పూలమాలలతో ఘనంగా సత్కరించి ఉపాధ్యాయుడుగా కరిముక్కుపుట్టు పాఠశాలలో ఆయన చేసిన సేవలను వారు కొనియాడారు.

## ఉత్తరాంధ్ర కాపు సంక్షేమ సేవా సంఘం ప్రతినిధుల సమావేశం

**సింహాచలం, (ప్రభాతవార్త ) :**

ఉత్తరాంధ్ర కాపు సంక్షేమ సేవా సంఘం (నూతన సంఘం) ప్రతినిధుల సమావేశం సింహాచలం పావనీ సీతారాం కళ్యాణ మండపంలో జెర్రిపోతుల ముత్యాలు అధ్యక్షతన జరిగింది . ఈ సమావేశంలో ఉత్తరాంధ్ర కాపు సంక్షేమ సేవా సంఘం ( నూతన సంఘం) కు కన్వీనర్ గా జెర్రిపోతుల ముత్యాలును ఎన్నుకోబడ్డారు. ఉత్తరాంధ్ర లో సంఘం బలోపేతం కొరకు అన్ని జిల్లాల నుంచి కాపు కులబంధ సభ్యులు ను సంగంలో భాగస్వాములను చెయ్యాలనీ. ఉత్తరాంధ్రలో రాజకీయాలకు అతీతంగా అందరిని కలుపుకొని వారి ద్వారా కాపు సామాజిక వర్గానికి సేవా కార్యక్రమాలు చెయ్యాలన్నారు. కార్యక్రమంలో విశాఖపట్నం, శ్రీకాకుళం, అనకాపల్లి, విజయ నగరం, ,అల్లూరిసీతారామ, జిల్లాలు నుంచి ఉత్తరాంధ్ర కాపు సంక్షేమ సేవా సంఘం ప్రతినిధులు మీసాల సుబ్బన్న, జమ్ము ఆదినారాయణ, ఎన్ని భాస్కరరావు, మాలపురెడ్డి కోటేశ్వరరావు, మురలీ మోహన్, భాను , జెర్రిపోతుల నరసింగరావు, సిరిపురపు శ్రీనివాసరావు, తదితరులు పాల్గొన్నారు.

## రవీంద్రభారతిలో ఘనంగా గ్రాండ్ పేరెంట్స్ డే

**ఆనందపురం, సెప్టెంబర్ 6, (ప్రభాతవార్త ):**



మండలంలోని వెల్లంకిలో ఉన్న రవీంద్రభారతి పాఠశాలలో శుక్రవారం ఘనంగా గ్రాండ్ పేరెంట్స్ డే వేడుకలు నిర్వహించారు.సుమారుగా 150 మంది తాతయ్య, అమ్మమ్మ, నానమ్మలు పాల్గొన్నారు.పిల్లవాడిని ఎవరు ఎక్కువగా ముద్దుగా చూసుకుంటారు అని అడిగినప్పుడల్లా, చాలా మంది తాతయ్య అనే సమాధానం చెప్పారు. తాత మామ్మల ఆలోచనా విధానాలు పిల్లలలో ఆత్మను పెంపొందించి వారి మానసిక ఎదుగుదలను ప్రోత్సహిస్తాయని పలువురు చెప్పారు. కార్యక్రమములో భాగంగా వారి వయసును మరచి చిన్నారులతో గ్రాండ్ పేరెంట్స్ చేసిన నృత్యాలు,ఆటపాటలు అందరినీ ఎంతగానో ఆకట్టుకున్నాయి.కార్యక్రమములో పాఠశాల ప్రిన్సిపాల్ ఆర్.ఉమామహేష్,చిన్నారులు,గ్రాండ్ పేరెంట్స్,ఉపాధ్యాయులు, తదితరులు పాల్గొన్నారు.

## 21 రకాల వినాయక చవితి పత్రి ప్రదర్శన

**కొయ్యూరు, సెప్టెంబర్6, (ప్రభాతవార్త**



మండలంలోని మర్రిపాలెం ప్రభుత్వ మహిళా డిగ్రీ కళాశాలలో వినాయక చవితి పూజకు వినియోగించే 21 రకాల వృక్షశాస్త్ర విభాగం ' పత్రి లను ప్రదర్శించారు. ఇకో క్లబ్' మరియు ఎన్ఎస్ఎస్ ఆధ్వర్యంలో తరుదు బిఎస్సి విద్యార్థులు వినాయక చవితి సందర్భంగా 21 రకాల పత్రులు కొమ్మలను సేకరించి కళాశాలలో ప్రదర్శించారు. ఈ కార్యక్రమంలో కళాశాల వైస్ ప్రిన్సిపాల్ డాక్టర్ వి కె టి మహాలక్ష్మి మాట్లాడుతూ– "పర్యావరణ హిత మట్టి వినాయకుడి ని ప్రోత్సహిద్దాం" అని పిలుపునిచ్చారు. వృక్ష శాస్త్ర విభాగాధిపతి శ్రీమతి బి.కుమారి మాట్లాడుతూ పత్రుల యొక్క ఔషధ ప్రాముఖ్యతను విద్యార్థులకు తెలియజేశారు. డాక్టర్ రాజబాబు, డాక్టర్ పుష్ప, డాక్టర్ శ్రీనివాస్, శేఖర్, సౌమిత్రి, భువన, రమణమ్మ, సీత పలువురు అధ్యాపకులు పాల్గొన్నారు. విద్యార్థులు ఉత్సాహంగా ఈ ప్రదర్శనలో పాల్గొన్నారు.

## సొసైటీ భూముల పేరిట మోసం

**(విశాఖ క్రైమ్ – ప్రభాత వార్త):**

వేరొకరి భూమిని సొసైటీ భూమిగా చూపించి, తప్పుడు డాక్యుమెంట్లతో దఫాదఫాలుగా రూ.1.20కోట్లు తీసుకుని అనేక రకాలుగా ఇబ్బంది పెట్టిన వారిపై బాధితుడు నేరుగా విశాఖ పోలీస్ కమిషనర్ ను ఆశ్రయించగా ప్రీ లిటిగేషన్ ఫోరం ద్వారా కేసు నమోదుకు ఆదేశించారు. దీంతో పెందుర్తి పోలీసులు కేసు నమోదు చేశారు. వివరాలిలా ఉన్నాయి. పెందుర్తి గవర జగ్గయ్యపాలెంకు చెందిన కాంట్రాక్టర్ గుల సత్యనారాయణ తన దూరపు బంధువు తనకాల చలపతి రావుతో కలిసి సూకాంబిక కన్స్ట్రక్షన్స్ నిర్వహిస్తున్నారు. 2019లో శాతవాహన కో–ఆపరేటివ్ సొసైటీ పేరిట దొడ్డి సూర్యారావు, మారిశెట్టి పెద్ద మల్లెపువు మరికొందరు కలిసి సత్యనారాయణ, చలపతిరావును ఆశ్రయించారు. సత్తివానిపాలెం సమీప సర్వే నంబర్ 325/1, 2లలో ఏ.08.73 సెంట్ల స్థలానికి సంబంధించి కేవలం రూ.1.20కోట్లు చెల్లిస్తే కోర్టు ద్వారా స్థలం సొంతమైపోతుందని, సొసైటీ సభ్యులే జీపీఏ చేస్తారని నమ్మబలికారు. అనంతరం సదరు స్థలంపై 40:60గా వాటాలు దక్కుతాయని చెప్పారు. దీంతో సత్యనారాయణ, చలపతిరావు అలాగే చేశారు. బ్యా%శీ%కు ద్వారా రూ.80లక్షలు, నగదుగా మరో రూ.40లక్షల్ని దొడ్డి సూర్యారావు ఖాతాలకు (మొత్తం రూ.1.20కోట్లు) చెల్లించారు. వాస్తవానికి ఇలా సొంత ఖాతాలకు డబ్బు జమ చేయించుకోవడం నేరం. ఈ నేపథ్యంలో గాజువాక సబ్ రిజిస్ట్రార్ కార్యాలయంలో తప్పుడు డాక్యుమెంట్లతో రిజిస్ట్రేషన్ కూడా చేయించేశారు. సత్యనారాయణ, చలపతిరావుకు చెరో 01.60సెంట్ల మొత్తం 3.20సెంట్లు దఖలు పడింది.

**అన్నీ మోసపూరితమే..!**

తమకు దఖలు పడిన స్థలంలో లే అవుట్ వేద్దామనుకునేసరికి ఆ స్థలం దొడ్డి సూర్యారావు తదితరులు చెప్పినట్టుగా సొసైటీ భూములు కావని, దాడి శ్రీరామకృష్ణ, ఆయన కుటుంబ సభ్యులకు చెందిన భూములుగా తేలింది. అంతే కాకుండా ఏమీ జరగకుండానే జరిగినట్టుగా తగాదాలు సృష్టించి తిరిగి బాధితులపైనే కేసులు పెట్టించే ప్రయత్నం చేశారు. దీంతో సంబంధం లేని, వివాదాస్పద భూముల్ని చూపించి, అక్రమ సంఘం ఒకటి ఏర్పాటు చేసి, తప్పుడు ఖాతాలతో చలామణి అయినట్టు బాధితుడు గుర్తించి పోలీసుల్ని ఆశ్రయించారు. తమకు తెలియకుండానే తమ పేరిట ఉన్న జీపీఏను కూడా రద్దు చేయించారు. ఈ ఘటనలో చలపతిరావు కంటే సత్యనారాయణ అధికంగా మోసపోయాడని పోలీసులు ప్రాథమికంగా తేల్చారు. దీంతో గత జూలై 29న బాధితులు సీపీని ఆశ్రయించగా ప్రీ లిటిగేషన్ ఫోరం ద్వారా పెందుర్తి పోలీసులకు కేసు అప్పగించారు. ఈ మేరకు దొడ్డి సూర్యారావు, కర్రి గణేశ్వర రావు, మారిశెట్టి పెద్ద మల్లె పువ్వు, శరగడం నాగ అప్పారావు, ఎ. గణేష్, పి.సూర్యనారాయణ, పిల్లా సత్యనారాయణ, ఎన్. సన్యాసిరావు, టీ.శ్రీనివాస్, ఎం. ఎన్. పెంటయ్య నాయుడు తదితరులపై 318 (4), రెడ్ విత్ 61(2) బీఎన్ఎస్ చట్టం ప్రకారం పెందుర్తి పోలీసులు మోసం కేసు నమోదు చేశారు.

## మట్టి వినాయక ప్రతిమలను పంపిణీ

**మాకవరపాలెం , సెప్టెంబర్ 6 (ప్రభాతవార్త ) :**



పర్యావరణ పరిరక్షణలో భాగంగా ప్రతి ఏటా మట్టి వినాయక విగ్రహాలను పంపిణీ చేస్తున్న శారదా ఫిల్లింగ్ సెంటర్( నాయుడుగారి బంకు ) కన్నూరి నాయుడు కుటుంబ సభ్యులు మట్టి వినాయక ప్రతిమలను పంపిణీ కార్యక్రమం చేపట్టారు. ఈ మేరకు మండలంలోని కొండల అగ్రహారం ప్రధాన రహదారి ఆనుకొని ఉన్న శారదా ఫిల్లింగ్ సెంటర్ వద్ద 500 గణపతి మట్టి ప్రతిమలను వినియోగదారులకు, స్థానికులకు అందజేశారు. ఈ సందర్భంగా జిల్లా వైఎస్ఆర్సిపి కార్యదర్శి కన్నూరి నాయుడు మాట్లాడుతూ గణపతి ఆశీస్సులతో తన ఫిల్లింగ్ సెంటర్ సమీపంలో గత ఎనిమిది సంవత్సరాలుగా మట్టి వినాయక పంపిణీ కార్యక్రమం పెట్టడం జరుగుతుందన్నారు. హైందవ సాంప్రదాయంలో హిందువుల తొలి పండుగా భావించే వినాయక పండుగను ప్రతి కుటుంబంలో జరుపుకోవడం ఆనవాయితీగా వస్తుందన్నారు. వినాయక పండుగ తో పాటు నిమజ్జన కార్యక్రమం ప్రతి ఒక్కరూ అత్యంత ప్రతిష్టాత్మకంగా తీసుకోవడం జరుగుతుందన్నారు. పర్యావరణ దృష్టిలో ఉంచుకొని మన పండుగలు కాలుష్య రహితంగా ఉండాలన్న ఉద్దేశంతో పర్యావరణ పరిరక్షణలో భాగంగా మట్టి వినాయక ప్రతిమలను ప్రతి సంవత్సరం పంపిణీ చేయడం జరుగుతుందన్నారు. కార్యక్రమంలో వైసీపీ నాయకులు పెట్ల భద్రాచలం రుద్ర సర్వేశ్వరావు ( సర్పం) మూకల బాలకృష్ణ పెట్ల దొరబాబు తదితరులు పాల్గొన్నారు

## జి. కోడూరు పంచాయతీ నిధుల దుర్వినియోగంపై అధికారుల విచారణ

**మాకవరపాలెం, సెప్టెంబర్ 6 (ప్రభాతవార్త ) :**



జి. కోడూరు పంచాయతీలో జరిగిన అవినీతిపై టిడిపి నాయకులు మల్ల జయబాబు తదితరులు ఫిర్యాదు మేరకు అధికారులు విచారణ చేపట్టారు. ఈ మేరకు శుక్రవారం మండలంలోని జి. కోడూరులో పంచాయతీ కార్యాలయంలో విచారణ నిమిత్తం వచ్చిన అధికారులు రికార్డులు తనిఖీ చేశారు. కోడూరు పంచాయతీలో ఏటువంటి అభివృద్ధి పనులు చేయకుండానే నిధులు డ్రా చేశారంటూ అదే గ్రామానికి చెందిన మల్ల జయ బాబు మరికొందరు జిల్లా కలెక్టర్, జిల్లా పంచాయతీ అధికారికి ఫిర్యాదు చేశారు. పంచాయతీలో విచారణ మేరకు ఆగస్టు నెలలో అధికారులు వచ్చినప్పటికీ సర్పంచ్ హాజరు కాలేదన్న నెపంతో విచారణ వాయిదా వేశారు. దీంతో రెండోసారి శుక్రవారం అధికారులు విచారణ మొత్తం వచ్చారు. ఈరోజు కూడా సర్పంచ్ రాకపోయినప్పటికీ పంచాయతీ కార్యాలయంలో రికార్డులను అధికారులు తనిఖీ చేశారు. విచారణ అధికారిగా పాల్గొన్న సబ్బవరం ఈవోపీఆర్డీ మహేష్, పంచాయతీ కార్యదర్శి రాజారావు ఫిర్యాదుదారుడు మల్ల జై బాబు సమక్షంలో పంచాయతీ రికార్డులు సీజ్ చేశారు. సందర్భంగా విచారణ అధికారులు మాట్లాడుతూ ఛాతి రికార్డులు పూర్తిస్థాయిలో నిర్వహించి ఉన్నతాధికారులకు నివేదిక ఇవ్వనున్నట్లు అధికారులు తెలిపారు. కార్యక్రమంలో మాకవరపాలెం ఎంపీడీవో సీతామహాలక్ష్మి పాల్గొన్నారు

## ప్రశంసా పత్రం అందుకున్న నరసింహమూర్తి

**రోలుగుంట ( మాకవరపాలెం ) సెప్టెంబర్ 6 (ప్రభాతవార్త ) :**



సర్వేపల్లి రాధాకృష్ణన్ జయంతి సందర్భంగా జిల్లాలో ఉత్తమ ఉపాధ్యాయ లుగా అనకాపల్లి కలెక్టర్ విజయ కృష్ణన్ అనకాపల్లి ఎమ్మెల్యే కొణతాల రామకృష్ణ చేతుల మీదుగా ప్రశంసా పత్రం అందుకున్న ఉపాధ్యాయుడు ఏక నరసింహమూర్తి. అనకాపల్లి జిల్లా రోలుగుంట మండలం శరభవరం సమీపం వైబి పట్నం ప్రాథమిక పాఠశాల ఉపాధ్యాయుడిగా విధులు నిర్వహిస్తున్న నరసింహమూర్తికి అవార్డు రావడం పట్ల పలువురు అభినందిస్తున్నారు. ఉత్తమ ఉపాధ్యాయ అవార్డు స్వీకరించిన నరసింహమూర్తి గతంలో 8 సంవత్సరాల పాటు పాత్రికేయ వృత్తిలో కొనసాగారు. తదనంతరం ఉపాధ్యాయవృత్తులో రోలుగుంట మండలం అంట్లపాలెం ప్రాథమిక పాఠశాలలో 10 సంవత్సరాలు పనిచేశారు. ప్రస్తుతం అదే మండలంలో మారుమూల గిరిజన గ్రామమైన ఎర్ర భూపాలపట్నం మండల పరిషత్ ప్రాథమిక పాఠశాలలో ఉపాధ్యాయుడిగా పని చేస్తున్నారు. రోలుగుంట మండలంలో 15 సంవత్సరాల పాటు మారుమూల పాఠశాలలో పనిచేసే ఉన్నదా ఉన్నతాధికారుల గుర్తింపు పొందిన నరసింహమూర్తికి ఈరోజు జరిగిన కార్యక్రమంలో అనకాపల్లి జిల్లా కలెక్టర్ ఎమ్మెల్యే కొణతాల రామకృష్ణ జిల్లా విద్యాశాఖ అధికారి వెంకట మహాలక్ష్మి చేతుల మీదుగా ప్రశంసాపత్రం అందుకున్నారు. సందర్భంగా నరసింహమూర్తి మాట్లాడుతూ ఉన్నతాధికారులు తనకిచ్చిన గుర్తింపుకు వృత్తిపరంగా మరింత బాధ్యతను పెంచిందని నరసింహమూర్తి ప్రభాతవార్తకు తెలియజేశారు.

## ఉత్తమ ఉపాధ్యాయుడుగా కలెక్టర్ ప్రశంస పత్రం



డుంబ్రిగుడ రూరల్, సెప్టెంబర్ 6, (ప్రభాతవార్త): మండలంలోని కంద్రం పంచాయతీ బైలుగూడ ఎంపీపీ పాఠశాల ఉపాధ్యాయుడు సుబ్బారావును ఉత్తమ ఉపాధ్యాయుడుగా ఈనెల 5నా అల్లూరి సీతారామరాజు జిల్లా కలెక్టర్ దినేష్ కుమార్ చేతుల మీదుగా ఉత్తమ అవార్డు ప్రశంస పత్రము అందుకున్నారు.

## మరణించిన పోలీసుల కుటుంబ సభ్యులతో ఎస్పీ సమీక్ష




అనకాపల్లి, సెప్టెంబర్ 6, ప్రభాత వార్త : అనకాపల్లి జిల్లా పోలీస్ కార్యాలయంలో విధి నిర్వహణలో అనారోగ్యం మరియు ప్రమాదాల్లో మరణించిన 19 మంది పోలీసు కుటుంబ సభ్యుల సమస్యలపై జిల్లా ఎస్పీ ఎం.దీపిక సమీక్షించారు. ఈ సందర్భంగా మరణించిన పోలీసుల సేవలను కొనియాడి, తన సంతాపాన్ని తెలిపారు. మీరంతా పోలీస్ కుటుంబంలోని సభ్యులేనన్నారు. పోలీసుల సంక్షేమమే ప్రధమ కర్తవ్యం అన్నారు. మీకు ఎటువంటి సహాయం అవసరమైన నేరుగా నన్ను కలవచ్చున్నారు. ప్రభుత్వ పరంగా వారికి మరణానంతరం రావలసిన బెనిఫిట్స్, కారుణ్య నియామకాలు మరియు ప్రభుత్వ నుండి రావలసిన ఇతర ఆర్థికపరమైన బెనిఫిట్స్ త్వరగా అందేటట్లు చర్యలు చేపడతామన్నారు. కారుణ్య నియామకాల గురించి జిల్లా కలెక్టర్ గారికి లెటర్ పెట్టడం జరిగిందని, ఉద్యోగ ఖాళీలు మరియు సీనియార్టీ ప్రకారం నియామకాలు జరుగుతాయని జిల్లా ఎస్పీ తెలిపారు. కుటుంబ సభ్యుల వివరాలు, విద్యార్హతలు అడిగి తెలుసుకున్నారు. అనకాపల్లి జిల్లా పోలీస్ నుండి డిప్యూటేషన్ పై స్టీల్ ప్లాంట్ లో పనిచేస్తున్న హోంగార్డు పి.అప్పలనాయుడు అనారోగ్యంతో మరణించిన కారణంగా అతని భార్య కుమారి కి సెంట్రల్ వెల్ఫేర్ ఫండ్ నుండి రూ.15,000/- నగదు చెక్కును జిల్లా ఎస్పీ అందజేశారు. కార్యక్రమంలో అదనపు ఎస్పీ ఎం.దేవప్రసాద్, ఏవో బి.శారద, రిజర్వ్ ఇన్స్పెక్టర్లు సతీష్ మరియు సంజీవరావు కార్యాలయ సిబ్బంది, పోలీసు కుటుంబాలు పాల్గొన్నారు.

## సిహెచ్ నాగావరంలో పారిశుధ్య పనులు చేపట్టాలి



గొలుగొండ, సెప్టెంబర్ 6, ప్రభాతవార్త : సిహెచ్ నాగాపురం పంచాయతీలో పారిశుధ్యం పనులు చేపట్టాలని గ్రామస్తులు కోరుతున్నారు. అపారశుధ్యం నెలకొని వేదికలవలన్నీ కూడికతో నిండి రోడ్ల వెంట మురికి నీరు ప్రవహిస్తుందని గ్రామస్తులు తెలిపారు. ఇటీవల కురుస్తున్న వర్షాలకు అపారిశ్యం పెరిగి రోగాలు ప్రబలుతున్నాయని మీరు ఆందోళన చెందుతున్నారు. గ్రామంలో ఎటు చూసినా మురుకునీరే కనిపిస్తుందని కాలవల శుభ్రపరచి మురుగనీరు ప్రవాహానికి మార్గం ఏర్పాటు చేయాలని మీరు డిమాండ్ చేస్తున్నారు. పంచాయతీ అధికారులు తమ సమస్యలను పరిష్కారం చేయాలని మెరుగైన పారిశుధ్యం అందించాలని కోరుతున్నారు. ఇప్పటికే పలు మార్లు సూచించినప్పటికీ పట్టించుకోకుండా వ్యవహరిస్తున్నారని మీరు అన్నారు.

## స్టాఫ్ నర్సుల సమస్యలు పరిష్కరించాలని మాజీ మంత్రికి వినతి

### సమస్యలను ప్రభుత్వం దృష్టికి తీసుకు వెళ్తానని శ్రావణ్ హామీ



పాడేరు,సెప్టెంబర్6, ప్రభాతవాత: అల్లూరి జిల్లా కేంద్రం పాడేరు మాజీ మంత్రి కిడారి క్యాంపు కార్యాలయంలో పాడేరు ప్రభుత్వ ఆసుపత్రిలో విధులు నిర్వరిస్తున్న స్టాఫ్ నర్సులు మాజీ మంత్రి టీడీపీ అరకు పార్లమెంట్ అధ్యక్షులు కిడారి శ్రావణ్ కుమార్ కు సమస్యలు పరిష్కరించాలని వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా స్టాఫ్ నర్సులు మాట్లాడుతూ దశబ్ద కాలం పాటు నర్సులుగా విధులు నిర్వహిస్తున్నా రెగ్యులర్ చేయకుండా గత వైసీపీ జగన్ ప్రభుత్వం కనీసం పట్టించుకోలేదని కానీ గత వైసీపీ ప్రభుత్వ అనాలోచితం వల్ల సచివాలయ ఏ ఎన్ ఎం లకు రెండు సంవత్సరాలు జి. ఎన్. ఎం ట్రైనింగ్ ఇచ్చి మా స్టాఫ్ నర్సుల కేడర్ ఇచ్చి రెగ్యులర్ నోటిఫికేషన్ ఇచ్చి నోటిఫికేషన్ చేయడానికి ప్రయత్నం చేసిందని కానీ రాష్ట్ర వ్యాప్తంగా సుమారుగా 11,500 కాంట్రాక్టు పద్ధతిలో విధులు నిర్వహిస్తున్నామని తమకు టీడీపీ ప్రభుత్వంలో న్యాయం చేస్తారని ఆశిస్తున్నామని మాజీ మంత్రి కిడారి శ్రావణ్ కుమార్ ని కోరగా మాజీ మంత్రి కిడారి శ్రావణ్ కుమార్ మాట్లాడుతూ తెలుగుదేశం పార్టీ ఏ ఒక్కరిని అన్యాయం చేయకుండా చూస్తాదాని స్టాఫ్ నర్సులు సమస్యలు ప్రభుత్వం దృష్టికి తీసుకువెళ్లి ప్రతి ఒక్కరిని న్యాయం చేసేలా వైద్య ఆరోగ్య మంత్రి దృష్టికి తీసుకువెళ్లి న్యాయం చేసేలా చూస్తానని మాజీ మంత్రి కిడారి శ్రావణ్ కుమార్ అన్నారు. దారెలా సర్పంచ్ పాంగి పాండురంగ స్వామి,మాజీ జడ్పీటీసీ సాగర సుబ్బారావు టీడీపీ నాయకులు కర్జ అచ్చిబాబు, త్రినాధ్, మురళి, శెట్టి జక్కయ్య,అప్పలరాజు కమలాకర్ , తదితరులు పాల్గొన్నారు.

## మీకోసంలో వినతుల వెల్లువ

### 109 ఫిర్యాదులు స్వీరించిన అధికారులు



పాడేరు, సెప్టెంబరు6, ప్రభాతవార్త: సమీకృత గిరిజనాభివృద్ధి సంస్థలో శుక్రవారం నిర్వహించిన మీకోసం ప్రజా సమస్యల పరిష్కార వేదికకు వినతులు వెల్లువెత్తాయి. జాయింట్ కలెక్టర్ డా. ఎం. జె. అభిషేక్ గౌడ్, ఐటిడి ఏ పి. ఓ వి. అభిషేక్, సబ్ కలెక్టర్ సౌర్యమన్ పటేల్, డి ఆర్ ఓ పద్మావతి సంయుక్తంగా వివిద మండలాల నుండి వచ్చిన అర్జీదారుల నుండి 109 వినతులు స్వీకరించారు. స్వీకరించిన ఫిర్యాదులను సంబంధిత జిల్లా అధికారులకు అందజేసి పరిష్కరించాలని ఆదేశించారు.ఈ కార్యక్రమంలో గిరిజన సంక్షేమ శాఖ ఉప సంచాలకులు ఐ. కొండల రావు, ఎస్.డి.సి. వి వి ఎస్. శర్మ, జిల్లా వైద్య ఆరోగ్య శాఖాధికారి డా.జమాల్ భాషా, జిల్లా వ్యవసాయాధికారి ఎస్. బి. ఎస్.నంద్, జిల్లా పంచాయతీ అధికారి కొండల రావు. డివిజనల్ పంచాయతీ అధికారి పి. ఎస్. కుమార్, జిల్లా ఉద్యాన వన అధికారి రమేష్ కుమార్ రావు తదితరులు పాల్గొన్నారు.

## కేంద్రమంత్రి జార్జ్ కురియన్‌ను మర్యాదపూర్వకంగా కలిసిన కేఎన్ఆర్



గాజువాక,సెప్టెంబర్ 6,ప్రభాతవార్త : కేంద్ర మత్స్యకార, పశుసంవర్ధక, పాడి పరిశ్రమ,మైనారిటీ వ్యవహారాల శాఖ సహాయ మంత్రి జార్జ్ కురియన్‌ని విశాఖ పార్టీ కార్యాలయంలో గాజువాక బిజెపి కన్వీనర్ కరణంరెడ్డి నరసింగరావు శుక్రవారం మర్యాదపూర్వకంగా కలిసారు. భారత దేశంలో ప్రధాని మోదీ నాయకత్వంలో ఎన్.డి.ఏ కూటమి ప్రభుత్వం మైనారిటీలకు అధిక ప్రాధాన్యతనిస్తుందని అన్నారు. ముస్లిం క్రిష్టియన్లకు సరైన భద్రత కేవలం బిజెపి ద్వారా మాత్రమే సాధ్యమని అన్నారు. అనంతరం గాజువాకలో బిజెపి సభ్యత్వం జోరుగా సాగుతుందని కేంద్ర మంత్రి దృష్టికి తీసుకొని వెల్లినట్లు నరసింగరావు తెలిపారు. కార్యక్రమంలో నాయకులు బొత్స దిలీప్, యువశ్రీ ,రంగనాయకులు, జగదీష్,మనోహర్, తదితరులు పాల్గొన్నారు.

## జిల్లా ఉత్తమ ఉపాధ్యాయ పురస్కారంపై ప్రశంసలు



రాజవొమ్మంగి, సెప్టెంబరు 6, ప్రభాతవార్త : అల్లూరి సీతారామరాజు జిల్లా కలెక్టర్ దినేష్ కుమార్ చేతులు మీదుగా జిల్లా ఉత్తమ ఉపాధ్యాయురాలుగా పురస్కారం అందుకొన్న సింగంపల్లి గిరిజన సంక్షేమ బాలికోన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు సుబ్రమ ణ్యేశ్వరిని పలువురు అభినందనలు తెలిపారు. ఆశ్రమ పాఠశాల ఉపాధ్యాయులు కూడా హర్షం వ్యక్తం చేశారు. కార్యక్రమంలో శాంతిపాప, లక్ష్మీ బాయి, స్రవంతి, సత్యవతి, గౌతమీ దేవి, రాజ్యలక్ష్మి, వరలక్ష్మి, ఫ్లారెన్స్ మణి, రాణి విక్టోరియా, భవాని, కె.వరలక్ష్మి, యం. సూర్య భాస్కర్ రావు, నూకరాజు, పి.కుమారి, కె.లక్ష్మి, ఎ. లక్ష్మీ, ఎ. లోవరాజు , విద్యార్థినులు పాల్గొన్నారు..

## జీవిఎంసిలో పి.సి.సి.బి మట్టి గణపతి ప్రతిమల పంపిణీ



(విశాఖపట్నం – ప్రభాత వార్త) : నగర కాలుష్యానికి స్వస్తి చెబుతూ పర్యావరణ హితమైన వస్తువులతో వినాయక చవితి పర్వదినాన్ని జరుపుకోవాలని జీవీఎంసీ అదనపు కమిషనర్ డి.వి.రమణమూర్తి పేర్కొన్నారు. శుక్రవారం ఆంధ్రప్రదేశ్ పొల్యూషన్ కంట్రోల్ బోర్డు, విశాఖపట్నం వారి సౌజన్యంతో జీవీఎంసీ కమిషనర్ డాక్టర్ పి.సంపత్ కుమార్ ఆదేశాల మేరకు జీవీఎంసీ ఉద్యోగులకు, ప్రజలకు 600 మట్టి గణపతి ప్రతిమలను ప్రాజెక్టు డైరెక్టర్ యు.సి.డి ఎం.వి.డి ఫణి రామ్ తో కలిసి ఆయన పంపిణీ చేశారు.ఈ సందర్భంగా అదనపు కమిషనర్ మాట్లాడుతూ జీవీఎంసీ కమిషనర్ డాక్టర్ పి.సంపత్ కుమార్ నగర ప్రజలందరకు ముందస్తుగా వినాయక చవితి శుభాకాంక్షలను ఒక ప్రకటన ద్వారా తెలిపారన్నారు. పర్యావరణ పరిరక్షణకు ప్రజలందరూ సహకరించాలని, నగర కాలుష్యాన్ని అరికట్టేందుకు పర్యావరణహితమైన వస్తువులతో, మట్టి గణపతి ప్రతిమలతో వినాయక చవితి పర్వదినాన్ని జరుపుకోవాలని కమిషనర్ సూచనల మేరకు పొల్యూషన్ కంట్రోల్ బోర్డు సౌజన్యంతో ఏర్పాటు చేసిన 600 మట్టి గణపతి ప్రతిమలను పంపిణీ కార్యక్రమం చేపట్టడం జరిగిందని అదనపు కమిషనర్ తెలిపారు.

## తాగునీరు.. రహదారి సమస్యల పరిష్కారం

రాజవొమ్మంగి, సెప్టెంబరు 6, ప్రభాతవార్త తంటికొండ పంచాయితీ సింగంపల్లి గ్రామంలో తాగునీటి పథకం పనిచేయక పోవడంతో ఆగ్రామానికి చెందిన 120 కుటుంబాల వారు తాగునీటి ఇబ్బందులను చాలాకాలంగా ఎదుర్కొంటున్నారు. తాగునీటి పథకాన్ని బాగు చేయించి వినియోగంలోకి తెచ్చినట్లు సర్పంచ్ ఆగూరి సుబ్బలక్ష్మి తెలిపారు. ఇదే పంచాయితీ డి.మల్లవరం గ్రామంలో రహదారి ప్రాంతంలో గండిపడటంతో ఆప్రాంతాన్ని కూడా పూడ్చినట్లు సర్పంచ్ అన్నారు.

## మట్టి వినాయక ప్రతిమలు పంపిణీ



భీమునిపట్నం, సెప్టెంబర్ 6, ప్రభాత వార్త : భీమునిపట్నం బార్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ప్రిన్సిపల్ జూనియర్ సివిల్ జడ్జి భీముని పట్నం నాగేశ్వరరావు చేతులమీదుగా వినాయక చవితి సందర్భంగా మట్టి వినాయక ప్రతిమలు న్యాయవాదులకు,కోర్టు సిబ్బందికి, న్యాయవాదులు గుమస్తాలకు , కక్షిదారులకు అందజేసినారు. కార్యక్రమంలో భాగంగా ప్రిన్సిపల్ జూనియర్ సివిల్ జడ్జి నాగేశ్వరరావు గారు మాట్లాడుతూ కాలుష్య రహిత వాతావరణం కోసం ఈ కార్యక్రమమును చేపట్టిన భీమునిపట్నం బార్ అసోసియేషన్ ప్రతినిధులను అభినందించారు. న్యాయవాద సంఘ అధ్యక్షులు పార్వతీశం, కోశాధికారి ముమ్మిడిశెట్టి సునీల్ , న్యాయవాదులు పోలిశెట్టి వెంకటేశ్వరరావు , బాల భాస్కర్, ఏపీపీ రవి, వాణి , తదితరులు పాల్గొన్నారు.

## నక్కపల్లి నుంచి జనసేన జనవాణి కార్యక్రమం ప్రారంభం



నక్కపల్లి,ప్రభాత వార్త: పాయకరావుపేట నియోజకవర్గంలో ఉన్న నాలుగు మండలాల్లో జనవాణి కార్యక్రమం, తొలివిడతగా నక్కపల్లి మండలం నుంచి ప్రారంభిస్తున్నామని ఆ పార్టీ రాష్ట్ర కార్యదర్శి బోడపాటి శివ దత్తు తెలిపారు. నక్కపల్లి పార్టీ కార్యాలయంలో శుక్రవారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో మాట్లాడారు. కూటమి ప్రభుత్వంలో పాయకరావుపేట నియోజకవర్గంలో ప్రజలకు అందుబాటులో జనసేన పార్టీ వుండే విధంగా ప్రణాళిక సిద్ధం చేశామని అన్నారు. తొలివిడత జనవాణి కార్యక్రమం నక్కపల్లి మండలం జనసేన పార్టీ కార్యాలయంలో నెల రోజుల పాటు జరుగుతోందని, ప్రతిరోజూ ఉదయం 9 నుండి మధ్యాహ్నం 12 గంటల వరకు ఆర్జీలు సేకరించబడతాయని చెప్పారు. కార్యాలయంలో అందుబాటులో వుండే నాయకులు. కాగిత ఎంపీటీసీ, అనకాపల్లి జిల్లా కార్యదర్శి ఆకేటి గోవిందరావు, అనకాపల్లి జిల్లా సంయుక్త కార్యదర్శి కురందాసు అప్పలరాజు, జనసేన పార్టీ నాయకులు పాము గణేష్ తో పాటు నాయకులు అందుబాటులో ఉంటారని ఆయన చెప్పారు.

## కిక్కిరిసిన రాజవొమ్మంగి ప్రధాన రహదారి



రాజవొమ్మంగి, సెప్టెంబరు 6, ప్రభాతవార్త రాజవొమ్మంగి ప్రదాన రహదారి పక్కనే వివిధ రంగులతో వినాయకుని విగ్రహాలను అమ్మ కానికి వ్యాపారులు సిద్ధం చేశారు. తోరణాలు, పూజా సామాగ్రి కూడా ఉండటంతో వాటిని కొనుగోలు చేయడానికి వచ్చిన భక్తులతో ఆప్రాంతమంతా పండుగ వాతావరణం ఏర్ప డింది. మండలంలో గల రెండు పోలీస్ స్టేషన్ల పరిధిలో వినాయకుని మండపాల ఏర్పాటుకు కమిటీ సభ్యులు 50 దరఖాస్తులను చేసుకున్నారని వాటిని పరిశీలించి అనుమతు లను ఇస్తున్నట్లు రాజవొమ్మంగి పోలీస్ సర్కిల్ స్పెక్టర్ సన్యాసినాయుడు శుక్రవారం సాయం త్రం ప్రభాతవార్తకు తెలిపారు. నిబంధనల ప్రకారం నిమజ్జన సమయంలో పోలీసులకు సమాచా రాన్ని ఇచ్చి తగుజాగ్రత్తలను పాటించాలని కమిటీ సభ్యులకు పోలీసులు సూచించారు.

## జిల్లా అదనపు ఎస్పీగా బాధ్యతలు స్వీకరణ




అనకాపల్లి, సెప్టెంబరు 6, ప్రభాత వార్త : జిల్లా అదనపు ఎస్పీ (క్రైమ్స్) గా ఎల్. మోహనరావు శుక్రవారం బాధ్యతలు స్వీకరించారు. మోహన రావు డీ.ఎస్.ఆర్.పీ, రాజమం డ్రిలో పనిచేస్తూ పదోన్నతి పై సాధారణ బదిలీల్లో భాగంగా అనకాపల్లి జిల్లా అదనపు ఎస్పీ (క్రైమ్స్) గా తన కార్యాలయంలో బాధ్యతలు స్వీకరించారు. అనంతరం జిల్లా ఎస్పీ ఎం.దీపికని మర్యాదపూర్వకంగా కలిసి పూలగుచ్ఛాన్ని అందజేశారు.

## పోలీస్ స్టేషన్ ఆవరణలో చెట్ల తొలగింపు..

(నక్కపల్లి, ప్రభాతవార్త) : పోలీస్ స్టేషన్ చుట్టూ ప్రమాద స్థాయిలో ఉన్న చెట్లను కరెంటు తీగలనుంచి శుక్రవారం తొలగించారు. విద్యుత్ సిబ్బంది ఏఈ కృష్ణ ఆధ్వర్యంలో లైన్మెన్ వెంకటేష్ తోపాటు ఇతర సిబ్బంది కలసి కరెంటు తీగలిపే ఉన్న చెట్లను తొలగించారు. సీఐ కుమార్ స్వామి పరివేక్షణలో ఎస్సై సన్నీ బాబు ఉన్నారు.

## నీకు ఓట్లు వేసిన 40 శాతం ప్రజలకు ఏం చేసావు జగన్



అనకాపల్లి, సెప్టెంబర్ 6, ప్రభాత వార్త : వైసీపీ రాష్ట్ర అధ్యక్షులు జగన్మోహన్ రెడ్డి తనకు 40 శాతం ఓట్లు వేశారని గొప్పలు చెప్పున్న వ్యక్తి విజయవాడకు విపత్తు సంభవిస్తే తనకు ఓట్లు వేసిన వారికి ఏం సహాయ సహకారాలు అందించారో జగన్ రెడ్డి పత్రికా ముఖంగా తెలియజేయాలని మాజీ శాసన మండలి సభ్యులు తెలుగుదేశం పార్టీ రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి బుద్ధ నాగ జగదీశ్వరరావు జగన్ రెడ్డిని డిమాండ్ చేశారు. విజయవాడకి 113 సంవత్సరాలు క్రితం విపత్తు సంభవించిందని, మరల ఇప్పుడు సంభవించిందని, ఇటువంటి పరిస్థితుల్లో ముఖ్యమంత్రి, మంత్రులు, శాసనసభ్యులు, అధికార యంత్రాంగం శక్తికి మించి పని చేస్తున్నారన్నారు. ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు 74 సంవత్సరాలు వయసులో గత ఐదు రోజులు గా 20 గంటలకు పైగా పనిచేస్తున్నారని 2004లో హుదూద్ తుఫాన్ వచ్చినప్పుడు విశాఖపట్నంలో ఉండి సహాయ సహకారాలు అందించిన దానికంటే నేడు ప్రజలు చంద్రబాబుపై ఉంచిన నమ్మకంతో ప్రజలకు జరిగిన ఆస్తి ప్రాణ నష్టాలు అన్నార్తులకు సేవలు అందించాలని ఉద్దేశంతో కేంద్ర సహకారంతో బోట్లు, హెలికాప్టర్లు, ఆర్మీ, స్వచ్ఛంద సంస్థలు ప్రజా సంఘాలు, ఇతర జిల్లాల్లో ఉన్నవారు సైతం వరద బాధితులకు తమ వంతు సహకారాన్ని అందిస్తే, వైసిపి మాజీమంత్రులు ఆర్కే రోజా పేర్ని నాని అంబటి రాంబాబు బొత్స వంటివారు ప్రభుత్వంపై బురద రాజకీయాలు చేస్తున్నారన్నారు. కార్యక్రమంలో కోట్ని రామకృష్ణ, కాంద్రేగుల సత్యనారాయణ, తదితరులు పాల్గొన్నారు.

## దేశం, ధర్మం, సిద్ధాంతం కోసం పని చేసే పార్టీ బిజెపి



గాజువాక,సెప్టెంబర్ 6,ప్రభాతవార్త : గాజువాక పాతకర్నవానిపాలెం బిజెపి కార్యాలయంలో కన్వీనర్ కరణంరెడ్డి నరసింగరావు అధ్యక్షతన శుక్రవారం నూతన సభ్యత్వ నమోదు కార్యక్రమంలో సమీక్షా సమావేశం జరిగింది. ప్రధాని మోది ఈ నెల రెండవ తేదీ సాయంత్రం మొదటి సభ్యత్వం తీసుకున్నారని కేవలం మూడు రోజుల్లో దేశ వ్యాప్తంగా కోటి మంది కార్యకర్తలు సభ్యత్వం తీసుకున్నారని అన్నారు. గాజువాకలో లక్ష మందికి సభ్యత్వం చేయించాలని వార్డ్ మండల అధ్యక్షులను కోరారు. దేశం కోసం ధర్మం సిద్ధాంతం కోసం పని చేసే పార్టీ బిజెపి అని అన్నారు. వార్డుల వారీగా సమీక్ష నిర్వహించారు. అందరి సలహాలు సూచనలు తీసుకున్నారు. కార్యక్రమంలో నాయకులు వి.రోహిణి,ములకలపల్లి ప్రకాష్ ,గూటూరు శంకరావు ,నాగేశ్వరావు ,ఈగలపాటి యువశ్రీ,బొత్స.దిలీప్,పేర్ల అప్పారావు, రంగనాయకులు, జగదీష్ , తదితరులు పాల్గొన్నారు.

## డెంకాడకు రోడ్డు నిర్మించాలి.. గిరిజనుల ఆందోళన

గొలుగొండ, సెప్టెంబర్ 6, ప్రభాతవార్త ఆరిల్లోవ అటవీ ప్రాంతంలో డెంకాడ వద్ద నివాసం ఏర్పరచుకున్న పివిటిజీలకు రహదారి సౌకర్యం కల్పించాలని సిపిఎం డిమాండ్ చేసింది. గిరిజనుల తరఫున శుక్రవారం ఆందోళన చేపట్టారు. అటవీ ప్రాంతం నుండి డెంకాడ వరకు మొత్తం అడవి కావడంతో రహదారి సౌకర్యం లేక పలు ఇబ్బందులు ఎదుర్కొంటున్న గిరిజనులకు రహదారి నిర్మించి సౌకర్యం కల్పించాలన్నారు. 15 ఏళ్ల క్రితం కొయ్యూరు మండలం నుండి ఒక గ్రామం మొత్తం ఆరిల్లోవ అటవీ ప్రాంతంలో నివాసం ఏర్పరచుకున్నారు. అప్పటినుంచి రహదారి కోసం పోరాటం చేస్తూనే ఉన్నారు. డెంకాడ సమీపంలో పూర్తిస్థాయి నివాసాలు ఏర్పరచుకొని శాశ్వత గృహాలు నిర్మించుకున్నారు. కొత్త ఎల్లవరం శివారు గ్రామంగా డెంకాడను అప్పట్లోనే అనుసంధానం చేశారు. అయితే పూర్తిగా నివసిస్తున్న ప్రదేశం రిజర్వ్ ఫారెస్ట్ కావడం నర్సీపట్నం రోడ్డు నుండి అడవిలో కాలినడకనే మీరు గ్రామం చేరుకుంటారు. గతంలో విద్యుత్ సౌకర్యం, సోలార్ మంచినీటి పథకం నిర్మించారు. అనంతకాలంలోనే ఈ గ్రామ సమస్యలు జిల్లా కలెక్టర్ నుండి ప్రజా ప్రతినిధుల వరకు ప్రతిసారి అర్జీలు అందిస్తూనే వస్తున్నారు. . ఈసారైనా తమకు రహదారి సౌకర్యం కల్పించి ఆదుకోవాలని మీరు కోరుతున్నారు. పప్పుశెట్టి పాలెం జంక్షన్ నుండి సుమారు నాలుగు కిలోమీటర్లు డెంకాడ వద్ద వీరు నివాసం ఉంటున్నారు. పాఠశాలకు వెళ్లాలన్న కాలినడకనే కొత్త ఎల్లవరం, జిల్లేడపూడి చేరుకోవాలి. నిర్మించాలని సిపిఎం జిల్లా కమిటి సభ్యుడు అడిగర్ల రాజు ప్రభుత్వాన్ని డిమాండ్ చేసారు. కార్యక్రమంలో టి. అప్పారావు,సత్తిబాబు,ఎం. పాండురాజు,సుబ్బారావు,నారీ,చంటి, తదితరులు పాల్గొన్నారు.

## ఒడ్డిమెట్ట లక్ష్మీ గణపతి ఉత్సవాలకు ఏర్పాట్లు పూర్తి



(నక్కపల్లి :ప్రభాతవార్త): చరిత్ర కలిగిన మండలంలోని దేవవరం శివారు వడ్డీ మెట్ల లక్ష్మీ గణపతి నవరాత్రి ఉత్సవాల శనివారం నుంచి ఘనంగా ప్రారంభం కానున్నాయి. ఇందుకు సంబంధించి ఆలయ నిర్వహకులు పెద్ద ఎత్తున ఏర్పాట్లు చేశారు. తొమ్మిది రోజులు పాటు జరగా ఈ నవరాత్రి ఉత్సవాలకు ఆలయ కమిటీ అన్ని ఏర్పాట్లు చేసింది. జిల్లా నలుమూలల తోపాటు తూర్పుగోదావరి జిల్లా నుంచి ఈ ఉత్సవాలకు పెద్ద ఎత్తున భక్తులు వేలాదిగా తరలివస్తారు. అందుకు అవసరమైన అన్ని ఏర్పాట్లు చేశారు ప్రత్యేక దర్శనాలతో పాటు క్యూలైన్లు ఏర్పాటు చేశారు. శనివారం ఉదయం పూజా కార్యక్రమాలు అనంతరం భక్తులు దర్శనాలకు అవకాశం కల్పిస్తారు. భక్తులకు ఎటువంటి అసౌకర్యం జరగకుండా ఉండేటట్లు అన్ని ఏర్పాట్లు చేశారు. ఉత్సవాల సందర్భంగా ఎటువంటి అవాంఛనీయమైన సంఘటన జరగకుండా సీఐ కుమారస్వామి ఆధ్వర్యంలో ఎస్సై సన్నీ బాబు చూస్తున్నారు. ఉత్సవాలు ఘనంగా జరిగేటట్లు పోలీసులకు సహకరించాలని సీఐ కుమారస్వామి కోరారు.


## కిక్కిరిసిన పాడేరు మెయిన్ రోడ్డు

పాడేరు,సెప్టెంబర్7, ప్రభాతవార్త: ఈనెల 7 వ తేదీ(శనివారం) వినాయక చవితి పండుగ సందర్భంగా పూజాక. కావలసిన వినాయకుని ప్రతిమలు,పూజా సామాగ్రి కొనుగోలు చేయడానికి పాడేరు మండలం చుట్టూ ప్రక్కల ఉన్న గ్రామాల నుంచి ప్రజలు పాడేరు పట్టణానికి తరలి రావడంతో మెయిన్ రోడ్డు ప్రజలతో వాహనాలతో కిక్కిరిసి పోయింది.వినాయక చవితి పూజకు కావలసిన వినాయకుని ప్రతిమలు విక్రయించే దుకాణాలు కొనుగోలు దారులతో కిక్కిరిసింది.

## సీఐ కుమారస్వామిని సత్కరించిన జనసేన నాయకులు

(నక్కపల్లి, ప్రభాతవార్త ): నూతనంగా బాధ్యతలు చేపట్టిన నక్కపల్లి సిఐ కుమారస్వామిని శుక్రవారం జనసేన పార్టీ రాష్ట్ర కార్యదర్శి బోడపాటి శివ దత్తు మర్యాదపూర్వకంగా కలిసి ఆయన సత్కరించారు. ఆయనతోపాటు కలిసిన వారిలో జనసేన పార్టీ కార్యదర్శి ఆకేటి గోవిందరావు తోపాటు పలువురు జనసేన పార్టీ కార్యకర్తలు నాయకులు ఉన్నారు.

## మట్టి గణపతి పూజను ప్రోత్సహించిన స్పీకర్



నర్సీపట్నం, సెప్టెంబర్ 6, ప్రభాతవార్త : పర్యావరణ పరిరక్షణలో భాగంగా రాష్ట్ర శాసనసభ స్పీకర్ అయ్యన్న పాత్రుడు తెలుగు రాష్ట్ర ప్రజలకు పర్యావరణాన్ని కాపాడాలని పిలుపునిచ్చారు. వినాయక చవితి సందర్భంగా మట్టి గణపతి పూజను ప్రోత్సహిస్తూ, ఎక్స్లో పోస్ట్ చేశారు. "మట్టిలో పరమాత్మను దర్శించే అద్భుతమైన తత్వదర్శనం, యోగదర్శనం పార్థివ గణపతి పూజలో ఉన్నది గనుక. వినాయక చవితికి గణపతిని మట్టితో తయారు చేయాలని పురాణాది శాస్త్రాలు సూచిస్తున్నాయి."అలాగే, ప్రజలకు పర్యావరణ కాలుష్యాన్ని తగ్గించడంలో భాగస్వాములు కావాలని విజ్ఞప్తి చేశారు. "కావున, ఈ వినాయక చవితికి మట్టి గణపతిని మాత్రమే పూజిద్దాం," అని రాష్ట్ర ప్రజలను పిలుపునిచ్చారు.వినాయక చవితి సందర్భంగా రాష్ట్ర ప్రజలకు శుభాకాంక్షలు తెలియజేశారు.

# అవసాన దశకు పార్వతీపురం ఐటిడిఏ




**పార్వతీపురం, సెప్టెంబర్ 6 ప్రభాతవార్త :** గత కొంతకాలంగా పార్వతీపురం ఐటిడిఏలో జరుగుతున్న పరిణామాలు చూస్తే ఐటిడిఏ అవసాన దశకు చేరుతున్నట్లుందని జాతీయ మానవహక్కుల కమిటీ జిల్లా అధ్యక్షుడు వంగల దాలినాయుడు ఆరోపించారు. శుక్రవారం ఆయన పార్వతీపురంలో విలేకర్లతో మాట్లాడుతూ గత నాలుగు దశాబ్దాలుగా గిరిజన అభివృద్ధికి తనదైన శైలిలో ఎనలేని సేవలు అందించి ఘన చరిత్ర కలిగిన పార్వతీపురం ఐటిడిఏ రాను రాను నిర్వీర్యమవుతున్నట్లు కనిపిస్తోందన్నారు. పార్వతీపురం సబ్‌ప్లాన్ గిరిజనులకు అండదండలు అందించే ఐటిడిఏ ఇప్పుడు ఈ భరసా కల్పించే స్థితిలో లేదని ఆవేదన వ్యక్తం చేశారు. గిరిజనులే ఉప ముఖ్యమంత్రులుగా, మంత్రులుగా, ఎమ్మెల్యేగా పదవులు అనుభవించినా ఐటిడిఏకు ఒరిగిందేమీ లేదని ఆరోపించారు. సుమారు నాలుగేళ్ళుగా ఐటిడిఏ గవర్నింగ్ బాడీ సమావేశం నిర్వహించపోవటమే పాలకులకు ఐటిడిఏపై ఎంత శ్రద్ధ ఉందో ఇట్టే అవగతమవుతుందన్నారు. కీలకమైఔన ఐటిడిఏ ప్రాజెక్టు అధికారి పోస్టుతో పాటు ఐటిడిఏలో ముఖ్యమైన ఈఈ మేనేజర్, ఏవో పోస్టులు ఖాళీగా ఉండటంతో పాలన ఎలా సాగుతుందని ప్రశ్నించారు. ముఖ్యమైన ఎపెడిమిక్ సీజన్లో ఇలా జరగడం బాధాకరమన్నారు. ఇప్పటికైనా పాలకులు, ప్రభుత్వం స్పందించి జీవచ్ఛవంలా మారిన పార్వతీపురం ఐటిడిఏను బతికించి, ఐటిడిఏ ఘన చరిత్రను తెలుసుకుని, గత వైభవాన్ని మళ్ళీ తీసుకురావానలి ఆయన కోరారు.

# అందరూ మట్టి వినాయకుడ్నినే పూజించాలి



**చీపురుపల్లి, సెప్టెంబర్ 6 ప్రభాతవార్త :** అందరూ మట్టి వినాయకులనే పూజించాలని చీపురుపల్లికి చెందిన ఆశ ట్రస్టు అధ్యక్షుడు రెడ్డి రమణ అన్నారు. వినాయక చవితి ఉత్సవాలను పురస్కరించుకుని ఆశ స్వచ్ఛంద సంస్థ ఆధ్వర్యంలో పట్టణంలోని కొత్తగవిడివీధి, జి.అగ్ర మారం అంబేద్కర్ కాలనీ తదితర ప్రాంతాల్లో శుక్రవారం నాడు ఆయన మూడు వందల మట్టి వినాయక ప్రతిమలను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ వివిధ రకాల రంగులు ప్లాస్టిక్ పారిస్ వంటి వ్యర్థపదార్థాలతో తయారు చేసిన విగ్రహాల కారణంగా కలుషిత వాతావరణం ఏర్పడుతుందన్నారు. భక్తి శ్రద్దలతో మట్టి వినాయకుని పూజించడం మంచిదని ఆయన సూచించారు. ఈ కార్యక్రమంలో మానవితా అధ్యక్షుడు బి.వి.గోవిందరాజులు, వార్డు మెంబర్ మార్బుల్ శేఖర్ ఉపాధ్యాయులు పి.వి రామయ్య, తాడి సీతాలక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

# నాణ్యమైన విత్తనానికి రైతే బ్రాండ్ అంబాసిడర్




**పాచిపెంట, సెప్టెంబర్ 6 ప్రభాతవార్త :** కల్తీ లేని నాణ్యమైన జన్యు స్వచ్ఛమైన విత్తనమే అంతేకాకుండా విత్తన నాణ్యత సంరక్షణ కూడా రైతు చేతిలోనే ఉందని డిఆర్‌సి సహాయ సంచాలకులు ఆర్.శ్రీనివాసరావు అన్నారు. మండలంలో శ్యామల గౌరీపురంలో నిర్వహించిన రైతు శిక్షణ కార్యక్రమంలో మాట్లాడుతూ మూడు దశలలో కల్తీలను ఏరి వేయడం ద్వారా రైతు తన పొలం లోనే నాణ్యమైన వరి విత్తనాన్ని తయారు చేసుకోవచ్చని అలా తయారైన విత్తనాన్ని బాగా ఆరబెట్టి విత్తన శుద్ధి చేసి నిల్వ చేసుకుని కావాల్సినప్పుడు నారు పోసుకోవచ్చని తెలిపారు. చీడపీడలను దృష్టిలో పెట్టుకుని ప్రస్తుత అనుభవాన్ని జోడించి ముందుస్తు చర్యలు చేపట్టాలని అవసరాన్ని బట్టి వ్యవసాయ శాఖను సంప్రదించాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఎ.వో కె.తిరుపతిరావు, ప్రకృతి సేద్య ఎల్ టు విజయ్ రైతులు పాల్గొన్నారు.

# ఘనంగా గురుపూజోత్సవం : ఎమ్మెల్యే మాధవి



**భోగాపురం, సెప్టెంబర్ 6 ప్రభాతవార్త :** మండలంలోని ముంజేరు గ్రామంలో ఉన్న మిరాకిల్ కళాశాలలో నిర్వహించిన గురుపూజోత్సవం వేడుకల్లో ఎమ్మెల్యే లోకం నాగమాధవి ముఖ్య అతిథిగా పాల్గొని ప్రసంగించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ విద్యారంగంలో ఉపాధ్యాయుల పాత్ర ఎంతో కీలకమన్నారు. సమాజ నిర్మాణంలో వారు కల్పిస్తున్న సేవలు అమోఘమని ఆమె ప్రశంసించారు. విద్యార్థుల భవిష్యత్‌ను తీర్చదిద్దడంలో ఉపాధ్యాయులు అంకిత భావంతో పని చేయాలని డాక్టర్ సర్వేపల్లి రాధాకృష్ణన్ ఆశయాలను ముందుకు తీసుకెళ్ళాలని ఎమ్మెల్యే సూచించారు. ఈ కార్యక్రమంలో పలువురు అధ్యాపకులు పాల్గొన్నారు.



# మట్టి గణపతులను పూజిద్దాం

**గుర్ల, సెప్టెంబర్ 6 ప్రభాతవార్త :** గణేష్ నవరాత్రి ఉత్సవాలను పురస్కరించుకుని మట్టి వినాయక ప్రతిమలను పూజిద్దామని గడిగెడ్డ మాజీ చైర్మన్ బెల్లాన జగన్నాథ గ్రామస్తులకు పిలుపునిచ్చారు. శుక్రవారం గ్రామ పెద్దలు ఆధ్వర్యంలో 400 మట్టి వినాయక విగ్రహాలను పంపినీ చేశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ భవిష్యత్ తరాలకు కాలుష్య రహిత వాతావరణం కల్పించడం, పర్యావరణ పరిరక్షణ ప్రతి ఒక్కరూ బాధ్యత అన్నారు. పర్యావరణం పట్ల ప్రజలను చైతన్య పరచడంలో భాగంగా మట్టి విగ్రహాలను పంపిణీ చేస్తున్నామని తెలిపారు. పర్యావరణ పరిరక్షణకు సమిష్టిగా కృషి చేయాలని, పర్యావరణాన్ని పరిరక్షించడంలో ప్రతి ఒక్కరూ బాగస్వాములు కావాలన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపిటిసి ప్రతినిధి అప్పలనాయుడు, బెల్లాన వెంకటరమణ, తదితరులు పాల్గొన్నారు.

# వైకాపాను వీడి టీడీపీలోకి 300 కుటుంబాలు చేరిక



**గరుగుబిల్లి, సెప్టెంబర్ 6 ప్రభాతవార్త :** మాజీ మంత్రి, ఎమ్మెల్సీ శత్రుచర్ల విజయరామ రాజు ఆధ్వర్యంలో చినమేరంగి కోటలో మండలంలోని కొత్తూరు గ్రామం నుంచి 300 మంఱ కుటుంబాలతో వైకాపా పార్టీని వీడి టీడీపీలోకి చేరారు. కర్షక మహర్షి అదినేత ప్రముఖ వైద్య నైపుణులు ద్వారపురెడ్డి రామ్మోహనరావు, గరుగుబిల్లి మండలానికి చెందిన మాజీ ఎంపిపి ద్వారపురెడ్డి ధనుంజరావు, కొత్తూ సర్పంచ్ ద్వారపురెడ్డి రజని, పంచాయతీ వార్డు సభ్యుదు, విద్యాకమిటీ చైర్మన్, గ్రామ పెద్దలు కార్యకర్తలు కలిసి పార్టీలో చేరారు. ఈ కార్యక్రమంలో పలువురు టీడీపీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# కంకనాపల్లి ఘాట్ రోడ్డుపై లారీ బోల్తా.. డ్రైవర్ మృతి



**పాచిపెంట, సెప్టెంబర్ 6 ప్రభాతవార్త :** మండలంలో జాతీయ రహదారి పి.కోనవలస అంతరాష్ట్ర చెక్‌పోస్టు సమీపంలో గల కంకనాపల్లి ఘాట్ రోడ్డు గురువారం రాత్రి ఆరెంజ్ ఫ్రూట్స్ లారీ బోల్తా పడి డ్రైవర్ సోయట మృతి చెందినట్లు స్థానిక విలేకర్లకు శుక్రవారం పోలీసులు తెలిపారు. ఈ లారీ అరంజ్ ఫ్రూట్స్‌తో చత్తీస్‌గడ్ నుంచి శ్రీకాకుళం వైపు వస్తుండగా ఈ సంఘటన చోటుచేసుకుందని తెలిపారు. లారీలో ప్రయాణీస్తున్న మరో డ్రైవర్ శంకర్ గాయాల తగిలి ఆసుపత్రిలో చికిత్స పొందుతున్నట్లు పోలీసులు తెలిపారు. ఈ కేసును హెచ్.సి కృష్ణారావు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఎస్ఐ శ్యామ్ తెలిపారు.

# శాసన మండలి ప్రతిపక్ష నేత బొత్సకు ఘన స్వాగతం



**గరివిడి, సెప్టెంబరు 6 ప్రభాతవార్త :** శాసన మండలి ప్రతిపక్ష నేతగా ఎన్నికై తొలిసారిగా చీపురుపల్లి నియోజకవర్గానికి వచ్చిన బొత్స సత్యనారాయణకు ఘన స్వాగతం లభించింది. వైకాపా నాయకులు శుక్రవారం గరివిడి శివారు అచ్చుతాపురం సాయి మందిరం ప్రాంగణం నుంచి గరివిడి లోని బొత్స క్యాంపు కార్యాలయం వరకు బైక్ ర్యాలీ నిర్వహించి స్వాగతం పలికారు. పూలమాలలతో స్వాగతించిన క్యాడర్ తమ అభిమానాన్ని చాటుకున్నారు. నియోజకవర్గ నాయకులు, కార్యకర్తలతో సమావేశమైన బొత్స సత్యనారాయణ నియోజక వర్గ ప్రస్తుత పరిస్థితులను అడిగి తెలుసుకున్నారు. నాయకులు, కార్యకర్తలకు మనోధైర్యాన్ని అందించారు. భుజం తట్టి పేరు పేరున పలకరించి వారిలో కొత్త ఉత్సాహాన్ని నింపారు. శాసన మండలి ప్రతిపక్ష నాయకులు బొత్సతో పాటు మాజీ ఎంపీ బెల్లాన చంద్రశేఖర్, మీసాల విశ్వేశ్వరరావు,కోట్ల విశ్వేశ్వరరావు,వలిరెడ్డి శ్రీనివాసులునాయుడు,కెవి సూర్యనారాయణరాజు, శిరువూరి వెంకటరమణ, గేదెల ఆదినారాయణ, శివుకు కాంతారావు,సాగి భాస్కరరాజు తదితర నాయకులు, కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# నదిలో ట్రాక్టర్ బోల్తా.. తప్పిన ప్రమాదం..



**సాలూరు, సెప్టెంబర్ 6 ప్రభాతవార్త :** మండలంలోని దండిగాం దగ్గర ఉన్న నదిలో వరదనీరు ఎక్కువ చేరడంతో వంతెన మీద ప్రయాణీస్తున్న ట్రాక్టర్ అదుపు తప్పి బోల్తా పడటంతో అందులో ప్రయాణీస్తున్న వారు తృటిలో పెను ప్రమాదం నుంచి తప్పించుకున్నారు. వివరాల్లోకి వెళితే శుక్రవారం కూరుకూటి గ్రామం నుంచి డిపో రైస్ పంపిణీ చేయడానికి ఎండియు ఆపరేటర్ చిప్పాడ శివ, డిపో డీలర్ మంచాల ఈశ్వరరావుతో పాటుగా నలుగురు కళాసీలు ట్రాక్టర్ డిపో బియ్యాన్ని దొర్లతాడిలస, మూలతాడివలస గ్రామాలకు వెళ్ళారు. డిపో రైస్ పంపిణీ అయిన తరువాత అక్కడి నుంచి తిరిగి వస్తున్న క్రమంలో దండిగాం నది ప్రవహం ఎక్కువ అవడంతో కాజ్‌వేపై ప్రయాణిస్తున్న ట్రాక్టర్ అదుపు తప్పి బోల్తా పడటం జరిగింది. అందులో ప్రయాణిస్తున్న వారు సురక్షితంగా బయటపడటంతో అందరూ ఊపిరిపీల్చుకున్నారు.

# గ్రామ పంచాయతీలను పరిశుభ్రంగా ఉంచాలి




**దత్తిరాజేరు, సెప్టెంబర్ 6 ప్రభాతవార్త :** గ్రామ పంచాయతీలను పరిశుభ్రం చేస్తే వ్యాధులు దరిచేరకుండా ఉంటాయని జిల్లా పంచాయతీ అధికారి శ్రీధర్ రాజా అన్నారు. మండల పరిషత్ కార్యాలయంలో పంచాయతీ కార్యదర్శులతో శుక్రవారం సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో ఆయన మాట్లాడుతూ పంచాయతీలను అభివృద్ధి పరచడానికి పే ఆర్.వన్.ఆఫ్ ద్వారా గ్రామ కార్యదర్శులు పంచాయతీలో జరిగే పనులన్నీ యాప్‌లో డౌన్‌లోడ్ చేయాలన్నారు. ముఖ్యంగా పారిశుద్ధ్యం క్లోరినేషన్ శ్యానిటేషన్ బ్లీచింగ్ వాటర్ ట్యాంకు క్లినింగ్ తదితర పనులన్నీ యాప్ ద్వారా పనులు చేపట్టాలన్నారు. ఈ కార్యక్రమంంలో ఎంపిడిఒ సుబ్రహ్మణ్యం పంచాయతీ అధికారి వాణిశ్రీ పాల్గొన్నారు.

# మట్టి వినాయక ప్రతిమలతో పర్యావరణ పరిరక్షణ

## - మాజీ మంత్రి పడాల అరుణ



**గజపతినగరం, సెప్టెంబరు 6 ప్రభాతవార్త :** ప్రతి ఒక్కరు మట్టి వినాయక ప్రతిమలను వినియోగించాలని మాజీ మంత్రి, జనసేన రాజకీయ వ్యవహారాల రాష్ట్ర కమిటి సభ్యురాలు పడాల అరుణ అన్నారు. జనసేన మండల కమిటి అధ్యక్షుడు మునకాల జగన్నాధరావు ఆధ్వర్యంలో శుక్రవారం గజపతినగరంలో మట్టి వినాయక ప్రతిమల పంపిణీ కార్యక్రమం జరిగింది. ఈ సందర్భంగా ముఖ్య అతిధిగా హాజరైన పడాల అరుణ చేతుల మీదుగా ఈ ప్రతిమలను పంపిణీ చేశారు. కార్యక్రమంలో ఆమె మాట్లాడుతూ మట్టి ప్రతిమ వినియోగంతో పర్యావరణ పరిరక్షణ సాధ్యమవుతందని అన్నారు. రసాయనిక , ప్లాస్టర్ ఆఫ్ ప్యారిస్ తో తయారు చేసిన విగ్రహాల వల్ల జలకాలుష్యం పెరిగి జీవ సంపదకు తీవ్ర నష్టం వాటిల్లుతుందని ఈ విషయాన్ని ప్రతి ఒక్కరు తెలుసుకోవాలని అన్నారు. ఈ కార్యక్రమంలో పార్టీ దత్తిరాజేరు మండల కమిటి అధ్యక్షుడు ఉమ్మడి ప్రోగ్రామ్ కమిటి సభ్యులు మామిడి దుర్గాప్రసాద్, పార్టీ నాయకులు త్రివేది, చంద్రశేఖర్, చింత పైడిరాజు, ప్రవీణ్, యశ్వంత్, బిజెపి నాయకురాలు భారతి తదితరులు పాల్గొన్నారు.

### అంగన్‌వాడీ వ్యవస్థతోనే

# చిన్నారుల్లో మానసిక, శారీరక అభివృద్ధి

## మోడల్ ఫౌండేషన్ స్కూల్స్ సమన్వయకర్త అశోక్ కుమార్



**నెల్లిమర్ల, సెప్టెంబరు 6 ప్రభాతవార్త :** అంగన్‌వాడీ వ్యవస్థ తోనే చిన్నారుల్లో మానసిక, శారీరక అభివృద్ధి జరుగుతుందని జిల్లా మోడల్ ఫౌండేషన్ స్కూల్స్ వ్యవస్థ సమన్వయకర్త అశోక్ కుమార్ అన్నారు. మండలంలోని కొత్తపేట ప్రాథమిక పాఠశాలలో అంగన్‌వాడీ పిల్లల తల్లిదండ్రులతో శుక్రవారం జరిగిన సమావేశానికి ఆయన ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా తల్లిదండ్రులను ఉద్దేశించి ఆయన మాట్లాడుతూ ఆటపాటలతో విద్య అంగన్‌వాడీ కేంద్రాల్లోనే ప్రారంభమవుతుందని అన్నారు. అంగన్‌వాడీ ల్లో అమలు చేస్తున్న కార్యకలాపాలతో పిల్లలు చురుగ్గా, ఆనందంగా వ్యవహరిస్తారని అన్నారు. అంగన్‌వాడీల్లోని రెండు దశలు పిపి 1, పిపి 2లతో పాటు ప్రాథమిక పాఠశాలలోని 1, 2 తరగతులను కలిపి మోడర్న్ ఫౌండేషన్ స్కూల్‌గా రూపొందించే వ్యవస్థను ప్రభుత్వం అమలు చేస్తున్నదని అన్నారు. చిన్నారులను ప్రతి తల్లి దండ్రులు అండన్‌వాడీల్లో చేర్పించాలని ఆయన సూచించారు. మంచి పౌష్టికాహారం కేంద్రాల్లో అందించడంతో పిల్లల్లో మానసిక, శారీరక అభివృద్ధి శరవేగంగా జరుగుతుందని అన్నారు. భవిష్యత్తులో వీరంతా తెలివితేటలతో దూసుకువెళ్తారని, ఈ విషయాన్ని తల్లిదండ్రులు గమనించాలని అన్నారు. ఈ కార్యక్రమంలో ఐసిడిఎస్ సూపర్‌వైజర్ ఆల్తి జ్యోతి, ప్రాథమిక పాఠశాల ఉపాధ్యాయుడు మద్దిల సత్యనారాయణ, అంగన్‌వాడీ బోధకులు కృష్ణవేణి, లక్ష్మి, సిబ్బంది సీతారత్నం తదితరులు పాల్గొన్నారు.

# మట్టి విగ్రహాలను పూజిద్దాం



**శృంగవరపుకోట, సెప్టెంబర్ 6 ప్రభాతవార్త :** ఎస్.కోటలో శ్రీ గణేష్ జ్యూయలర్స్ హోమ్ అప్లయెన్స్‌స్ ఆధ్వర్యంలో శుక్రవారం మట్టి విగ్రహాలను పంపిణీ చేశారు. రసాయనాలు రంగులతో తయారు చేసిన వినాయక విగ్రహాలు వల్ల జలవనరులు కాలుష్యమవుతున్నాయని అందువల్ల మట్టి విగ్రహాలనే పూజిద్దామని జ్యూయలర్స్ షాప్ అదినేత గణేష్ తెలిపారు. సుమారు వెయ్యి మట్టి విగ్రహాలను పంపిణీ చేశారు. అదేవిధంగా గ్రీన్ ఎర్త్ అర్గనైజేషన్ ఆద్వర్యంలో మట్టి విగ్రహాలను పంపిణీ చేశారు. ఎస్.కోట ఆర్టీసీ డిపో మేనేజర్ కె.రమేష్ విగ్రహాల పంపిణీ కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ ఏడాది ఎక్కువగా ఎస్.కోటలో పలు స్వచ్ఛంద సేవా సంస్థలు మట్టి విగ్రహాలను పంపిణీ చేయడంతో పెద్దఎత్తున ప్రజలు విగ్రహాలు కోసం బారులు తీరారు.

# జిల్లేడు కషాయంతో పోషకాలు పెరుగుతాయి



**దత్తిరాజేరు, సెప్టెంబర్ 6 ప్రభాతవార్త :** జిల్లేడు మొక్కలో ఉన్న పాల వంటి చిక్కటి లేటెక్స్ స్రావణంలో అనేక రకాల పోషకాలు ఉంటాయని దీంతో ఎలాంటి ఖర్చు లేకుండా పంటకు కావాల్సిన అన్ని రకాల పోషకాలు అందించవచ్చని ప్రకృతి వ్యవసాయ సిబ్బంది అప్పలనాయుడు అన్నారు. మండలంలోని వింద్యావాసి గ్రామంలో ప్రకృతి వ్యవసాయ సాగు కార్యక్రమంలో భాగంగా కషాయాల తయారీపై రైతులకు శుక్రవారం అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా జిల్లేడు ఆకులతో కషాయం తయారు చేసే విధానంపై క్షేత్రస్థాయలో అవగాహన కల్పించి కషాయంతో పిచికారి చేయడం వల్ల పెట్టుబడి ఖర్చులు తగ్గడంతో పాటు భూసారం పెంపొంఇంచి ఆరోగ్యకరమైన పంటలను పండించవచ్చని చెప్పారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ రంబ చంద్రశేఖర్, ప్రకృతి వ్యవసాయ సిబ్బంది గ్రామ రైతులు పాల్గొన్నారు.

# గిరిజన డాక్టర్ విద్యార్థికి ఆర్థిక సహాయం



**శృంగవరపుకోట, సెప్టెంబర్ 6 ప్రభాతవార్త :** ఒడిశాలోని మల్కానగిరి జిల్లా బద్వేల్ ప్రాంతం బొండా తెగకు చెందిన గిరిజన డాక్టర్ విద్యార్థి మంగళ ముదిలికి మండలంలోని రాజీపేట తపస్వీ చారిటబుల్ ట్రస్టు తరపు నుంచి 25 వేల రూపాయలు చెక్కు, వెండి నాణెం, లాప్టాప్, బ్యాగు, దుప్పట్లు, దుస్తులు, స్వీట్స్, పెన్స్ గాయత్రి మూత, ఋుసి తంద్రి పోటస్‌లను శుక్రవారం ఒడిసాలోని ముదలి నివాస ప్రాంతానికి వెళ్ళి అందజేశారు. గిరిజన విద్యార్థి ముదిలి ఇటీవల నీట్‌లో ఎంబిబిఎస సీటు సాఇంచడంతో పేద గిరిజన విద్యార్థి అయిన ముఇలికి తపస్వీ ట్రస్టు గుర్తించి ఆర్థిక సాయం తదితర సామాగ్రిని అందజేశారు. కార్యక్రమంలో ట్రస్టు సభ్యుడు కోటా మురళీదర్, రుషికిశోర్ తదితరులు పాల్గొన్నారు.



# సీఎం సహాయనిధికి ఎమ్మెల్యే అదితి గజపతి రాజు విరాళం

**విజయనగరం, సెప్టెంబర్ 6, ప్రభాత వార్త :** రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు పిలుపు మేరకు వరద బాధితుల సహాయార్ధం విజయనగరం శాసనసభ్యురాలు పూసపాటి అదితి విజయలక్ష్మి గజపతి రాజు తన ఒక నెల జీతాన్ని రూ.1,75,000లను ముఖ్యమంత్రి సహాయనిధికి విరాళంగా అందజేశారు.

## తెలుగు ప్రజలకు వినాయక చవితి శుభాకాంక్షలు తెలియజేసిన మంత్రి కొండపల్లి శ్రీనివాసరావు

**అమరావతి, సెప్టెంబర్ 6, ప్రభాత వార్త :** తెలుగు రాష్ట్రాలలోని ప్రజలకు మంత్రి కొండపల్లి శ్రీనివాస్ వినాయక చవితి శుభాకాంక్షలు తెలియజేశారు. సకల విఘ్నాలను తొలగించి ప్రజలకు సుఖసంతోషాలు పంచే ఆ విఘ్న వినాయకుడి ఆశీస్సులు ప్రతి ఒక్కరికి ఉండాలని మంత్రి ఒక ప్రకటనలో తెలిపారు. వినాయకచవితి శుభ సందర్భంగా ప్రతి ఇంట్లో సుఖ సంతోషాలు వెల్లివిరియాలని ఆకాంక్షించారు.

విజయనగరం
పార్వతీపురం మన్యం
25 Glorious years
వార్త

# మట్టి గణపతులను పూజిద్దాం : గురాన అయ్యలు




**విజయనగరం, సెప్టెంబర్ 6 ప్రభాతవార్త ప్రతినిధి :** గణేష్ నవరాత్రి ఉత్సవాలను పురస్కరించుకుని మట్టి వినాయక ప్రతిమలను పూజిద్దామని జనసేన నేత గురాన అయ్యలు పిలుపునిచ్చారు. శుక్రవారం జనసేన పార్టీ ఆధ్వర్యంలో మట్టి వినాయక విగ్రహాలను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా గురాన అయ్యలు మాట్లాడుతూ భవిష్యత్ తరాలకు కాలుష్య రహిత వాతావరణం కల్పించడం, పర్యావరణ పరిరక్షణ ప్రతి ఒక్కరి బాధ్యత అన్నారు. పర్యావరణం వల్ల ప్రజలను చైతన్య పరచడంలో భాగంగా మట్టి విగ్రహాలను పంపిణీ చేస్తున్నామని తెలిపారు. పర్యావరన పరిరక్షణకు సమిష్టిగా కృషి చేయాలని పర్యావరణాన్ని పరిరక్షించడంలో ప్రతీ ఒక్కరూ బాగస్వాములు కావాలన్నారు. ఈ కార్యక్రమంలో పి.రవీంద్ర, ఎం.పవన్‌కుమార్, సిరిపురపు దేముడు, జి.శ్రీనివాస్, సోమదుల సాయి, సందీప్, యడ్ల బాష, వెంకటరమణ, ఎం.మోహన్‌రావు, మహేష్ తదితరులు పాల్గొన్నారు.

# ఎమ్మెల్సీ బొత్సకు ఘన స్వాగతం పలికిన మండల నేతలు



**గుర్ల, సెప్టెంబర్ 6 ప్రభాతవార్త :** ఎమ్మెల్సీగా శాసన మండలి ప్రతిపక్ష నేతగా ఎన్నికై మొట్టమొదటి సారిగా నియోజకవర్గానికి వస్తున్నారని మండల నేతలు నాయకులు, కార్యకర్తలు అచ్యుతాపురం సాయిబాబా గుడి నుంచి గరివిడి పార్టీ ఆఫీసు వరకు బైకు ర్యాలీ నిర్వహించి ఆయనకు బారీ ఎత్తున స్వాగతం పలికారు. అలాగే నియోజకవర్గంలో గల వివిధ గ్రామాల నుంచి ముఖ్య నేతలు కార్యకర్తలు అభిమానులు పాల్గొని ఘనంగా సాదర స్వాగత పలికారు. అక్కడి నుంచి గరివిడి పార్టీ కార్యాలయం వరకు ర్యాలీగా వెళ్ళారు. ఆయనతో పాటు మాజీ పార్లమెంటు సభ్యుడు బెల్లాన చంద్రశేఖర్, మాజీ డిసిఎంఎస్ చైర్మన శిరివూరి రమణరాజు, కె.వి సూర్యనారాయణ, నాలుగు మండలాల ఎంపిపిలు, జడ్పీటీసీ శీర అప్పలనాయుడు, మండల ఎంపిపి ప్రతినిధి పొట్నూరు సన్యాసినాయుడు, పార్టీ అధ్యక్షుడు జమ్ము స్వామినాయుడు, బెల్లాన బంగారు నాయుడు, తోట తిరుపతిరావు, తదితరులు పాల్గొన్నారు.



# మట్టి విగ్రహాలను పూజిద్దాం

**బాడంగి, సెప్టెంబర్ 6 ప్రభాతవార్త :** మట్టి విగ్రహాలు పూజించి పర్యవరణాన్ని కాపాడంగి అనే రీతిలో విద్యార్థులు స్వయంగా తయారు చేసిన వినాయక మట్టి విగ్రహాలు, ప్లకార్డ్స్‌తో అవగాహన ర్యాలీ నిర్వహించారు. జడ్పీ పాఠశాల విద్యార్థులు పాఠశాల సిబ్బంది పాల్గొన్నారు.

# విద్యార్థులకు నైతిక విలువలు నేర్పించండి

## - ఏపీ ప్రభుత్వ ఎస్టీ కమిషన్ చైర్మన్ డాక్టర్ డివిజి శంకరరావు



**గజపతినగరం, సెప్టెంబరు 6 ప్రభాతవార్త :** ఉపాధ్యాయులు విద్యార్థుల్లో నైతిక విలువలు, మానవ సంబంధాలు నేర్పించాలని చిన్న వయసు నుంచే విద్యార్థుల్లో సామాజిక చైతన్యం నింపాలని, తద్వారా సమ సమాజ స్థాపనకు మానవ నిర్మిత కార్యక్రమానికి శ్రీకారం చుట్టడం జరుగుతుందని మాజీ ఎంపి, ఆంధ్రప్రదేశ ప్రభుత్వ ఎస్‌టి కమిషన్ చైర్మన్ డాక్టర్ డివిజి శంకరరావు చెప్పారు. గురుపూ జ్యోత్సవం సందర్భంగా చైతన్య భారతి, లయన్స్ క్లబ్ సంయుక్తంగా ఉత్తమ ఉపాధ్యాయులకు అవార్డుల ప్రధానోత్సవానికి ముఖ్య అతిధిగా హాజరైన డాక్టర్ డివిజి శంకరరావు మాట్లాడుతూ విద్యార్దుల్లో నిబిడీ కృతమై ఉన్నటువంటి నైపుణ్యాలను వెలికి తీయాలని, విద్యార్ది కేంద్రంగా ఉపాధ్యాయుడు పనిచేయాలని, విద్యార్థుల్లో ఆత్మస్థైర్యంను, ఉపాధి ఆవకాశాలను పెంపొందించే కార్యక్రమాలు చేపట్టాలని ఈ సందర్భంగా చెప్పారు. ప్రధాన వక్తగా తాడేపల్లిగూడెంకు చెందినటువంటి డిగ్రీ కళాశాల లెక్చరర్ డాక్టర్ సుంకర గోపాలయ్య మాట్లాడుతూ ఉపాధ్యాయ దినోత్సవం రోజున ఉత్తమ ఉపాధ్యాయులను సత్కరించడం, విద్యార్దుల సర్వతోముఖాభివృద్ధికి, పురోభివృద్ధికి నిరంతరం కృషి చేసి విద్యార్దుల మోములో చిరునవ్వే ఉపాధ్యాయుడికి విలువైన అవార్డు అని అన్నారు. విద్యార్దుల్లో ఉన్న బడి పట్ల భయం, వత్తిడి, ఆందోళను పోగొట్టేందుకు ఉపాధ్యాయులు ప్రత్యేక ధృష్టి సారించాలని అన్నారు. కార్యక్రమంలో డిప్యూటీ డిఇఓ కె.మోహనరావును, ఉత్తమ ఉపాధ్యాయులుగా ఎంపికయిన ఎంఇఓ ఎస్.విమలమ్మను, ఉపాధ్యాయులు సుంకర రాంబాబు, పొట్నూరు పార్వతి, విప్పర్తి మాధురి, తోణంగి శ్రీనివాసరావు, బలివాడ సత్యరమేష్, బగ్గాం మురళీమోహన రావు, పి.శాంతి తదితరులను అతిధుల చేతుల మీదుగా ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో ఆయా సంస్థల ప్రతినిధులుడాక్టర్ వి.కృష్ణారావు, డాక్టర్ ఎఎల్ నాయుడు, గంధ్రేటి లక్ష్మణరావు, అప్పలనాయుడు, బుద్దరాజు వెంకట శ్రీరామ్, డాక్టర్ బొంతలకోటి శంకరరావు తదితరులు పాల్గొని ప్రసంగించారు.

# పౌష్టికాహారంపై ప్రతి ఒక్కరూ దృష్టి సారించాలి

**రామభద్రపురం, సెప్టెంబర్ 6 ప్రభాతవార్త :** గ్రామీణ ప్రాంతంలో ఉన్న మహిళలు బాలింతలు గర్భిణీలు పౌష్టికాహారంపై ప్రతి ఒక్కరూ దృష్టి సారించాలని అంగన్వాడీ సూపర్‌వైజర్ కె.సూర కుమారి తెలిపారు. మండల కేంద్రంలో గురువారం పౌష్టికాహార వారోత్సవాలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ చిన్న పిల్లలు రక్తహీనతకు గురి కాకుండా ఏ ఆహారం తీసుకోవాలో సలహాలు సూచనలు చేశారు. పౌష్టికాహార మహోత్సవం భాగంగా జన్నివలస గర్భిణీలకు సీమంతాలు జరిపారు. అనతరం వెయ్యి రోజులు సంరక్షణపై తల్లు లకు అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో అంగన్వాడీ టీచర్ సి.హెచ్.లక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

ఇండియన్ బ్యాంక్ (इंडियन बैंक)
**విజయనగరం బ్రాంచ్**
డి.నెం.8-1-93/94, శ్రీ కన్యకాపరమేశ్వరి గుడి దగ్గర, ఎమ్.జి. రోడ్డు, విజయనగరం - 535001, ఆంధ్రప్రదేశ్. ఫోన్. 08922-276999

**(Appendix IV) స్వాధీనత ప్రకటన**

**రూలు 8(1) ప్రకారం (స్థిరాస్తి కొరకు)**

సెక్యూరిటైజేషన్ అండ్ రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ ఎస్సెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ యాక్ట్, 2002 ప్రకారము **ఇండియన్ బ్యాంక్** యొక్క అధీకృత అధికారి అయిన ఈ దిగువ సంతకందారు సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్సు 2002 నందలి సెక్షన్ 13 (12)కు అనుబంధమైన రూల్స్ 8 మరియు 9 ప్రకారము సంక్రమించిన అధికారములతో **ఋణగ్రహీత(లు): 1. మెస్సర్స్ శ్రీ లక్ష్మి స్వరూప్ కిరాణా మరియు జనరల్ స్టోర్స్ (ఋణగ్రహీత), ప్రొప్రయిటర్ : శ్రీమతి కట్టమూరి లక్ష్మి,** డి.నెం. 8-2-36, రామ్‌నాయుడు రోడ్డు, పి.డబ్ల్యు.రోడ్డు, విజయనగరం, ఆంధ్రప్రదేశ్ - 535001. **2. శ్రీ కట్టమూరి రమేష్ (హామీదారు/తనఖాదారు),** తండ్రి : సత్యనారాయణ, డి.నెం.14-4-35, ఫ్లాట్ నెం.జి3, రత్నం అపార్ట్‌మెంట్స్, కొలగట్లవారి వీధి, విజయనగరం, ఆంధ్రప్రదేశ్ - 535001. **3. శ్రీ కట్టమూరి జె స్వరూప్ (హామీదారు),** తండ్రి : కట్టమూరి రమేష్ కుమార్, డి.నెం. 14-4-35, ఫ్లాట్ నెం.జి3, రత్నం అపార్ట్‌మెంట్స్, కొలగట్ల వారి వీధి, విజయనగరం, ఆంధ్రప్రదేశ్ - 535001 వారు చెల్లించవలసిన బకాయి మొత్తం **తేది.12.06.2024** నాటికి (**OCC-TRADE FINANCE-MSE-REPO A/c No. 6609030044, MSME-IND GECLS COVID-REPO A/c No. 6883375255, FITL-NEW -REPO A/c No. 7000567445** and **MSME_GECLS 1.0_EXTN-REPO A/c No. 7136192459**) నకు **రూ.44,83,433/-** (అక్షరాల నలభై నాలుగు లక్షల ఎనభై మూడు వేల నాలుగు వందల ముప్పై మూడు రూపాయలు మాత్రమే) నోటీసు తేది నుండి 60 రోజులలోగా చెల్లించవలసినదిగా **తేది.13-06-2024న డిమాండ్ నోటీసు** జారీ చేయబడినది.

ఋణగ్రహీత బకాయి సొమ్మును తిరిగి చెల్లించుటలో విఫలమైనందున ఈ దిగువ సంతకందారు సదరు చట్టములోని సెక్షన్ 13(4)కు అనుబంధమైన సదరు రూల్సు నందలి రూల్సు 8 మరియు 9 ప్రకారము **తేది.05-09-2024న** దిగువ పేర్కొన్న ఆస్తిని **స్వాధీనత** తీసుకోవడమైనదని ప్రత్యేకంగా ఋణగ్రహీత మరియు సాధారణ ప్రజానీకమునకు ఇందుమూలముగా తెలియజేయడమైనది.

ఈ ఆస్థి విషయమై ఎవరు ఎటువంటి లావాదేవిలు జరుపరాదని, ఎటువంటి లావాదేవీలైనా చెల్లించవలసిన బకాయి మొత్తం **తేది.04.09.2024** నాటికి **రూ.45,62,681/-** (అక్షరాల నలభై ఐదు లక్షల అరవై రెండు వేల ఆరు వందల ఎనభై ఒక్క రూపాయలు మాత్రమే) + **తేది.05-09-2024** నుండి వడ్డీ మరియు ఇతర ఖర్చులు **ఇండియన్ బ్యాంక్** వారి ఛార్జీకి లోబడి వుండునని ఇందుమూలముగా ప్రత్యేకించి ఋణగ్రహీత మరియు సాధారణ ప్రజానీకానికి హెచ్చరించడమైనది.

**స్థిరాస్తి వివరములు**

**శ్రీ కట్టమూరి రమేష్ కుమార్ గారి పేరున గల ఆస్తి :** విజయనగరం జిల్లా, విజయనగరం సబ్ రిజిస్ట్రేషన్ డిస్ట్రిక్ట్, విజయనగరం మున్సిపాలిటీ, కొత్తపేట దక్షిణం వార్డు లోని గౌడు వీధి రోడ్డు పడమర భాగంలో, డోర్ నెం.11-8-12, టి.ఎస్.నెం.451 లోని అసెస్మెంట్ నెం.1093032056, ఎస్.సి. నెం.44066, క్రింది అంతస్తు మరియు మొదటి అంతస్తులతో కూడిన ఆర్‌సిసి స్లాబ్‌డ్ ఇంటి యావత్తు ఆస్తి. **మొత్తం విస్తీర్ణం : 241.66 చ॥గ॥లు (202.02 చ॥మీ॥లు), క్రింది అంతస్తు ఫ్లింత్ ఏరియా : 1950 చ॥అ॥లు, మొదటి అంతస్తు ఫ్లింత్ ఏరియా : 1950 చ॥అ॥లు., మొత్తం ఇంటి ఫ్లింత్ : 3900 చ॥అ॥లు., హద్దులు : తూర్పు :** మున్సిపల్ రోడ్డు, **దక్షిణం :** మదిల వెంకటరావు గారి ఆస్తి, **పడమర :** రాజీవ్ స్టేడియం, **ఉత్తరం :** కె. రమేష్ కుమార్ మరియు ఇతరుల సగ భాగం యొక్క ఆస్తి.

తేది : 05-09-2024
ప్రదేశం : విజయనగరం

సం/- అధీకృత అధికారి
ఇండియన్ బ్యాంక్

## మట్టి గణపతిని పూజించి పర్యావరణాన్ని కాపాడుకుందాం



**ఆముదాలవలస, సెప్టెంబర్ 6 ప్రభాతవార్త :** మట్టి గణపతిని పూజించి పర్యావరణాన్ని కాపాడుకుందామని వివేకానంద హోలిస్టిక్ హోమియో వైద్యురాలు డాక్టర్ బొడ్డేపల్లి రశ్మిని అన్నారు. శుక్రవారం గేటు వద్ద ఉన్న కేంద్రంలో మట్టి విగ్రహాల పంపిణీ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ పర్యావరణ పరిరక్షణకు మట్టి వినాయక విగ్రహాలకు పూజలు చేసి పర్యావరణాన్ని కాపాడాలని ప్రజలకు సూచించారు. మట్టి గణపతితో వినాయక చవితి విశిష్టతను పెంచేలా మనమందరం సమిష్టిగా కృషి చేయాలని ఆమె కోరారు. బ్రిడ్జి ఆవరణలో సిక్కోలు సైనిక్ సేవా సంస్థ వ్యవస్థాపకులు కోరుకొండ మల్లేశ్వరరావు ఆధ్వర్యంలో మట్టి వినాయకులను ఉచితంగా పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో జనసేన నాయకులు పిసిని చంద్రమోహన్ మాట్లాడుతూ పర్యావరణాన్ని కాపాడేందుకు మట్టితో తయారు చేసిన గణపతిని పూజించాలన్నారు. హానికర రసాయనాలతో తయారు చేసిన గణపతిని నిమజ్జనం చేయడం వలన జల వనరులు కాలుష్యానికి గురి కావడం జరుగుతుందని అన్నారు. నియోజకవర్గం జనసేన ఇన్‌చార్జ్ పేడాడ రామ్మోహన్‌రావు మాట్లాడుతూ కాలుష్యానికి గురి కావడం వలన జల వనరుల నాణ్యత తగ్గడంతో పాటు వృక్ష జంతు జీవనంపై ప్రభావం కలుగుతుందని అన్నారు. ఈ కార్యక్రమంలో కోరుకొండ మల్లేశ్వరరావు, బొడ్డేపల్లి తేజేశ్వరరావు, జనసైనికులు, ప్రజలు పాల్గొని మట్టి విగ్రహాలను తీసుకుని వెళ్లారు.

## మట్టి విగ్రహాలు పంపిణీ చేసిన జనసైనికులు



**కొత్తూరు, సెప్టెంబర్ 6 ప్రభాతవార్త :** కొత్తూరు మండల కేంద్రంలో ప్రకృతి ప్రేమికులు, ఆంధ్రప్రదేశ్ ఉపముఖ్యమంత్రి కొణిదెల పవన్‌కళ్యాణ్ ఆదేశాల మేరకు జనసేన జిల్లా నాయకులు కొరికాన రవికుమార్, పాతపట్నం నియోజకవర్గ నాయకురాలు కొరికాన భవానిల ఆధ్వర్యంలో కాలుష్య రహిత వినాయక మట్టి విగ్రహాలు పంపిణీ జరిగింది. ఈ మేరకు శుక్రవారం సుమారు 1500 విగ్రహాలను పంపిణీ చేసినట్లు జనసేన మండల కమిటీ పంపిణీ చేశారు. కార్యక్రమంలో జనసేన మండల అధ్యక్షులు దొంపాక జయరాజు, ఉపాధ్యక్షులు అదపాక అశోక్, ఈసై వెంకటేష్, మండల నాయకులు సింహాచలం, వెంకటేష్, శ్రీహరి, విజయ్, రాజేష్, శంకర్, జనసైనికులు పాల్గొన్నారు.

## విద్యార్థులకు మట్టి వినాయక ప్రతిమలు పంపిణీ



**సంతకవిటి, సెప్టెంబర్ 6 ప్రభాతవార్త :** మండలంలో శ్రీహరినాయుడుపేట, కొండ గూడెం, కృష్ణవలస, మామిడిపల్లి తదితర పాఠశాలల్లో మట్టి వినాయక ప్రతిమలను ఉపాధ్యాయులు తయారు చేసి విద్యార్థులకు అందించడం జరిగింది. అలాగే మందరాడ హైస్కూల్‌లో భారీ ఎత్తున విద్యార్థులతో ర్యాలీ నిర్వహించడం జరిగింది. ఈ ర్యాలీలో ప్లాస్టర్ ఆఫ్ పారిస్ వినాయకులు వద్దు మట్టి వినాయకుళ్లే ముద్దు అనే నినాదంతో విద్యార్థులు ర్యాలీ చేపట్టారు. పాఠశాల ప్రధానోపాధ్యాయులు విద్యార్థులందరికీ మట్టి వినాయకుల తయారు చేసి హైస్కూల్ పిల్లలందరికీ అందజేయడం జరిగింది. శనివారం మట్టి వినాయక ప్రతిమను పూజ చేయాలని సూచించడం జరిగింది. ఈ కార్యక్రమంలో మండల హైస్కూల్ హెచ్‌ఎం ఉరటి రవిశంకర్, సహ ఉపాధ్యాయులు పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో విద్యార్థులకు 150 మట్టి వినాయకులు తయారు చేసి అందించడం జరిగింది.

### శుభం సిల్వర్ ప్యాలెస్ అండ్ జ్యువెలరీ ఆధ్వర్యంలో

## మట్టి గణనాధులు వితరణ



**రాజాం, సెప్టెంబర్ 6 ప్రభాతవార్త :** రాజాం పట్టణంలో శ్రీకాకుళం రోడ్డులో నూతనంగా ప్రారంభించిన శుభం సిల్వర్ ప్యాలెస్ అండ్ జ్యువెలరీ అధినేత గోగు సూరిబాబు ఆధ్వ ర్యంలో 500కు పైగా మట్టి గణనాధులుతో పాటు గణనాధుని వ్రతకల్ప పుస్తకం ఉచితంగా అందించారు. ఈ సందర్భంగా అధినేత మాట్లాడుతూ పర్యావరణ పరిరక్షణ కోసం మట్టి గణనాధులను పట్టణవాసులకు ఉచితంగా ఇవ్వడం జరిగిందని తెలిపారు. పట్టణవాసులకు ఈ వినాయక చవితిని పురస్కరించుకుని విఘ్నాలను అధిపతి అయిన విఘ్నేశ్వరుడి ఆశీస్సులు ఎల్లప్పుడు ఉండాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో స్థానిక ఈఎన్‌టి స్పెషలిస్ట్ ప్రముఖ వైద్యులు పిఎల్ఎన్.రాజు, బంగారు వర్తకులు, స్థానికులు అధిక సంఖ్యలో పాల్గొని జయప్రదం చేశారు.

## జ్వరాల పట్ల అప్రమత్తంగా ఉండండి

### - పిహెచ్‌సి వైద్యులతో ఎమ్మెల్యే అశోక్ బాబు



**కంచిలి, సెప్టెంబర్ 6 ప్రభాతవార్త :** వాతావరణంలో మార్పుల వలన జ్వరాల తీవ్రత ఎక్కువగా ఉందని వైద్యులు అప్రమత్తంగా ఉండి రోగులకు మంచి వైద్యం అందించాలని ఇచ్ఛాపురం ఎమ్మెల్యే బెందాళం అశోక్‌బాబు అన్నారు. శుక్రవారం కంచిలి పిహెచ్‌సిని ఆకస్మిక తనిఖీ చేశారు. ఈ సందర్భంగా వైద్యులు హరిబాబు, దేవేంద్రలతో మాట్లాడుతూ రోగులకు మంచి వైద్యం అందించాలని, ఎటువంటి ఫిర్యాదులు లేకుండా చూసుకోవాలని అన్నారు. గ్రామాల్లో జ్వరాలు అధికంగా ఉండటం వలన వైద్య సిబ్బంది గ్రామాలకు వెళ్లి ఇంటింటికి తిరుగుతూ జ్వర బాధితులను గుర్తించి మందులు అందజేయాలని కోరారు. డెంగ్యూ, మలేరియా కేసులు రాకుండా ప్రజలకు అవగాహన కల్పించాలని అన్నారు. పిహెచ్‌సిలో తిరుగుతూ ఆసుపత్రి పరిసరాలను పరిశీలించారు. ఆసుపత్రి సేవలపై సంతృప్తి వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో మాదిన రామారావు, బంగారు కురయ్య, జగదీష్ పట్నాయక్, మద్దిల కేశవరావు, ఆనంద్, కురయ్య, మద్దిల భాస్కరరావు తదితరులు పాల్గొన్నారు.

## పోషణ పంపిణీ విషయంలో శ్రద్ధ వహించండి



**ఇచ్ఛాపురం, సెప్టెంబర్ 6 ప్రభాతవార్త :** అంగన్వాడీ కేంద్రాల్లో గర్భిణీలకు, బాలింతలకు, చిన్నారులకు పౌష్టికాహారం పంపిణీ విషయంలో శ్రద్ధ వహించాలని కౌన్సిలర్ ప్రతినిధులు అన్నారు. 15, 17 వార్డుల పరిధిలో పోషణ మహోత్సవాల్లో భాగంగా గర్భిణీలకు, బాలింతలకు, చిన్నారులకు పౌష్టికాహారం పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో జన్నెల సంతోష్‌యాదవ్, టెంక లోకేష్, పిలక విజయ భాస్కర్‌రెడ్డి, యాదం రాధిక, నందిగాం కోటి, తదితరులు పాల్గొన్నారు.

## పౌష్టికాహారాన్ని సద్వినియోగం చేసుకోవాలి



**కోటబొమ్మాళి, సెప్టెంబర్ 6 ప్రభాతవార్త :** కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు అంగన్వాడీ కేంద్రాల ద్వారా గర్భిణీలకు, బాలింతలకు, చిన్నారులకు అందిస్తున్న పౌష్టికాహారాన్ని సద్వినియోగం చేసుకోవాలని స్థానిక ఐసిడిఎస్ సీడీపీఓ సిహెచ్ హైమావతి అన్నారు. శుక్రవారం మండలంలో గల లఖందిడ్డి గ్రామ అంగన్వాడీ కేంద్రంలో పౌష్టికాహార వారోత్సవాలు నిర్వహించారు. ఈ సందర్భంగా గర్భిణీలకు, బాలింతలకు, పిల్లలకు అందించే పోషణపై, పౌష్టికాహారంపై అవగాహన కల్పించారు. బాలింతలు, గర్భిణీలు పాటించవల్సిన జాగ్రత్తలు తీసుకోవల్సిన ఆహారం ప్రమాణాలు, అంగన్వాడీ ద్వారా వారికి పంపిణీ చేస్తున్న పౌష్టికాహారంపై అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో ఎసిడిపిఓ కె.రూపలత, సూపర్‌వైజర్‌లు సత్యప్రియ, పద్మలత, హెల్త్‌వర్కర్లు, అంగన్వాడీ కార్యకర్తలు, ప్రజాప్రతినిధులు బమ్మిడి గణపతిస్వామి, కర్రి అప్పారావు, కర్రి చెల్లయ్య, శివరాం, తదితరులు ఉన్నారు.

## ఘనంగా ఉపాధ్యాయ దినోత్సవం



**సారవకోట, సెప్టెంబర్ 6 ప్రభాతవార్త** సారవకోట మండలంలో ఎంపీపీ చిన్నాల కూర్మి నాయుడు ఆధ్వర్యంలో గురువారం నిర్వహించిన ఉపాధ్యాయ దినోత్సవం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి హాజరైన ఎమ్మెల్యే బగ్గు రమణమూర్తి ముందుగా ఎంఆర్‌సి ప్రాంగణంలో ఉన్న సర్వేపల్లి రాధాకృష్ణన్ విగ్రహానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు. అలాగే స్థానిక మండల ప్రజాపరిషత్ సమావేశ భవనంలో నిర్వహించిన కార్యక్రమంలో ఆయన మాట్లాడుతూ ఉపాధ్యాయులు విద్యను బోధించి విద్యార్థులకు ఉత్తమ పౌరులుగా తీర్చిదిద్దుటలో ముందుంటారని ఆయన అన్నారు. మండలంలో ఉత్తమ సేవలందించిన ఉపాధ్యాయులను గుర్తించి వారికి సత్కరించారు. ఎమ్మెల్యే బగ్గు రమణమూర్తి చేతుల మీదుగా ఉపాధ్యాయులకు సన్మానం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ చిన్నాల కూర్మినాయుడుతో పాటు ఎంపీడీఓ ఆర్.రాంబాబు, తహశీల్దార్ విజయలక్ష్మి, ఎంఈఓలు ఎం.వి.రమణ, భూలక్ష్మి, మండల టీడీపీ అధ్యక్షులు కత్తిరి వెంకటరమణ, శిమ్మ రామకృష్ణ, టీడీపీ నాయకులు, కార్యకర్తలు, ఉపాధ్యాయులు, మండల పరిషత్, రెవెన్యూ శాఖల ఉద్యోగులు, ఎంఆర్‌సి సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## మట్టి గణేష్ విగ్రహాలు తయారు చేసిన విద్యార్థులు



**సంతబొమ్మాళి, సెప్టెంబర్ 6 ప్రభాతవార్త :** పర్యావరణ పరిరక్షణ కోసం మండలంలోని దండుగోపాలపురం ఉన్నత పాఠశాల విద్యార్థులు శనివారం జరపనున్న వినాయకచవితి పూజకు మట్టి వినాయక విగ్రహాలను శుక్రవారం తయారు చేశారు. పూజకు వినియోగించాలని పాఠశాల ఉపాధ్యాయులు విద్యార్థులచే మట్టి విగ్రహాలు తయారీ కార్యక్రమం చేపట్టారు. 214 మంది విద్యార్థులు బృందాలుగా ఏర్పడి 68 విగ్రహాలను తయారు చేశారు. ఈ సందర్భంగా పాఠశాల హెచ్‌ఎం కోత చైతన్య మాట్లాడుతూ బజారులో అమ్ముతున్న విగ్రహాలలో ఎన్నో హానికరమైన రసాయనాలు ఉంటాయని, వాటిని చెరువుల్లో నిమజ్జనం చేయడం వలన పర్యావరణం కలుషితం అవుతుందని, జలచాల మనుగడకు ప్రమాదమని తెలుపుతూ మీరు తయారు చేసిన ఈ విగ్రహాలను మాత్రమే పూజకు వాడాలని, మీ మరిన్ని తయారు చేసి ఇరుగు పొరుగు వారికి పంచి పెట్టి ప్లాస్టర్‌ఆఫ్ పారిస్‌తో చేసిన విగ్రహాల వినియోగం తగ్గించాలని తద్వారా పర్యావరణ పరిక్షణకు మనవంతు కృషి చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాఉలు భాస్కరావు, లక్ష్మీకాంతం, తిరుపతిరావు, ఆధికేశవరెడ్డి, నాగేశ్వరరావు, పార్వతి, ఉమ, రాము, చిన్నారావు, ములీధరరాజు, రవికుమార్, విజయలక్ష్మి, మార్కండేయులు, కృష్ణ వేణి, యమున పాల్గొన్నారు.

## జ్ఞాన భారతిలో ఘనంగా ప్రెషర్స్‌డే వేడుకలు



**ఇచ్ఛాపురం, సెప్టెంబర్ 6 ప్రభాతవార్త :** స్థానిక జ్ఞానభారతి ఇంగ్లీష్‌మీడియం స్కూల్‌లో ప్రెషర్స్‌డే వేడుకలు నిర్వహించారు. 12వ తరగతి విద్యార్థులు 11వ తరగతి విద్యార్థులకు స్వాగతం పలుకుతూ ప్రెషర్స్‌డే వేడుకలు నిర్వహించారు. ఇంటర్మీడియెట్ స్థాయిలో లక్ష్యాలు నిర్ధారించుకుని సాఫ్ట్‌వేర్ కంపెనీల్లో ప్లేస్‌మెంట్ అవకాశాలు వస్తున్నాయని సెక్రటరీ జోహార్‌ఖాన్ అన్నారు. అనంతరం నిర్వహించిన సాంస్కృతిక కార్యక్రమాలు అలరించాయి. ఈ కార్యక్రమంలో ట్రస్టీ రమణమూర్తి, ప్రిన్సిపాల్ ఐబి పండా, హెచ్‌ఎం రషీదా సుల్తానా, కోఆప్షన్ సభ్యురాలు సయ్యద్ సుల్తానా, మేనేజర్ ప్రమోద్‌కుమార్, రమ్యకుమారి, అలీంఖాన్, తదితరులు పాల్గొన్నారు.

## రోటరీ ఆధ్వర్యంలో మట్టి గణపతులు పంపిణీ



**ఇచ్ఛాపురం, సెప్టెంబర్ 6 ప్రభాతవార్త :** స్థానిక రోటరీ క్లబ్ ఆధ్వర్యంలో మట్టి గణపతు లను పంపిణీ చేశారు. వినాయకచవితి పురస్కరించు కుని పర్యావరణ పరిరక్షణ కోసం మట్టి గణపతులు వాడాలని సూచించారు. సుమారు 400 మట్టి గణ పతులను అందజేశారు. స్థానిక శ్రీనివాస జ్యుయలరీ మార్ట్ వద్ద వీటిని అందజేశారు. ఈ కార్యక్రమంలో దినేష్‌కుమార్, రామారావు, రోహిత్, మధు, సురేష్, గోపి పాల్గొన్నారు.

## మట్టి వినాయకుడితో పర్యావరణ పరిక్షణ



**కంచిలి, సెప్టెంబర్ 6 ప్రభాతవార్త :** వినాయక చవితి పూజలకు కంచిలి పట్టణ వైశ్య సంఘం సభ్యులు ప్రజలకు మట్టి వినాయకులు, బొమ్మలు పంపిణీ చేయడం ఎంతో శుభకరమైన విషయమని ఇచ్ఛాపురం ఎమ్మెల్యే బెందాళం అశోక్‌బాబు అన్నారు. శుక్రవారం స్థానిక స్టేట్‌బ్యాంక్ ప్రాంగణమందు మట్టి బొమ్మల పంపిణీ కార్యక్రమంలో పాల్గొని మాట్లాడారు. దేశంలో పర్యావరణం కలుషితమైపోయిందని అన్నారు. దేశంలో రోజురోజుకీ కాలుష్యం పెరిగిపోయిందని ప్రజలంతా ప్రకృతి ప్రసాదించిన ఫలాలనే స్వీకరించాలని అన్నారు. ప్రకృతి అందిస్తున్న మట్టితో తయారు చేసి బొమ్మలను పూజిస్తే మంచి ఫలాలను తీసుకోవచ్చని అన్నారు. అందుకే ప్రతి ఒక్కరూ మట్టితో చేసిన బొమ్మలను పూజించాలని అన్నారు. అనంతరం కళింగ వైశ్య సంఘం ఆధ్వర్యంలో గ్రామంలో ఇంటింటికి వాహనాల ద్వారా సుమారు రెండు వేల వినాయక మట్టి బొమ్మలను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ నాయకులు, గ్రామస్తులు, పట్టణ కళింగ వైశ్య పెద్దలు, సంఘ సభ్యులు, మహిళలు పాల్గొన్నారు. తహశీల్దార్ వై.జయలక్ష్మి, ఎంపీడీఓ వి.గిరిజ, సోంపేట సీఐ మంగరాజు, కంచిలి పోలీసులు పాల్గొన్నారు.

## రోడ్డు ప్రమాదంలో ఇరువురికి గాయాలు



**కోటబొమ్మాళి, సెప్టెంబర్ 6 ప్రభాతవార్త :** మండలం జాతీయ రహదారి జర్జంగి గ్రామ సమీపంలో శుక్రవారం జరిగిన రోడ్డు ప్రమాదంలో ఇదే మండలం సరియాబొడ్డపాడు గ్రామానికి చెందిన సనపల తవిటయ్యతో పాటు మరో వ్యక్తికి తీవ్ర గాయాలయ్యాయి. వీరికి 108 సహాయంతో స్థానిక ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. వివరాల్లోకి వెళితే సనపల తవిటయ్యతో పాటు మరో వ్యక్తి ద్విచక్ర వాహనంపై కోటబొమ్మాళి నుంచి సరియాబొడ్డపాడు గ్రామం వైపు వెళుతుండగా టెక్కలి నుంచి శ్రీకాకుళం వైపు వెళ్తున్న కారు స్పీడుగా వచ్చి ద్విచక్ర వాహనాన్ని ఢీకొట్టి పారిపోయి నిమ్మాడ నుంచి మరల వెను తిరిగి పలాస వెళ్తుండగా హైవే పెట్రోలింగ్ సిబ్బంది పట్టుకుని పోలీసులకు అప్పజెప్పారు. ఈ మేరకు స్థానిక ఎస్సై షేక్ మహ్మద్ ఆలీ కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

## ఒరియా ఉపాధ్యాయుడు వితరణ



**ఇచ్ఛాపురం, సెప్టెంబర్ 6 ప్రభాతవార్త :** ఈదుపురం కంద్రవార్డు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ఒరియా ఉపాధ్యాయుడుగా పని చేస్తోన్న సురేష్ పాడి 2లక్షల రూపాయలు విరాళంతో తల్లి శాంతిలత పాడి జ్ఞాపకార్ధం కళావేదికను నిర్మించారు. హెచ్‌ఎం బి.రామారావు ఆధ్వర్యంలో చైర్మన్ కార్తికేశ్వర బెహరా, రామచంద్రబెహరా, బొనమాళి బెహరా, గౌడో హరిబెహరా, భాస్కర్‌పాడి, సబితా కుమారి, గీతాంజలి తదితరులు ఉపాధ్యాయున్ని ఘనంగా సన్మానించారు.

## ఎరువుల అమ్మకాల్లో అక్రమాలకు పాల్పడితే చర్యలు



**బూర్జ, సెప్టెంబర్ 6 ప్రభాతవార్త :** ఎరువుల అమ్మకాల్లో అక్రమాలకు పాల్పడినా, నమూనాలు నిర్దేశిత ప్రమాణాలు పాటించకపోయినా ఎరువుల నియంత్రణ చట్టం ప్రకారం చర్యలు తీసుకోవడం జరుగుతుందని మండల వ్యవసాయ శాఖ అధికారి ఎన్.శ్రీనివాసరావు అన్నారు. మండలంలోని కొల్లివలసలో సోమశేఖర్ స్టోర్, కేకే రాజపురంలో ఉన్న శ్రీలక్ష్మీనరసింహ ట్రేడర్స్ ఎరువులు, పురుగుల మందుల దుకాణాలను ఆయన శుక్రవారం తనిఖీలు నిర్వహించారు. ఈ దుకాణాలకు సంబంధించి రికార్డులను, ఎరువుల నిల్వలను క్షుణ్ణంగా పరిశీలించారు. తనిఖీల్లో భాగంగా యూరియా, కాంప్లెక్స్ ఎరువుల నమూనాలను సేకరించి విశాఖపట్నంలో ఉన్న రీజనల్ కోడింగ్ సెంటర్‌కు పంపించామన్నారు. ఆయనతో పాటు బూర్జ, పాలవలస గ్రామ వ్యవసాయ సహాయకులు వసంత, హేమలత ఉన్నారు.

## అతిథి అధ్యాపక పోస్టులకు దరఖాస్తులు ఆహ్వానం




**శ్రీకాకుళం, సెప్టెంబర్ 6, ప్రభాత వార్త :** ప్రభుత్వ డిగ్రీ కళాశాల (పురుషులు) శ్రీకాకుళంలో ఎం.ఎస్సీ. ఆర్గానిక్ కెమిస్ట్రీ కోర్సులో 3 అతిథి అధ్యాపక పోస్టులకు సంబంధించి దరఖాస్తును ఆహ్వా నిస్తున్నట్లు కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ కె.సూర్య చంద్రరావు తెలిపారు. ఎం.ఎస్సీ. కెమిస్ట్రీలో కనీసం 55% మార్కులు కలిగి ఉండి నెట్/సెట్/ పిహెచ్.డి. అర్హతలు కలిగిన అభ్యర్థులకు ప్రాధాన్యత ఇస్తామన్నారు. అర్హతలు కలిగి ఆసక్తి ఉన్న అభ్యర్థులు ఈనెల 10వ తేదిన ఉదయం 10 గంటలకు అవసరమైన ధ్రువీకరణ పత్రాలతో కళాశాలలో గల కెమిస్ట్రీ విభాగం నందు హాజరు కావాలని ప్రిన్సిపాల్ పేర్కొన్నారు.

## టీకేఎమ్ ఆధ్వర్యంలో టయోటా సమగ్ర పరిష్కారాలకు టీ కేర్ ఆవిష్కరణ

**అరసవల్లి, సెప్టెంబర్ 6, ప్రభాత వార్త :** అసాధారణమైన అనుభవాలను అందించడం ద్వారా కస్టమర్ అంచనాలను అధిగమించాలనే దాని నిరంతర ప్రయత్నంలో భాగంగా, టొయోటా కిర్లోస్కర్ మోటర్ (టికెఎం) కస్టమర్‌లకు సంపూర్ణ యాజమాన్య అనుభవాన్ని అందించడానికి ఉద్దేశించిన వినూత్న కార్యక్రమం టి కేర్‌ని పరిచయం చేసిందని టికేయం ప్రతినిధి శబరి మనోహర్ తెలిపారు. కస్టమర్ సెంట్రిక్ విధానం ద్వారా నడిచే, "టి కేర్", కస్టమర్ ఆనందాన్ని మెరుగుపరచడానికి మరియు దీర్ఘకాలిక సంబంధాలను పెంపొందించడానికి కంపెనీ యొక్క అంకితభావాన్ని ప్రదర్శిస్తూ సమగ్రమైన సేవలను అందిస్తుందన్నారు. ఈ కొత్త కార్యక్రమంపై టొయోటా కిర్లోస్కర్ మోటర్ చేపడుతుందని చెప్పారు.

# శ్రీకాకుళం వార్త



## భాషా పండితుల మార్పుపై తల్లిదండ్రుల ఆగ్రహం

### - చీమలవలసలో విద్యార్థుల ఆందోళన



**ఆముదాలవలస, సెప్టెంబర్ 6 ప్రభాతవార్త :** ఉపాధ్యాయుల సర్దుబాటు జీఓ పేరిట భాషా పండితులను బదిలీ చేయడంపై విద్యార్థుల తల్లి దండ్రులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. పని సర్దుబాటులో భాగంగా ఎక్కువ మంది పిల్లలు ఉన్న చోట కూడా ఉపాధ్యాయులను తొలగించి అధికారు లకు ఇష్టం వచ్చిన పాఠశాలకు నియమించారని నిరసన వ్యక్తం చేశారు. 63 మంది విద్యార్థులు ఉన్న ప్రాథమికోన్నత పాఠశాలలో ఇద్దరు ఉపాధ్యాయులను ఉంచడంపై తల్లిదండ్రులు శుక్రవారం పాఠశాల ఆవరణ వద్ద నిరసన వ్యక్తంచేసి అధికారులను నిర్భందించారు. ఆముదాలవలస మండలం చీమలవలస గ్రామంలో గల మండల పరిషత్ ప్రాథమికోన్నత పాఠశాలలో శుక్రవారం పలువురు విద్యార్థులు, తల్లిదండ్రులు, స్కూల్ మేనేజ్‌మెంట్ కమిటీ చైర్మన్, సభ్యులు నిరసన చేపట్టారు. పాఠశాలలో ఒకటవ తరగతి నుంచి 5వ తరగతి వరకు 33 మంది పిల్లలు ఉన్నారని, 6, 7 8 తరగతిలో కలిపి 30 మంది ఉన్నారని మొత్తం పాఠశాలలో 63 మంది పిల్లలు చదువుతున్నారని గ్రామస్తులు తెలిపారు. పాఠశాలకు అప్‌గ్రేడ్ సమయంలో ప్రభుత్వం ఏడుగురును కేటాయించిందని అన్నారు. ఇందులో ఒక టీచర్ ఇటీవల పదవీ విరమణ పొందారని అన్నారు. మిగిలిన ఆరుగురు టీచర్లలో నలుగురుని పని సర్దుబాటు పేరుతో చీమలవలస నుంచి బదిలీ చేశారని వాపోయారు. పని సర్దుబాటు బదిలీలో వెళ్లిన నలుగురిలో ముగ్గురు పట్టణంలోని ఒకే పాఠశాలకు వారిని నియమించడం వెనుక ఆంతర్యం ఏమిటని నిలదీశారు. పని సర్దుబాటులో చీమలవలస పాఠశాలకు ముగ్గురు ఎస్‌జిటి ఉపాధ్యాయులను నియమించామని ఎంఈఓ 2 టింగురాజు అన్నారు. ఈ విషయమై పాఠశాల వద్ద శుక్రవారం ధర్నా చేపట్టారు. ఎంఈఓను నిలదీశారు. భాషా పండితులను పాఠశాలకు నియమించాలని సర్పంచ్ సనపల చల్లన్నాయుడు కోరారు. పాఠశాలలో విద్యార్థులు ఉన్నప్పటికీ సమర్ధవంతమైన టీచర్లను వేయకపోవడంపై అసహనం వ్యక్తం చేశారు. విద్యార్థులు ఉన్న చోట ఉపాధ్యాయులను పని సర్దుబాటు పేరుతో తొలగించడం ప్రైవేటు పాఠశాలలకు మద్ధతు పలుకుతున్నట్లు ప్రభుత్వ తీరును కనిపిస్తోందని ఆవేదన చెందారు. ఏది ఏమైనప్పటికీ విద్యార్థులకు సమర్ధవంతమైన విద్య అందించే ఉపాధ్యాయులను నియమించాలని తల్లిదండ్రులు ముక్తకంఠంతో కోరారు. విషయం తెలుసుకున్న ఎంఈఓ రాజు తల్లిదండ్రులకు సర్దుబాటు చేసి అధికారులకు నివేదిస్తామని అన్నారు.

## జనసేన ఆధ్వర్యంలో మట్టి వినాయక ప్రతిమలు పంపిణీ



**రేగిడి, సెప్టెంబర్ 6 ప్రభాతవార్త :** జనసేన పార్టీ అధ్యక్షులు, రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి కొణిదెల పవన్‌కళ్యాణ్ పిలుపు మేరకు రేగిడి ఆముదాలవలస మండలం పుర్లిదేవుదళ పంచాయతీలో స్థానిక జనసేన నాయకులు పాలవలస అప్పలనాయుడు ఆర్థిక సౌజన్యంతో రేగిడి ఆముదాలవలస మండల జనసేన పార్టీ సమన్వయ కర్త రెడ్డి బాలకృష్ణ ఆధ్వర్యంలో పుర్లిపేట, దేవుదళ, గోపెంపేట, తదితర గ్రామాల్లో వినాయక విగ్రహాలు పంపిణీ కార్యక్రమం చేపట్టారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా రాజాం నియోజకవర్గం జనసేన నాయకులు, ఉమ్మడి శ్రీకాకుళం జిల్లా ప్రధాన కార్యదర్శి యు.పి.రాజు, జనసేన పార్టీ రాజాం నియోజకవర్గం నాయకులు, హైకోర్టు అడ్వకేట్ మామిడి ఆనంద్‌నాయుడు హాజరయ్యారు. మట్టి వినాయక విగ్రహాలను నాయకులు యు.పి.రాజు, ఆనంద్‌నాయుడు చేతుల మీదుగా పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో జనసేన, తెలుగుదేశం నాయకులు పల్లి రఘు, మామిడి వైభవ్‌రాజ్, సుంకర జనార్ధనరావు, తదితరులు పాల్గొన్నారు.

## మట్టి గణపతినే పూజిద్దాం.. పర్యావరణాన్ని కాపాడుదాం



**కోటబొమ్మాళి, సెప్టెంబర్ 9 ప్రభాతవార్త :** పర్యావరణ పరిరక్షణకు మనమంతా మట్టి గణపతిని పూజిద్దామని స్థానిక వంశధార విద్యా సంస్థల ఆధినేత చింతాడ అనిరుద్రుడు అన్నారు. ఆయన శుక్రవారం వంశధార విద్యా సంస్థలో పని చేస్తున్న ఉపాధ్యాయులకు, విద్యార్థులకు ఉచితంగా మట్టి గణపతిలను పంపిణీ చేశారు. పీఓపి, సింథటిక్ రంగులు, ప్లాస్టిక్‌తో తయారు చేసిన వినాయక విగ్రమాలు వాడటం వల్ల అనారోగ్యంకు, క్యాన్సర్ బారిన పడే అవకాశాలు ఎక్కువగా ఉన్నాయని అందుకే ప్రతి ఒక్కరు మట్టితో తయారు చేసిన వినాయక విగ్రహాలను మాత్రమే వాడాలని ఆయన సూచించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల అధ్యాపకులు, విద్యార్థులు పాల్గొన్నారు.

## ప్రైవేటు కుక్ మృతి





**బూర్జ, సెప్టెంబర్ 6 ప్రభాతవార్త :** మండలంలో ఏపీపేట గ్రామానికి చెందిన గిరడ రాజు అనే వ్యక్తి మృతి చెందాడు. స్థానికుల కథనం ప్రకారం మృతుడు కొల్లివలస జంక్షన్‌లో ఉన్న ఒక ప్రైవేట్ హోటల్‌లో కుక్‌గా పని చేస్తున్నాడు. ఆయన గ్రహస్థితి బాగోలేదని హోటల్ ఓనర్ చెప్పడంతో సోంపేట సమీపంలో మంచి జ్యోతిష్యులు ఉన్నారని అతని వద్దకు వెళ్లమని ఓనర్ చెప్పారు. ఆయన చెప్పిన ప్రకారం బుధవారం తెల్లవారుజామున లేచి సోంపేట వెళ్లొస్తానని వాళ్ల అమ్మకు విషయాన్ని చెప్పి బయలు దేరాడు. ఇంతలో ఏమైందో ఏమో తెలియదు. శుక్రవారం ఉదయం నందిగాం సమీపంలో ఉన్న చెరువులో రాజు మృతదేహం కనిపించిందని నందిగాం పోలీసులకు మృతుని జేబులో ఉన్న వివరాలు ప్రకారం బూర్జ మండలం ఏపీ పేట గ్రామస్తునిగా గుర్తించారు. వెంటనే బూర్జ పోలీస్‌స్టేషన్‌కు సమాచారం అందించి కుటుంబ సభ్యులకు తెలియజేశారు. దీంతో రాజు తల్లి గిరడ పార్వతి బోరున విలపించింది. కుటుంబ సభ్యులు, స్థానిక పెద్దలు నందిగాం చేరుకున్నారు. నందిగాం పోలీసులు కేసు నమోదు చేసి పంచనామా అనంతరం మృతదేహాని పోస్టుమార్టం నిర్వహించి స్వగ్రామానికి తరలించారు.

## ఉత్తమ ఉపాధ్యాయ అవార్డు గ్రహీతకు సన్మానం



**జలుమూరు, సెప్టెంబర్ 6 ప్రభాతవార్త :** మండల పరిషత్ ప్రాథమికోన్నత పాఠశాల రావిపాడులో జిల్లా ఉత్తమ ఉపాధ్యాయ అవార్డు గ్రహీత జి.సూర్యనారాయణకు గ్రామస్తులు, మండల విద్యాశాఖ అధికారులు, ఉపాధ్యాయులు చేతుల మీదుగా ఘన సన్మానం జరిగింది. ఈ కార్యక్రమంలో మండల విద్యాశాఖ అధికారులు ప్రెసిడెంట్ బోర సింహాచలం, ఎంపీటీసీ, విద్యా కమిటీ చైర్మన్, ఉపాధ్యాయులు, గ్రామస్తులు పాల్గొన్నారు.

## గుర్తు తెలియని వృద్ధుడు మృతి



**బూర్జ, సెప్టెంబర్ 6 ప్రభాతవార్త :** బూర్జ మండలం కొల్లివలస గ్రామానికి చెందిన గుర్తు తెలియని వ్యక్తి శుక్రవారం శ్రీకాకుళం రిమ్స్ ఆసుపత్రిలో చికిత్స పొందుతూ మృతి చెందినట్లు బూర్జ ఎస్సై ఎం.ప్రవల్లిక తెలిపారు. అనారోగ్యం తో ఉన్న ఆయన ఆగస్టు 28వ తేదీన చికిత్స కోసం రిమ్స్ ఆసుపత్రిలో చేరారు. అక్కడ వైద్యులు వైద్య సేవలు అందించారు. అయినా ఫలితం లేకపోవడంతో ఆ వ్యక్తి చికిత్స పొందుతూ మృతి చెందినట్లు ఆమె తెలిపారు. మృతుని వివరాలు తెలిసినవారు బూర్జ పోలీస్‌స్టేషన్‌లో సంప్రదించాలని ఆమె కోరారు.

## కొత్తమ్మతల్లి హుండీ ఆదాయం రూ.5.66 లక్షలు

**కోటబొమ్మాళి, సెప్టెంబర్ 6 ప్రభాతవార్త :** స్థానిక శ్రీకొత్తమ్మతల్లి ఆలయ ప్రాంగణంలో గల ఆరు ధర్మహుండీలు 95 రోజులకు లెక్కించగా రూ.5,66,892లు ఆదాయం వచ్చిందని కొత్తమ్మతల్లి ఆలయ కార్య నిర్వహణాధికారి వాకచర్ల రాధాకృష్ణ శుక్రవారం తెలిపారు. శ్రీకాకుళం దేవాదాయశాఖ సీనియర్ అసిస్టెంట్ జివిబిఎస్ రవికుమార్ ఆధ్వర్యంలో ఈ హుండీల లెక్కింపు నిర్వహించామని ఆయన తెలిపారు.

7-9pg10exH.qxd:7-9pg10exH.qxd 1/1/02 6:16 AM Page 1



# పారాలింపిక్స్‌లో భారత్ పతకాల పంట






## హైజంప్‌లో పసిడితో మెరిసిన ప్రవీణ్
## జూడోలో గంట మోగించిన పార్మర్
## భారత్ ఖాతాలో 26కు చేరిన పతకాలు

**న్యూఢిల్లీ:** పారాలింపిక్స్-2024లో భారత్ పతకాల మోత మోగిస్తోంది. హై జంప్ టి64 విభాగంలో భారత్ ఖాతాలో పారా అథ్లెట్ ప్రవీణ్ కుమార్ గెలుపుతో ఆరో స్వర్ణం చేరింది. దీంతో పారా ఒలింపిక్స్‌లో భారత్ 6 పసిడి పతకాలు సాధించడం ఇదే తొలిసారి. ఇక ఈ పారాలింపిక్స్‌లో ఇప్పటి వరకూ భారత్ కైవసం చేసుకున్న పతకాల సంఖ్య 26కి చేరింది. ఇందులో 6 స్వర్ణ పతకాలు, 9 రజతపతకాలు, 11 కాంస్య పతకాలు ఉన్నాయి. ఇక టోక్యోలో రజతానికి పరిమితమైన ఉత్తరప్రదేశ్ పారా అథ్లెట్ ప్రవీణ్ కుమార్ ప్యారిస్‌లో మాత్రం పొరపాట్లకు తావివ్వ లేదు. శుక్రవారం నాటి ఈవెంట్లో 21 ఏళ్ల ప్రవీణ్ అత్యుత్తమంగా 2.08 మీటర్ల దూరం దూకి గోల్డ్ మెడల్ ఖాయం చేసుకున్నాడు. 2.06 మీటర్లతో రెండో స్థానంలో ఉన్న అమెరికాకు చెందిన డెరెక్ లాక్సిడెంట్, 2.03 మీటర్లతో మూడో స్థానంలో ఉన్న ఉజ్బెకిస్తాన్ పారా అథ్లెట్ తెముర్బెక్ గియాజోవ్‌లను వెనక్కి నెట్టి ప్రవీణ్ స్వర్ణ పతకాన్ని దక్కించుకుని పారా విశ్వ క్రీడ వేదికపై త్రివర్ణ పతకాన్ని రెపరెపలాడించాడు. ప్రవీణ్ సాధించిన స్వర్ణంతో ప్యారిస్ ఒలింపిక్స్‌లో గోల్డ్ మెడల్స్ సాధించిన భారత్ అథ్లెట్లలో మహిళల 10 మీటర్ల ఎయిర్ రైఫిల్‌లో అవనీ లేఖరా, పారా బ్యాడ్మింటన్ పురుషుల సింగిల్స్‌లో నితేశ్ కుమార్, పురుషుల జావెలిన్ త్రోలో సుమిత్ అంటిల్, పారా ఆర్చరీ పురుషుల వ్యక్తిగత రికర్వ్ ఓపెన్‌లో హర్వీందర్ సింగ్, పారా అథ్లెటిక్స పురుషుల క్లబ్‌త్రోలో ధరంబీర్ ఉన్నారు. మరోవైపు పారాలింపిక్స్‌లో చరిత్రలో పురుషుల జూడోలో భారత్ తొలి పతకం నెగ్గింది. పురుషుల 60 కేజీల జే 1విభాగంలో భారత్ పారా అథ్లెట్ కపిల్‌పార్మర్ అద్భుతన ప్రదర్శనతో కాంస్యం దక్కించుకున్నాడు. బ్రాంజ్ మెడల్ ఈవెంట్‌లో కపిల్ కేవలం 33 సెకన్లలోనే ప్రత్యర్థి బ్రెజిల్‌కు చెందిన డి ఒలివెరా పనిపట్టాడు. ప్రత్యర్తి వీపు మ్యాట్‌కు తగిలేలా పడేసి కపిల్ విజేతగా నిలిచి భారత్ తరపున జూజోలో పతకం నెగ్గిన తొలి అథ్లెట్‌గా చరత్ర సృష్టించాడు.



# హాకీ ఛాంపియన్స్ ట్రోఫీకి భారత్ రెడీ

## చైనా వేదికగా 8 నుండి 17 వరకూ టోర్నీ

**న్యూఢిల్లీ:** పారిస్ ఒలింపిక్స్-2024లో కాంస్య పతకంతో మెరిసిన భారత్ పురుషుల హాకీ జట్టు మరో టోర్నీలో సత్తా చాటేందుకు సిద్ధమైంది. ఈ నెల 8వ తేదీ నుండి 17వ తేదీ వరకూ చైనా వేదికగా పురుషుల ఆసియా ఛాంపియన్స్ ట్రోఫీ-2024 జరగనుంది. ఈ టోర్నీలో ఆతిధ్య చైనాతో పాటు, భారత్, పాకిస్థాన్, దక్షిణ కొరియా, జపాన్‌లు పాల్గొననున్నాయి. ఈ నెల 8వ తేదీన చైనాతో జరిగే తొలి మ్యాచ్‌లో భారత్ తమ క్యాంపైన్‌ను ప్రారంభించనుంది. అలాగే 9వ తేదీన జపాన్, 11న మలేషియాతో, 12న కొరియాతో, 14న పాకిస్థాన్‌తో భారత్ తలపడనుంది. ఈ నెల 17న ఫైనల్ జరగనుంది. కాగా ఈ టోర్నీ కోసం 18 మంది సభ్యులతో కూడిన భారత్ జట్టు పయనమైంది. దీనికి సంబంధించిన జట్టు సభ్యులను ఇప్పటికే హాకీ ఇండియా ప్రకటించింది. ఈ జట్టులో పలువురు కొత్త ఆటగాళ్లకు అవకాశం దక్కింది. సీనియర్ ప్లేయర్స్ అయిన మన్‌దీప్ సింగ్, లలిత్ ఉపాధ్యాయ, హార్దిక్ సింగ్‌లకు ఈ టోర్నీ నుండి విశ్రాంతినిచ్చారు. పారిస్ ఒలింపిక్స్‌తో వీడ్కోలు కలిపిన స్టార్ గోల్ కీపర్ శ్రీజేశ్ స్థానంలో కిషన్ బహదూర్ పాఠక్, సూరజ్ కర్కేరాలు ఎంపికయ్యారు. ఇక పారిస్ ఒలింపిక్స్‌లో ఆడిన జట్టులోని 10 మంది ఆటగాళ్లకు ఈ టోర్నీలో మళ్లీ అవకాశం దక్కింది.




## డైమండ్ లీగ్ ఫైనల్స్‌లో.. నీరజ్ ఇన్, నదీమ్ ఔట్

**న్యూఢిల్లీ:** బ్రస్సెల్స్ డైమండ్ లీగ్ ఫైనల్స్‌కు భారత్ బల్లెం వీరుడు, ఒలింపిక్ మెడలిస్ట్ నీరజ్ చోప్రా అర్హత సాధించాడు. ఈ పోటీలు ఈ నెల 13, 14 తేదీల్లో జరగనున్నాయి. ఇక నీరజ్ గాయం కారణంగా జ్యూరిచ్ డైమండ్ లీగ్‌కు దూరంగా ఉన్నప్పటికీ 14 పాయింట్లతో నాలుగో స్థానం సాధించి బ్రస్సెల్స్ లీగ్ ఫైనల్ బెర్త్‌ను ఖరారు చేసుకున్నాడు. ఈ జాబితాలో గ్రెనడా ఆటగాడు అండర్సన్ పీటర్స్ 29 పాయింట్లతో అగ్రస్థానంలో నిలవగా, జర్మనీకి చెందిన జూలియన్ వెబర్ 21 పాయింట్లతో రెండో స్థానంలో నిలిచాడు. చెక్ రిపబ్లిక్‌కుచెందిన జాకుబ్ వడ్లెజ్ 16 పాయింట్లతో మూడో స్థానంలో ఉన్నాడు. అదేవిధంగా మోల్డోవాకు చెందిన ఆండ్రియన్ మర్దారే 13 పాయింట్లు, జపాన్‌కు త్రోయర్ రొడెరిక్ జెంకీ డీన్ 12 పాయింట్లతో టాప్-6లో చోటు దక్కించుకున్నారు. అయితే ఈ డైమండ్ లీగ్ పోటీలకు ప్యారిస్ ఒలింపిక్స్ బంగారు విజేత, పాకిస్థాన్ స్టార్ జావెలిన్ రతోయర్ అర్షద్ నదీమ్ అర్హత సాధించా లేకపోయాడు.

# ఈ క్రికెటర్లు చాలా రిచ్ గురూ



## సొంత ఫ్లైట్స్‌తోనూ శ్రీమంతులు
## వరల్డ్ రిచ్ క్రికెటర్లలో తొలి మూడు స్థానాల్లో భారత్ స్టార్లు

**న్యూఢిల్లీ:** క్రికెటర్ అంటేనే కోట్ల రూపాయల సంపాదన. అదే గుడ్ విల్ ఉన్న ఆటగాడు అయితే వారి ఆదాయం గురించి చెప్పక్కర లేదు. ఇక భారత్ దేశంలో క్రికెట్ స్టార్‌ల సంపాదన చూస్తే కళ్లు తిరుగుతాయి. భారత్ క్రికెట్ బోర్డు నుండి వేతనాలు, ఐపీఎల్ ఫీజులు, అడ్వర్టైజ్‌మెంట్లు, బ్రాండ్ ఎండార్స్‌మెండ్‌లతో సంపాదన భారీగా ఉంది. ఖరీదైన బంగ్లాలు, రిసార్ట్స్‌లు, కోట్ల రూపాయల విలువైన కార్లతో లగ్జరీ లైఫ్ అనుభవిస్తున్నారు. అంతేకాదు కొందరు క్రికెటర్లు అయితే సొంతంగా ప్రైవేట్ ఫ్లైట్స్‌ను సమకూర్చుకున్నారు. మార్చితో ముగిసిన 2023-24 ఆర్థిక సంత్సరానికి గాను విరాట్ కోహ్లీ దేశంలో అత్యధికంగా రూ.66 కోట్ల పన్ను చెల్లించిన క్రికెటర్‌గా నిలిచాడు. రెండో ప్లేస్‌లో రూ.38 కోట్లతో ఎంస్‌ధోనీ, రూ.28 కోట్లతో మూడో స్థానంలో సచిన్ టెండూల్కర్, రూ.23 కోట్లతో తర్వాత గంగూలీ, రూ.13 కోట్ల రూపాయలను హార్దిక్ పాండ్యా, రూ.10 కోట్లు రిషబ్ పంత్ పన్ను కింద చెల్లించారు. ఇక ప్రపంచంలోని అత్యంత ధనవంతులైన క్రికెట్లర్ల జాబితాలో భారత్ క్రికెటర్లు తొలి మూడు స్థానాల్లో ఉన్నారు. వారిలో సచిన్ టెండూల్కర్, ఎంఎస్ ధోనీ, విరాట్ కోహ్లీ ప్రపంచంలోనే రిచెస్ట్ క్రికెటర్ల లిస్ట్‌లో ప్రథమ, ద్వితీయ, తృతీయ స్థానాల్లో ఉన్నారు. సుదీర్ఘ కాలం అంతర్జాతీయ క్రికెట్‌లో రాణించి, క్రికెట్ గాడ్‌గా సచిన్ టెండూల్కర్ పేరు సంపాదించాడు. అతనికి సొంతంగా ఒక ప్రైవేట్ జెట్ కూడా ఉంది. ఈ జెట్ విలు రూ.250 కోట్లుగా ఉంది. ఇక రెండో స్థానంలో ఉన్న ధోనీ ఇండియాకు మూడు ఐసిసి ట్రోఫీలు అందచేసిన ఏకైక కెప్టెన్‌గా ఉన్నాడు. ఇతనికి సొంతంగా రూ.110 కోట్ల విలువైన ప్రైవేటు జెట్ ఉంది. ఇక రన్ మెషీన్‌గా పేరొందిన విరాట్ కోహ్లీ ప్రపంచంలోని ధనవంతులైన క్రికెటర్లలో మూడో స్థానంలో ఉన్నాడు. అతడు ప్రస్తుతం ఏటా సచిన్, ధోనీ కంటే ఎక్కువ సంపాదిస్తున్నాడు. అతని వద్ద ఖరీదైన కార్లు, ప్రైవేట్ జెట్ ఉన్నాయి. అతడి జెట్ విలువ రూ.120 కోట్లు. కాగా కపిల్ దేవ్‌కు క్రికెట్ చరిత్రలో గొప్ప ఆల్ రౌండర్‌గా గుర్తింపు ఉంది. 1983లో ఇండియాకి తొలి సారి ప్రపంచ కప్‌ను అందించాడు. స్వాతంత్ర్యానంతరం ప్రైవేటు జెట్‌ను కొనుగోలు చేసిన మొదటి వ్యక్తిగా నిలిచాడు. ఇతని వద్ద ఉన్న ప్రైవేట్ జెట్ విలు రూ.110 కోట్లు. టీమిండియా స్టార్ ఆల్ రౌండర్ హార్దిక్ పాండ్యా దేశంలో అత్యంత ధనిక క్రికెటర్లలో ఒకడుగా ఉన్నాడు. ఇతని వద్ద రూ.40 కోట్ల విలువైన ప్రైవేట్ జెట్ ఉంది.

# బుచ్చిబాబు టోర్నీలో ఫైనల్స్‌కు హైదరాబాద్



**న్యూఢిల్లీ:** తమిళనాడు క్రికెట్ అసోసియేషన్ ఆధ్వర్యంలో జరుగుతున్న బుచ్చిబాబు క్రికెట్ టోర్నీలో హైదరాబాద్ జట్టు ఫైనల్స్‌కు చేరింది. ఆతిధ్య తమిళనాడు ప్రెసిడెంట్స్ ఎలెవన్‌తో ముగిసిన సెమీ ఫైనల్లో హైదరాబాద్ జట్లు 64 పరుగులు తేడాతో విజయం సాధించింది. దులీప్ ట్రోఫీ-2024 కోసం హైదరాబాద్ జట్టు రెగ్యులర్ కెప్టెన్ తిలక్ వర్మ ఈ మ్యాచ్‌కు దూరం కాగా, రాహుల్ సింగ్ జట్టును నిపిస్తున్నాడు. మూడు విభాగాల్లో సమిష్టిగా రాణించిన హైదరాబాద్ అద్భుత విజయాన్ని నమోదు చేసింది. హైదరాబాద్ నిర్దేశించిన 260 పరుగులు లక్ష్య ఛేదనలో రెండో ఇన్నింగ్స్ బరిలోకి దిగిన తమిళనాడు ప్రెసిడెంట్ ఎలెవన్ 68.2 ఓవర్లలో 195 పరుగులకు కుప్పకూలింది. హైదరాబాద్ బౌలర్లలో తనయ్ త్యాగరాజన్ (5/62), అనికేత్‌రెడ్డి (4/59)లు ప్రెసిడెంట్స్ ఎలెవన్ పతనాన్ని శాపించగా, రోహిత్ రాయుడు ఓ వికెట్ తీశాడు. ప్రెసిడెంట్ ఎలెవన్ బ్యాటర్లలో రాధాకృష్ణ 40 పరుగులు, మాధవ ప్రసాద్ 39 పరుగుల టాప్ స్కోరర్లుగా నిచిలిచారు. ఈ మ్యాచ్‌లో ముందుగా బ్యాటింగ్ చేసిన హైదరాబాద్ జట్టు తొలి ఇన్నింగ్స్‌లో 78.4 ఓవర్లలో 313 పరుగులు చేసింది. హిమతేజ 91 పరుగులతో తృటిలో శతకాం చేజార్చుకోగా, నితేశ్ కణ్నా 59 పరుగులు, సివీ మిలింద్ 58 పరుగులతో హాఫ్ సెంచరీలు చేసి తమ సత్తా చాటారు. తనయ్ గ్యాగరాజన్ 40 పరుగులతో కీలక ఇన్నింగ్స్ ఆడాడు. 9వ వికెట్‌కు 54 పరుగులు జోడించాడు. అనంతరం తమిళనాడు ప్రెసిడెంట్ ఎలెవన్ 100.4 ఓవర్లలో 327 పరుగులు చేసింది. 14 పరుగుల స్వల్ప ఆధిక్యాన్ని అందుకుంది. రితిక్ ఈశ్వరన్ 100 సెంచరీలు చేయగా, విమల్ 75 పరుగులతో హాఫ్ సెంచరీ చేసి రాణించాడు. హైదరాబాద్ బౌలర్లలో తనయ్ త్యాగరాజన్ (7/95) ఏడు వికెట్లతో సత్తా చాటగా, సీవీ మిలింద్ (2/59) వికెట్ల తీశాడు. 14 పరుగుల లోటుతో రెండో ఇన్నింగ్స్ ప్రారంభించిన హైదరాబాద్ 81 ఓవర్లలో 9 వికెట్లకు 273 పరుగకుల డిక్లేర్ చేసింది. రోహితన రాయుడు 104 బంతుల్లో 61 పరుగులు, సీవీ మిలింద్ 53 పరుగులతో హాఫ్ సెంచరీలతో చెలరేగారు. కాగా ఈ నెల 8వ తేదీన ప్రారంభమయ్యే ఫైనల్లో హైదరాబాద్ చత్తీస్‌గఢ్‌తో తలపడనుంది.

# చందాకొచ్చర్ దంపతులకు సుప్రీం నోటీసులు

**ముంబై, సెప్టెంబర్ 6:** ఐసిఐసిఐ బ్యాంకు మాజీ సిఇఒ చందా కొచ్చర్, ఆమె భర్త దీపక్ కొచ్చర్‌కు సుప్రీంకోర్టు నోటీసులు జారీచేసింది. చందాకొచ్చర్ దంపతుల అరెస్టు అక్రమం అంటూ గతేడాది బాంబే హైకోర్టు బెయిల్ మంజూరు చేసిన విషయం విదితమే. అనంతరం ఈ విషయంపై సిబిఐ సుప్రీంకోర్టులో పిటిషన్ దాఖలు చేసింది. సిబిఐ అప్పీల్‌ను స్వీకరిస్తూ ఈ పిటిషన్‌పై తమ స్పందన తెలియచేయాలంటూ న్యాయమూర్తులు సంజీవ్ ఖన్నా, పివి సంజయ్ కుమార్‌లతో కూడిన ధర్మాసనం కొచ్చర్ దంపతులకు తాజాగా నోటీసులు జారీచేసింది. ఈయేడాది ప్రారంభంలో ఇదే కేసులో విడియోకాన్ గ్రూప్ ప్రమోటర్ వేణుగోపాల్ ధూత్‌కు బెయిల్ మంజూరు చేసినందుకు వ్యతిరేకంగా వీరిపై ఏజెన్సీ దాఖలు చేసిన మరో పిటిషన్‌ను పరిగణనలోకి తీసుకుంటామని కోర్టు తెలిపింది. విడియోకాన్ గ్రూప్ కంపెనీకు 2012లో మంజూరు చేసిన రుణాల వ్యవహారంలో అక్రమాలకు పాల్పడినట్లు చందా కొచ్చర్ దంపతులపై ఆరోపణలు వచ్చిన విషయం విదితమే. అప్పుడు బ్యాంకు సిఇఒ హోదాలో ఉన్న ఆమె రూ.3,250 కోట్ల రుణం మంజూరు చేయగా, అది నిరర్ధక ఆస్తిగా మారడంతో ఆమె కుటుంబం లబ్ధి పొందినట్లు సిబిఐ ఆరోపించింది. విడియోకాన్‌కు మంజూరు రుణంలో కోట్లాది రూపాయలకు దీపక్ కొచ్చర్ నిర్వహించే న్యూపవర్‌లో విడియోకాన్ ప్రమోటర్ వేణుగోపాల్ ధూత్ పెట్టుబడులుగా పెట్టినట్లు పేర్కొంది. ఈ కేసులో



చందా కొచ్చర్ దంపతులు మోసం, అక్రమాలకు పాల్పడ్డారని సిబిఐ అభియోగాలు మోపింది. ఐపిసి, మనీ లాండరింగ్ నియంత్రణ చట్టం నిబంధనల కింద చందా కొచ్చర్, దీపక్ కొచ్చర్‌తో పాటు విడియోకాన్ గ్రూపునకు చెందిన వేణుగోపాల్ ధూత్, న్యూపవర్ రెన్యూవబుల్స్, సుప్రీమ్ ఎనర్జీ, విడియోకాన్ ఇంటర్నేషనల్ ఎలక్ట్రానిక్స్, విడియోకాన్ ఇండస్ట్రీస్‌లపై ఎఫ్ఐఆర్‌ను సిబిఐ నమోదు చేసింది.

# బంగ్లాదేశ్‌కు అదానీ పవర్ అభయహస్తం..

**ముంబై, సెప్టెంబర్ 6:** భారత బిలియనీర్ గౌతమ్ అదానీ సంస్థ పొరుగున ఉన్న బంగ్లాదేశ్‌తో వాణిజ్యం చేస్తున్న విషయం విదితమే. ప్రస్తుతం ఆ దేశంలో ఏర్పడిన రాజకీయ సంక్షోభంలోనూ అదానీ గ్రూప్ అండగా ఉంటుందని కీలక ప్రకటన వెలువరించింది. అదానీ పవర్ సంస్థ బంగ్లాదేశ్‌కు విద్యుత్ సరఫరా చేస్తున్న విషయం విదితమే. అయితే ప్రస్తుతం ఆ దేశం నుంచి రావాల్సిన చెల్లింపు బకాయిలు దాదాపు 800 మిలియన్ డాలర్లకు చేరుకున్నప్పటికీ, నిరంతరాయంగా సరఫరా కొనసాగిస్తామని అదానీ గ్రూప్ హామీ ఇచ్చిందని వెల్లడైంది. అయితే బకాయిల చెల్లింపులను వేగవంతం చేయాలని అదానీపవర్ బృందం ప్రస్తుత బంగ్లాదేశ్ మధ్యంతర ప్రభుత్వాన్ని అభ్యర్థించింది. ఈ క్రమంలో ప్లాంట్‌ను నిర్మించడంలో చేసిన రుణాన్ని తిరిగి చెల్లించడానికి రుణదాతల నుంచి పెరుగుతున్న ఒత్తిఇని ఎదుర్కొంటున్నట్లు గ్రూప్ బంగ్లాదేశ్ ప్రభుత్వానికి తెలియచేసింది. ఈ క్రమంలో ఆలస్యం కారణంగా వచ్చే వడ్డీతో పాటు చెల్లింపులు త్వరలో క్లియర్ అవుతాయని అదాని గ్రూప్ ఆశాభావం వ్యక్తం చేస్తోంది. వాస్తవానికి అదానీ గ్రూప్ జార్ఖండ్‌లోని అదానీ పవర్ 1,600 మెగావాట్ల గొడ్డ ప్లాంట్ బంగాదేశ్ పవర్ డెవలప్‌మెంట్ బోర్డు (బిపిడిబి)తో 100 శాతం సరఫరా ఒప్పందాన్ని కొనసాగిస్తున్న విషయం విదితమే. దీని నుంచి సగటున నెలవారీ 90 నుంచి 100 మిలియన్ డాలర్లు విలువైన విద్యుత్ పంపిణీ కొనసాగుతోంది. కంపెనీ గతంఒ అధికారంలో ఉన్న షేక్ హసీనా నేతృత్వంలోని ప్రభుత్వ హయాంలో గొడ్డ పాంట్ల నుంచి 1చ496 మెగావాట్ల విద్యుత్ సరఫరా చేయడానికి నవంబర్ 2017లో బంగ్లాదేశ్ పవర్ డెవలప్‌మెంట్ బోర్డుతో విద్యుత్ కొనుగోలు ఒప్పందాన్ని కుదుర్చుకున్న విషయం విదితమే. అదానీ నేతృత్వంలో కొనసాగుతున్న గొడ్డ పవర్ ప్లాంట్ దాదాపు 2 బిలియన్ డాలర్ల వ్యయంతో ఏర్పాటు చేయబడింది. ఇది ఇండియాలో మొట్టమొదటి కమీషన్డ్ ట్రాన్స్‌నేషన్ పవర్ ప్రాజెక్ట్. ఇక్కడ ఉత్పత్తి చేయబడిన విద్యుత్‌లో 100శాతం మరొక దేశానికి సరఫరా చేయబడుతోంది. అదానీపవర్ ఈప్లాంటులో జూన్ 2023 నుంచి ఉత్పత్తిని ప్రారంభించిబంగ్లాదేశ్‌కు నిరంతరాయంగా సరఫరాకు కొనసాగిస్తోంది.



# రెండో అతిపెద్ద 5జి స్మార్ట్‌ఫోన్ మార్కెట్‌గా భారత్

**న్యూఢిల్లీ, సెప్టెంబర్ 6:** భారత్‌లో 5జి స్మార్ట్‌ఫోన్ల వినియోగం రోజు రోజుకు విపరీతంగా పెరిగిపోతుంది. తాజాగా విడుదలైన డేటా ప్రకారం భారత్ ప్రపంచంలోనే రెండో అతి పెద్ద 5జి స్మార్ట్‌ఫోన్ మార్కెట్‌గా నిలిచింది. అగ్రరాజ్యం అమెరికాను దాటి ఈ ఘనతను సాధించడం విశేషం. కౌంటర్ పాయింట్ రీసెర్చ్ నివేదిక ప్రకారం, 5జి స్మార్ట్ ఫోన్ మార్కెట్‌లో చైనా మొదటి స్థానంలో ఉంది. ఇది ప్రపంచవ్యాప్తంగా 32శాతం వాటాను కలిగి ఉండగా, భారత్ 13శాతం వాటాను కలిగి ఉందని నివేదిక తెలిపింది. జాబితాలో 10శాతం మార్కెట్ వాటాతో అమెరికా మూడవ స్థానానికి పడిపోయింది. కంపెనీల వారీగా ఆపిల్, శాంసంగ్ గ్లోబల్ 5జి హ్యాండ్‌సెట్ షిప్‌మెంట్‌లలో ముందున్నాయి. మొత్తం 5జి స్మార్ట్‌ఫోన్లలోఆపిల్ కంపెనీ 25శాతం వాటాను కలిగి ఉంది. ప్రధానంగా ఐఫోన్ 15, ఐఫోన్ 14 సిరీస్‌ల అగ్రగామిగా ఉన్నాయి. తర్వాత శాంసంగ్ 5జి హ్యాండ్‌సెట్‌లలో 21శాతం కంటే ఎక్కువ వాటాతో రెండోస్థానంలో ఉంది. ముఖ్యంగా గెలాక్సీ ఎ సిరీస్, ఎస్24సిరీస్ ఎక్కువ షిప్‌మెంట్‌లను కలిగి ఉన్నాయి. బడ్జెట్ ధరల్లో 5జి హ్యాండ్‌సెట్‌లు లభిస్తుండడంతో అభివృద్ధి చెందుతున్న మార్కెట్లు ఈ విభాగంలో అధిక వృద్ధిని సాధించాయి.




# సెబి చీఫ్‌పై కాంగ్రెస్ మరో సంచలన ఆరోపణ

# వాణిజ్యం

**న్యూఢిల్లీ, సెప్టెంబర్ 6:** సెక్యూరిటీస్ అండ్‌ఎక్స్ఛేంజ్ బోర్డు చైర్‌పర్సన్ మాధవీ పురి బుచ్‌పై కాంగ్రెస్ మరోసారి సంచలన ఆరోపణలు చేసింది. ముంబైలో మాధవికి చెందిన ఓ ప్రాపర్టీని సెబి దర్యాప్తు చేస్తున్న ఓ సంస్థకు అద్దెకి ఇచ్చినట్లు పేర్కొంది. దాన్నుంచి ఆమె ఆదాయం పొందుతున్నట్లు ఆరోపించిన కాంగ్రెస్, ఇది అవినీతికి సంబంధించిన వ్యవహారమని దుయ్యబట్టింది. దీనిపై ప్రధాని మోడీ ఎందుకు చర్యలు తీసుకోవడం లేదని ప్రశ్నించింది. ఇది కేవలం సొంత ప్రయోజనాలకు సంబంధించిన అంశం కాదు. అవినీతికి సంబంధించిన కేసు. సెబి సభ్యురాలిగా ఉన్న బుచ్, ముంబైలోని ఓ ప్రాపర్టీని 208-19లో క్యారల్ ఇన్ఫో సర్వీసెస్ అనే సంస్థ అద్దెకు ఇచ్చారు. ఇన్‌సైడర్ ట్రేడింగ్ సహా అనేక కేసుల్లో సెబి దర్యాప్తు చేస్తున్న ఓ కంపెనీకి క్యారల్ ఇన్ఫో అనుబంధ సంస్థగా ఉన్న ఈ రెండు కంపెనీల ప్రమోటర్లు కూడా ఒకరే. 2018-19 నుంచి 2023-24 వరకు అద్దె రూపంలో మాధవి మొత్తంగా రూ.2.16 కోట్లు పొందారు అని మాధవీ పురి బుచ్‌పై కాంగ్రెస్ నేత పవన్‌ఖేడా ఆరోపణలు చేశారు. సెబీకి సమగ్రత, జవాబుదారీతనం పతనమైందనడానికి ఇంత కంటే ఏం ఆధారాలు కావాలని కాంగ్రెస్ సీనియర్‌నేత జైరాం రమేష్ ప్రశ్నించారు. ఈ వ్యవహారంపై ప్రధాని మోడీ ఎందుకు చర్యలు తీసుకోవడం లేదన్నారు. 2017 నుంచి 2021 వరకు సెబి సభ్యురాలిగా ఉన్న మాధవి, 2022 మార్చి 2న సెబి చైర్‌పర్సన్‌గా నియమితులయ్యారు. 2017 వరకు సెబిలో చేరినప్పటి నుంచి, ఇప్పటి వరకు ఐసిఐసిఐ బ్యాంకు అధికారి హోదాలో జీతభత్యాలు అందుకున్నారని తెలిపింది. సెబి సభ్యురాలిగా ఉన్నప్పుడు ఐసిఐసిఐబ్యాంకుపై వచ్చిన ఫిర్యాదులపై విచారణ జరుపుతూనే, అదేబ్యాంకు నుంచి ఆదాయం పొందారన్న విషయం ప్రధాని మోడీకి తెలుసా అని కాంగ్రెస్ అధ్యక్షుడు ఖర్గే ప్రశ్నించారు. అయితే 2013 అక్టోబర్ 31న బుచ్ పదవీ విరమణ చేసిన తర్వాత నుంచి ఆమెకు పదవీ విరమణ ప్రయోజనాలు మినహా ఎటువంటి వేతన చెల్లింపులు చేయలేదని ఐసిఐసిఐ బ్యాంకు స్పష్టం చేసింది.



# రూ.5లక్షల కోట్ల ఇన్వెస్టర్ల సంపద ఆవిరి

**ముంబై, సెప్టెంబర్ 6:** దేశీయ స్టాక్ మార్కెట్లు శుక్రవారం భారీ నష్టాలను చవిచూశాయి. అంతర్జాతీయ మార్కెట్ల ప్రతికూల సంకేతాలతో సూచీలు ఆద్యంతం ఒత్తిడికి గురయ్యాయి. మరి కొన్ని గంటల్లో వెలువడబోయే అమెరికా ఉద్యోగ డేటాపై దృష్టిసారించిన ఇన్వెస్టర్లు ఆచితూచి వ్యవహరించారు. ఇది మార్కెట్ సెంటిమెంట్‌ను దెబ్బ తీసింది. ఫలితంగా వరుసగా మూడోరోజు సూచీలు నష్టపోయాయి. శుక్రవారం ట్రేడింగ్‌లో సెన్సెక్స్ ఏకంగా 1000 పాయింట్లకుపైగా కుంగిపోగా, నిఫ్టీ 2,900 మార్క్‌ను కోల్పోయింది. ఫలితంగా దాదాపు రూ.5 లక్షల కోట్ల ఇన్వెస్టర్ల సంపద ఆవిరైంది. సెన్సెక్స్ ఉదయం 82,171 పాయింట్ల వద్ద నష్టాల్లో ప్రారంభమై, రోజంతా నష్టాల్లో కొనసాగింది. చివరికి 1,017 పాయింట్లు నష్టపోయి 81,183 పాయింట్ల వద్ద ముగిసింది. నిఫ్టీ 292 పాయింట్ల నష్టంతో 24,852 పాయింట్ల వద్ద నిలిచింది. స్టేట్ బ్యాంకు ఆఫ్ ఇండియా, బిపిసిఎల్, ఐసిఐసిఐ బ్యాంకు, ఎన్‌టిపిసి, హెచ్‌సిఎల్‌టెక్నాలజీ, రిలయన్స్ ఇండస్ట్రీస్, ఐటిసి, టాటామోటార్స్, యాక్సిస్ బ్యాంకు, హెచ్‌డిఎఫ్‌సి లైఫ్, గ్రాసిమ్ ఇండియా, కోల్ ఇండియా వంటి షేర్లు నష్టాల్లో ముగిసాయి. ఏసియన్ పెయింట్స్, బజాజ్ ఫైనాన్స్, జెఎస్‌డబ్ల్యూ స్టీల్, దివీస్ ల్యాబ్స్, ఎల్‌అండ్‌టి, హీరోమోటార్ కార్ప్, హిందుస్థాన్ యూనిలీవర్ వంటి షేర్లు లాభాల్లో ముగిసాయి. అంతర్జాతీయ విపణిలో బ్రెంట్ క్రూడాయిల్ బ్యారెల్ ధర 73.13 డాలర్ల వద్ద ముగిసింది.



# వొడాఫోన్ ఐడియా కొత్త టార్గెట్ ధర ఇదే..

**న్యూఢిల్లీ, సెప్టెంబర్ 6:** దేశీయ స్టాక్ మార్కెట్లో పెన్నీ స్టాక్స్ పై పెట్టుబడి పెట్టాలనుకునే ఇన్వెస్టర్ల సంఖ్య ఎల్లప్పుడు అధికంగానే ఉంటుంది. ఈ క్రమంలో చాలా మంది తమ పోర్ట్‌ఫోలియోలో వొడాఫోన్ ఐడియా కంపెనీ షేర్లకు స్థానం కల్పించేందుకు అవకాశాలను పరిశీలిస్తూనే ఉన్నారు. ఈక్రమంలోనే కంపెనీ షేర్ల భవిష్యత్తుపై ప్రముఖ బ్రోకరేజ్ సంస్థ నివేదిక వచ్చేసింది. భారతీయ టెలికం రంగంలో ఒకప్పుడు వెలుగు వెలిగిన వొడాఫోన్ ఐడియాలు అంబానీకి చెందిన జియో రాకతో కుదేలైన విషయం విదితమే. ఈక్రమంలో టెలికం ఆపరేటర్ కంపెనీ వొడాఫోన్ ఐడియా షేర్లకు సంబంధించి పెద్ద అప్‌డేట్ వచ్చింది. గ్లోబల్ బ్రోకరేజ్ సంస్థ గోల్డ్‌మన్ శాచ్ వొడాఫోన్ ఐడియాపై తాజాగా నివేదికను విడుదల చేసింది. బ్రోకరేజ్ అంచనాల ప్రకారం రానున్న కాలంలో టెలికం స్టాక్ ధర 83శాతం భారీ క్షీణతను చూడొచ్చని వెల్లడించింది. అంటే రానున్న కాలంలో స్టాక్ ఒక్కోటి రూ.2.5స్థాయికి చేరుకోవచ్చని చెప్పింది. ఈ నివేదిక తర్వాత స్టాక్ ధర ఇంట్రాడేలో దాదాపు 12 శాతం క్షీణతను చూసింది. ప్రస్తుతం కంపెనీ షేర్లు ఇతర ప్రత్యర్థుల కంటే విలువలో అత్యధికంగా 24 సార్లు అధికంగా ఉందని బ్రోకరేజ్ వెల్లడించింది. వొడాఫోన్ ఐడియా బలహీనమైన వృద్ధి, తక్కువ మార్జిన్లు, సహచరులతో పోలిస్తే తక్కువ బలమైన బ్యాలెన్స్ షీట్ కారణంగా ఈ ప్రీమియం కోసం బ్రోకరేజ్ సంస్థ ఎటువంటి సమర్ధనను చూడలేదు. అయితే కంపెనీలో ఇటీవలి మూలధన వృద్ధి సానుకూలంగా ఉందని, అయితే దాని మార్కెట్ వాటా క్షీణతను ఆపడం అసాధ్యమని బ్రోకరేజ్ సంస్థ పేర్కొంది. గోల్డ్‌మాన్ రాబోయే మూడు, నాలుగు సంవత్సరాలలో మార్కెట్ వాటాలో 300 బేసిస్ పాయింట్లు తగ్గుదలని అంచనా వేసింది.




Printed and Published by Gireesh Sanghi, CMD and Managing Editor on behalf of AGA Publications Ltd., at Flat.No. 22, G Block ,Industrial park Auto Nagar , Gajuwaka, Visakhapatnam-530 012, Phones:2706784,2706785,2706786,2706787,2706622, Fax: 2706522, RNI No.64864/96, Editor : *Damerla Sai Baba, *Responsible for selection of News under the PRB Act. Regd.No. H/SD/337/12-14.